భావదీపిక :- అవ : **"నావిన్ తొడైక్కిళవి ఉట్పొదివోమ్"** అని అంటూ భగవానుని గుణాలు అన్నిటిని గూర్చి పల్కుదాం'' అని మొదటి పాశురంలో ఆశపడ్డ ఈ ఆళ్వార్లు, **"యతో వాచో నివర్తంతే"** అనే రీతిలో కొన్ని గుణాలనుగూర్చి కొంచెంగా పల్కి వెనుకకు మరలిన వేదాలున్న స్థితికంటే కొంచెం ముందుకు పోయి, పలుకడానికి ప్రారంభించినపుడే ఇది పలుకడానికి సాధ్యం కాదని వెనుకంజ వేస్తున్నారు. **"తత్త్వేన యస్య మహిమార్ణవశీకరాణుః శక్యో న మాతు మపి శర్వపితామహాద్యైః, కర్తుం తదీయమహిమస్తుతి ముద్యతాయ మహ్యం నమోఽస్తు కవయే నిరపత్రపాయ"** (స్తోత్రరత్నం-7) (ఏ భగవానుని మహిమ అనే సముద్రంలో ఒక చిన్న కణంలోని అణువు అంత మాత్రంకూడ, శివుడు, బ్రహ్మమొదలైనవారిచే సైతం యథాతథంగా పరిచ్ఛేదించి పలుకడానికి సాధ్యం కాదో, ఆ భగవానుని గొప్పతనాన్ని గూర్చిన స్తుతిని చేయాలని ప్రారంభించినవాడను, ఏమాత్రం సిగ్గు లేనివాడను, కవి అనే పేరును పెట్టుకొన్నవాడను అయిన నాకు నేను నమస్కారం చేసికోవాలి) అనిన శ్రీయామునుల వలె స్తుతి నుండి వెనుకకు మరలుతున్నారు. ఈ విధంగా వెనుదిరగడం లోని ఆంతర్యం ఏమంటే- ఒక విషయాన్నిగూర్చి కవిత్వం చెప్పడం అంటే- ఆ విషయానికి ఉన్న గొప్పతనాలను అంతటినీ పల్కి, దానికి లేని గొప్పతనాలను ఆరోపించి చెప్పడమే. భగవద్విషయాన్ని గమనిస్తే, ఉన్న మహిమలే వర్ణించడానికి వీలుకానివి. అందువల్లనే భగవద్యాములు "దీనినిగూర్చి కవిత్వం చెప్పాలని ఉద్యమించిన నాకు ముందుగా నమస్కారం'' అని తమను నిందిస్తూ వెనుదిరిగారు. మొదటి పాశురంలో వీరు వర్ణించాలని ప్రారంభించడానికి ఏం కారణం? ఇపుడు "పొగడడమే నిందించడం అవుతుంది."- అంటూ వీరు వెనుకకు పోవడానికి ఏం కారణం?- అని అంటే, ఈ రెండు భావనలు భగవద్విషయాలలోని వైలక్షణ్యంవల్ల కలిగాయి. ఒక మంచి వస్తువును చూచినపుడు ''అది నాకు కావాలి'' అని తలచి, దానిని అనుభవించాలని ప్రయత్నించడం తగినదే. అదేవిధంగా స్తుతించాలని ఆరంభించినవారు భగవద్విషయం మాటకు, మనస్సుకు అందనిదిగా గమనించగానే, "భగవానుని స్తుతించి అతిశయాన్ని కల్గించాలని ప్రయత్నించడం మన స్తుతితో అతనికి తక్కువదనాన్ని కల్గించడంలోకే పర్యవసిస్తుంది'' అని ఇపుడు వెనుకకు పోవడంకూడా యుక్తమే.

వ్యాఖ్యానం : (పుకழ్వోమ్ పழిప్పోమ్)- భగవద్విషయాన్ని పరిచ్ఛేదించి పొగడిన వాళ్ళం అయితే, నిజానికి దానిని నిందించినవాళ్ళమే కాగలం.

(పుకழ్వోమ్ పழియోమ్) - ఆ స్వామిని పొగడకుండా ఉన్నవాళ్ళం అయితే, అపుడే అతనిని నిందించనివాళ్ళం కాగలం. **"పుకழ్వోమ్ పழిప్పోమ్"** అని అన్నందు

వల్లనే ఈ అర్థం స్ఫురించదా? - అని అంటే, అక్కడ అన్వయక్రమంలో చెప్పడం కంటే, దానినే వ్యతిరేకంలో పల్కడం స్థిరపఱచినట్లవుతుంది.- అనే కారణంతోనే ఈవిధంగా చెప్పబడింది. అందువల్ల వాక్కుతో భగవద్విషయాన్ని వర్ణించాలని ప్రయత్నించడం తగదు -అని ఆళ్వార్లు తెలిపారు. ఇక, తరువాత మనస్సుతోకూడా భగవద్విషయాన్ని వర్ణించాలని ప్రయత్నించడం తగదు- అని తెలుపుతున్నారు.

(ఇకழ్వోమ్ మదిప్పోమ్) - **"మదిప్పోమ్ ఇకழ్వోమ్"** అని అన్వయించి అర్థం చెప్పాలి. మనస్సుతో భావించినవాళ్ళం అయితే, భగవద్విషయాన్ని నిందించిన వారమే అవుతున్నాము- అని భావం. **"మనః పూర్వో వాగుత్తరః"** (తైత్తి-సం- 7-5-3) (మొదట మనస్సు, తరువాత వాక్కు ప్రవర్తిస్తున్నాయి) అనే రీతిలో మనస్సుతో భావించిన తరువాతకదా వాక్కుతో పల్కుతున్నాము. అందువల్ల **"పుకழ్వోమ్ పழియోమ్"** అని వాక్కుయొక్క కార్యాన్ని చెప్పినందువల్లనే ఇక్కడ మనస్సుయొక్క కార్యంకూడా చెప్పినట్లు కాదా! అని అంటే, మనస్సుతో భావించిన పాపాలకే ప్రాయశ్చిత్తం చేయవలసి ఉన్నందున, మనస్సుతో తలచినవారం అయినా భగవద్విషయాన్ని పాడుచేసిన పాపానికి లోనవుతాము - అని తెలుపడంకోసం అంటున్నారు.

(మదియోమ్ ఇకழ్వోమ్) - భగవద్విషయాన్ని మనసుసతో భావించకుండా ఉంటే, దానిని నిందించకుండా ఉన్నవాళ్ళం కాగలం. **"మన్నిరు"** అనే పదం మొదటి పాశురంలో చెప్పబడ్డ వాక్కుయొక్క కార్యం కంటే, రెండవపాదంలో చెప్పబడ్డ మనస్సుయొక్క కార్యం భిన్నమైనది -అని తెలుపుతున్నది. రెండవ పాదం చివరలో ఉన్న **"మన్నిరు"** అనేదాన్ని ఆ పాదప్రారంభంలో అన్వయించి, **"మన్నిరు ఇకழ్వోమ్ పழిప్పోమ్"** అని అన్వయించి అర్థం గ్రహించాలి. ఈ రెండు పాదాలలో చెప్పబడ్డ విషయం **"యస్యామతమ్"** అని ప్రారంభమయ్యే కేనోపనిషత్ (2-3) మంత్రాన్ని అనుసరించి పల్కినది. **"అమతం మతం మత మథాఽమతం స్తుతం పరినిందితం భవతి నిందితం స్తుతమ్, ఇతి రంగరాజ ముదజాఘుష త్త్రయీ స్తుమహే వయం కిమితి తం న శక్నుమః"** (రంగ.స్త. 1-13) (పరతత్త్వం తెలియడానికి సాధ్యం కానిది అని తలిస్తే అది అపుడు యథాతథంగా తెలియబడినది అవుతుంది. అంతే కాని, పరతత్త్వం తెలియడానికి వీలయినది అని తలిస్తే అది తెలియనిదే అవుతుంది. పరతత్త్వం స్తుతించదగినది అని భావిస్తే అది నిందింపబడినది అవుతుంది. అది స్తుతించడానికి వీలు కానిది అని తలిస్తే స్తుతింపబడినది అవుతుంది- అని సంస్కృత ద్రావిడవేదాలు మొఱపెడుతున్నాయి. ఆ పరతత్త్వం అయిన శ్రీరంగనాథుని అజ్ఞులమైన మనం ఏవిధంగా స్తుతించగలము! స్తుతించలేము) అని అంటూ శ్రీపరాశరభట్టర్ శ్రీరంగరాజ స్తవంలో పలికారు.

(ఎఙ్గళ్ మాల్) - నిందించకూడనివిధంగా మా విషయంలో గొప్ప ప్రేమను కల్గి ఉండే భగవానుడు - అని భావం. **"ఎమ్ కణ్ మాల్"** అని విడదీయవచ్చు.

(శెఙ్గణ్ మాల్ ఎఙ్గణ్ మాల్) - **"తస్య యథా కప్యాసం పుండరీక మేవ మక్షిణీ"** (ఛాందో- 1-6-7) (సూర్యమండలం మధ్యలో ఉండే ఆ పరమపురుషునకు సూర్యునిచే వికసించిన తామరలవంటి రెండు కన్నులున్నాయి) అని వేదాలలో ఘోషించబడడంవల్ల ఇతడే సర్వేశ్వరుడు అని నిరూపించే కన్నులను కలవాడై, ఎవరివల్ల పరిచ్ఛేదించడానికి వీలు కానివాడు నాపట్ల గొప్ప ప్రేమను కల్గి ఉన్నాడు. మొదటి **"మాల్"** అనే పదం పరాత్పరుడని, రెండవ **"మాల్"** అనే పదం ప్రేమను కలవాడు అనే అర్థాన్ని ఇస్తాయి.

(నీ శీఱల్) - నీవు కోపించవద్దు.

(శెఙ్గణ్ మాల్ శీఱల్) - "నా గొప్పతనాన్ని తెలియకుండా వీరు నన్ను స్తుతించడానికి ప్రారంభించడమా!" అని తమ పట్ల కోపించి స్వామి కళ్ళు ఎఱ్ఱబడినవని భావించి **"నీ శీఱల్"** అని ఆళ్వార్లు అంటున్నారు. లేక, మొదటి పాశురంలో పొగడడం ప్రారంభించగానే, చాలా ఆకలిని కలవాడు తన ఆకలికి తగినట్లుగా పెద్ద ఆకు వేసికొని భుజించడానికి ఆరంభించినట్లే, తన గుణాలను చెవులారా వినాలని భగవానుడు ఆశపడగా ఈ రెండవ పాశురంలో తాము స్తుతించడంనుండి విరమించి నందుకు అతడు కోపించాడని తలచి, కోపించకుసుమా- అని అంటున్నారనికూడా చెప్పవచ్చు.

(తీ వినైయోమ్) - నీవు నీ గుణాలను ఆశపడుతూ ఉండగా, నీ చెవులారా వినేటట్లు నీ గుణాలను పాడడానికి పెట్టి పుట్టలేని మహాపాపాన్ని కలవారం. ఇది **"శీఱల్"** అనేపదంయొక్క రెండవ అర్థానికి అనుగుణం. లేక, **"శీఱల్"** అనే పదంయొక్క మొదటి అర్థానికి తగినట్లుగా, నీ గుణాల గొప్పతనాన్ని తెలియకుండా నిన్నే పొగడడం ప్రారంభించే రీతిలోని పాపాన్ని కలవాడను- అనే అర్థాన్ని గ్రహించవచ్చు.

(ఎఙ్గళ్ మాల్ కణ్డాయ్ ఇవై) - నీ గొప్పతనాన్ని చూచి, స్తుతించడానికి ఆరంభించడం, స్తుతించడానికి యోగ్యత లేదు అని, తొలగిపోవడం - అనే రెండు మా భ్రాంతివల్ల ఏర్పడినవే. **"మాల్"** - భ్రాంతి అని భావం.

పెరియ : ఇరణ్డామ్బాట్టిల్. అవ :- **(పుకఴ్వోమ్)** **"నావిన్ తుదైక్కిళవి యుట్పొతివోమ్"** ఎన్ను వాచ్యత్తై విళాక్కుళై కొళ్ళక్కడవో మెన్ఱ ఇవర్, **"యతో వాచో నివర్తన్తే"** ఎన్ను వేదఙ్గళ్ నిన్ఱ నిలైక్కుమ్ అవ్వరుకే యానార్. **"మహ్యం నమోఽస్తు**

కవయే" ఎన్గిఱార్. కవి శొల్లుకైయావతు- విషయత్తుక్కుళ్ళతుమ్ శొల్లి విషయత్తుక్కిల్లా తతు మిట్టు చ్చొల్లుకైయిఱే; ఉళ్ళతొన్ఱుమ్ శొల్లప్పోకాత విషయత్తిలే కవిపాడప్పుక్క నమక్కు నమస్కార మెన్నుమాపోలే. ముఱ్ఱప్పడ ఇవర్ పుకఴ్ ఇఴిన్దతెన్? ఇప్పోతు పఴియెన్ఱు మీళుకిఱతెన్? ఎన్నిల్, ఇరణ్డుమ్ వస్తువైలక్షణ్యత్తాలే. నల్లతు కణ్డాల్ "ఎనక్కు" ఎన్నక్కడవతు; వైలక్షణ్యత్తై అనుసన్ధియా "అవనుక్కు అతిశయత్తైప్పణ్ణి" ఎన్ఱిఴిన్ద తామ్ తమ్ శొల్లాలే నిఱమ్ కడుమ్బడి పణ్ణుకిఱో మెన్ఱు మీళుకిఱార్.

వ్యాఖ్యానమ్ :- **(పుకఴ్వోమ్ పఴిప్పోమ్)** - అవ్విషయత్తై ప్పుకఴ్ ప్పార్త్తో మాకిల్ పఴిత్తో మావోమ్. **(పుకఴ్వోమ్ పడియోమ్)** **"పుకఴ్వోమ్"** ఎన్ఱతినాలే ఇవ్వర్థమ్ సిద్ధియాతో? ఎన్నిల్, అన్వయత్తిఱ్కాట్టిల్ వ్యతిరేకత్తాలే శొన్నాల్ అర్థత్తుక్కొరు స్థైర్య ముణ్డెన్ఱు శొన్నార్. **(ఇకఴ్వోమ్ మతిప్పోమ్)** నెఞ్జాలే నినైత్తోమాకిల్ అవ్వస్తువై ఇకఴ్న్దోమావోమ్, "మనఃపూర్వో వాగుత్తరః" ఎన్ఱ మనస్సాలే నినైత్తతైయన్ఱో వాక్కు శొల్లువతు ఎన్గిఱ న్యాయత్తాలే **"పుకఴ్వోమ్ పఴిప్పోమ్"** ఎన్గిఱత్తాలే సిద్ధియాతో? ఎన్నిల్, నెఞ్జాలే నినైత్త పాపఙ్గళుక్కే ప్రాయశ్చిత్తమ్ పణ్ణవేణ్డుమ్బడియాలే, నినైత్తో మాకిలు మవ్వస్తువై యఴిత్తో మావో మెన్గిఱార్.

(మతియో మికఴోమ్) నినైత్తిలోమాకిల్ ఇకఴ్న్దిలోమావోమ్, **"మన్ఱిరు"** ఎన్ఱతు **"పుకఴ్వోమ్"** ఎన్గిఱతిఱ్కాట్టిల్ **"ఇకఴ్వోమ్"** ఎన్ఱతినుడైయ పిరివై క్కాట్టు కిఱతు, మన్ఱిరికఴ్వోమ్ ఎన్ఱపడి. **(ఎఙ్గణ్మాల్)** ఇకఴపోకాతపడి తమ్ముడైయ పక్కలిలే వ్యాముగ్ధనానపడి.

(శెఙ్గణ్మాల్ ఎఙ్గణ్మాల్) **"యథా కప్యాసమ్"** ఎన్ఱ శ్రుతిసిద్ధమాయ్ ఐశ్వర్య సూచకమాన కణ్ణై యుడైయనాయ్ అపరిచ్ఛేద్యనానవన్ ఎన్ పక్కలిలే వ్యాముగ్ధనాన్. **(శీఱల్)** **"నమ్ వైలక్షణ్యత్తై అఱియాతే ఇవరిఴివతే!"** ఎన్ఱ తమ్ పక్కలిలే శీఱినానాక క్కొణ్డు శీఱాతే కొళ్ ఎన్గిఱార్. అన్టియే, తామ్ పుకఴ్ ప్పుక్కవాఱే పశియర్, **"ఉణ్ణ"** ఎన్ఱ ఇలైయకలప్పడుక్కుమాపోలే తన్ గుణఙ్గళై క్కేట్క ప్పారిక్కప్పుక, తామ్ మాఱినవాఱే శీఱినతుక్కు, **"శీరాతేకొళ్"** ఎన్ఱుమామ్. **(తీవినైయోమ్)** నీ ఉకన్దపడి పరిమాఱప్పోకాత పావియోమ్. విషయవైలక్షణ్య మఱియాతే పుకఴ్ ఇఴిన్ద పావియో మెన్ఱుమామ్. **(ఎఙ్గాణ్మాల్ కణ్డా యివై)** వైలక్షణ్యత్తై క్కణ్డు ఇఴివతు, అయోగ్య రెన్ఱకల్వతాకిఱ ఇనై ఎఙ్గళుడైయ భ్రాన్తికళిఱే.

అరు : ఇరణ్డామ్బాట్టు. (అవ్వరుకే) వేదమ్ పేశి నిల మల్ల ఎన్ఱతు; ఇవరుద్యోగత్తిలే నిల మల్ల నెన్గిఱార్ఎన్ఱపడి. *'పుకఴ్న్దోమో పఴిత్తో,* మెన్ఱపోతే పుకఴావిట్టాల్ పలిక్క విఱ్ఱై

ఎన్నతు తన్నడైయేవారాతో? శాబ్దమాక చ్చొల్లవేణుమో? ఎన్న శఙ్కాభిప్రాయమ్. "ఇకழ్వోమ్ మతిప్పోమ్"- మతితోమో ఇకழ్న్దోమావోమ్. (మునీ)కழ్వోమ్) ఎన్నతు. వేఱాయిరుక్కిఱు, ఇరణ్డామ్ పడియావ ఇకழ్వో మెన్నత్తై క్కాట్టుకిఱతు. ఎఙ్గణ్మాలానవన్ శెఙ్కణ్మాలానాన్ ఎన్దాయ్. శివప్పాలే శీనీ)రమాయ్, అవన్ శీఱాతిరుక్క చ్చిఱివానాక భ్రమిత్తు చ్చొల్లుకిఱారాతల్. అన్దిక్కే, పాట్టు క్కేట్క ఇరున్దవన్ పాడావిట్టవాతే శీఱినానాతల్.

3. ఇవై యన్దే నల్ల ఇవై యన్దే తీయ,
ఇవై యెన్దివై యఱియువనేలుమ్, - ఇవై యెల్లామ్
ఎన్నాలడైప్పు నీక్కొణ్ణాతిత్తైయువనే!,
ఎన్నాల్ శెయఱ్పాలతెన్ ?

ఇవై అన్దే నల్ల = (భగవానుని మహిమను మనస్సుతో వాక్కుతో పొగడకుండా ఉండడం అనే) ఇవేకదా మంచివి, ఇవై అన్దే తీయ = పొగడడం అనే ఇవే కదా చెడ్డవి, ఎన్ను = అనే, ఇవై ఇవై = ఈ ఈ స్వభావాలను, అఱియనేలుమ్ = తెలిసికొన్నవాడను అయినా, ఇవై ఎల్లామ్ = మంచివి, చెడ్డవి అనే ఈ వస్తువులన్నీ, ఎన్నాల్ = నాచే, అడైప్పు నీక్కు = పొందబడడం, పోగొట్టుకోబడడం, ఒణ్ణాతు = సాధ్యం కాదు, ఇత్తైయవనే = ఓ స్వామీ!, ఎన్నాల్ = దాసుణ్ణి అయిన నాచే, శెయఱ్పాలతు ఎన్ = చేయతగినది ఏమి ఉన్నది?

భావదీపిక :- అవ : ఆళ్వార్లు మొదటి పాశురంలో భగవద్విషయంలోని గొప్పతనాన్ని చూచి, భగవానుని స్తుతించడం ఆరంభించారు. రెండవ పాశురంలో ఇంతటిది అని, ఇటువంటిది అని ఇదమిత్థంగా పరిచ్ఛేదించి చెప్పలేని ఆ భగవద్విషయాన్ని యోగ్యత లేని మనం స్తుతించడానికి ఆరంభించడం తగదు- అని వెనుకంజ వేయడానికి ప్రారంభించగా, భగవానుడు అందుకు కోపించడాన్ని చూచి, "దాసుడు స్తుతించడానికి ఆరంభించడం, తిరిగి మానివేయడం అంతా భ్రాంతివల్ల జరిగింది" అని అన్నారు. మొదటి పాశురంలో భగవానుని గొప్పతనాన్ని చూచి స్తుతించడానికి మొదలుపెట్టారే తప్ప భ్రాంతితో కాదు. అయితే, అపుడే "చాలా నీచుణ్ణి అయిన నేను ఈ గొప్ప విషయాన్ని స్తుతించడం తగదు" అని వెనుతిరిగి పోవద్దా!" అని అంటే, భగవానుని మనస్సుతోను, వాక్కుతోను చాలా తక్కువవాళ్ళం అయిన మనం స్తుతించకుండా ఉండడం మంచిది. స్తుతించడం నిందించడమే అవుతుంది. అందువల్ల **"తీయదు"** (చెడ్డది) (తగనిది)- అనేది నాకు భగవానుడు అచిత్తుకు లేని జ్ఞానాన్ని ప్రసాదించినందువల్ల, మంచిచెడ్డలను వివేకించి తెలిసికోగలిగేటట్లు

చేసినందువల్ల నేను తెలియగలను. అయినా, దేహసంబంధాన్ని కల్గినవాడనై ఉన్నందు వల్ల, ఒక వస్తువును గ్రహించడమో, లేక, విడచిపెట్టడమో- నా అధీనంలో లేని రీతిలో నేను పరతంత్రుణ్ణి అయినందువల్ల, భగవద్విషయాన్ని స్తుతిస్తే తప్ప నిలువలేని రీతిలో ఆశను కలవాడను కనుక, నేను తెలిసికొన్నదానికి తగినట్లు స్తుతించకపోవడం అనే అనుష్ఠానాన్ని గ్రహించడానికి ప్రయత్నించలేదు." అని పల్కి ఈ పాశురంలో స్తుతించడం మళ్ళీ ఆరంభిస్తున్నారు- ఆళ్వార్లు.

వ్యాఖ్యానం : (ఇవై యన్దే నల్ల) - "పుకழ్వోమ్ పழ్పియోమ్ మదియోమ్ ఇకழ్వోమ్" అని పల్కిన రీతిలోనే నోటితో, మనస్సుతో స్తుతించకుండా ఉండడమే మంచిది.

(ఇవై యన్దే తీయ) - "పుకழ్వోమ్ పழ్పిప్పోమ్ మదిప్పోమ్ ఇకழ్వోమ్" అని పల్కిన వెంటనే భగవానుని వాక్కుతో, మనస్సుతో స్తుతించడం దోషం.

(ఇవై యెన్ను ఇవై అఱివనేలుమ్) - ఈ మంచి చెడ్డలను **"ఇవి- ఇవి"** అని పరిచ్ఛేదించి తెలిసికొన్నా.

(ఇవై ఎల్లామ్) తెలిసిన రీతిలో స్తుతించడాన్ని విరమించడం, స్తుతించక పోవడాన్ని గ్రహించడం మొదలైనవి అన్నీ.

(ఎన్నాల్ అడైప్పు నీక్కు ఒణ్ణాతు) -మంచిది అని నేను తెలిసినా, స్తుతించక పోవడాన్ని గ్రహించడంకూడా సాధ్యం కాదు. చెడ్డది అని నేను తెలిసినా, స్తుతించడాన్ని గ్రహించడంకూడా సాధ్యంకాదు.

(ఇత్తైవనే) - నేను ఒక విషయాన్ని గ్రహించడానికి, ఇంకొక దానిని చేయి విడువడానికి నాకు స్వాతంత్ర్యం ఉన్నదా ? స్వామివి అయిన నీవే కదా దీనిని చేయాలి.

(ఎన్నాల్ శెయఱ్పాలతెన్) - "కర్మణ్యేవాధికార స్తే మా ఫలేషు కదాచన" (గీత-2-47) (ముముక్షువు అయిన నీకు నిత్యనైమిత్తికాదికర్మలను చేయడంలోనే అధికారం ఉన్నది. ఏనాడూ కర్మఫలంలో అధికారం లేదు) అని, **"మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు, మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽ సి మే"** (గీత-18-65) (నాపట్ల లగ్నమైన మనస్సును కలవాడవుగా, నా భక్తుడవుగా, నన్ను ఆరాధించే వాడవుగా కావాలి. నన్ను నమస్కరించు. నన్నే పొందగలవు. ఇది నిజం. నీకు శపథం చేస్తున్నాను. నీవు నాకు ఇష్టమైనవాడవు) అని ఫలంలో సంగం కల్గి ఉండకుండా నిన్ను నమస్కరించడం, స్తుతించడం మొదలైన కార్యాలను చేసేటట్లు నా నీవు అనుగ్రహించి నపుడు, స్తుతించడంనుండి నేను విరమించడం సాధ్యమా!

పెరియ : అవ : మూన్ఱామ్బాట్టిల్. (ఇవై) భ్రాన్తియాలన్ఱితే పుకழ్ ఇழ్న్దతు; జ్ఞానత్తాలేయితే; ఆనాల్ అడియిలే "నమక్కు నిల మన్ఱు" ఎన్ఱు మీళవేణ్డావో ? ఎన్న, అచిద్వ్యావృత్తియాలుమ్, అర్థానుసన్ధానమ్ పణ్ణ క్షమనాక్కివైక్కైయాలుమ్, నన్ఱు తీతు ఎన్ఱఱివన్; అచిత్సంసర్గత్తాలుమ్, పారతన్త్ర్యత్తాలుమ్, చాపలత్తాలుమ్ అనుష్ఠానక్షమనన్ఱు.

వ్యాఖ్యానమ్ :- (ఇవై యన్ఱే నల్ల) "పుకழ్ోమ్ పழ్ియోమ్ మతియో మికழ్ోమ్" ఎన్గిఱ ఇవై నల్ల. (ఇవై యన్ఱే తీయ) "పుకழ్ోప్పోమ్ పழ్ిప్పోమ్" ఎన్గిఱ ఇవై పొల్లాతు. (ఇవై యెన్ఱివై యఱివనేలుమ్) ఇవై ఇప్పడి ఎన్ఱు పరిచ్ఛేదిత్తు అఱిన్దేనేలుమ్. (ఇవై యెల్లామ్) త్యాగపరిగ్రహాదికళెల్లామ్. (ఎన్నాలడైప్పు నీ క్కొణ్ణాతు) ఎన్నాల్ పరిగ్రహిక్కవుమ్ పోకాతు; త్యజిక్కవుమ్ పోకాతు. (ఇతైయవనే) పరిగ్రహిక్కవుమ్ త్యజిక్కవు మితు తన్నరశునాడో? (ఎన్నాల్ శెయఱ్పాలతెన్) "కర్మణ్యేవాధికార స్తే మా ఫలేషు కదాచన", "మాం నమస్కురు" ఎన్ఱు నీ అరుళిచ్చెయ్య ఎన్నాల్ శెయ్యప్పడువతుణ్డో?

అరు : మూన్ఱామ్బాట్టు. మూలత్తిలే, అర్థమాక్కి అఱికైక్కుమ్, అఱిన్దాల్ మీళప్పో కామైక్కుమ్ హేతు అరుళిచ్చెయ్కిఱార్ (అచిద్వ్యావృత్తి) ఇత్యాది. ఇవ్విడత్తుక్కు త్తామ్ కిట్టామై నల్లతు. కిట్టుకై తీయతు. అవనే పన్ఱివిక్కిఱవనుమ్ విడువిక్కిఱ వనుమొழ్ియ ఇవనాల్ శెయ్యుత్తక్కతిల్లై ఎన్ఱుమత్తై అరుళిచ్చెయ్కిఱార్. (కర్మణ్యేవాధికారః) ఇత్యాది.

4. ఎన్నిల్ మికుపుకழ్ార్ యావరే, పిన్నైయుమ్ మ
న్ఱివణ్ణిల్ మికు పుకழ్ోన్ యానల్లాల్, - ఎన్న
క్కరుళ్ళోతి క్కణ్ణన్ కడల్ పురైయుమ్, శీల
పెరుళ్ళోతిక్కెన్నెళ్ళాట్పెన్ఱివు

ఎన్న = నావాడవై, కరుమ్ శోది కణ్ణన్ = నల్లని వర్ణాన్ని కల కృష్ణుడవై, కడల్ పురైయుమ్ శీలమ్ = సముద్రంతో పోలికను కలవాడవై, పెరుమ్ శోదిక్కు = పెద్ద తేజస్సును కలవాడవైన నీకు, ఎన్ నెఞ్ఞ = నా మనస్సు, ఆళ్ పెన్ఱివు = శేషమైనది, మన్ఱివు ఎణ్ణిల్ = ఇంకా పరిశీలించి చూస్తే, మికు పుకழ్ోన్ యాన్ అల్లాల్ = అధికం అయిన కీర్తిని కలవాడను నేనే తప్ప, పిన్నైయుమ్ = అంతకు మించి, ఎన్నిల్ = నాకంటే, మికు పుకழ్ార్ = గొప్ప కీర్తిని కలవారు, యావరే = వేఱెవరున్నారు?

భావదీపిక :- అవ :- "నేను భగవద్విషయాన్ని స్తుతించడం ఆరంభిస్తే దానికి దోషం అంటుకుంటుంది. స్తుతించకుండా తొలగిపోతే, దానికి అతిశయం కల్గుతుంది". అని మీరు పల్కిన విషయంలో ఒక ముఖ్యమైన అంశాన్ని మీరు తెలియలేదు. మీరు పల్కిన మాటను పైపైన గమనించినపుడు చాలా బాగున్నది. అయినా, లోపలకు

పోయి విచారించి చూస్తే, మీరు పల్కినదానికి పూర్తిగా విరుద్ధంగానే అనుష్ఠించాలి. మీరు నన్ను స్తుతించకుండా తొలగిపోతే, "ఆழ్వార్లకంటే గొప్పవారే భగవద్విషయాన్ని ఆశ్రయించాలి" అని భావించి, ఎవడూ నా దగ్గరకు రాకుండా తొలగిపోతారు. మీరు నన్ను స్తుతిస్తే, "వీరు ఆశ్రయించిన భగవద్విషయాన్ని అందఱు ఆశ్రయించవచ్చు" అని అనేకులు నన్ను ఆశ్రయిస్తారు. అందుచేత, మీరు స్తుతించడంవల్ల నాకు అతిశయమే కల్గుతుంది." అని భగవానుడనగా, స్వామిని ఆழ్వార్లు స్తుతించడం ఆరంభించి ఆనందిస్తున్నారు.

వ్యాఖ్యానం :- **(ఎన్నిల్ మిక పుకழ్ార్ యావరే)** "నాకంటే చాలా గొప్ప కీర్తిని కలవారెవరు?" అనే అర్థానికి గ్రహించవచ్చు. లేక, **"ఎన్ఱళవన్ఱాల్ యానుడైయ అన్బు"** (ఇరణ్డామ్ తిరు -100) (నా భక్తి నా పరిమితిలో లేదు) అనే రీతిలో అణుస్వరూపుణ్ణి అయిన నా స్వరూపాన్ని మించి విభువై అంతటా వ్యాపించినదై నా కీర్తి ఉన్నది. ఈ విధమైన కీర్తిని కలవారు ఇంకొకరున్నారా?" అనే అర్థాన్ని చెప్పవచ్చు. ఈ రెండు విధాలుగా చెప్పిన అర్థాలను ఇకపై స్థిరీకరిస్తున్నారు.

(పిన్నైయుమ్ మన్ఱివణ్ణిల్ మికు పుకழ్ోన్ యానల్లాల్) - పరిశీలించి చూస్తే, (అణు) స్వరూపంలో అణగి ఉండని కీర్తి కలవారు నాకంటే వేఱెవ్వరు లేరు. ఇక, ఈ విధంగా తమను పొగడుకొనే ఆழ్వార్లు **"శీల మిల్లా చ్చిఱియనేలుమ్ శెయ్ వినైయో పెరిదాల్"** (తిరువాయ్-4-7-1) (శీలం లేని చాలా చిన్నవాణ్ణి అయిన నేను చేసిన పాపమేనా పెద్దది! అయ్యో!) ఇత్యాది సందర్భాలలో తమను చాలా చిన్నవారని పలుకడం తాత్పర్యం ఏమి? అని అంటే, భగవానుని పొందలేనపుడు, దానివల్ల కల్గిన ఆర్తిచేత "నాకంటే పాపిష్ఠివారు ఎవరూ లేరు" అని పలికేటట్లే, అతనిని పొందినపుడు "నాకు సాటి వచ్చేవారు ఎవరూ లేరు" అని అంటారు. కనుక అర్థంలో ఏ లోటు లేదు. దీనికి కారణాన్ని ఇకపై తెలుపుతున్నారు.

(ఎన్న కరుళ్ళోతి క్కణ్ణన్ కడల్ పురైయుమ్ శీలన్ పెరుళ్ళోతిక్కు ఎన్ నెఞ్ఞ ఆట్పెన్ఱివు) - నల్లని వర్ణాన్ని కల కృష్ణుడై, తన రూపాన్ని నాకు పూర్ణభోజనంగా అనుభవింపజేసిన సులభుడై, సముద్రంవలె అంతు లేని శీలగుణాన్ని కల పరంజ్యోతి అయిన సర్వేశ్వరునకు నా మనస్సు స్తుతించడంద్వారా అతిశయాన్ని కలుగజేసింది కదా! నాకంటే చాలా గొప్ప కీర్తిని కలవారెవరు?" అని ముందు భాగంలో అన్వయించి అర్థం చెప్పాలి. "నల్లని వర్ణాన్ని కల నా కృష్ణుడు" అని అనడంవల్ల తమకు రూప సౌందర్యాన్ని అనుభవింపజేసి భగవానుడు సులభుడై ఉండే స్థితి తెలుపబడింది. **"కడల్ పురైయుమ్ శీలన్ పెరుళ్ళోది"** అని విడదీయాలి. **"శీలన్"** అనే పదానికి

శీలగుణాన్ని కలవాడని భావం. శీలగుణం అంటే - చాలా గొప్పవాడు చాలా తక్కువవారితో ఏ తేడా మనస్సులో లేకుండా ఒకటిగా కలసి వర్తించే స్వభావం. ఈ విధంగా వర్తించేవాడు **"పరంజ్యోతి"** అని వేదాలలో పొగడబడే సర్వేశ్వరుడు - అనే విషయం **"పరఞ్జోది"** అనే పదంతో తెలుపుతున్నారు. లేక, **"ఈశన్ వానవర్క్కు ఎన్బన్ ఎన్దాల్ అతు తేశమో తిరువేఙ్గడత్తానుక్కు? నీశనేన్ నిత్తై వొన్దుమిలేన్ ఎన్ కణ్ పాశమ్ వైత్త పరఞ్జుడర్ చ్చోతిక్కే"** (తిరువాయ్-3-3-4) (నిత్యసూరులకు స్వామి అని అంటాను. ఆ విధంగా పల్కితే ఆ మాట నీచుణ్ణి, ఏ గుణాలు లేనివాడను అయిన నా పట్ల వాత్సల్యాన్ని కల్గిన, మిక్కిలి ప్రకాశించే పరంజ్యోతి అయిన వేంకటేశ్వరునకు శోభాకరమా!) అనే రీతిలో తమ విషయంలో పాశాన్ని కల్గి ఉండడంచేత **"పరఞ్జుడర్చ్చోది"** అయ్యాడు - అని కూడా చెప్పవచ్చు.

పెరియ : అవ : నాలామ్బాట్టిల్. (ఎన్నిల్) "నానఙ్గైయిల్ అఙ్గుత్తైక్కు అవద్యావహమ్; అకలిల్ అఙ్గుత్తైక్కు నిఱ ముణ్డామ్ ఎన్ఱ నీర్ శొన్నతుక్కు స్థాన మఱిన్దిలీర్; ప్రయోజకత్తిల్ అళ్గికితు; నీర్ శొన్నపడియై మాఱి నిఱ్కవేణుమ్; నీర్ అకన్ఱిరాకిల్ 'అధికృతాధికార మవ్విషయమ్" ఎన్ఱ నమ్మై నమ్బువారిల్లై. నీర్ ప**న్ఱి**నీరాకిల్ 'ఇవర్ ప**న్ఱి**న విషయ మెల్లార్క్కుమ్ ప**న్ఱి**లామ్" ఎన్ఱ నమ్మై ప్ప**న్ఱి**కైయాలే నమక్కు నిఱ ముణ్డామ్" ఎన్ఱరుళిచ్చెయ్య, ప**న్ఱి** హృష్టరాకిఱార్.

వ్యాఖ్యానమ్ :- (ఎన్నిల్ మికు పుక**ళ్**ార్ యావరే) ఎన్నిఱ్కాట్టిల్ మిక్క పుక**ళ్**ైయుడైయార్ ఎవరెన్ఱుమామ్. ఆశ్రయత్తిల్ మిఞ్జిన పుక**ళ్**ైయుడైయార్ ఎవర్ ఎన్నవుమామ్. అలాభత్తిల్, "శీల మిల్లా చ్చిఱియనేలుమ్ శెయ్ వినైయో పెరితాల్" ఎన్ఱ శొల్లుమాపోలేయిఱే పె**న్ఱి**లుమ్ శొల్లువతు. (పిన్నైయుమ్ మ**న్ఱి**న్ఱిల్ మిక పుక**ళ్**ే యానల్లాల్) ఆశ్రయత్తిల్ అడఙ్గాత పుక**ళ్** యుడైయేన్ యానేయన్నో ? (ఎన్న క్కరుమ్శోతి ఇత్యాది) తన్ వడివై ఎనక్కు సర్వస్వదానమ్ పణ్ణి సులభనాయ్ అళవిఱున్ద శీలత్తైయుడైయ సర్వేశ్వరనుక్కు అతిశయత్తై ప్పణ్ణ పె**న్ఱి**రుక్కిఱ ఎన్నిఱ్కాట్టిల్ మిక్క పుక**ళ్**ైయుడైయార్ ఆర్?

*అరు : నాలామ్బాట్టు. స్థానమ్- నిలైయాయ్, త్యాగస్వీకారత్తినుడైయ మర్మమ్ అఱిన్దిలీర్- ఎన్ఱపడి. (ప్రయోజకత్తిలే) మేలె**ళ్**ప ప్పార్త్తాల్ అకలుకై నల్లతుపోలే తో**న్ఱి**రు మత్తనై. మాఱి నిత్తై- అకలాతిరుక్కై. "ఎన్నిల్" విశిష్టత్తిలే ఎన్నిల్ కాట్టిలిల్లై ఎన్నుతల్; నికృష్టత్తిలే అణువాన ఆత్మావిలుమ్ విఞ్జిన పుక**ళ్**ై యుడైయార్ ఆర్? ఎన్నుతల్, ఇతుక్కు దృష్టాన్త మరుళిచ్చెయ్కిఱార్ (అలాభత్తిల్) - ఇత్యాది. "ఎన్న" - ఎన్నుడైయ. 'కరుళ్శోతి" నెఞ్జానతు ఆళాక ప్పె**న్ఱి**రు - పెఱుకైయాలే ఎన్ఱపడి.*

5. పె*న్ఱి*ర తాయ్ నీయే పిఱప్పిత్త తన్నై నీ,
మ*న్ఱి*యై రావారుమ్ నీ పేశిల్, - ఎ*న్ఱి*యో!
మాయ! మామాయవళై మాయముులై వాయ్ వైత్త
నీ యమ్మా! కాట్టుమ్ నెఱి

మాయ = ఆశ్చర్యశక్తిని కలవాడా !, అమ్మా = నా స్వామీ !, పేశిల్ = (నీవు చేసే ఉపకారాలనుగూర్చి) మాటలాడితే, పె*న్ఱి*ర తాయ్ నీయే = కనిపెంచిన తల్లివలె ప్రియాన్ని చేసేవాడవుకూడా నీవే, పిఱప్పిత్త తన్నై నీ = జన్మకు కారణభూతుడైన తండ్రివలె హితాన్ని చేసేవాడవు నీవే, మ*న్ఱి*ై ఆర్ ఆవారుమ్ నీ = (ఆత్మకు మంచిని చేసేవారైన) మిగిలిన ఆచార్యులను నీవే, మా మాయవనై మాయ = గొప్ప వంచనను కల పూతన నశించేటట్లు, ముులై వాయ్ వైత్త = (ఆమె) స్తన్యాన్ని నోటిలో పెట్టుకొన్న, నీ = సర్వేశ్వరుడవైన నీవు, కాట్టుమ్ నెఱి = (నా విరోధులను పోగొట్టడానికి) చూపించినదారి, ఎ*న్ఱి*యో = ఎంత ఆశ్చర్యకరమైనది!

భావదీపిక :- అవ : భగవద్విషయాన్ని దరిచేరడానికి మనకు యోగ్యత లేదని దూరమై **"అసన్నేవ స భవతి, అసద్బ్రహ్మేతి వేద చేత్, అస్తి బ్రహ్మేతి చేత్ వేద, సంత మేనం తతో విదుః"** (తైత్తి-ఆనంద-6) (పరబ్రహ్మ లేడని అనుకొన్నవాడైతే అతడు లేనివాడే కాగలడు. పరబ్రహ్మ ఉన్నాడని (అతనికి రూప గుణ విభూతులున్నాయని తెలిసినవాడైతే ఆ కారణంవల్ల ఇతడు ఉన్నవాడు, మంచివాడు అవుతున్నాడు.) అనే రీతిలో స్వరూపనాశాన్ని పొందాలని నిశ్చయించుకొన్న నాపట్ల దయచూపి నా స్వరూపం నిలచేటట్లుచేశావు'' అని భగవానుని ఉద్దేశించి తమ కృతజ్ఞతను ఆళ్వార్లు ఇందులో ప్రకటిస్తున్నారు.

వ్యాఖ్యానం :- (పె*న్ఱి*ర తాయ్ నీయే) బిడ్డ కలగాలని నోము నోచి, గర్భంలో పది మాసాలు మోసేటపుడు, బిడ్డకు తగినట్లుగా తన ఆహారం, పడుక-మొదలైన వానిని నియంత్రించుకొని, బిడ్డ పుట్టినతరువాత ఆ బిడ్డ మలమూత్రాదులను ఏవగించుకోకుండా ముట్టుకొని తొలగించి, పెంచి పెద్ద చేసి, ఆ బిడ్డకు సదా మంచినే తలచే తల్లి అయినవాడవు నీవే.

(పిఱప్పిత్త తన్నై నీ) - "మాతా భ్రస్తా పితుః పుత్రః" (తల్లి పుత్రుని పది మాసాలు మోసే సంచివంటిది మాత్రమే. కొడుకు తండ్రికి చెందినవాడు) అని శాస్త్రాలలో చెప్పబడ్డ రీతిలో, తల్లి పది మాసాలు మోసే సంచి అనే భావించేటట్లు, ఆమెకంటే పలు రీతులలో కుమారుని విషయంలో సంబంధాన్ని కలవాడై, బిడ్డను జన్మింపజేసేవాడై,

బిడ్డకు ప్రియాన్ని చేసే తల్లివలె కాకుండా ఆ బిడ్డకు మంచినే తలచి చేసే తండ్రియై ఉండేవాడవు నాకు నీవే అవుతున్నావు.

(మన్నిరై యారావారుమ్ నీ) - **"శరీర మేవ మాతా పితరౌ జనయతః, స హి విద్యాత స్తం జనయతిః, తచ్ఛ్రేష్ఠం జన్మ"** (ఆప. సూ.1-1-6) (తల్లిదండ్రులు శరీరాన్ని మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారు. ఆచార్యులే విద్యద్వారా అతని ఆత్మను జనింపజేస్తున్నాడు. ఆత్మకు జన్మ అయిన అదే గొప్ప జన్మ) అనే రీతిలో తల్లిదండ్రులు ఇద్దఱుకూడా బిడ్డకు శరీరాన్ని కలుగజేస్తున్నారే తప్ప, ఆత్మకు మంచిని కలుగజేయడం లేదుకదా ! ఆత్మకు హితాన్నే చింతించే ఆచార్యుడై ఉండేవాడవుకూడా నాకు నీవే. **"మన్నిరైయార్"** అనే పదం తల్లిదండ్రులకంటే చాలా గొప్పవారైన ఆచార్యులను నిర్దేశిస్తుంది.

(పేశిల్) - నీవు చేసే హితాలనుగూర్చి చెప్పడానికి సాధ్యం కాదుకదా !" ఏదో కొంతవరకు చెప్పాలని ప్రయత్నిస్తే,

(ఎన్నిర్నేయో) - ఏం ఆశ్చర్యం! అనే చెప్పవలసిఉన్నది.

(మాయ) - ఆశ్చర్యాన్ని కల్గించే శక్తిని కలవాడా! ఇతరులకు చేయడానికి సాధ్యం కానివానినికూడా చేయగలవాడా! అని భావం. యోగ్యత లేనివాడని తలచి తొలగిన తమనుకూడా తన దగ్గరకు చేర్చుకొన్న విషయాన్ని తలచి ప్రకృతంలో ఈ విధంగా ఆళ్వార్లు అంటున్నారు.

(మామాయవళై మాయ! ముళై వాయ్ వైత్త) - గొప్ప వంచనను కల పూతనయొక్క, విషం పూసిన స్తన్యాన్ని ఆమె నశించేటట్లుగా నోటిలో పెట్టుకొన్న- అని భావం. **"మాయవళ్"** అని అంటూ తల్లివలె వేషాన్ని వేసికొని, వధించాలని వచ్చిన ఆశ్చర్యకరమైన వంచనను కల్గినది-అనే అర్థాన్ని తెలుపుతున్నారు. **"మాయ"** అంటే ఆమె నశించేటట్లు -అని భావం.

(నీ యమ్మా కాట్టుమ్ నెఱి ఎన్నిర్నేయో) - యోగ్యత లేనివాడను అని తొలగడంద్వారా నాకు నేను చేసికొన్న విరోధాన్ని నీవు పోగొట్టిన తీరును చూస్తే, పూతనవల్ల కల్గిన దుఃఖాన్ని పోగొట్టినదానితో అది పోలి ఉన్నదికదా ! "అమ్మా !" అని అనడంద్వారా నన్ను సొత్తుగా కల్గినవాడవు కనుక నీవు దీనిని చేశావు- అని తెలుప బడింది.

పెరియ : అవ : ఐన్దామ్బాట్టిల్, **(పెన్నిర)** అయోగ్యనెన్ను అకన్ట 'అసన్నేవ స భవతి' ఎన్ను ముడియప్పుక్క ఎన్నై సత్తై యుణ్డాక్కినాయ్ -ఎన్గిఱార్.

(పెన్నిర తాయ్ నీయే) ప్రజై యుణ్డాకైక్కు నోన్బు నోన్నిరు, వయిన్నిఱైలే ధరిత్తల్ ప్రజైక్కు ప్పాఙ్గాక భోజనశయనాదికళై నియమిత్తు, పిఱన్దాల్ అశుచిప్రసవాదికళై త్తొట్టళైన్దు వళర్త్తు, ఇతినుడైయ హితఙ్గళై చ్చిన్దిక్కుమ్ తాయావాయుమ్ నీ. (పిఱప్పిత్త తన్నై నీ) ఒరు పాత్రత్తిలే ఇట్టువైక్కుమవైపోలే ధరిక్కుమళవిఱే ఇవళతు; ఉత్పాదకన్ పితావిఱే. హితమే చిన్తిక్కుమ్ పితావు మెనక్కు నీ. **(మన్నిరై యారావారుమ్ నీ)** "శరీర మేవ మాతాపితరౌ జనయతః" ఎన్ను ఇరువరుమ్ కూడ శరీరత్తుక్కుత్పాద కరిత్తనైయిఱే. ఆత్మావుక్కు నన్మై పార్క్కుమ్ ఆచార్యనావాయుమ్ నీ. **(పేశిల్)** నీ శెయ్యు మవై పేశప్పుకాతిఱే. **(ఎన్నిర్నేయో)** ఎన్నే! (మాయ)ఆశ్చర్యశక్తియుక్తనే! శెయ్యప్పోకాతవైయుమ్ శెయ్యుమవనే! (మామాయవళైయిత్యాది) మహానాన మాయత్తైయుడైయ పూతనై ముడియ ముళైయై వాయిలే వైత్త. (నీయమ్మా కాట్టుమ్ నెఱి ఎన్నిర్నేయో) అయోగ్యనెన్ను అకన్ట ఎన్నుడైయ విరోధత్తై త్తవిర్త్తపడి పూతనైయాల్ వన్ద ఇడరై నీక్కినాట్పోలేయిఱే.

అరు : ఐన్దామ్బాట్టు. (శెయ్యప్పోకాతవై) - అయోగ్యనెన్ఱ ఎన్నై ఆకలాతపడి పణ్ణుకై. *(మామాయవళై మాయముళై వాయ్ వైత్త అమ్మా నీ కాట్టుమ్ నెఱి ఎన్నిర్నేయో)* ఎన్టన్వయమ్.

6. నెఱి కాట్టి నీక్కుతియో?, నిన్బాల్ కరుమా
ముఱి మేని కాట్టుదియో?, - మేనాళఱియోమై
ఎన్ శెయ్వా నెన్ఱినాయ్ కణ్ణనే!, ఈతురైయాయ్
ఎన్ శెయ్దాలెన్ పడోమ్ యామ్.

కణ్ణనే = శ్రీకృష్ణుడవై అవతరించిన ఓ స్వామీ!, నెఱి కాట్టి = వేఱు ఉపాయాలను చూపించి, నిన్బాల్ నీక్కుతియో = నీనుండి నన్ను దూరం చేస్తావా?, (లేక) (నిన్బాల్) కరు మా ముఱి మేని = నల్లనిదై, మామిడి చిగురువంటిదైన నీ తిరుమేనిని, కాట్టుతియో = దర్శింపజేస్తావా?, మేల్ నాళ్ = అనాదికాలంగా, అఱియోమై = అజ్ఞానులుగా ఉండే మమ్ములను, ఎన్ శెయ్వాన్ ఎణ్ణినాయ్ = ఏం చేయాలని తలచావు? ఈతు ఉరైయాయ్ = **"మా శుచః"**అనే మాటను మాకు పలకాలి, ఎన్ శెయ్తాల్ = నీవు ఏమి హితాలను చేసినా, యామ్ ఎన్ పడోమ్ = (మాచేతులలో మమ్ములను విడచిపెట్టినట్లయితే) ఏ ఆపదను మేము కల్గించుకోలేము ? (ఏ ఆపదనైనా కల్గించు కొనగలం)

భావదీపిక :- అవ : "నా విషయంలో ఈ ఆళ్వార్లకు రుచిని కల్గించి, యోగ్యత లేనివాడవని తొలగిపోయిన వీరిని, నాదగ్గరకు చేరేటట్లుగా చేశాను. ఇకపై, వీరు తమ

హితాన్ని తామే అన్వేషించుకోనీ' అని భగవానుడు మనస్సులో భావించినట్లుగా తలచి, "నీవు ఈ విధంగా మనసులో తలిస్తే, దాసుణ్ణి అయిన నేను నశించి పోతాను సుమా!" అని భీతితో పల్కుతున్నారు.

వ్యాఖ్యానం : (నెటి కాట్టు నీక్కుతియో నిన్బాల్) - నా ప్రయత్నం అనే అన్యోపాయాలను నాకు చూపించి, నీవు నన్ను నీనుండి దూరం చేస్తావా? నీ సొత్తు అయిన నేను నా హితం కోసం పాటుపడాలి- అని అత్యంతపరతంత్రం అయిన నా స్వరూపానికి విరుద్ధంగా ఉపాయాలను చూపించడం నన్ను తొలగదోయడమే కాగలదు- అని అంటున్నారు. **"మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు"** అని అంటూ అర్జునునకు భక్తియోగం అనే ఉపాయాన్ని శ్రీకృష్ణుడు తెలిపిన వెంటనే అతడు (అర్జునుడు) బాధపడ్డాడు అని తరువాత ఉండే చరమశ్లోకంలోని **"మా శుచః"** అనే పదం తెలుపుతున్నదికదా! "నీకార్యాన్ని నీవే నిర్వహించుకో" అని ఒకనితో పల్కితే, అది అతనిని విడచిపెట్టాలి అనే ఉద్దేశ్యంతోనే చెప్పబడింది అన్నది సుస్పష్టం కదా! **"ఏష పంథా విదర్భాణాం ఏష యాతి హి కోసలాన్"** (ఇదిగో, ఈ దారి విదర్భదేశానికి చెందినది. ఇది కోసలదేశానికి పోయే దారి) అనే రీతిలో తనతో పరుండి ఉండే దమయంతిని విడచిపెట్టి పోవాలి అనే ఉద్దేశ్యంతోనేకదా ఆమెతో ఆమె భర్త అయిన నలుడు విదర్భదేశానికి పోయే దారిని, కోసల దేశానికి పోయే దారిని ఆమెకు చూపించి, ఇద్దరు కలిసి ధరించిన వస్త్రాన్ని ఖండించుకొని, ఆమెను విడచి పెట్టిపోయాడు. అదే రీతిలో, తననే శరణంగా ఆశ్రయించి, తన బాధ్యతలను అప్పగించినవానిని "నీ హితాన్ని నీవే చూచుకోవాలి" అని భగవానుడు అనడం, అతనిని తననుండి దూరం చేయడమే కదా!

(నిన్బాల్ కరుమా ముటి మేని కాట్టుదియో) - లేక, నల్లని వర్ణాన్ని కల్గినదై, మామిడి చిగురువంటిదైన నీ తిరుమేనిని నీవే నిర్హేతుకకృపతో నాకు దర్శింపజేస్తావా?- అని భావం. **"నిన్బాల్"** అనే మధ్యలో ఉడే పదం రెండు వైపుల అన్వయించి అర్థం చెప్పాలి. **"నాయ మాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన, యమేవైష వృణుతే తేన లభ్యః తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్"** (కఠ-1-2-23) (ఈ పరమాత్మ భక్తి లేని శ్రవణం చేతగాని, మననంతోగాని, ధ్యానంతో గాని పొందడానికి వీలయినవాడు కాడు. ఎవనిని ఈ పరమపురుషుడు వరిస్తున్నాడో అతనిచేతనే పొంద వీలయినవాడు. అతనికి ఈ పరమాత్మ తన తిరుమేనిని దర్శింపజేస్తాడు) అనే రీతిలో తనకు చాలా ప్రియమైనవారి విషయంలో భగవానుడు తన తిరుమేనిని నిర్హేతుకంగా దర్శింపజేస్తాడు- అని ఉపనిషత్తుకూడా తెలియజేసింది కదా !

(కరు మా ముటి మేని) - **"ముటి"** అనే పదం చిగురును నిర్దేశిస్తుంది. **"మా ముటి"** - మామిడి చిగురు. "మామిడి చిగురువంటి మేని" అని తిరుమేనియొక్క మార్దవం సూచింపబడుతున్నది. **"కరు"** అనే విశేషణంతో మామిడిచిగురుకంటే తిరుమేని నీలవర్ణాన్ని కల్గినదై ఉన్నది- అని తెలుపబడింది. **"కరుమాముటి"** అని అంజనం అనే కాటుకలో చూర్ణంపడిన పైభాగాన్ని తొలగించిన తరువాత లోపల కన్పించే కాటుకను తెలుపుతున్నదని భావించి, అటువంటి సారభూతమైన కాటుకవలె తిరుమేని నల్లగా ఉన్నదనికూడా చెప్పవచ్చు. (తళతళమని మెఱుస్తున్నదనే అర్థాన్ని పెరియవాచ్చాన్‌పిళ్ళై గ్రహించారు) **"శిఱన్ద నీలరత్నత్తై ముటిత్త తుణ్డుపోలే ప్రకాశిక్కిఱతు తిరుమేని"** అని అరుమ్బద ఉరైలో అర్థం గ్రహింపబడింది. తర్వాత ఉన్న **"మేనాళ్"** అనే పదాన్ని ముందు వెనుకలలోఅన్వయించి అర్థాన్ని గ్రహించవచ్చు.

(మేనాళ్ కరుమా ముటి మేని కాట్టుతియో) - అనాదికాలంగా ఉండే నీ అప్రాకృతమైన తిరుమేనిని దర్శింపజేస్తావా? అనే అర్థం స్ఫురిస్తుంది.

(మేనాళ్ అటియోమే) - **"మేనాళ్ అటియోమై"** అని వ్యాఖ్యానంలోని పాఠం. అనాదికాలంగా అజ్ఞానంతో ఉండే నన్ను -అని భావం.

(అటియోమై ఎన్ శెయ్‌వాన్ ఎణ్ణినాయ్) - అనాదికాలంగా ఆజ్ఞానంలో పరిభ్రమించే మమ్ములను ఏం చేయాలని అనుకుంటున్నావు? ఒకడు దారి తప్పి తికమక పడుతున్నపుడు దారిని తెలిసినవాడు **"నీవా! పో పో!"** అని అనడం న్యాయమా! అతనికి దారి చూపించడం న్యాయమా? **"అవివేకఘనాంతదిఙ్ముఖే బహుధా సంతత దుఃఖవర్షిణి, భగవన్! భవదుర్దినే పథఃస్ఖలితం మా మవలోకయాచ్యుత!"** (స్తోత్రరత్నం -49) (జ్ఞానశక్త్యాది గుణషాడ్గుణ్యాన్ని కలవాడా! దాసులను ఏనాడూ చేయివిడువని అచ్యుతా! అవివేకం అనే మేఘాలతో చీకటి కమ్మిన దిక్కులను కల్గినది, పలు రీతులలో నిరంతరం దుఃఖాలను వర్షించేది అయిన సంసారమనే వర్షాకాలాంధకారంలో సన్మార్గం నుండి తప్పిపోయిన నన్ను కటాక్షించాలి) అనే రీతిలో సంసారమనే వర్షకాలపు చీకటిలో దారి తప్పి దిగ్భ్రాంతి చెందేవాడనుకదా నేను.

(ఎన్ శెయ్‌వాన్ ఎణ్ణినాయ్) - **"మన్మనా భవ మద్భక్తః"** అనే రీతిలో నన్ను భక్తియోగంలో ప్రవేశింపజేయాలని అనుకుంటున్నావా! లేక, **"సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ, అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః"** (భ.గీ. 18-66) (మోక్షసాధనాలు అయిన అన్ని ధర్మాలను సవాసనగా విడచి నన్ను ఒక్కని మాత్రమే ఆశ్రయించు. నేను నిన్ను అన్ని పాపాలనుండి విడిపిస్తాను. శోకించకు) అని నీవు పల్కిన రీతిలోనే నిన్నే శరణంగా చూపించాలని తలచావా?

(కణ్ణనే! ఈతు ఉరైయాయ్) - "సర్వధర్మాన్ పరిత్యజ్య" ఇత్యాది చరమ శ్లోకాన్ని పల్కిన శ్రీకృష్ణుడవైన నీకే "శోకించకు" అని నాకు అభయం ఇవ్వడంలో బాధ్యత ఉన్నది. "మయర్వఱ మది నలమ్" అన్నట్లు భ్రమవిప్రలంభాది దోషరహితమైన జ్ఞానం మొదలైన పలు హితాలను నీకు చేశాము కదా!" అని భగవానుని అభిప్రాయంగా తలచి ఆళ్వార్లు మళ్ళీ అంటున్నారు.

(ఎన్ శెయ్‌తాల్ ఎన్ పడోమ్‌మయామ్) - "నాకు అద్వేషాన్ని కల్గించి, ఆనుకూల్యాన్ని కల్గించి, "మయర్వఱ మది నలమ్"ను కల్గించావు అన్నది నిజమే. నీవు ఇంతకంటే చాలా ఎక్కువగా ఎన్నో హితాలను చేసి, నన్ను కొనిపోయి పరమపదంలోకి చేర్చినా, నన్ను నా వశంలో తిరిగి విడిచిపెట్టినవాడవైతే, నీవు మునుముందుగా నాకు కల్గించిన అద్వేషాన్ని తొలగించుకొని నిన్ను ఎదిరించేవాడనై, పూర్వపు సంసారమండలానికే నేను తిరిగిరానా!" అని అంటున్నారు.

పెరియ : అవ : ఆఱామ్బట్టిల్. (నెఞ్ఞి) "నమ్ పక్కలిలే రుచియై ప్పిఱప్పిత్తు అయోగ్య నెన్దకన్ద తమ్మై చ్చేరవిట్టోమాకిల్, మేలుళ్ళ కార్యమ్ తామే ప్రవర్తిక్కిఱార్" ఎన్ఱు ఈశ్వరనిరున్దానాకక్కొణ్డు వెఱుత్తు చ్చొల్లుకిఱార్,.

(నెఞ్ఞి కాట్టి నీక్కుతియో నిన్బాల్) నెఞ్ఞి కాట్టుకై యెన్ఱుమ్ నీక్కుకై యెన్ఱుమ్ పర్యాయమ్. "మద్యాజీ మాం నమస్కురు" ఎన్న, అర్జుననుక్కు శోకవిషయ మాయిన్ఱిరుత్తే. "నీ ఉన్ కార్యత్తై చ్చెయ్' ఎన్బతు విడ నినైత్తాయిఱే. "ఏష పన్థా విదర్భాణా మేష యాతి హి కోసలాన్" ఎన్ఱు తన్నుడనే కిడన్ద దమయన్తియై ఉడుత్త పుడైవైయిలే ఒరు తలైయై యఱుత్తు, "వళ్ళి యిరు, ఇఙ్గనే పో" ఎన్ఱు విట్టాట్పోలే యిరే తన్ పక్కలిలే న్యస్త భరనానవనై "ఉన్ హితత్తుక్కు నీయే కడవై" ఎన్ఱే. (నిన్బాల్ కరుమా ముఱి మేని కాట్టుతియో) ఎన్ఱుమామ్. "విపృణుతే" ఎన్ఱుమాపోలే. (కరుమా ముఱి మేని) అఞ్ఞనత్తిఱ్ఱుళ్ళుమతి పడైత్త పుఱవాయై నీక్కి ముఱిత్త ముఱిపోలే తిరుమేని నెయ్‌త్తిరుక్కిఱపడి. (మాముఱి) మాన్దళిరెన్ఱ సొకుమార్యత్తై చ్చొల్లి, అతిలే కఱుప్పైయుమ్ కూట్టి, శ్యామమాయ్ సుకుమారమాన తిరుమేనియై నీయే కాట్టి అనుభవిప్పుతియో? (మేనాళ్ కరుమాముఱి మేని కాట్టుతియో) ఎన్ఱుమామ్. (మేనాళతియోమై యెన్ శెయ్యా నెణ్ణినాయ్) ఎన్ఱుమామ్. (మేనాళిత్యాది) పళ్ళియతాక అతియాతే పోరుకిఱ ఎన్నై. ఒరుత్తనుక్కు దిజ్మోహమ్ పిఱన్దాల్ వళ్ళి యతియుమవన్ "నీయే పో? ఎన్నక్కడవతో? వళ్ళి కాట్టి విడక్కడవతో ? "పథఃస్థలితమ్" ఎన్ఱుమ్బడియితే ఎన్ఱుడైయ అవస్థై. (ఎన్ శెయ్యా నెణ్ణినాయ్) "మన్మనా భవ" ఎన్న ప్పార్‌త్తాయో ?

"మామేకం శరణం వ్రజ' ఎన్న ప్పార్‌త్తాయో ? (కణ్ణనే యీతురైయాయ్) "మా శుచః" ఎన్ఱు శొల్లుకై భరమిఱే. (ఎన్ శెయ్‌తాలెన్‌పడోమ్ యామ్) ఎల్లా ఉయర్‌త్తియైయుమ్ శెయ్‌తు పరమపదత్తిలే కొడుపోయ్‌వైత్తాల్ నీ తవిర్‌త్త ప్రాతికూల్యత్తిలే పోయ్ నిల్లేనో ? - ఎన్నై ఎన్‌కైయిలే కాట్టిత్తన్దాల్.*

అరు : ఆఱామ్బట్టు. ఉపాయాన్తరమ్ నీఙ్గుకైక్కుడలో ? ఎన్న, అరుళిచ్చెయ్‌కిఱార్ (మద్యాజీ మామ్) ఇత్యాది. "నిన్బాల్" ఎన్ఱతై క్కేళ్వీ కూట్టుతల్. "మాముఱి" శ్లాఘ్యమాన నీలరత్న ముఱి ఎన్ఱుతల్, మామరత్తిన్ తళిరెన్ఱుతల్. "మేనాళ్"- పళ్ళియతాయ్ ఆసాధారణమాన తిరుమేని". "మా శుచః" ఎన్ఱ ఉనక్కు చ్చొల్లుకై భరమన్ఱో ఎన్ఱపడి, ఉరైయాయ్ ఎన్బానెన్? మయర్వఱ మతినల ముతలా నన్మైకళై ప్పణ్ణినోమే?- ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఎన్ శెయ్‌తాలెన్‌పడోమ్ యామ్) ఎన్ఱు, నీ ఎల్లా నన్మైకళైయుమ్ శెయ్‌తు పరమపదత్తిలే వైత్తాలుమ్, ఎన్నై ఎన్ కైయిలే కాట్టిత్తన్దాల్ అన్ద పరమపదత్తైయుమ్ విట్టు ప్పళ్ళియ ప్రకృతియిలే వన్దు నిఱ్ఱ నెన్ఱు తాత్పర్యమ్. మేల్ వాక్యమ్ పిళ్ళై.•

7. యామే యరు వినైయోమ్ శెయోమ్, ఎన్నెఞ్జినార్
తామే యణుక్కరాయ్ చ్చార్‌న్దొళిన్దార్, - పూమేయ
శెమ్మాతై నిన్ మార్బిల్ శేర్‌విత్తు, ప్పారిడన్ద
అమ్మా! నిన్ పాతత్తరుకు.

పూ మేయ శెమ్ మాతై = తామరపూవులో పొందికగా ఉన్నదై, హిరణ్యవర్ణాన్ని కల్గినదైన లక్ష్మీదేవిని, నిన్ మార్బిల్ = నీ వక్షఃస్థలంలో, శేర్‌విత్తు =(అమృతమథన సమయంలో) చేరి నివసించేటట్లు చేసి, పార్ ఇడన్ద = (ప్రళయకాలంలో) భూమిని గుచ్చి ఎత్తిన, అమ్మా = నా స్వామీ!, నిన్ = స్వామివి అయిన నీయొక్క, పాతత్తు అరుకు = శ్రీపాదాలకు సమీపంలో, ఎన్ నెఞ్జినార్ = నా మనస్సు, తామే = (నా అనుమతి లేకుండానే) తానే స్వయంగా, అణుక్కరాయ్ = (భగవానునకు) అంతరంగమై, శార్‌న్దు ఒళిన్దార్ = చేరిపోయింది, అరు వినైయోమ్ = క్రూరపాపాన్ని కల, యామే = మేమే, శేయోమ్ = చాలా దూరంలో ఉండిపోయాము.

భావదీపిక :- అవ :- యోగ్యత లేనివాడనని తలచి భగవానుని విడచి తొలగిన తమను అతడు తన దగ్గరకు చేర్చుకొన్న విషయాన్ని అయిదవ పాశురంలో ఆళ్వార్లు

---

* ఈ వాక్యం తర్వాతకూడా కొంత వ్యాఖ్యానం ఉండి ఉండాలని అరుంబద వివరాణాన్ని బట్టి ఊహించవచ్చు.

• ఈ అరుంబదానికి అనుగుణంగా వ్యాఖ్యానంలో ఇంకా కొన్ని వాక్యాలుండాలి.

తెలిపారు. ఆఱువ పాశురంలో **"కరు మా ముఴి మేని కాట్టుతియో!"** అని అంటూ భగవానుని తిరుమేనిని దర్శించాలని ఆశపడ్డారు. ఆ ఆశను నెఱవేర్చడంద్వారా వీరి మనస్సుకు తన తిరుమేనిని స్వామి దర్శింపజేశాడు. ఆ మానససాక్షాత్కారంతో తృప్తిని పొందకుండా - "కళ్ళతో చూచిన ఈ తిరుమేనిని ఆలింగనం చేసికోలేదే! నేను ఆశపడినదానికి, లభించినదానికి మధ్య పర్వత - పరమాణువులమధ్య ఉన్నంత వ్యత్యాసం ఉన్నదే! అయ్యో! నా మనస్సు పొందిన అనుభవం నాకు లభించలేదే" అని ఈ పాశురంలో బాధపడుతున్నారు.

వ్యాఖ్యానం :- (యామే అరు వినైయోమ్ శెయోమ్) -నిన్ను కంటితో దర్శించి, ఆలింగనం చేసికోవడానికి వీలులేనట్లున్న మహాపాపాన్ని చేసిన నేను నీకు బహు దూరంలో ఉన్నాను. నావంటి సంసారికి భగవానుని పొందడం అనేది అంత సులభంగా లభిస్తుందా!

(ఎన్ నెఞ్చినార్ తామే అణుక్కరాయ్ చ్చార్న్దొழிన్దార్) - నా మనస్సు అనే పెద్ద మనిషి నా అనుమతి లేకుండానే తానే స్వయంగా భగవానునకు చాలా దగ్గరగా వెళ్ళిపోయారు. అందువల్ల నేను ఆశపడినది లభించకపోయినా, మనస్సుతో అనుభవించే ఫలాన్ని పొందాను. నావలెనే అయ్యోగుణ్ణి అని తొలగిపోకుండా, ముందడుగు వేసిన నా మనస్సు అతని విషయంలో అభినివేశాన్ని పొంది, అనుభవించి, నాకు మానససాక్షాత్కారం అనే ఉపకారాన్ని చేసింది. ఈ విధంగా ఉపకారం చేసినందువల్ల తమ మనస్సును **"నెఞ్చినార్"** అని గౌరవం స్ఫురించేటట్లుగా ఆழ్వార్లు బహువచనంలో పల్కుతున్నారు. ఇక, పాశురంలోని మిగిలిన భాగంలో తాము యోగ్యత లేనివారు అని తొలగిపోవడానికి, మనస్సు అభినివేశాన్ని పొంది ముందడుగు వేయడానికి గల కారణాన్నిగూర్చి ఆழ్వార్లు పల్కుతున్నారు.

(పూ మేయ శెమ్మాతై నిన్ మార్బిల్ శేర్విత్తు) - తామరపూవులో పొందికగా ఉన్నదై, ఎఱ్ఱని రంగును, ఋజుత్వమనే కల్యాణగుణాన్ని కల్గినదైన లక్ష్మీదేవిని నీ వక్షఃస్థలంలో, సముద్రం చిలికినపుడు చేరేటట్లు చేసి. **"అకలకిల్లేన్ ఇఱైయుమ్"** (తిరువాయ్-6-10-10) (క్షణకాలం కూడా విశ్లేషించలేను) అని వక్షఃస్థలంలో నిత్య నివాసం చేసేటట్లుగా నిలిపి- అనే అర్థాన్ని గ్రహించవచ్చు. ఇక్కడ, లక్ష్మీపతిగా ఉండడాన్ని గూర్చి పల్కడంలో తాత్పర్యం ఏమంటే- "లక్ష్మీనాయకుడనే చాలా గొప్పవానిని చాలా తక్కువవాడనైన నేను ఆశ్రయించడం తగునా?" అని నేను తొలగిపోవడానికి, "లక్ష్మీదేవి వక్షఃస్థలంలో ఉండగా, మనం కోల్పోవాలా?" అని నా మనస్సు దగ్గర చేరడానికి అది కారణమైనదని భావం.

(పారిడన్ద) - ప్రళయకాలంలో భూమిని గుచ్చి ఎత్తినవాడు- అని అంటూ వరాహావతారలీల చెప్పబడుతున్నది. "అతిమానుషం అయిన ఈ లీలను చేసినవానిని మనం దరిచేరడం తగునా ?" అని నేను దూరంగా తొలగిపోవడానికి, "నీచులను ఉద్ధరించినవాడైన భగవానుడుండగా నేను కోల్పోనగునా?" అని నామనస్సు దరిచేర డానికి ఇదే కారణమైనది- అని భావం.

(అమ్మా!) - సర్వేశ్వరుడు అనే ప్రాప్తశేషి- అనే అర్థం స్ఫురిస్తుంది. **"సర్వేశ్వరుడు"** అని తలచి నేను దూరం కావడానికి, **"ప్రాప్తశేషి"** అని నా మనస్సు దరి చేదరడానికి ఇదే కారణమని భావం. **"అమ్మా నిన్ పాదత్తరుకు ఎన్ నెఞ్చినార్ తామే అణుక్కరాయ్ చ్చార్న్దొழிన్దార్- యామే అరు వినైయోమ్ శెయోమ్"** - అని అన్వయించాలి.

పెరియ : అవ : **ఏழாమ్బాట్టిల్. (యామే)** అయోగ్య నెన్న కన్న తమ్మై చ్చేరవిట్టా నెన్న నిన్నతు కీழ్. శేరవిట్టాలుమ్ పర్వతపరమాణుక్కళుడైయ శేర్త్తిపోలేయిఱే.

వ్యాఖ్యానమ్ :- (యామే ఇత్యాది) మహాపాపియా ఇరున్న నామ్ దూరియోమ్. సంసారిక్కు భగవల్లాభ మెన్గిఱతు ఓరర్థమో! **(ఎన్నెఞ్చినారిత్యాది)** ఎన్నుడైయ నెఞ్చినార్ పణ్ణిన ఉపకారమిఱే. తన్ స్వరూప మటియాతే మేల్విழுన్దు శెయ్తతొన్టిఱే. **(పూమేయ విత్యాది)** అయోగ్య నెన్న పిఱ్కాలిక్కైక్కుమ్, మేల్విழுకైక్కుమ్ హేతు శొల్లుకిఱతు. **(పూమేయ శెమ్మాతై నిన్మార్పిల్ శేర్విత్తు)** ఎన్న లక్ష్మీపతిత్వముమ్, **(పారిడన్ద)** ఎన్న అతిమానుషచేష్టితత్వముమ్, **(అమ్మా)** ఎన్న సర్వేశ్వరత్వముమ్ పిఱ్కాలిక్కైక్కుమ్ హేతు; పెరియపిరాట్టియార్ తిరుమార్బిలే యిరుక్క నమక్కు ఇழுక్కవేణుమో? ఎన్నుమ్, **(పారిడన్ద)** ఎన్నత్తాల్ తళర్న్దార్ తావళ మెన్నుమ్, **(అమ్మా)** ఎన్న వకుత్తవ నెన్నుమ్ మేల్విழுకైక్కు మితు తానే హేతుక్కళ్. **(అమ్మా నిన్ పాతత్తరుకు ఎన్నెఞ్చినార్ తామే యణుక్కరాయ్ చ్చార్న్దొழிన్దార్).**

*అరు : ఏழாమ్బాట్టు. *ఇప్పాట్టుక్కు "పెరీర్ర తాయ్" ఎన్న పాట్టోడే సజ్గతి. ఇవనుక్కు భగవద్విషయమ్ దూరమో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (సంసారిక్కు) ఇత్యాది. (అర్థమో) - పారుళో. అతు కిడైక్కుమో?- ఎన్నపడి. తామ్ దూరస్థరానాల్ నెళ్ళు కిట్టక్కూడుమో? ఎన్న, అరుళిచ్చెయ్కిఱార్ (తన్ స్వరూపమ్) ఇత్యాది.*

8. అరుకుమ్ శువడుమ్ తెరివుణరోమ్, అన్బే
పెరుకు మిడు వెన్ పేశిర్, - పరుకలామ్

---

* "ఇతుక్కు" - అని పాఠాంతరం.

పణ్బుడైయీర్ పారళన్దీర్ పావియేమ్ కణ్ కాణ్బరియ,
నుణ్బుడైయీర్ నుమ్మై నుమక్కు

పరుకలామ్ పణ్బు ఉడైయీర్ = ((ద్రవపదార్థంవలె) పానం చేయతగినవి అయిన గుణాలను కల ఓ స్వామీ!, పార్ అళన్దీర్ = లోకం అంతా కొలిచినవాడా!, పావియేమ్= మిక్కిలి పాపాన్ని కల్గినవారం అయిన మాయొక్క, కణ్ కాణ్బు అరియ = కళ్ళతో చూడడానికి వీలుకాని రీతిలోని, మణ్బు ఉడైయీర్ = సూక్ష్మస్వభావాన్ని కలవాడా!, నుమ్మై = నిన్ను, అరుకుమ్ శువడుమ్ = సమీపించడాన్ని, (దానికి) ఉపాయాన్ని, తెరివు ఉణరోమ్ = విచారించి తెలియలేము, నుమక్కు = నీ విషయంలో, అన్బు = మాకు ప్రీతి, మిక పెరుకుమ్ = చాలా వృద్ధి అవుతున్నది, ఇతుఎన్ = దీనికి ఏం కారణం?, పేశీర్ = నీవే పల్కు.

భావదీపిక :- అవ : నీవు నాచే ఆలింగనం చేసికోబడేటట్లుగా చేజిక్కకుండా ఉన్నపుడే మనస్సులో సాక్షాత్కరించడంవల్ల చేతికి చిక్కినట్లుగా ఉన్నావు. దీనికి కారణాన్ని చెప్పు- అని ఇందులో అంటున్నారు.

వ్యాఖ్యానం :- (అరుకుమ్ శువడుమ్ తెరివుణరోమ్) - నీకు సమీపంలో రావడానికి వీలు కాలేదు. నీ మాధుర్యాన్నికూడా చక్కగా అనుభవించడానికి సాధ్యం కాలేదు. నీకు సమీపంలోనే ఉండి నీ మాధుర్యాన్ని మొత్తం అనుభవించి, పన్నెండేళ్ళు అయోధ్యలో దగ్గరలో ఉన్న సీతాదేవి వలె, నీతో బాహ్యసంశ్లేషాన్ని పొంది, నీ మాధుర్యాన్ని తెలిసే ఫలాన్ని పొందలేకపోయాను- అని భావం. లేక, **"శువడు"** అనే పదానికి ఉపాయమని అర్థం చెప్పి, "నీకు సమీపంలో రావడం, అందుకు తగిన ఉపాయాన్ని తెలియలేను" అని తెలుపుతున్నారనికూడా చెప్పవచ్చు.

(అన్బేపెరుకుమ్ మిక ఇతు ఎన్ పేశీర్) - అయినా నీ విషయంలో దాసునకు ప్రేమ చాలా వృద్ధి అవుతున్నాయి. దీనికి గల కారణమేమో చెప్పు.

(పరుకలామ్ పణ్బుడైయీర్) - "తేనుమ్ పాలుమ్ నెయ్యుమ్ కన్నలుమ్ అముదు మొత్తే" (తిరువాయ్ -2-3-1) (తేనె, పాలు, నేయి, కలకండ, అమృతం సమంగా చేరిన) అనే రీతిలో మాధుర్యం అతిశయించిన తేనె, పాలు, నేయి మొదలైన ద్రవద్రవ్యాలు కలిసినట్లుగా మాధుర్యం మించి ఉన్నందున -**"పరుకలామ్ పణ్బు"** అని అంటున్నారు. నీ మాధుర్యాన్ని చూచేటపుడు నోటితో పానం చేయదగిన రసాన్ని కల ద్రవవస్తువులవలె ఉన్నావు. **"పణ్బు"** అనేది రసాస్వాదనలోని సౌలభ్యాన్ని తెలుపుతున్నది.

(పారళన్దీర్) - లోకాలను అన్నిటినీ కొలవడంద్వారా నైన పేర్కొన్న సౌలభ్యాన్ని అందఱు అనుభవించేటట్లుగా చేశావు. ఈ రెండు సంబోధనలద్వారా భగవానుడు తమకు మనస్సుతో అనుభవించేటట్లుగా సులభుడై ఉన్నాడు- అని పల్కుతూ తమకు భక్తి చాలా ఎక్కువగా వృద్ధి అయినందులకు గల కారణాన్ని ఆళ్వార్లు తెలుపుతున్నారు.

(పావియేమ్ కణ్ కాణ్బరియ నుణ్ పుడైయీర్) - "నిన్ను సాక్షాత్తు దర్శించలేని రీతిలో మహాపాపాన్ని చేసిన మాయొక్క నేత్రాలతో చూడలేనట్లు సూక్ష్మమైన స్వభావాన్ని కలవాడవై ఉన్నావు" అని అంటున్నారు. ఈ సంబోధనద్వారా **"అరుకుమ్ శువడుమ్ తెరి వుణరోమ్"** అనే దానికి కారణాన్ని తెలుపుతున్నారు.

(నుమ్మై నుమక్కు) - పాశురం చివరలో గల **"నుమ్మై నుమక్కు"** అనే పదాలకు ఏవిధంగా అన్వయం? అని నంజీయర్ పిళ్ళై తిరునత్తైయూర్ అరైయర్‌ను ప్రశ్నించినపుడు ఆ ఆచార్యులు -**"నుమ్మై అరుకుమ్ శువడుమ్ తెరివుణరోమ్, నుమక్కు అన్బే పెరుకుమ్ మిక, ఇతు ఎన్‌పేశీర్"** అని అన్వయించి చూపి అర్థాన్ని చెప్పారట. ఆచార్యహృదయం నాల్గవ ప్రకరణంలో (పదవ సూత్రంలో) **"అరుకుమ్ శువడుమ్ పోలే"** అనే చోట వ్యాఖ్యానాన్ని అనుగ్రహించిన శ్రీమణవాళమహాములు **"ఉమ్ముడైయ అరుకు వరుతల్, ఉమ్ముడైయ శువడఱితల్ శెయ్యాతిరుక్క ఉమ్మళవిల్ స్నేహ మానతు అఱమిక్కు వారానిఱ్కిన్ఱతు. ఇతుక్కు అడి అరుళిచ్చెయ్యవేణుమ్"** అని ఈ పాశురానికి అర్థాన్ని అనుగ్రహించడాన్ని ప్రకృతంలో గమనించాలి.

పెరియ : అవ : ఎట్టామ్బాట్టిల్. (అరుకుమ్) నీర్ కైక్కెట్టాతే యిరుక్కచ్చెయ్‌తే, కైపుకున్దాఱ్పోలే యిరానిన్ఱీర్; ఇతుక్కడి శొల్లి రెన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- (అరుకుమ్ శువడుమ్ తెరివుణరోమ్) పన్నీరాణ్డు కలన్ద పిరాట్టియైప్పోలే ఉమ్మోడే కలన్ద ఉమ్ముడైయ శువడఱికిఱిలోమ్. నీర్ వరుకైక్కు చ్చువడఱికిఱిలో మెన్ఱ మామ్, (అన్బిత్యాది) ఆకిల్ ఉమక్కన్బు మికా నిన్ఱతు; ఇతుక్కడి శొల్లీర్. (పరుకలామ్ పణ్బుడైయీర్) "పరుకలామ్" ఎన్ఱ ఒరు ద్రవద్రవ్యత్తై చ్చొల్లు మాప్పోలే శొన్న పడియెన్! పరుకలామ్ నీర్మైయుడైయీర్! (పారళన్దీర్) శొన్న నీర్మైక్కుదా హరణమ్. (పావియేమ్ కణ్ణిత్యాది) పావియోమా యిరున్ద ఎఱ్ఱళ్ కణ్ణాల్ క్కాణప్పోకాత వైలక్షణ్యత్తై యుడైయీర్! (నుమ్మై నుమక్కు) నుమ్మై అరుకుమ్ శువడుమ్ తెరివుణరోమ్ నుమక్కు అన్బే పెరుకుమ్ మిక ఇతు వెన్ పేశీర్) ఇతు జీయర్‌పిళ్ళై తిరునత్తైయూరరైయర్ పక్కల్ కేట్టతాక పిళ్ళై యరుళిచ్చెయ్‌తార్.

అరు : ఎట్టామ్బాట్టు. 'అడైయాళము మఱియోమ్' ఎన్నెయాలే కైక్కొట్టామైయుమ్, 'అన్బే పెరుకుమ్' ఎన్నెయాలే కైపుకున్దమైయుమ్ తోన్ఱుకిఱతు. అరుకుమ్ శువడుమ్ కలన్దు అత్తాల్ వరు మడైయాళ మఱియో మెన్ఱుతల్, కిట్టుకైక్కడైయాళ మఱియో మెన్ఱుతల్. "నుణ్బు" మణ్ణిమైయాయ్, అత్తాల్ వైలక్షణ్యమ్.* ఇవై అఱివన్ ఎన్ఱ వాక్యమ్ తెరియాతు. పిళ్ళైయుమ్.

9. నుమక్కడియో మెన్ఱెన్ఱు నొన్దురైత్తెన్?, మాలార్
తమక్కువర్తామ్ శార్వరియరానాల్, - ఎమక్కిని
యాతాను మాకిడుకాణ్ నెఞ్చే!, అవర్ తిఱత్తే
యాతానుమ్ శిన్దిత్తిరు

నెఞ్చే = ఓ మనసా!, అవర్తామ్ = సర్వేశ్వరుడైన అతడు, శార్వు అరియర్ ఆనాల్ = దరిచేరడానికి సాధ్యం కానివాడైతే, నుమక్కు అడియోమ్ = స్వామి అయిన నీకు మేము దాసభూతులం కదా !, ఎన్ఱు ఎన్ఱు = అని పలుమార్లు, నొన్ద = బాధపడి, మాలార్ తమక్కు = చాలా గొప్పవాడైన అతనికి, ఉరైత్తు ఎన్ = చెప్పి ఏం ప్రయోజనం?, ఎమక్కు = (అతని సొత్తు అయిన) మనకు, ఇని = ఇకపై, యాతానుమ్ ఆకిడుకాణ్= ఏమయినా కానీ, అవర్ తిఱత్తే = అతని విషయంలో, యాతానుమ్ =దేనినో ఒకటిని, శిన్దిత్తు ఇరు = తలుస్తు ఉండు.

భావదీపిక :- అవ : నేరుగా దర్శించాలి అనే అభిలాష తీరనందువల్ల తమ మనస్సును ఉద్దేశించి - "ఓ మనసా! మనం మన పళ్ళను చూపిస్తూ అతనిని అర్థించి ఏం ప్రయోజనం? అతడు దర్శనాన్ని అనుగ్రహించేవాడుగా తోచడం లేదే!" అని ఆశ వదలి పల్కిన ఆళ్వార్లు. కొంచెం పరిశీలించి చూడగానే, ఇంతమాత్రంతో భగవానుని విడచి తొలగిపోవడానికి వీలు కాదు -అని భావించి, "అతడు అనుగ్రహించినా, ఏవగించుకొని పక్కకు తోసినా నీవు అతని విషయంలోనే దేనినైనా భావించి నమ్మకంతో ఉండు" అని తమ మనస్సుతో అంటున్నారు.

వ్యాఖ్యానం :- (నుమక్కు అడియోమ్ ఎన్ఱెన్ఱు) - "నీకు దాసుణ్ణి నేను" అని ఒక పర్యాయం పల్కడమే అతడు అనుగ్రహించడానికి చాలు. అతడు సహజమైన సంబంధాన్ని కల్గినవాడు కనుక, దానిని పలుసార్లు పల్కడం అతని మనస్సును బాధించడానికికదా కారణం అవుతుంది.

---

* ఈ అరుంబద వివరణానికి మూలమైన వ్యాఖ్యానవాక్యం లుప్తమైనది.

(నొన్దురైత్తు ఎన్) - అతనిని సాక్షాత్తుగా దర్శించాలి- అనే త్వరతో దీనిని పలు మార్లు చెప్పినా నిష్ఫలం అయినది. **"ఆర్తో వా యది వా దృప్తః పరేషాం శరణాగతః, అరిః ప్రాణాన్ పరిత్యజ్య రక్షితవ్యః కృతాత్మనా"** (రామా- యుద్ధ- 18-28) (శరణు పొందిన శత్రువు. బాధవల్ల శరణు పొందిన ఆర్తుడైనా, అరకొఱ అయిన మనస్సుతో శరణు పొందిన దృప్తుడైనా, శరణాగత రక్షణలో స్థిరమైన మనస్సును కలవాడు తన ప్రాణాలను విడిచి అయినా ఆ శరణాగతుని రక్షించాలి) అని భగవానుడు పల్కినదికూడా అసత్యమైపోయిందే! **"మేలార్ తమక్కు నొన్దు ఉరైత్తు ఎన్"** అని అన్వయించి అర్థాన్ని చెప్పాలి. **"మేలార్"** - చాలా గొప్పవారు. మనతో కలిసినపుడు మనవద్ద "మీ దాసులం" అని అనడం, బాధపడి పల్కడం, పళ్ళను చూపించడం మొదలైన పనులను చేసిన చాలా గొప్పవాడైన అతనికి (భగవానునకు) ఇపుడు అతని దగ్గర ఆ పనులను అన్నిటినీ మనం చేసి ప్రయోజనం లేదు- అని భావం.

(అవర్తామ్ శార్వరియరానాల్) - కలసినపుడు మనకు విధేయుడై, పరతంత్రుడై ఉన్నవాడు ఇపుడు దరి చేరడానికి వీలు లేనివాడయ్యాడు. అతడు "సరే" అని భావించినపుడే సాక్షాత్తుగా దర్శించాలనే మన ఆశ ఫలిస్తుంది. ఆ విధంగా అతడు అనుకోనపుడు "నీకు శేషభూతులం" అని ఎన్నిసార్లు నోరు నొప్పి పుట్టేటట్లుగా పల్కినా ప్రయోజనం లేదు- అని పాశురం పూర్వార్ధం లోని తాత్పర్యం. "అయితే, అతనిని విడచిపెట్టవచ్చునుకదా" అని మనస్సు తలచినట్లుగా భావించి, ఉత్తరార్ధాన్ని ఆళ్వార్లు పల్కుతున్నారు.

(ఎమక్కు ఇని యాతానుమ్ ఆకిడుకాణ్ నెఞ్చే) - అతనిని (భగవానుని) ఈ శరీరంతో సాక్షాత్తుగా దర్శించి, కౌగలించుకోవాలి అని ఆశపడ్డ నాకు అది లభించదు అని తెలిసిన తర్వాత, అతనిని కోల్పోయినా ఒకటే; పొందినా ఒకటే. ఆకలి అయినపుడు దొరకని అన్నం తర్వాత దొరికితే ఏం లాభం? **"కొమ్మై ముళైకళ్ ఇడర్ తీర కోవిన్దఱ్కు, ఓర్ కుఱ్ఱివల్ ఇమ్మై ప్పిఱవి శెయ్యాతే ఇని ప్పోయ్ చ్చెయ్యుమ్ తవన్దాన్ ఎన్?"** (నాచ్చి. తిరు-13-9) (పెరిగి పెద్దవైన నా స్తనాల బాధ తీరేటట్లు గోవిందునకు అద్వితీయ అంతరంగకైంకర్యాన్ని ఈ జన్మలోనే చేయకుండా, ఇక పోయి చేసే తపస్సు ఎందుకోసం) అనే గోదాదేవివలె అంటున్నారు. "వచ్చినపుడు వస్తాడులే" అని సహించి ఉండకుడదా? అని అంటే, అతనిని పొందనపుడు ప్రాణాలను ధరించగల్గినవారం అయితే సహించి ఉండవచ్చు. అతనిని విశ్లేషిస్తే ప్రాణాలను నిలుపుకోలేని మనం సహించి ఉండగలమా? అని భావం. **"ఈర్ష్యారోషౌ బహిష్కృత్య భుక్త శేష మివోదకమ్, నయ మాం వీర! విస్రబ్ధః పాపం మయి న విద్యతే"** (రామా- అయో- 27-8) (ఓ

వీరా! అసూయ, కోపం - అనే ఈ రెండిటిని తాగి విడిచిన నీటినివలె విడిచిపెట్టి, నా మాటను నమ్మి నన్ను పిలుచుకొని పో. నిన్ను విశ్లేషించడానికి కారణం అయిన పాపం నాలో లేదు) అని సీతాదేవికూడా భగవానుని విశ్లేషించి, తాను ప్రాణధారణ చేయడం సాధ్యం కాదు అని అన్నది కదా! (ఇక ప్రమాణంగా ఉట్టంకింపబడ్డ ఈ శ్రీరామాయణ శ్లోకం వ్యాఖ్యానింపబడుతున్నది)

అరణ్యంలో క్రూరమృగాలు, రాక్షసులు ఉంటారు సుకుమారిని అయిన నిన్ను తీసికొని పోవడం వీలు కాదు'' అని శ్రీరాముడు అనగా, ప్రేమవల్ల కల్గిన కోపంతో అతనికి బదులిస్తూ సీతాదేవిపల్కిన శ్లోకం ఇది. **(ఈర్ష్వారోషౌ బహిష్కృత్య) -** (ఈర్ష్వను, అసూయను విడచిపెట్టి) ''శ్రీరాముడు అరణ్యానికి వెళ్ళేటపుడు సీతకూడా వెంట వెళ్ళింది.'' అని నాకొక అతిశయం కల్గుతుందనే కారణంతో నీకు ఇంతటి కోపం, ఈర్ష్య కలగాలా? ''తండ్రి మాటను అంగీకరించి రాముడు అరణ్యానికి వెళ్ళాడు'' అనే నీకొక గొప్పతనం కలిగేటట్లే, ''భర్తను అనుసరించి సీత అరణ్యానికి వెళ్ళింది'' అనే ఒక గొప్పతనం నాకు కలుగకూడదా? ''పెద్దలను అనుసరించాడు'' అనే గొప్పతనం నీకే తగినదా? నాకు తగదా?

(ఈర్ష్వారోషౌ బహిష్కృత్య భుక్తశేష మివోదకమ్) - నీవు వశిష్ఠుని శిష్యుడవు, గొప్ప జ్ఞానివి, తాగిన తర్వాత పాత్రలో మిగిలిన నీటిని బహిష్కరించేటట్లే, ఈర్ష్వను, కోపాన్ని నీవు తొలగించుకోవద్దా !'' - అని భావం.

(నయ మామ్) - నన్ను తీసికొనిపో. ఈర్ష్వను, కోపాన్ని తొలగించుకొంటే ఇతరుల మంచికోసం పాటుపడతావు. అందువల్ల నన్ను నీతో తీసికొనిపో.

(వీర) - ఇతరుల మంచిని సహించేవాడవైనపుడు, నీ వీర్యంలో కొఱత ఉంటే, నన్ను పిలుచుకొని పోవడంలో జంకవచ్చు. నీవు మహావీరుడవు కనుక, ఆ అవకాశం లేదు.

(విస్రబ్ధ:) - నామాటలో నమ్మికను కల్గినవాడవై- అని అర్థం. అరణ్యంలో కూడా నన్ను రక్షించగల్గిన సామర్థ్యం నీకు ఉన్నది అనే విషయం నీకే తెలుసు. నేను ''నన్ను పిలుచుకొని పోవాలి'' అని పల్కిన మాట యథాలాపంగా చెప్పినది కాదు. మనఃపూర్వకంగా పల్కినది. అందువల్ల నా మాటలో నమ్మకాన్ని పెట్టుకొని నన్ను పిలుచుకొని పో, ''పలు కష్టాలను ఓర్చి, అరణ్యానికి పోవడంకంటే శ్రమ లేని నగరంలో నివసించవచ్చుకదా!'' అని శ్రీరాముని భావంగా తలచి, తరువాత సీతాదేవి అంటున్నది.

(పాపం మయి న విద్యతే) - నిన్ను వీడి నేను బతుకలేను. కనుక, నిన్ను విశ్లేషించి దుఃఖాన్ని పొందడమనేది లేదు, అందువల్ల దానికి కారణం అయిన పాపం

కూడా నాకు లేదని భావం. (ఇంతవరకు శ్రీరామాయణ ప్రమాణశ్లోకం వ్యాఖ్యానింప బడిన తరువాత, ఇక పాశురంలోని మిగిలిన భాగం వ్యాఖ్యానింప బడుతున్నది).

(అవర్తిఱత్తే యాదానుమ్ శిన్దిత్తు) - 'అతనిని పొందినా సరే, కోల్పోయినా సరే. రెండూ ఒకటే - అని భావించవచ్చునా? మన సత్త కోసం అయినా అతడు కావాలికదా?'' అని మనస్సు ప్రశ్నించగా, ''మన సత్త కోసం అతనిని పొందవలసిన పని లేదు.అతని శరీరంగానే మనం ఉన్నందువల్ల అతడుంటే, మనం కూడా ఉంటాము. ఇక, కాలక్షేపంకోసం అతని విషయంలో ఏదయినా చింతిస్తూ ఉండు'' అని అంటున్నారు. ''నీవు నాకు అక్కఱ లేదు'' అని అతడు అంటే, ఆ మాటను తలుస్తూనే ఉన్నా చాలు; మనం ఉజ్జీవించవచ్చు. **''పావి నీ యెన్ఱ ఒన్ఱు శొల్లాయ్ పావియేన్ కాణవన్దే''** (తిరువాయ్-4-1-3) (పాపిని అయిన నన్ను చూడాలని వచ్చి, **''నీవు పాపివి''** అనే ఒక మాటను చెప్పు) అని ఈఆళ్వార్లు తిరువాయ్మొళిలో అనుగ్రహించడం, **''ఒరు శొన్ఱు మెయ్మ్మై శొల్లి ముకమ్ నోక్కి విడైతాన్ తరుమేల్ మికనన్ఱే''** (నాచ్చి.తిరు. 13-9) (ఒకనాడు నా మాటాన్ని చూచి నిజం పల్కి **''నీవు నాకు వడ్డుపో''** అని పల్కినా చాలు) అని గోదాదేవి పల్కడంకూడా ఇక్కడ అనుసంధేయం.

పెరియ : అవ : ఒన్ఱుతామ్బాట్టిల్. (నుమక్కిత్యాది) పల్ పన్నిరణ్డుమ్ కాట్టినాలుమ్ ప్రయోజన మిల్లై ఎన్గిఱతు.

వ్యాఖ్యానమ్ :- (శెన్ఱిత్యాది) వెన్ఱరకెన్ఱు అకలుకైక్కు ప్పేర్, సంసారత్తుక్కుమ్ పేర్; అఱివార్క్కు నరకమావతు- సంసారమితే. (ఇన్ఱిత్యాది) నినైవిన్ఱిక్కే ఎన్నుడైయ నెఞ్జిలే నెరుక్కుణ్డతు. (అన్ఱిత్యాది) ఇన్ఱిఙ్గు ఎన్నెఞ్చాలిడుక్కుణ్డతు. పూమియుమ్,

పూమియడైయ చ్చూழ్న్ద జలజ్గళుమ్ ముత్తైయుమ్బుడి పరమ్బిన మేఘమ్బోలే శ్యామమాన వడివై యుడైయవనుడైయ తిరువడికళ్ ఎన్నెఞ్జిలే ఇడుక్కుణ్డతు.

*అరు : ఇరుపత్తోరామ్బాట్టు. "ఇడుక్కుణ్డ" ఎన్నత్తై ప్ప**ర్**ర్ర అవతారికై అరుళిచ్చెయ్ కిఱార్ (ఓరిడత్తిల్) ఇత్యాది. ఎన్నెఞ్జిలే అకప్పడుకైయాలే పుఱమ్బేపోక త్తిరువడికళుక్కు అవకాశ మిల్లామైయాలే, సంసారికల్ ఓరిడత్తిల్పోకాతపడి నిశ్శేషమాక త్తిరువడికళై ఉళ్ళే గ్రహిక్కిఱో మెన్దాలుమ్ ఇని ప్పోకాతెన్దపడి. (అఱు ప్పారురువమ్ పార్ వళైత్త నీరురువమ్ కణ్ పుదైయ-తాన్ నిమిర్త్త కారురువన్ కాల్ అఱు చ్చెన్ఱు వెమ్ నరకిల్ శేరామల్ కాప్పతఱ్కు ఇన్ఱిఱు ఎన్నెఞ్జాల్ ఇడుక్కుణ్డ) ఎన్దన్నయమ్.*

22. కాలే పాత త్తిరిన్దు క*ర్ర్*ర్రువరా మిననాళ్,
మాలార్ కుడిపుకున్దార్ ఎన్మనత్తే, - మేలాల్
తరుక్కు మిడమ్ పాట్టినొడుమ్ వల్వినైయార్ తామ్, వీ*ర్ర్*ర్ర
రుక్కు మిడమ్ కాణాతిళైత్తు.

మాలార్ = చాలా గొప్పవాడైన సర్వేశ్వరుడు, ఎన్ మనత్తే = నా మనస్సులో, కుడి పుకున్దార్ = తన పరికరాలతో, (పరిజనాలతోపాటు వచ్చి చేరారు), మేలాల్ = పూర్వకాలంలో, తరుక్కుమ్ = బాధించిన, ఇడమ్ పాట్టినొడుమ్ = ఐశ్వర్యగర్వంతో, వల్ వినైయార్ = చాలా కఠినమైన పాపం అనే పెద్దమనిషి, తామ్ వీ*ర్ర్*ర్రరుక్కుమ్ ఇడమ్ కాణాతు = తాము సుఖంగా నివసించడానికి చోటు తెలియకుండా, ఇళైత్తు = బలం లేనివారై కృశించి, కాలే పాద తిరిన్దు = కాళ్ళు విఱిగేటట్లుగా తిరిగి, ఇన నాళ్= ఈ కాలంలో, కత్తువరామ్ = పిలుస్తున్నారు.

భావదీపిక :- అవ : ఈ విధంగా అతడు నా మనస్సులోకి వచ్చి నివాసం ఏర్పరచుకొన్న తరువాత నేను అతనిని పొందడానికి అడ్డుగా ఉన్న నా కర్మలు నా మనస్సును విడచి నిలచి ఉండదగిన ఏ చోటు చూడలేక తిరిగి, కాలు నొప్పిపుట్టేటట్లు పరిభ్రమించి, తడబడి ఇపుడు ఆక్రందిస్తున్నవి - అని అంటున్నారు.

వ్యాఖ్యానం :- (మాలార్ కుడి పుకున్దార్ ఎన్ మనత్తే) - "అరవత్త మళియినోడుమ్ అ*ళ్ళ*కియ పాఱ్కడలోడుమ్ అరవిన్దప్పావై యుమ్ తానుమ్ అకమ్బుడి వన్దు పుకున్ద" (పెరియా. తిరు. 5-2-10) (శేషశయనంతో, అందమైన క్షీరాబ్ధితోపాటు తాను, లక్ష్మీదేవి నా మనస్సులోకి ప్రవేశించి) అనే రీతిలో సర్వేశ్వరుడు తన పరివారాలతో నా మనస్సులోకి వచ్చి నివాసం ఏర్పరచుకొన్నాడు.

(మేలార్ తరుక్కుమ్ ఇడమ్ పాట్టినొడుమ్ వల్ వినైయార్ తామ్ ఇననాళ్ వీ*ర్ర్*ర్రరుక్కుమ్ ఇడమ్ కాణాతు ఇళైత్తు కాలే పాదత్తిరిన్దు కత్తువరామ్) అనాది కాలంగా మనలను బాధపెట్టిన గర్వంతోకూడిన చాలా కఠినమైన పాపాలు ఇపుడు తాము ముందు రీతిలో రాజ్యంచేస్తూ ఉండడానికి తగిన చోటు ఏదో తెలియక, కృశించిపోయి, కాళ్ళు నొప్పిపుట్టేటట్లు తిరిగి ఆక్రందిస్తూ పరిభ్రమిస్తున్నాయి. **"తరుక్కుమ్"** అనే పదం బాధను పొందడాన్ని సూచిస్తుంది. **"ఇడమ్ పాడు"** అనే పదం ఐశ్వర్యగర్వాన్ని సూచిస్తుంది. **"వీ*ర్ర్*ర్రరుక్కై"** - **"వీఱు తో*ర్ర్*ర్రరుక్కై"** - పాలిస్తూ ఉండడం -అని భావం. పాపంయొక్క కాఠిన్యాన్ని భావించి **"వల్ వినైయార్"**అని బహువచనంలో నిందార్థకంగా అన్నారు.

పెరియ : అవ : ఇరుపత్తిరణ్డామ్బాట్టిల్. **(కాలే)** నమ్ముడైయ ప్రాప్తిప్రతిబన్ధకమాన కర్మఙ్గళ్ కాల్ పొతుమ్బుడి తడుమాఱి క్కూప్పిట్టు త్తిరియు మత్తనైయిఱే ఇననాళ్" - ఎన్గిఱార్

వ్యాఖ్యానమ్ :- **(మాలారిత్యాది) "అరవత్త మళియినోడుమ్"** ఇత్యాదిప్పడియే సర్వేశ్వరన్ ఎన్ మనస్సిలే పుకున్దాన్. **(మేలాలిత్యాది)** పణ్డు నమ్మై హింసిత్తుప్పోన్ద అళవుడైమైయోడుకూడ వల్వినైయార్ విస్తృతమాక ఇరుక్కు మిడమ్ కాణాతే ఇళైత్తు క్కాల్ తేయుమ్బుడి తడుమాఱి క్కూప్పిట్టు క్కొడుతిరియు మత్తనైయిఱే ఇననాళ్.

*అరు : ఇరుపత్తిరణ్డామ్బాట్టు. (పొతుమ్బుడి)- నెడిక్కుమ్బుడి. ముళ్ళుతై క్కెయుమామ్. తరుక్కుతై- నెరుక్కుతైయాయ్, హింసితై. (ఎన్మనత్తే మాలార్ కుడి పుకున్దార్- వల్వినైయార్ తామ్ మేలాల్ తరుక్కు మిడమ్ పాట్టినొడుమ్ వీ*ర్ర్*ర్రరుక్కు మిడమ్ కాణాతిళైత్తు కాల్ పాత త్తిరిన్దు ఇవనాళ్ క*ర్ర్*ర్రువరామ్)* ఎన్దన్నయమ్.

23. ఇళైప్పా యిళైయాప్పాయ్ నెఞ్జమే! శొన్నేన్,
ఇళైక్క నమన్ తమర్కళ్ ప*ర్ర్*ర్ర, - ఇళప్పెయ్త
నాయ్ తన్దు మోతామల్ నల్కువాన్ నల్కాప్పాన్,
తాయ్ తన్నై యెవ్వుయిర్క్కుమ్తాన్.

నమన్తమర్కళ్ = యమదూతలు, ఇళైక్క ప*ర్ర్*ర్ర = పట్టినపుడే బలం లేనివార మయేటట్లు బలహీనులుగా పట్టి, ఇళైప్పు ఎయ్త = ఇంకా బలం కోల్పోయేటట్లుగా, నాయ్ తన్దు మోతామల్ = కుక్కలను విడచి (మనలను) బాధించకుండా ఉండేటట్లుగా, నల్కువాన్ = రక్షించేవాడైనా సరే, నల్ కాప్పాన్ = రక్షించనివాడైనాసరే, ఎవ్వుయిర్క్కుమ్ =ప్రాణులందఱికి, తాన్ తాయ్ తన్నై = తానే తల్లిగా, తండ్రిగా

కాగలడు, నెఞ్చమే = మనసా !, ఇళైప్పాయ్ = అతనిని పొందకుండా, తపించి పోయినా పో, ఇళైయాప్పాయ్ = (అతనిని పొంది) తపించకుండా ఉన్నాసరే, శొన్నేన్ = (ఈ అరుదైన అర్థాన్ని నీకు) ఉపదేవించాను.

భావదీపిక : అవ : "నీవు అతనిని ఆశ్రయించినా, ఆశ్రయించకపోయినా అతడు రక్షకుడు గానే ఉంటాడు. అదే విధంగా, అతడు రక్షించినా, రక్షించకపోయినా అతనిని ఆశ్రయించి ఉండడం నీ బాధ్యత'' అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (ఇళైప్పాయ్ ఇళైయాప్పాయ్) అతనిని ఆశ్రయించకుండా మనస్తాపాన్ని పొందినా పొందు; అతనిని పొంది బాధను పొందకుండా ఉన్నా సరే. లేక, "విషయాలను ఆశ్రయించి బాధను పొందినా పొందు. లేక, అతనిని (భగవానుని) ఆశ్రయించి బాధను పొందకుండా ఉన్నా ఉండు'' అనే అర్థాన్ని కూడా గ్రహించవచ్చు.

(నెఞ్చమే! శొన్నేన్) - "మనసా! నేను నీకు మంచిని చెబుతున్నాను, విను. భగవానుడే సకలవిధబంధువు అనే ఈ ఉపదేశం ఎవరికి కావాలన్నా చెప్పదగినది కాదు. యోగ్యతను కలవారికే చెప్పదగిన రహస్యార్థం ఇది. దానిని నీకు చెబుతున్నాను విను. "అతడు మనలను రక్షించకుండా ఉన్నాడే'' అని మనస్సుయొక్క అభిప్రాయంగా తలచి, "అతడు మనలను రక్షించినా, రక్షించకపోయినా సహజబంధువైన సర్వరక్షకుడతడే - అనేది ఎవరివల్ల దాచలేనిది'' అని ఆళ్వార్లు అంటున్నారు ఇకపై.

(ఇళైక్క నమన్ తమర్కళ్ పన్ఱి) - నరకానికి తీసికొనిపోయి యమదూతలు ఈ జీవుని పట్టుకొన్నపుడు, పట్టుకొనే సమయంలోనే ఇతడు చాలా శ్రమపడి పోయేటట్లుగా పట్టుకొంటారనే విషయాన్ని దీనిలో తెలుపుతున్నారు.

(ఇళైప్పెయ్తు నాయ్త్తు మోదామల్) - నరకానికి తీసికొని పోయిన తరువాత ఇతడు ఇంకా బాధపడేటట్లుగా ఇతనిపై కుక్కలను విడచి ఇతనిని కొట్టకుండా ఉండేటట్లు.

(నల్కువాన్ నల్కాప్పాన్) - భగవానుడు మనలను రక్షించినా సరే, రక్షించక పోయినా సరే.

(తాయ్ తన్నై యెవ్వుయిర్క్కుమ్ తాన్) -ఏ స్థితిలో అయినా తల్లి, తండ్రి మొదలైన అన్నివిధాలైన బంధువుగా ఉండి అందటిని రక్షించేవాడతడే. రక్షించే అతడు ఒక సమయంలో రక్షించకుండా విడిచి వేశాడనే ఒక కారణాన్ని చూపి, రక్షకులు కానివారిని ఆశ్రయించడానికి వీలుకాదు కదా! **"కళైవాయ్ తుస్బమ్ కళైయాతొళ్ఱివాయ్ కళైకణ్ మఱ్ఱిలేన్"** (తిరువాయ్- 5-8-8) (నా దుఃఖాన్ని తీర్చు, తీర్చకపో. నాకు నీవు తప్ప ఇంకొక రక్షకుడు లేరు) అని అంటూ ఆళ్వార్లు పలికారుకదా! "నీవు ఆశ్రయించినా, ఆశ్రయించకపోయినా అతడు నిన్ను రక్షిస్తున్నాడు. అదేవిధంగా, అతడు రక్షించినా, రక్షించకపోయినా నీవు అతనినే రక్షకంగా గ్రహించాలి'' అని భావం.

పెరియ : వ్యాఖ్యానమ్ : ఇరుపత్తు మూన్ఱామ్బట్టిల్. (ఇళైప్పాయిత్యాది) పఱ్ఱువాయ్, పఱ్ఱాతొళ్ఱివాయ్. అవనై ప్పఱ్ఱిలుమ్ పఱ్ఱు, విషయత్తై ప్పఱ్ఱిలుమ్ పఱ్ఱు. (నెఞ్చమే శొన్నేన్) "ఈశ్వరనే సర్వవిధబన్దు" ఎన్నుమిడ మొరుత్తరుక్కుమ్ శొల్లుమతన్టు. అత్తై ఉనక్కు చ్చొన్నేన్ (ఇళైక్క విత్యాది) ఇళైక్కుమ్బడి క్కీడాక నాయ్కళై విట్టు మోతాతపడి; (నల్కువాన్ నల్ కాప్పాన్) రక్షిక్కిలుమ్ రక్షిక్కిఱాన్, రక్షియా తొళ్ళియిలు మొళ్ళికిఱాన్. (తాయ్ తన్నై ఎవ్వుయిర్ క్కుమ్ తాన్) సర్వరక్షకన్ అవన్ రక్షకన్ రక్షణత్తిలే నెకిళ్ళనిన్టా నెన్టు అరక్షకరై ప్పఱ్ఱవొణ్ణాతే! "కళైవాయ్ తుస్బమ్ కళైయాతొళ్ఱివాయ్" ఎన్నుమ్బడియే.

అరు : ఇరుప్పత్తుమూన్ఱామ్బాట్టు. అవనై ప్పఱ్ఱిత్ ఇళైయామైయుమ్, విషయఙ్గళై ప్పఱ్ఱిత్ ఇళైక్కైయుమ్. నల్కావిట్టాల్ తాయ్ తన్నైయాన పడి ఎప్పడి? ఎన్న అరుళిచ్చెయ్ కిఱార్. (రక్షకన్) ఇత్యాది.

24. తానే తనిత్తోన్టల్ తన్నళప్పిట్టిల్లాతాన్,
తానే పిఱర్కట్కుమ్ తనిత్తోన్టల్, - తానే
ఇళైక్కిప్పార్ కీళ్ మేలామ్ మీణ్డుమై ప్పానానాల్,
అళక్కిఱ్పార్ పారిన్మేలార్?

తని త్తోన్టల్ తానే = సాటి లేని అవతారాలను కలవాడు తానే, తన్ అళప్పు = తనకు ఉపమానంగా, ఒన్టుమ్ ఇల్లాతాన్ తానే = ఏ వస్తువు లేనివాడుకూడా తానే, పిఱర్కట్కుమ్ తన్ తోన్టల్ తానే = మిగిలినవారికికూడా సుప్రసిద్ధమైన అంతర్యామి రూపం తానే, తానే ఇళైక్కిల్ = ఇటువంటివాడు తానే (రక్షణంలో) చేతిని ముడుచుకొని ఉంటే (రక్షించకపోతే), పార్ కీళ్ మేలామ్ = భూమి తల్లకిందులై పోతుంది, మీణ్డు అమైప్పాన్ ఆనాల్ = తిరిగి దానిని రక్షించేవాడైతే, అళక్కిఱ్పార్ = రక్షణలో అతనికి ఉండే అభినివేశాన్ని ఇంతటిది అని పరిచ్ఛేదించి చెప్పగల్గినవారు, పారిన్ మేల్ ఆర్ = భూమిపై ఎవరున్నారు?

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో "అతడు రక్షించినా, రక్షించపోయినా సహజబంధువైన అతనినే ఆశ్రయించాలి'' అని అన్నారు. ఈ పాశురంలో అన్వయ

వ్యతిరేకాలతో అతడే రక్షకుడని నిరూపించి, అందువల్ల అతడు రక్షించకుండా పోయే అవకాశమే లేదు'' - అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (తానే తనిత్తోన్దల్) తానే సాటి లేని అవతారాలను ఎత్తినవాడు. జీవులవలె కర్మమూలకంగా జన్మించకుండా, తానే తన సంకల్పంతో జీవులను రక్షించడంకోసం జన్మించినందువల్ల **"తని త్తోన్దల్"** అని అంటున్నారు. ఇదే అతడు రక్షకుడనే విషయాన్ని సుప్రతిష్ఠం చేస్తున్నది - అని భావం. ఇటువంటివారు వేఱెవరైనా ఉన్నారా? అని అంటే, ఇక బదులిస్తున్నారు.

(తన్నళప్పాట్టిల్లాతాన్) - తనకు ఉపమానంగా చెప్పదగిన ఏ వస్తువును లేనివాడు. అందువల్ల వేఱెవ్వరూ రక్షకులుగా ఉండే అవకాశం లేదని భావం.

(తానే పిఱర్కట్కుమ్ తన్ఱిన్ఱోన్దల్) - తనను తప్ప అందఱికి **"ఏష తే ఆత్మా అంతర్యామ్యమృతః"** (బృహదా-5-7) (సర్వాంతర్యామి అయిన ఈ పరమపురుషుడే సహజంగా అమృతాన్ని అంటే- మరణరాహిత్యాన్ని కలవాడు) అనే రీతిలో అంతర్యామిగా ఉండి, వారికి సత్తా- స్థితి- ప్రవృత్తులనే అన్నిటికీ కారణంగా ఉండేవాడు. ఈ విధంగా మిగిలినవారికి సంబంధించినవి అన్నీ అతని అధీనంలో ఉన్నపుడు, "అతడు రక్షకుడు కాడా!' అనే సంశయం కలిగే అవకాశం లేదని భావం.

(తానే ఇవైక్కిల్ పార్ కీళ్ మేలామ్) -అతడు ఒక క్షణకాలం రక్షణలో కొంచెం అభిప్రాయం లేనివాడైతే, ఈ లోకం తలకిందులై దొర్లిపోతుంది. ఈ విధంగా ఈలోకం తాఱుమాఱుగా కాకపోవడాన్నిబట్టే అతడు అన్ని సమయాలలోను రక్షిస్తున్నాడని అర్థం. వ్యతిరేకముఖంగా అతడే సర్వరక్షకుడు అని దీని మూలంగా స్థిరీకరించారు. ఇక, అన్వయముఖంగా స్థిరీకరిస్తున్నారు.

(మీణ్డుమ్ అమైప్పానాల్)- ప్రళయకాలంలో అన్ని వస్తువులు అతనితో కలిసి అసత్కల్పాలై ఉన్నపుడు తిరిగి వీటిని రక్షించాలనే సంకల్పాన్ని కలవాడై, వీటిని సృష్టిస్తే-

(అళక్కిఱ్పార్ పారిన్ మేలార్) - అంతర్యామిగా నిలచి సత్తను కాపాడడం, శాస్త్రప్రదానాన్ని చేయడం, అవతరించడం- మొదలైన కార్యాలను చేసి, చేతనులను అతడు రక్షించే రీతులను ఈలోకంలో ఉండేవారు ఎవరు పరిచ్ఛేదించి తెలియగలరు?

పెరియ : అవ : ఇరుపత్తు నాలామ్బాట్టిల్. (తానే) అన్వయవ్యతిరేకజ్ఞళిరణ్డాలు **అవనే రక్షకన్ ఎన్గిఱతు.**

వ్యాఖ్యానమ్ :- (తానే తని త్తోన్దల్) ఒరు హేత్వన్తరత్తాలే తోన్ఱుమవనల్లన్. (తన్నళప్పాట్టిల్లా తాన్) ఉపమానరహితన్. **(తానే పిఱర్కట్కుమ్ తన్ఱిన్ఱోన్దల్)**

అల్లాతార్క్కుమ్ సత్తై అవన్. **(తానే ఇత్యాది)** అవన్ రక్షణత్తిల్ నెకిழ్నిఱ్కిల్, భూమి అధరోత్తరైయామ్. **(మీణ్డుమైప్పానానాల్)** అవన్దానే తిరియట్టుమ్ రక్షిప్పానానాల్; **(అళక్కిఱ్పార్ పారిన్మేలార్)** భూమియిల్ అవనై ప్పరిచ్ఛేదిక్కవల్లారుణ్ణో?

అరు : ఇరుపత్తు నాలామ్బాట్టు. ఇழ్ఱిక్కిల్ ఎన్ఱతు వ్యతిరేకమ్. మీణ్డుమైక్క- అన్వయమ్. (హేత్వన్తరమ్) కర్మమ్. అతడియాక ప్పిఱక్కుమవనన్ఱు- ఎన్ఱపడి. "తన్ఱిన్ఱోన్దల్" తచ్ఛబ్దమ్. "అన్తర్యామ్యమృతః" ఎన్ఱ ప్రసిద్ధియై ప్పన్ఱిత.

25. ఆరాను మాతానుమ్ శెయ్య, అకలిడత్తై
ఆరాయ్న్దతు తిరుత్తలావతే?, - శీరార్
మనత్తలైవన్ తున్బత్తై మాన్ఱినేన్, వానోర్
ఇనత్తలైవన్ కణ్ణనాల్ యాన్

ఆరానుమ్ = ఎవరుకోరినా, ఆతానుమ్ శెయ్య = ఏది కావాలన్నా దానిని చేయనీ, అకల్ ఇడత్తై = విశాలమైన భూమిని అంతా, ఆరాయ్న్దు = అన్వేషించి, అతు = వారి కార్యాలను, తిరుత్తల్ ఆవతే = మనచే సంస్కరింపబడడం వీలవుతుందా!, యాన్ =నేను, వానోర్ ఇళమ్ తలైవన్ = నిత్యసూరుల సమూహానికి స్వామియై ఉండి, కణ్ణనాల్ = శ్రీకృష్ణుడై అవతరించిన భగవానుని సహాయంగా గొని, శీర్ ఆర్ = భగవానునిపట్ల భక్తి అనే హితాన్ని నిండిన, మనమ్ తలైవన్ తున్బత్తై = మనస్సులో ఉండే బలమైన సంసారదుఃఖాన్ని, మాన్ఱినేన్ = పోగొట్టుకొన్నాను.

భావదీపిక :- అవ : "వణఙ్గుమ్ తుయ్తైకళ్ ..... నిన్కణ్ వేఱ్ఱై ఎழுవిప్పన్" (తిరువిరు-96) మొదలైన సందర్భాలలో చేతనులను సంస్కరించాలని మీరు ప్రయత్నించారుకదా?'' అని కొందఱు ఆழ்వార్లను ప్రశ్నించగా, దానికి బదులుగా ఈ పాశురాన్ని ఆழ்వార్లు అనుగ్రహించారు. అతడు సర్వరక్షకుడు అని అన్నారు గత పాశురంలో. "ఆ విధంగా సర్వరక్షకుడై ఉన్నా ఈ లీలావిభూతిలో బద్ధచేతనులకు ఒక అవధిలో స్వాతంత్ర్యాన్ని ఇచ్చి, వీరు ప్రవృత్తులను కలవారినిగా చేయడంవల్ల అతడు చేసే రక్షణప్రయత్నాలు చాలామంది విషయంలో ఫలించలేదు. "మనం సంస్కరించాలని ప్రయత్నించినా వినేవారు లేరు. ఆ ప్రయత్నం ఫలించిన నేను ఉజ్జీవించాను''- అని అంటున్నారు ఈ పాశురంలో. దారిదోపిడిని చేసేవారి బారినుండి తన సంపదను కోల్పోకుండా తప్పుకొన్ననాడు నిర్భయమైన చోటులో ఉండి తన డబ్బు మూటను విప్పుకొని చూచి "ఆహా! దీనిని కోల్పోకుండా బయటపడ్డానుకదా!' అని సంతోషించేటట్లుగా, ఆழ்వార్లు సంతోషిస్తున్నారు ఈ పాశురంలో.

వ్యాఖ్యానం : **(ఆరానుమ్ ఆతానుమ్ శెయ్య అకలిడత్తై ఆరాయ్న్దు అతు తిరుత్తలావతే)** - ఎవరు కావాలని అన్నా, ఏది కావాలని అన్నా వారు దానిని వారు చేసికోనీ. చాలా విశాలమైన భూమివిస్తీర్ణాన్ని అంతా అన్వేషించి, ఒక్కొక్క చేతనుని నేను సంస్కరించడం సాధ్యమా! **"నిన్‌కణ్ వేఱ్ఱై ఎళువిప్పనే"** అని భగవద్భక్తిని లీలావిభూతి అంతా వ్యాపింపజేయాలని ఆశపడ్డ ఆళ్వార్లు తిరువాశిరియ ప్రబంధంలో పరోపదేశాన్ని చేసినా, ఎవరూ మాఱలేదు కనుక, **"ఓ ఓ ఉలకినతు ఇయల్వే"** (తిరు వాశిరియమ్-6) అని ఈ లోకం మాఱకుండా ఉండే స్వభావాన్ని గమనించి పల్కినట్లే ప్రకృతంలోకూడా పలికారు. **"నళిర్ మది చ్చుడైయనుమ్"** అని ప్రారంభమయ్యే తిరు వాశిరియంలోని చివరి పాశురంలో "నేను బతికి బయటపడ్డాను" అనే సమాశ్వాసాన్ని పొంది (ఊరటను పొంది)నట్లే, ఇక్కడకూడా ఊరటను పొందుతున్నారు. ఇకపై.

(వానోర్ ఇళైత్తలైవన్ వన్‌తున్బత్తై మా*న్‌ఱి*నేన్) - నిత్యసూరులకు నాయకుడై ఉన్నా, తనను మానవులలో ఒకనిగా చేసికొని, అందఱికీ సులభుడైన శ్రీకృష్ణుని గొని ఆ భగవానుని నివాసస్థలంగా ఉండే సంపదను కల మనస్సులో ఉండే సంసారదుఃఖాన్ని నేను పోగొట్టుకొన్నాను. అందఱిని మార్చడం నాకు సాధ్యమా!' అని అంటున్నారు.

పెరియ : అవ : **ఇరుపత్తైన్దామ్బాట్టిల్. (ఆరానుమ్) "భూమియిలుళ్ళారై ఎల్లామ్ నమ్మాలే తిరుత్తప్పోమో? నామ్ మున్నమ్ భగవద్విషయత్తిల్ అవగాహిక్కప్పె*ఱ్ఱి*ో మితే"** ఎన్ఱ హృష్టరాకిఱార్. **వ*ళ్*ళి** పటిక్కు మిడత్తే తప్పిప్పోనవన్ కి*ళ్*ళిచ్చిరైమై అవి*ళ్*త్తు ప్పార్త్తు **"ఇతు తప్పప్పె*ఱ్ఱి*ోమే"** ఎన్ఱ ఉకప్పారైప్పోలే.

వ్యాఖ్యానమ్ :- **(ఆరాను మిత్యాది) ఎల్లారు మేతేనుమ్ శెయ్‌క; భూమిప్పరప్పై యెల్లామ్ నమ్మాలే ఆరాయ్న్దు తిరుత్తప్పోమో? (వానో రిత్యాది) నిత్యసూరికళుక్కు త్తలైవనాయ్ వైత్తు తన్నై ఇతరసజాతీయనాక్కిన సులభనాన కృష్ణనాలే భగవత్సమ్బన్ధ మాకిఱ ఐశ్వర్యత్తై యుడైత్తాన మనస్సిన్ తలైయిలే కిడక్కిఱ సంసారదుఃఖత్తై మా*న్‌ఱి*నేన్. ఎల్లారైయుమ్ నమ్మాలే తిరుత్తప్పోమో?** ఎన్గిఱార్.

*అరు : ఇరుపత్తైన్దామ్బాట్టు. (వానోర్ ఇనత్తలైవన్ కణ్ణనాల్ యాన్ - శీరార్ మనత్తలై వన్ తున్బత్తై మా*న్‌ఱి*నేన్- ఆరాను మాతానుమ్ శెయ్య; అకలిడత్తై ఆరాయ్న్దు అతు తిరుత్తలావతే)* ఎన్టన్వయమ్.

26. యాను మెన్నెఞ్ఞు మిళైన్దొ*ళ్*ిన్దోమ్, వల్వినైమై
క్కానుమ్ మ్మలైయుమ్ పుకక్కడివాన్,- తానోర్
ఇరుళన్న మామేని యెమ్మ్రుళైయార్ తన్ద,
అరుళెన్నుమ్ తణ్డాలడిత్తు.

ఓర్ ఇరుళ్ తాన్ అన్న = చీకటి ఒక రూపాన్ని సంతరించుకొన్నట్లుండే, మా మేని = గొప్పదైన తిరుమేనిని కల, ఎమ్ ఇళైయార్ = భగవానుడు, తన్ద = అను గ్రహించిన, అరుళ్ ఎన్నుమ్ తణ్డాల్ = (భగవానుని) కృప అనే గదతో (దండంతో), అడిత్తు = ప్రహరించి, వల్ వినైమై = మా క్రూరపాపాలను, కానుమ్ మలైయుమ్ పుక = అరణ్యంలోకి, పర్వతాలపైకి దూరి పోయేటట్లుగా, కడివాన్ = పారదోలడంకోసం, యానుమ్ ఎన్ నెఞ్ఞమ్ = నేను నా మనస్సుకూడా, ఇశైన్దు ఒ*ప్పి*న్దోమ్ = సమ్మతించాము.

భావదీపిక :- అవ : "వన్ తున్బత్తై మా*న్‌ఱి*నేన్" అని అంటూ తాము దుఃఖాన్ని పోగొట్టుకొన్నట్లుగా గత పాశురంలో పలికారు. "అతడే స్వయంగా నాపై గొప్ప అభినివేశాన్ని కలవాడై నన్ను పరిగ్రహించగా, దానిని అడ్డుకోకుండా ఉండడమే నేను చేసినది" అని అంటున్నారు ఈ పాశురంలో.

వ్యాఖ్యానం : (యానుమ్ ఎన్ నెఞ్ఞమ్ ఇశైన్దొ*ప్పి*న్దోమ్) - భగవానుడు నన్ను పరిగ్రహించడంకోసం చేసే ప్రయత్నానికి నేను, నా మనస్సు అంగీకరించకపోవడం వల్లనే ఇన్నాళ్ళుగా దుఃఖపడవలసి వచ్చినది. ఇపుడు ఆ అనుమతి ఉన్నందువల్ల ఆ కొఱత తీరిపోయింది. అనాదికాలంగా అంగీకరించని నేను, నా మనస్సు ఒప్పుకొన్నాము. అందువల్ల, అనాదికాలంగా మమ్ములను అంగీకరింపజేయడంకోసంగా పాట్లుపడిన వాడు మమ్ములను స్వీకరిస్తాడని వేఱే చెప్పాలా ! అయితే, మీరు ఏ ప్రయోజనాన్ని పొందడంకోసం మీరు అంగీకరించారు? అని అంటే, దానికి సమాధానాన్ని ఇక ఆళ్వార్లు పలుకుతున్నారు.

(వల్ వినైమై క్కానుమ్ మలైయుమ్ పుకక్కడివాన్) - అతనిని మమ్ములను విశ్లేషింపజేసిన బలమైన పుణ్యపాపాలను అవి అరణ్యాలకు, పర్వతాలవద్దకు వెళ్ళి దాగుకొనే రీతిలో వాటిని ప్రహరించడమనే ప్రయోజనాన్ని పొందడంకోసమే **"యానుమ్ ఎన్నెఞ్ఞమ్ ఇశైన్దొ*ప్పి*న్దోమ్"** (నేను, నామనస్సు అంగీకరించాము) అని అంటున్నారు. "అయోగ్యుణ్ణి" అని తొలగిపోయి, అతనిని విశ్లేషించడాన్ని **"వల్ వినై"** అని అంటున్నారనికూడా చెప్పవచ్చు. ఈ ప్రయోజనాన్ని పొందడానికి మీవద్ద ఏదైనా ఉపాయానుష్ఠానం ఉన్నదా? అనే ప్రశ్న రాగా, ఇక బదులిస్తున్నారు.

(తానోర్ ఇరుళన్న మామేని ఎమ్ ఇళైయార్ తన్ద అరుళెన్నుమ్ తణ్డాల్ అడిత్తు)- నాదగ్గర ఏ ఉపాయానుష్ఠానం లేదు. ఈ ప్రయోజనాన్ని పొందడానికి వేఱే ఉపాయమూ

లేదు. చూచేవారి శ్రమను తీర్చే, చీకటి మూర్తీభవించినట్లుండే గొప్ప తిరుమేనిని కల భగవానుని దయ అనే గదతో దండించి, బలిష్ఠమైన పాపాన్ని తరిమివేశాము- అని భావం. అతని కరుణే ఉపాయం తప్ప వేఱొకటి లేదు- అని భావం.

పెరియ : అవ : ఇరుపత్తాఱామ్బాట్టిల్. (యానుమ్) "మా**న్నిన్**నేన్" ఎన్ను కర్తృత్వమ్ తో**న్ని** చ్చొన్నార్; "అన్ద కర్తృత్వమావతు- అవన్మేల్విళ ఎన్నుడైయ విలక్కామై" ఎన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- (యాను మిత్యాది) ఇత్తలైయిల్ కుఱైవ**న్ని**తు. పొరున్దాత తలైయుమ్ పొరున్ది**న్ని**ను. పొరున్దుమవన్ పొరున్ద చ్చొల్లవేణ్డావిఱే. (తానోరిరుళిత్యాది) మ**న్ని**ప్పొన్ను కాణామల్ శ్రమహరమాన వడివైయుడైయ ఎన్ స్వామియుడైయ ప్రసాదమాకిఱ తణ్డలే హింసిత్తు. (వల్వినైయా రిత్యాది) అవన్ పిరివాకిఱ మహాపాపత్తై క్కాట్టిలుమ్ మలైయిలుమ్ పుకుమ్బుడి ఒట్టుమ్బుడి క్కిడాక యాను మెన్నెఞ్ఞు మిశైన్దొళిన్దోమ్.

*అరు : ఇరుపత్తాఱామ్బాట్టు. (మ**న్ని**ప్పొన్ను కాణామల్)- వినైయై ప్పోక్కుక్కైక్కు వేఱొరు ఉపాయమ్ కాణామల్, అవనరుళాలే పోక్కినేన్- ఎన్నపడి.*

27. అడియాల్ పడి కడన్ద ముత్తో?, అతన్ఱేల్
ముడియాల్ విశుమ్బళన్ద ముత్తో?,- నెడియాయ్!
శెటికళల్కళ్ తాళ్ నిమిర్త్తు చ్చెన్ఱులకమెల్లామ్,
అటికిల మాల్ నీ యళన్ద వన్ఱు

నెడియాయ్ = సర్వాధికా!, నీ = నీవు, శెటి కళల్కళ్ = గాఢంగా అలంకరించు కొన్న దండకడియాలను కల, తాళ్ = శ్రీచరణాలను, నిమిర్త్తు = వృద్ధి పొందించి, ఉలకమ్ ఎల్లామ్ శెన్ఱు = అన్ని లోకాలకు పోయి, అళన్ద అన్ఱు = (లోకాలను కొలిచిన) కొలిచిన ఆ సమయంలో, అడియాల్ = శ్రీచరణాలతో, పడి కడన్ద ముత్తో = భూమిని అంతటిని కొలిచినందువల్ల కల్గిన సంతోషమా (ఇపుడు నీ తిరుముఖమండలంలో నేను దర్శించేది), అతు అన్ఱేల్ = అది కాకపోతే, ముడియాల్ = నీ కిరీటంతో, విశుమ్బు అళన్ద ముత్తో = ఆకాశాన్ని కొలిచినందువల్ల కల్గిన సంతోషమా ! (నేను దర్శించేది), అటికిలమ్ ఆల్ = నేను తెలియలేను. ఏం ఆశ్చర్యం !

భావదీపిక :- అవ : **"ఇశైన్దొళిన్దోమ్"** (26) అని పల్కడంద్వారా తమవద్ద ఏ కొఱత లేకపోవడాన్ని, **"అరుళెన్నుమ్ తణ్డాల్"** అని అన్నందువల్ల ప్రాప్యం పొందడం కూడా అతని అనుగ్రహంవల్ల అనే విషయాన్ని గడచిన పాశురంలో పలికారు. ఇక,

వీరు చేయవలసినది భగవానుని అనుభవించడమే (దర్శించి, ఆనందించడమే) కదా! అందువల్లదానిని ఈ పాశురంలో అనుభవిస్తున్నారు.

వ్యాఖ్యానం : (అడియాల్ పడి కడన్ద ముత్తో అతన్ఱేల్ ముడియాల్ విశుమ్బళన్ద ముత్తో) - "ముగ్ధః" అనే సంస్కృతపదం తమిళంలో **"ముత్"** అని మాటిందని అనుకొంటే, చిన్నబిడ్డను నిర్దేశించే ముగ్ధశబ్దం ఇక్కడ లక్షణావృత్తితో అందమనే అర్థాన్ని ఇస్తుంది. **"యానుమ్ ఎన్నెఞ్చుమ్ ఇశైన్దొళిన్దోమ్"** (నేను నా మనసు అంగీకరించాము) అని ఆళ్వార్లు పలుకగానే భగవానుడు పరమానందం పొందాడు. అప్పటి అతని అందాన్ని అనుభవిస్తున్నారు ఆళ్వార్లు ఈ పాశురంలో. ఇపుడు నేను దర్శించే అందం శ్రీచరణాలతో నీవు భూమిని కొలిచినపుడు ఉన్న అందమా! లేక, కిరీటంతో ఆకారాన్ని కొలిచినప్పటి అందమా! అని అంటున్నారు- అని భావం. లేక, **"ముత్తు"** అనే పదం నవరత్నాలలో ఒకటి అయిన ముత్యాన్ని నిర్దేశిస్తున్నదనికూడా చెప్పవచ్చు. పూర్వం **"శెటి కళల్"** అని శ్రీచరణం ముత్యాల కడియాలతో అలంకరింపబడిందని చెప్పడంచేత, **"నీణ్ ముడి నెణ్ముత్త వాశికైత్తాయ్"** (తిరువిరు-50) అనే రీతిలో కిరీటంలో ముత్యాలు ఉండడంవల్ల, "శ్రీచరణాలతో భూమిని కొలిచిన ముత్యాలా? లేక, కిరీటంతో ఆకాశాన్ని కొలిచిన ముత్యాలా? అని పల్కి ఆభరణశోభను అనుభవిస్తున్నట్లుగా కూడా చెప్పవచ్చు. **"శిలమ్బుమ్ శెటికళలుమ్"** (మూన్ఱామ్-తిరు.90) అని ఆభరణాలలో ఉండే ముత్యాలు బయట ప్రకాశించడం వల్లగాని, ముత్యాలు దట్టంగా పొదిగిన కడియాలు అలంకరించు కొని ఉండడంచేతగాని, శ్రీచరణాలలో కూడ ఆ ముత్యాలున్నాయని అనడంలో లోటు లేదు. లేక, **"ముత్"** అనే సంస్కృతపదం ఆనందాన్ని నిర్దేశిస్తుంది కనుక, భగవానుని దర్శించి "ఇపుడు నీవద్ద కనబడే ఆనందం శ్రీచరణాలు లోకాలను కొలిచి నప్పటి ఆనందమా! లేక, కిరీటంతో ఆకాశాన్ని అంతిని వ్యాపించిన సమయంలోని ఆనందమా! అని అడుగు తున్నారనికూడా చెప్పవచ్చు.

(అటికిలమ్) - దీనిని తెలియడం మావల్ల కాదు.

(ఆల్) - ఏం ఆశ్చర్యం!- అని అంటున్నారు.

(నెడియాయ్) - త్రివిక్రమా ! అని అంటున్నారు. లేక, అందటికంటే గొప్పవాడా ! అని అంటున్నారనికూడా చెప్పవచ్చు.

(నెడియాయ్ శెటి కళల్కళ్ తాళ్ నిమిర్త్తు చ్చెన్ఱులక మెల్లామ్ నీ యళన్ద అన్ఱు - అడియాల్ పడి కడన్ద ముత్తో, అతు అన్ఱేల్ ముడియాల్ విశుమ్బు అళన్ద

ముత్తో అటికిలమ్ ఆల్) అని అన్వయించి అర్థాన్ని గ్రహించాలి. (“కళల్ కొళ్ తాళ్” అనే పాఠం కూడా ఉన్నది)

పెరియ : అవ : ఇరుపత్తేళ్ళామ్బాట్టిల్. (అడియాల్) “ఇశైన్దాళ్గిన్ఱోమ్” ఎన్గిఱ ఇత్తాలే తమ్ తలైయిల్ కుఱైయు*నీ*ఱతు. “ఆరుళెన్నుమ్ తణ్డాల్” ఎన్ఱెయాలే పెఱువతు మవన్ ప్రసాదత్తాలే ఎన్నుమిడమ్ శొల్లి*నీ*ఱు. ఇని, ఇవర్క్కు అనుభవత్తిలేయిఱే అన్వయమ్. ఆకైయాలే అనుభవిక్కిఱార్.

వ్యాఖ్యానమ్ :- (అడి యిత్యాది) ముత్తెన్ఱు మౌగ్ధ్యమాయ్, అత్తాలే లక్షణైయాలే అళగాయ్, అడియాలే భూమియై అళన్ద అళగో ? తిరుముడియాలే ఆకాశత్తై అళన్ద అళగో? ఎన్నవుమామ్. “శెఙి కళల్” ఎన్ఱెయాలే తిరువడికళిలే ముత్తుణ్డాకైయాలుమ్, “నీణ్ముడి వెణ్ముత్త వాశికైత్తాయ్” ఎన్ఱెయాలే తిరుముడియిలే ముత్తుణ్డాకైయాలుమ్, అడియాలే పడియై అళన్దన ముత్తుక్కళో? “శిలమ్బుమ్ శెఙికళలుమ్” ఎన్ఱు ఇతుక్కుళ్ళీ డాన ముత్తుప్రకాశమాతల్, శాత్తిన ముత్తాతల్. (అటికిలమాల్) అటికిఙిలోమ్, ఇప్పోతు ఉనక్కోడుకిఱ హర్షమ్ తిరువడికళిల్ కీళ్ భూమియై ఇట్టుక్కొణ్ణ హర్షమో? తిరుముడి యాలే ఆకాశావకాశత్తై ఎల్లామ్ వ్యాపిత్త హర్షమో? ఎన్ఱుమామ్ (నెడియాయ్! శెఙికళల్ కళ్ తాళ్ నిమిర్త్తు చ్చెన్ఱులకమెల్లామ్ నీ అళన్ద అన్ఱు- అడియాల్ పడి కడన్ద ముత్తో, అతన్టేల్ ముడియాల్ విశుమ్బళన్ద ముత్తో- అటికిల మాల్)

*అరు : ఇరుపత్తేళ్ళామ్బాట్టు. అడియాలుమ్ ముడియాలుమో ? ఎన్ఱుతల్. అవ*నీ*ఱిలుణ్డాన ముత్తాలేయో ? ఎన్ఱుతల్. ముత్తెన్ఱతు. అళగాతల్, ముత్తుత్తానాతల్, హర్షమాతల్. అతటికిలమ్. ఆల్ - ఆశ్చర్యమ్.*

28. అన్టే నఙ్గణ్ కాణు మాళ్గియాన్ కారువమ్,
ఇన్టే నామ్ కాణాతిరుప్పతువుమ్, - ఎన్నేనుమ్
కట్కణ్ణాల్ కాణాత వవ్వురువై, నెఞ్చెన్నుమ్
ఉట్కణ్ణేల్ కాణు ముణర్న్దు.

కణ్ కణ్ణాల్ = కన్ను అనే పేరును కల బాహ్యచక్షువుతో, ఎన్టేనుమ్ కాణాత = ఏ కాలంలోను చూడడానికి వీలు కాని, అవ్వురువై = ఆ తిరుమేనిని, నెఞ్జు ఎన్నుమ్ = మనస్సు అనే, ఉళ్ కణ్ = ఆంతరనేత్రం, ఉణర్న్దు కాణుమేల్ = తెలిసికొని సాక్షాత్కరించుకోగల్గితే, అన్టే = అపుడే, ఆళ్గియాన్ కార్ ఉరువమ్ = శ్రీ సుదర్శనాన్ని శ్రీహస్తంలో కల్గిన నల్లని దివ్యరూపాన్ని, నమ్ కణ్ కాణుమ్ = మన బాహ్యచక్షువుకూడా దర్శించగల్గుతుంది, నామ్ కాణా తిరుప్పతువుమ్ = మనం భగవానుని దర్శించకుండా ఉండడంకూడా, ఇన్టే = (మనస్సుతో అతనిని దర్శించలేని) ఈ సమయంలోనే.

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో భగవానుడు లోకాలను కొలిచిన రూపాన్ని అనుసంధించడంచేత ఆ రూపాన్ని బాహ్యచక్షువుతో దర్శించాలని ఆశపడి, ఆ విధంగా దర్శించడానికి సాధ్యం కానందువల్ల మొదట గర్హించారు. కొంచెం ఆలోచించిన తరువాత “మనం దర్శించలేకపోవడం అతని కొఱతవల్ల కాదు. మన కొఱతవల్లనే” అనే ఆశ్వాసాన్ని ఇందులో పొందుతున్నారు.

వ్యాఖ్యానం : (అన్టే నమ్ కణ్ కాణుమ్ ఆళ్గియాన్ కారువమ్) - శ్రీసుదర్శనాన్ని చేతిలో ధరించిన సర్వేశ్వరుని నల్లని తిరుమేనిని మన బాహ్యచక్షువులు అపుడే దర్శించగలవు. ఎపుడు అంటే?,

(ఎన్టేనుమ్ కణ్ కణ్ణాల్ కాణాత అవ్వురువై నెఞ్చెన్నుమ్ ఉళ్ కణ్ ఉణర్న్దు కాణుమేల్) - ఏనాడూ భగవానుని దర్శించనందువల్ల నెమలికన్నువలె ఉండే కన్ను అని పేరును పొందిన బాహ్యచక్షువుతో దర్శించడానికి సాధ్యం కాని అతని తిరుమేనిని మనస్సు అనే ఆంతరనేత్రం గ్రహించి దర్శించగల్గితే, అపుడు మాత్రమే మన బాహ్యచక్షువు శ్రీసుదర్శనధారియొక్క నల్లని రూపాన్ని దర్శిస్తుంది.

(ఇన్టే నామ్ కాణాతిరుప్పతువుమ్) - మనస్సు అనే ఆంతర నేత్రం తెలిసికొని సాక్షాత్కరించలేనపుడే మన బాహ్యచక్షువుతో చూడలేకపోవడం. ఆ ఆంతర నేత్రం తెలిసికొని దర్శించే సమయంలోనే బాహ్యచక్షువుకూడా దర్శిస్తుంది. **“యానుమ్ ఎన్నెఞ్జుమ్ ఇశైన్దాళ్గిన్ఱోమ్”** అని వీరు పలికేటపుడు, ఆంతరనేత్రం ఇపుడు దర్శించ లేదు- అని అనడంలో ఏమి తాత్పర్యం? అంటే, భగవానుని విశ్లేషిస్తే క్షణంకూడా ప్రాణధారణ చేయలేకపోవడమనే పరమభక్తి కల్గి, భగవానుని విశ్లేషించి ధరించలేక పోవడమనే దశ ఎపుడు కల్గుతుందో, అపుడే మన బాహ్యచక్షువు దర్శించగలదు- అని భావం. భగవానుని విడచి విశ్లేషించి, ప్రాణధారణ చేసే ఇపుడు బాహ్యచక్షువు దర్శించలేదు. **“కట్కణ్”** అనే పదం నెమలి కన్నువలె కన్ను అనే పేరును మాత్రం కల బాహ్యచక్షువు అని అర్థాన్ని ఇస్తుంది.

పెరియ : అవ : ఇరుపత్తెట్టామ్బాట్టిల్. (అన్టే)తిరువులకు అళన్దరుళినపడియై అనుసన్ధిక్కైయాలే అవనై క్కాణ ఆశైప్పట్ట అతు కిడైయామైయాలే వెఱుత్తవర్ ‘అవన్బక్కల్ కుఱై యుణ్డో ? నమ్ముడైయ కుఱైయిఱే” ఎన్ఱు తృప్తరాకిఱార్.

వ్యాఖ్యానమ్ :- (అన్టే యిత్యాది) సర్వేశ్వరన్ కఱుత్త తిరుమేనియై నమ్ముడైయ కణ్ అట్టే కాణుమ్. (ఎన్టేనుమ్ ఇత్యాది) ఒరునాళుమ్ భగవద్విషయత్తై క్కాణామైయాలే. పేలిక్కణ్ ఎన్టవోపాతి కణ్ణెన్ఱు పేరాన కణ్ణాల్ క్కాణప్పోకాత అవనుడైయ తిరుమేనియై

నెఞ్జాకిఱ ఉట్కణ్ణుణర్న్దు కాణుమాకిల్ అన్ఱే నమ్ కణ్ కాణుమ్. ఆழ్వియాన్ కారుణవమ్. (ఇన్ఱే నామ్ కాణాతిరుప్పతువుమ్) నెఞ్జాకిఱ ఉట్కణ్ ఉణర్న్దు కాణాత ఇన్ఱే నామ్ కాణాతిరుప్పతు. ఉణర్న్దు కాణుమన్ఱు నమ్ కణ్ కాణుమ్. 'యాను మెన్నెఞ్ఞు మిశైన్దాழ్గిన్ఱోమ్' ఎన్ఱు శొన్నారాకిల్. ఉట్కణ్ణాల్ కాణాతాழ్గిశైయావతు ఎన్ ? ఎన్నిల్, పరమభక్తి పిఱన్దు అవ్వస్తువై యొழ్గియ చెల్వామై యాతొరుపోతు పిఱక్కుమ్, అప్పోతు కాణుమ్ నమ్ కణ్; అవ్వస్తువై యొழ్గియ చెల్వు మిన్ఱు కాణప్పోకాతు- ఎన్గిఱతు. కట్కణ్ ఎన్ఱతు- పీలిపోలేయాన పుఱక్కణ్.

అరు : ఇరుపత్తెట్టామ్పాట్టు. తృప్తి శొల్లుశైయాలే వెఱుపు అర్థాత్ వన్దతు. "నెఞ్జైన్ను ముట్కణ్ణాలే ఉణర్న్దాల్ ఇన్ఱుమ్ కాణలామ్, అతిల్లామైయాలే కాణప్పోకాతు. ఆశైయాలే అవన్బక్కల్ కుఱై యుణ్డో? నమ్మతన్ఱో కుఱై!"- ఎన్ఱు తృప్తరాకిఱార్ ఎన్ఱపడి. "కట్కణ్" -మీమిశైయాలే కణ్ణైన్ఱు పేరాయిరుక్కిఱ కణ్ణైన్ఱపడి. జ్ఞాన ముణ్డాకిల్ కాణలామ్; ఇల్లాత పోతు కాణప్పోకాతు ఎన్ఱపడి. (నెఞ్జైన్ను ముట్కణ్ణాల్ కాణ ఉణర్న్ద అన్ఱు నమ్ కణ్ కాణుమ్, ఉణరాత ఇన్ఱే నామ్ కాణాతిరుప్పతువుమ్) ఎన్ఱన్వయమ్.

29. ఉణర వొరువర్క్కు ఎళియనే శెవ్వే,
ఇణరుమ్ తుழాయలఙ్గలెన్దై, - ఉణర
త్తనక్కెళియర్ ఎవ్వళవర్ అవ్వళవరానాల్,
ఎనక్కెళియ నెమ్బెరుమా నిఱ్ఱ.

ఇణరుమ్ = వికసించిన, తుழాయ్ అలఙ్గల్ ఎన్దై = తులసీమాలను కల నా స్వామి, ఒరువర్క్కు శెవ్వే ఉణర ఎళియనే = స్వప్రయత్నం చేసే ఎవరికైనా చక్కగా తెలియడానికి సులభుడా? కాడు, తనక్కు ఎళియర్ = తన దాసులు, ఎవ్వళవర్ = ఎంత ప్రేమను కలవారో, అవ్వళవన్ = అంత ప్రేమను వారిపట్ల తాను కలవాడై ఉంటాడు, ఆనాల్ = అందువల్ల, ఎనక్కు = అతనిపట్ల గొప్ప భక్తిని కల నాకు, ఎమ్బెరుమాన్ = నా స్వామి అయిన అతడు, ఇఱ్ఱ ఉణర ఎళియన్ = ఈ లోకంలోనే తెలిసి దర్శించే రీతిలో సులభుడు కాగలడు.

భావదీపిక :- అవ : "నాకు కల్గిన పరభక్తిదశ అందఱికి కల్గడం అరుదు. అటువంటి పరభక్తిదశ నాకు కల్గినది కనుక, భగవానుడు నాకు సులభుడయ్యాడు" అని ఇందులో అంటున్నారు.

వ్యాఖ్యానం : (శెవ్వే ఉణర ఒరువర్క్కు ఎళియనే) - ఎవరికైనా "భగవానుడు ఇటువంటివాడు" అని దృష్టాంతాన్ని చూపి పల్కడం కాని, ఇంతటివాడని పరిచ్ఛేదించి పల్కడం కాని సాధ్యం కాదు.

(ఒరువర్క్కు) - జ్ఞానశక్తులలో ఎంత గొప్పవారై ఉన్నా, వారిచే ముందు పల్కిన రీతిలో స్వప్రయత్నంతో అతనిని తెలియడం వీలుకాదు. **"యస్యామతం తస్య మతం మతం యస్య న వేద సః, అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాత మవిజానతామ్"** (కేనో-2-3) (ఎవనికి పరబ్రహ్మం పరిచ్ఛేదింపబడినదిగా తెలియబడలేదో, అతనికి పరబ్రహ్మం తెలియబడినది అవుతున్నది. ఎవనికి పరబ్రహ్మ తెలియబడినది అవుతుందో అతడు దానిని తెలియలేదు. పరిచ్ఛేదించి తెలిసినవానికి తెలియనిదిగాను, పరిచ్ఛేదించి తెలియనివానికి తెలియబడినట్లుగాను పరబ్రహ్మం అవుతున్నది) అని ఉపనిషత్తు పలికిందికదా! అటువంటి వస్తువు ఏది? అని అంటే,

(ఇణరుమ్ తుழాయ్ అలఙ్గల్ ఎన్దై-) అపరిచ్ఛిన్నం అయిన పరమాత్మకు లక్షణం- బాహువులలో తులసీమాలను కలవాడై ఉండడమే. **("నాఱు ఇణర్ తుழాయోన్ నల్కిన్ అల్లతై ఏఱుతల్ ఎళితో వీఱుపెఱు తుఱక్కుమ్"** అని అంటూ మోక్షాన్ని అనుగ్రహించగల పరబ్రహ్మకు తులసీమాలను అలంకరించుకొని ఉండడం లక్షణమని **"పరిపాడల్"** అనే ప్రాచీన ద్రావిడ గ్రంథంలో సంఘకవులు ఘోషించారుకూడా).

(ఇణరుమ్) - వికసించే - అని అర్థం. తులసీమాల భగవానుని బాహువులో అలంకరింపబడగానే, స్వస్థానంలో ఉన్న సమయంలో కంటే ఎక్కువగా వికసిస్తుంది. దేవతల బాహువులలో అలంకరించుకొన్న మాల వాడకుండా ఉంటుంది. ఇతడు దేవాధిదేవుడు కనుక ఇతని బాహువులలో అలంకరించినపుడు పూర్వంకంటే అందంగా వికసించడం ఆరంభిస్తుంది. ఆ విధంగా,ఎవరికీ తెలియడానికి సాధ్యం కానివాడైతే, ఇతడు అసలు లేని వస్తువై, తుచ్ఛత్వాన్ని పొందుతాడే ! అని అంటే,

(ఉణర త్తనక్కెళియర్ ఎవ్వళవర్ అవ్వళవన్) - పరిచ్ఛేదించి తెలియడానికి సాధ్యం కానివాడు- అని అన్నామే తప్ప, పూర్తిగా ఏమాత్రం తెలియడానికి వీలు కాని వాడని అనలేదు. తన దాసులు తనవద్ద ఎంతటి ప్రేమను కలవారో, తానుకూడా వారిపట్ల అంతటి ప్రేమను కలవాడై దర్శనమిస్తాడు. **"ఉణర'** అనే పదం జ్ఞానప్రకారం అయిన ప్రేమను తెలుపుతుంది. **"తేషాం జ్ఞానీ నిత్యాయుక్తః ఏకభక్తి ర్విశిష్యతే, ప్రియో హి జ్ఞానినోऽత్యర్థ మహం స చ మమ ప్రియః"** (భ.గీ. 7-17) (నాతో ఎల్లప్పుడు చేరి ఉండేవాడు, నాపట్ల మాత్రమే భక్తికల వాడు అయిన జ్ఞాని ఆ నల్గురిలో గొప్పవాడు. నేను జ్ఞానికి చాలా ప్రియమైనవాడనుకదా. అదేరీతిలో అతడు కూడా నాకు ప్రియమైనవాడు) అని గీతలోను, **"తమ్మై యుకప్పారై తామికప్పర్"** (నాచ్చి. తిరు- 11-10) (తమను అభిమానించే వారిని తాము అభిమానిస్తారు) అని గోదాదేవి చేతను అనుగ్రహింపబడిందికదా!

(ఆనాల్ ఎనక్కెళియన్ ఎమ్బెరుమాన్ ఇజ్గు) - అందువల్ల అతనిని ఆంతర నేత్రంలో దర్శించదగిన పరభక్తిని కల నాకు నా స్వామి అయిన అతడు ఈ లోకంలో మనోనేత్రంతో దర్శించేటట్లు సులభుడుగానే ఉన్నాడు. గత పాశురంలో **"ఇట్టే నామ్ కాణాతిరుప్పతువుమ్"**అని పరమభక్తి కల్గనందువల్ల బాహ్యనేత్రంతో దర్శించడానికి వీలు కాలేదు- అని అన్నారు. **"ఎనక్కెళియన్"** అని తమకు పరమభక్తి దశ కల్గినందువల్ల మానసనేత్రానికి సులభుడు- అని అన్నారు. అందువల్ల ఈ రెండు పాశురాలకు అర్థంలో వైరుధ్యం లేదు.

పెరియ : అవ : ఇరుపత్తొన్బతామ్బాట్టిల్. (ఉణర) ఎల్లార్క్కు మివ్వవస్తై పిఱక్కై అరితు; క్కివ్వవస్తై పిఱన్దతు ఎన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- (ఉణర విత్యాది) ఒరుత్తరుక్కుమ్ ఈదృక్తయా ఇయత్తయా ఉణరప్పోకాన్. "యస్యామతం తస్య మతం ... అవిజ్ఞాతం విజానతామ్." (ఇణరుమ్ తుఱ్ఱాయలఙ్గలెనై) అపరిచ్ఛిన్నవస్తువినుడైయ లక్షణమ్ తోళిల్ తిరుత్తుఱ్ఱాయ్మాలైయై యుడైయవనాై. (ఇణరుమ్) తన్నిలత్తిలు మివన్ తోళిల్ వికసియానిఱ్కుమ్. దేవర్కళ్ తోళిల్ మాలై వాడాతు. సర్వాధికనాకైయాలే ఇవన్ తోళిలిట్టతు అరుమ్బియానిఱ్కుమ్. (ఉణర విత్యాది) తనక్కు నల్లవర్కళ్ ఉణర ఎవ్వళవర్, అవ్వళవనాయ్ నిఱ్కుమ్. "ప్రియో హి జ్ఞానినోఽ త్యర్థమ్", "తనై యుకప్పారై త్తాముకప్పర్" ఎన్నుమ్బడియే. (ఆనాల్ ఎనక్కెళియ నెమ్బెరుమానిఱ్గు) తనక్కు నల్లవర్కళ్ నినైత్తవళవిలే అమైక్కు మాకైయాలే ఎన్ స్వామి ఎనక్కెళియన్.

అరు : ఇరుపత్తొన్బతామ్బాట్టు. "ఎనక్కెళియన్" ఎన్దైయాలే (ఎనక్కు ఇవ్వవస్తై) ఎన్గిఱతు. (ఈదృక్తయా) దృష్టాన్తతయా. (ఇయత్తయా) ఇవ్వళవెన్ఱు పరిచ్ఛేదిత్తు. 'ఎళియర్" స్నేహికళ్.

30. ఇజ్గిలై పణ్డుపోల్ వీఱ్ఱిరుత్తల్, ఎన్నుడైయ
శెజ్గణ్మాల్ శీర్క్కుమ్ శిఱితుళ్ళమ్,- అజ్గే
మడి యడక్కి నిఱ్పతనిల్ వల్వినైయార్ తామ్, మీ
ణ్డు యెడుప్పతన్నో వழుకు!

ఇఱ్గు = (నాకర్మలకు) నా మనస్సులో, పణ్డు పోల్ = పూర్వంవలె, వీఱ్ఱిరుత్తల్ ఇల్లై = విస్తరించి కూర్చుని ఉండడానికి అవకాశం లేదు, ఎన్నుడైయ శెమ్ కణ్ మాల్= నా స్వామియై ఎట్టని నేత్రాలను కలవాడైన సర్వేశ్వరునియొక్క, శీర్క్కుమ్ = కల్యాణగుణాలకు (చోటు లేనట్లుగా), ఉళ్ళమ్ శిఱితు = నా మనస్సు చాలా చిన్నదిగా ఉన్నది, వల్ వినైయార్ తామ్ = నా క్రూరపాపాలు అయితే, ఇజ్గే = (పూర్వం రాజ్యం చేస్తున్న) ఇక్కడే, మడి అడక్కి నిఱ్పతనిల్ = కట్టుకొన్న గుడ్డను ముడుచుకొని అక్కడే ఉండడంకంటే, మీణ్డు = అక్కడనుండి పోయి, అడి ఎడుప్పతన్నో వழుకు = కాలు ఎత్తి వేఱొక చోటికి పోవడమేకదా అందం (మంచిది)

భావదీపిక :- అవ : భగవానుని దౌర్లభ్యాన్ని, గొప్పతనాన్ని అటు ఉండనీ; మన మనస్సులో అతని గుణాలను అనుసంధించిన తరువాత, అనాదికాలంగా మనలను బాధిస్తున్నవి, అతనిని పొందడానికి అవరోధంగా ఉన్నవి అయిన కర్మలకు ఇక నా మనస్సులో చోటు లేదు- అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (ఇజ్గిలై పణ్డు పోల్ వీఱ్ఱిరుత్తల్) -అనాదికాలంగా ఉన్నట్లే నా మనస్సులో రాజ్యాన్ని చేస్తూ, విస్తరించి కూర్చుని ఉండడానికి కర్మలకు అవకాశం లేదు. **"వీఱ్ఱిరుత్తల్"** - అధికారాన్ని చెలాయిస్తూ కూర్చుని ఉండడం- అని అర్థం. ఇపుడు ఆ విధంగా ఏమి వచ్చింది? అని అంటే,

(ఎన్నుడైయ శెజ్గణ్మాల్ శీర్క్కుమ్ శిఱితుళ్ళమ్) - నాకు స్వామియై, పుండరీకాక్షుడైన సర్వేశ్వరునకుకూడా చోటు చాలనట్లుగా నా మనస్సు చాలా చిన్నదిగా ఉన్నది. **"శెజ్గణ్మాల్"** అని అన్నందువల్ల ఇతడు సర్వేశ్వరుడని, భక్తులపట్ల గొప్ప ప్రేమను కలవాడని తెలుపబడింది. **"మాల్"** అనే పదానికి చాలా గొప్ప సర్వేశ్వరుడని అర్థం. "అక్కడ ఏదో ఒక మూలలో నేను ఒదిగి ఉన్నాను"- అని పాపానికి కల అభిప్రాయంగా తలచి, మళ్ళీ అంటున్నారు.

(అజ్గే మడి యడక్కి నిఱ్పతనిల్ వల్వినైయార్తామ్ మీణ్డు అడి ఎడుప్పతన్నో వழుకు) -రాజ్యాన్ని చేస్తూ వచ్చిన చోట అణగి, ఒదిగి మూలలో నిలచి ఉండడం కంటే, అక్కడనుండి బయలుదేరి బయటకు పోవడమే బలిష్ఠకర్మలనే పెద్దమనిషికి గౌరవం- అని అంటున్నారు. **"వల్వినైయార్"** అనే ప్రయోగం పరిహాసోక్తి. **"మడి"** -ఒడి. ఇక్కడ కుచ్చిళ్ళు అని అర్థం. **"మడి యడక్కి"**అనే పదం కుచ్చెళ్ళను ముడుచుకొంటూ అణగి, ఒదిగి నిలచి ఉండడాన్ని సూచిస్తుంది. భగవానుని గుణాలను అనుసంధించడంవల్ల పాపాలు తొలగిపోతాయి- అనే విషయం ఈ పాశురంలోని సారార్థం.

పెరియ : అవ : ముప్పతామ్బాట్టిల్. (ఇజ్గిలై) అవనరుమైయుమ్, పెరుమైయుమ్ కిడక్కిడీర్; నమ్మై నలిన్దుపోన్ద భగవత్ప్రాప్తిప్రతిబన్ధకమాన కర్మజ్గళుక్కు నమ్ముడైయ పక్కల్ ఇరుప్పిడమిలై -ఎన్గిఱార్.

వ్యాఖ్యానమ్ : (ఇఙ్గిత్యాది) పణ్డుపోల్ ఇఙ్గు విస్తృతమాక ఇరుక్కవొణ్ణాతు- వీ**ఱ్ఱి**రుక్కవొణ్ణాతు. (ఎన్నుడైయ విత్యాది) వకుత్త విషయత్తుక్కు మిడమ్ పోరాతు. ఐశ్వర్యవాత్సల్యమాచకమాన కణ్ణళైయుడైయ సర్వేశ్వరనుడైయ గుణఙ్గళుక్కు మెన్నుళ్ళమ్ శిఱితు. (అఙ్గే మడి యిత్యాది) అఙ్గే ఒరు మూలైయిలే ఒతుఙ్గి త్తిరిన్దాలో? ఎన్నిల్, ముతన్మై శెయ్‌త ఊరిలే పుడైవైయిై ఒతుక్కిక్కొడు తిరివతిల్ అఙ్గు నిన్ఱుమ్ శడక్కెన క్కాల్ వాఙ్గుకై యన్ఱో! అ*ళ*కు.

*అరు : ముప్పతామ్బాట్టు. "శీర్‌క్కుమ్"- గుణఙ్గళిరుక్క ఇడమొ*ళ*ియ. ప్రాపత్తు క్కిడ మిల్లై ఎన్ఱపడి. గుణస్మరణత్తాలే పాపమ్ పోమెన్ఱు తాత్పర్యమ్. మడి -మున్నాలై.*

31. అ*ళ*కు మఱివోమాయ్ వల్వినైయై త్తీర్‌ప్పాన్,
ని*ళ*లు మడి తాఱు మానోమ్, - శు*ళ*ల
క్కుడఙ్గడలై మీతెడుత్తు క్కొణ్డాడి, అన్ఱ
త్తడఙ్గడలై మేయార్ తమక్కు.

వల్ వినైయై = బలమైన పాపాన్ని, తీర్‌ప్పాన్ = పోగొట్టడంకోసం, అ*ళ*కుమ్ అఱివోమాయ్ = (అతడే మనకు ఉపాయం అనే) అందమైన జ్ఞానాన్ని కలవారమై, కుడఙ్గళ్ తలై మీతు ఎడుత్తు క్కొణ్డు శు*ళ*ల్ ఆడి = (కృష్ణావతారంలో) కుంభాలను తలపై పెట్టుకొని, (వాటిని ఆకాశంలోకి తిప్పి విసిరి అవి కిందకు పడకుండా పట్టుకొనే) ఆటను ఆడి, అన్ఱు = దానికి పిమ్మట, అత్తడమ్ కడలై = ఆ విశాలమైన పాలసముద్రాన్ని, మేయార్‌తమక్కు = (కుంభనృత్యాన్ని చేసినపుడు కల్గిన శ్రమ తీరడంకోసం) ఆశ్రయించిన భగవానునకు, ని*ళ*లుమ్ అడితాఱుమ్ ఆనోమ్ = ఛాయవలె, పాదుకలవలె అయినాము.

భావదీపిక :- అవ : ఆ భగవానుని పురస్కరించుకొనే విరోధులను పోగొట్టుకొని, అతనికి కైంకర్యం చేసే ఫలాన్ని పొందాము - అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (వల్ వినైయై త్తీర్‌ప్పాన్ అ*ళ*కుమ్ అఱివోమాయ్ ని*ళ*లుమ్ అడితాఱుమ్ ఆనోమ్) -బలం లేని ఎముకలను కల ఎలుకవలె, చాలా తక్కువ శక్తిని కల మనం, ముఱికి పట్టిన కొత్తబట్టకు ముఱికి తొలగించేటట్లుగా, మన పుణ్యకర్మలతో మన పాపాలను పోగొట్టుకోవాలని ప్రయత్నించకుండా, సర్వేశ్వరుని పురస్కరించుకొనే మన పాపాలను పోగొట్టుకొనే అందమైన జ్ఞానాన్ని కలవారమై, ఆ సర్వేశ్వరునకు నీడవలె, పాదుక వలె, పాదరేఖవలె ఉంటూ కైంకర్యాలను చేసేవారం అయ్యాము. "అడితాఱు" అంటే శ్రీచరణానికి రక్షకమైన పాదుక- అని కాని, పాదంలో

ఉండే పాదరేఖ- అని కాని అర్థం. కైంకర్యం చేయడం ఎవరికి? అనే విషయం ఇకపై వివరింపబడుతున్నది.

(శు*ళ*ల్ క్కుడఙ్గళ్ తలై మీదు ఎడుత్తు క్కొణ్డు ఆడి అన్ఱు అత్తడఙ్గడలై మేయార్ తమక్కు) - ఆకాశంలో గుండ్రంగా తిరుగుతూ వచ్చేటట్లుగా తలమీద కుండలను ఎత్తి ధరించి, నృత్యం చేసి, నాల్గు రోడ్ల కూడలిలో తన తిరుమేని అందాన్ని అందఱికీ పూర్ణంగా దానం చేసి, అపుడు ఆ విధంగా కుంభనృత్యాన్ని చేసిన శ్రమవల్ల కల్గిన స్వేదం తీరేటట్లుగా పాలకడలిలోకి వెళ్ళి పరుండి యోగనిద్రలో ఉండే స్వామికి ఛాయవలె వెంట ఉండి విడిచిపోకుండా దగ్గరే ఉండేవారం అయినాము. పాదుకవలె, పాదరేఖవలె శ్రీచరణాలతో పొందికగా ఉండి కైంకర్యాన్ని చేసేవారుగాను అయినాము- అని భావం. లక్ష్మణుడు అయోధ్యలో ఉన్నపుడు, అరణ్యంలోను ఉన్నపుడు, నిద్రిస్తున్న సమయంలో, మేల్కొని ఉన్న సమయంలో కైంకర్యాన్ని చేసినట్లు, శ్రీకృష్ణావతారంలోను, క్షీరాబ్ధిలోను శయనించినచోటకూడా ఒకే విధంగా ఛాయవలె వెన్నంటి ఉండి, కైంకర్యాన్ని చేయగలిగాము- అని భావం.

పెరియ : అవ : ముప్పత్తోరామ్బాట్టిల్. (అ*ళ*కుమ్) సర్వేశ్వరనై క్కొణ్డే విరోధియైయుమ్ పోక్కి అఙ్గుత్తైక్కు క్కైఙ్కర్యమ్ పణ్ణుమ్బడియానో మెన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- (వల్వినై యిత్యాది) పుతుప్పుడైవై అ*ళ*కుక్కు క్క*ళ*ఱ్ఱుమాపోలే, ఎలియెలుమ్బరాన నామ్ కర్మత్తాలే నమ్ముడైయ పాపత్తై ప్పోక్కుకైయట్టిక్కే సర్వేశ్వరనైక్కొణ్డు నమ్ పాపత్తై ప్పోక్కు మ*ళ*కై యుడైయోమాయ్, సర్వేశ్వరనుక్కు ఛాయైపోలవుమ్, పాదుకై పాదరేఖైపోలవు మానోమ్. (అడితాఱు) అడిక్కళవా యిరుక్కుమతు. (శు*ళ*ల విత్యాది) ఆకాశత్తిలే శు*ళ*లుమ్బడిక్కిడాక క్కుడఙ్గళై ఎడుత్తాడి తన్నై మన్ఱిలే సర్వస్వదానమ్ పణ్ణి క్కుడమాడిన వేర్‌ప్పు ప్పోక తిరుప్పాఱ్కడలిలే కణ్వళర్న్దరుళుకిఱ ఇవనుక్కు ఛాయైపోలవు మానోమ్; ఇళైయపెరుమాళ్ పడైవీట్టిలుమ్ కాట్టిలు మొక్క అడిమై శెయ్‌తాప్పోలే, కృష్ణావతారత్తిలుమ్ తిరుప్పాఱ్కడలిల్ కణ్వళర్న్దరుళుకిఱ విడత్తిలు మొక్క అడిమై శెయ్యుమ్బడి యానోమ్.

*అరు : ముప్పత్తోరామ్బాట్టు. (**"వల్వినైయై త్తీర్‌క్కైక్కాక అ*ళ*కఱిన్దోమ్")** - అవనై క్కొణ్డే పాపత్తై ప్పోక్కిక్కొళ్ళవేణు మెన్గిఱ జ్ఞానత్తై యుడైయో మెన్ఱపడి. "అడితాఱు"- పాదుకైయాతల్, పాదరేఖైయాతల్. పాదుకైయాన పడి ఎప్పడి? ఎన్న, అరుళిచ్చెయ్‌కిఱార్ (అడితాఱు) ఇత్యాది. "కుడఙ్గడలై" - కుడఙ్గళ్ తలై. అడిన అన్ఱైయాలే (వేర్‌ప్పు ప్పోక) ఎన్గిఱతు.*

32. తమక్కడిమై వేణ్డువార్ తామోతరనార్
తమక్కు, అడిమై శెయ్యేన్నాల్ శెయ్యాతు, - ఎమక్కెన్ను
తామ్ శెయ్యుమ్ తీవినైక్కే తాళ్వుఱువర్ నెఞ్జినార్,
యాన్ శెయ్వ తివ్విడత్తిజ్గియాతు?

అడిమై = (ఆశాలేశాన్ని కల భక్తులకు) దాస్యాన్ని చేయడాన్ని, తమక్కు వేణ్డువార్ = తమకు అభిలషించేవారై, తామోతరనార్ తమక్కు = (దానిని చూపడం కోసం యశోదచే కట్టుబడినందువల్ల ఏర్పడిన కిణాలను కల) దామోదరునకు, అడిమై శెయ్ ఎన్నాల్ = కైంకర్యాన్ని చేయి- అని అంటే, శెయ్యాతు = చేయకుండా, నెఞ్జినార్= నా మనస్సు అనే పెద్దమనిషి, ఎమక్కు ఎన్ను = "నాకు ప్రియమైనదానిని మాత్రమే చేస్తాను" అని పట్టుదల పట్టి, తామ్ శెయ్యుమ్ = తాను మాటి మాటికి చేస్తూ వచ్చే, తీ వినైక్కే = విశ్లేషించే పనికే, తాళ్వుఱువర్ = వెళ్ళేవారు, ఇవ్విడత్తు = ఈ విధంగా ఉండగా, ఇజ్గు = ఈ లోకంలో, యామ్ శెయ్వతు యాతు = మనం చేయదగినది ఏమి ఉన్నది?

భావదీపిక :- అవ : తాము భగవానునకు కైంకర్యం చేయాలని నిశ్చయించుకున్నా, తమ మనస్సు "దేహసంబంధాన్ని కల మనం అతని దరిచేరడం తగదు" అని భావించి వెనుకంజ వేస్తున్నది, - అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (తమక్కడిమై వేణ్డువార్) - తమపట్ల కొంచెం అభినివేశాన్ని కలవారికికూడా తాము దాసుడై ఉండడాన్ని కోరేవారు. "చేదును ఇష్టపడేవారు, పులుపును ఇష్టపడేవారు" అనేటట్లే, భక్తులకు దాస్యం చేయడమనే ఆశ్రిత పారతంత్ర్యాన్ని కోరేవారు- అనే అర్థం వస్తుంది. దీనిని ఎక్కడ దర్శించాము? అని అంటే,

(తామోతరనార్) - వాత్సల్యాన్ని కల్గిన తల్లి అయిన యశోదాదేవిచేత రోటికి నడుమున కట్టుబడి, "వెన్నను దొంగిలించాడు" అని దెబ్బలు తిన్నచోట చూచాము- అని అంటున్నారు. దామోదరశబ్దానికి దారంతో నడుమున కట్టుబడ్డవాడు -అని అర్థం. ఇక్కడ **"అడిమై"** అనే పదం కైంకర్యం చేయడాన్ని లక్షిస్తుంది. ఆ విధంగా కాకుండా **"అడిమై"**అనే పదం దాసులను నిర్దేశిస్తున్నదనికూడా చెప్పవచ్చు. అపుడు, తమకు దాస్యాన్ని చేసే దాసులను కోరేవారు- అని భావం.

(తామోతరనార్ తమక్కు అడిమై శెయ్ ఎన్నాల్ శెయ్యాతు) - 'తన దాసులకు దాసుడైన ఆ శ్రీకృష్ణునకు దాస్యం చేయి' అని మనం పల్కినా, మన మనస్సు అనే పెద్దమనిషి దానిని చేయడం లేదు.

(ఎమక్కెన్ను తామ్ శెయ్యుమ్ తీవినైక్కేతాళ్ వుఱువర్) - "నేను కోరినదానినే చేస్తాను" అనే మొండి పట్టుదలను పట్టి తాము చేసే తగని పనులనే చేస్తున్నాడు. **"తామ్ శెయ్యుమ్ తీవినై"** అనే పదం "అయోగ్యుణ్ణి" అని భావిస్తూ తొలగిపోవడం అనే తగని కార్యాన్ని లక్షిస్తుంది. **"తీ వినైక్కే"** అనే ఏవకారంద్వారా ఈవిధంగా విశ్లేషించడాన్ని మాటిమాటికి చేయడం తెలుపబడింది.

(నెఞ్జినార్) - నేను చెప్పేదాన్ని వినకుండా తన దారిలోనే పోయే పెద్దమనిషి.

(యామ్ శెయ్వతు ఇవ్విడత్తు ఇజ్గు యాతు) - భగవానుడే స్వయంగా మనలను తన దాసులుగా పరిగ్రహించాలని కోరుకొంటున్నాడు. మనసును చూస్తే అతనివద్ద నుండి విశ్లేషించాలని కోరుతున్నది. మన సొత్తు అయిన మనస్సు మనం చెప్పినట్లు వింటుందా! మనకు స్వామి అయిన భగవానుడు ఆశ పడిన రీతిలో చేస్తుందా! అని నిర్ణయించడానికి సాధ్యం కాలేదని భావం.

పెరియ : అవ : ముప్పత్తిరణ్డామ్బాట్టిల్. (తమక్కు) తామడిమై శెయ్య నిశ్చయిక్క నెఞ్జు ప్రకృతిసమ్బన్ధత్తై ఉణర్న్దు పిఱ్కాలియానిట్టతు ఎన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- (తమక్కడిమై వేణ్డువార్) "కైత్తతు ఉకప్పార్, పుళిత్తతు ఉకప్పార్" ఎన్నుమాపోలే తమక్కడిమై ఉకక్కుమవర్. అతెజ్గే కణ్డో మెన్నాల్. (తామోతరనార్) అనుకూలైయాన తాయార్క్కు అడియుణ్బతు కట్టుణ్బతాన విడత్తిలే కణ్డోమ్. **(ఎమక్కిత్యాది) ఎమ్మై విట్టు త్తమక్కెన్నవే ఒరు నినైపుడైయరాయ్. (తామ్ శెయ్యుమ్ తీవినైక్కే తాళ్వుఱువర్ నెఞ్జినార్)** ముతలియార్. **(యామ్ శెయ్వతివ్విడ త్తిజ్గు యాతు)** నమ్ముడైమైయాన నెఞ్జుక్కు ఆవోమో? నమ్మై యుడైయవర్క్కు ఆవోమో?

అరు : ముప్పతిరణ్డామ్బాట్టు. "తమక్కడిమైవేణ్డువార్"- తామ్ ఆశ్రితర్క్కడిమై శెయ్కైయై వేణ్డియిరుప్పారెన్నపడి. కీళ్ మూలత్తిలే అర్థమాక్కి, 'ఎమక్కెన్ను' ఎన్నత్తై ప్పిన్ఱ అరుళిచ్చెయ్కిఱార్ (ఎమ్మై విట్టు) ఇత్యాది. తమక్కు ఆశ్రితరై అడిమై కొళ్ళవేణ్డియిరుప్పర్ ఎన్ను అర్థమాక్కి "తమక్కడిమై శెయ్యేన్నాల్ శెయ్యాతు" ఎన్గిఱతు.

33. యాతాను మొట్టఱియిల్ తన్నుకక్కిల్ ఎన్గాలో?,
యాతానుమ్ నేర్న్దణుకా వాఱుతాన్, - యాతానుమ్
తేఱుమా శెయ్యా వశురర్కళై, నేమియాల్
పాఱు పాఱాక్కినాన్ పాల్.

యాతానుమ్ = ఏ రీతిలోను, తేఱుమా శెయ్యా = భగవానునకు నమ్మికను కల్గించే పనిని చేయని, అశురర్కళై = అసురులను, నేమియాల్ = చక్రాయుధంతో,

పాఱు పాఱు ఆక్కినాన్ పాల్ = ఖండ ఖండాలుగా ఖండించిన సర్వేశ్వరునివద్ద, యాతానుమ్ నేర్న్దు = (తనది కాని) ఏదైన ఒక వస్తువును సమర్పించి, అణుకా ఆఱు తాన్ ఎన్కొలో = అతనిని సమీపించకుండా ఉండడం ఏమి?, యతాను మొన్ఱు అఱియిల్ ఎన్కొలో = అతనికి శరీరభూతాలైన వస్తువులలో దేనినైనా ఒక దానిని యథాతథంగా తెలిస్తే ఏమి? తన్ ఉకక్కిల్ (ఎన్ కొలో) = ఈ చేతనుడు తనపట్ల అయినా తనపట్ల అయినా ప్రేమను కల్గి ఉంటే ఏమి?

భావదీపిక :- అవ : జ్ఞానాన్ని కలవారై ఉంటే అతనిని ఆశ్రయించవద్దా! అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (యాతానుమ్ ఒన్ఱఱియిల్ ఎన్కొలో) - ఏదైనా ఒక పదార్థాన్ని తెలిస్తే చాలదా ? **"ఒణ్తామరైయాళ్కేళ్వన్ ఒరువనైయే నోక్కు ముణర్వు"** (ముదల్ తిరు- 67) అనే రీతిలో ఏ వస్తువునుగూర్చిన జ్ఞానం అయినా అంతర్యామి అయిన అతని పర్యంతం అనువర్తిస్తుంది కనుక అతనిని తెలిసినట్లవుతుంది -అని భావం.

(తన్నుకక్కిల్ ఎన్గొలో) - తనకంటే వేఱయిన ఏ వస్తువును తెలియకపోయినా, తనను అయినా అభిమానించాలికదా. అది అయినా చేయకూడదా! అతని సంతోషం తప్ప తనకు ఇంకొక మంచి లేనందువల్ల, తనను అభిమానించడం అతనిని అభిమానించడం లోకే వర్యవసిస్తుందని భావం.

(ఎన్కొలో యాతానుమ్ నేర్న్దు అణుకా వాఱు తాన్) - ఏదయినా ఒక వస్తువును సమర్పించి అయినా అతనిని దగ్గరకు పోకుండా ఉండడం ఎందుకు? నిజానికి అన్ని వస్తువులు అతనివే కాబట్టి అతని ద్రవ్యాలను అతనికి ఇచ్చి అయినా అతనిని దరికి చేరవద్దా! -అని భావం. **"నేర్న్దు"** అని గొప్ప లీలను చేసినట్లుగా చెప్పడం ఎందుకు? అని అంటే, అతని వస్తువును తన వస్తువు అని భ్రమించి ఉండే స్థితిలో ఈ జీవుడు చూచినదానిని అంతటినీ "నాకు" అని తలుస్తున్నాడు. తనను స్వతంత్రుడనని తలుస్తున్నాడు. ఈ విధంగా తనను స్వతంత్రునిగా తలచి ఉండడం మాని, తనది అని పూర్వం తలచినదానినే సమర్పిస్తున్నాడు. కనుక **"నేర్న్దు"** అని చెప్పవచ్చు.

తనది కానిదానిని తనది అని భ్రమించి, ఇతడు ఇస్తే భగవానుడు సంతోషిస్తాడా! అని అంటే, **"తాళ్కళై ఎనక్కే, తలైతలై చ్చిఱుప్పత్తన్ పేరుతవి క్కై మ్మాఱా తోళ్కళై యార త్తరువి ఎన్ఱుయిరై అఱివిలై శెయ్తనన్ శోదీ!"** (తిరువాయ్-8-1-10) (ఓ జ్యోతిస్స్వరూపా! నీ శ్రీచరణాలను నాకే పైపైన పూర్ణంగా అనుగ్రహించిన గొప్ప ఉపకారానికి ప్రత్యుపకారంగా నా ఆత్మను నీ భుజాలను బాగా తడివి కౌగలించుకొని

నీ వశంచేశాను.) అని అంటూ నమ్మాళ్వార్లు భగవానునిపట్ల కృతజ్ఞతాభావంతో అతని సొత్తు అయిన తమ ఆత్మను తమది అని తలచి ఇవ్వగా, **"తోళ్కళాయిరత్తాయ్ ముడికళాయిరత్తాయ్ తుళైమలర్ క్కణ్గళాయిరత్తాయ్"** (వేయి భుజాలను కలవాడా! వేయి శిరస్సులను కలవాడా!, జంటగా ఉండే పూలవంటి వేయి కన్నులను కలవాడా!) (తిరువాయ్-8-1-10) అని భగవానుడు తనది కాని ఒక వస్తువును పొందినట్లుగా బాహువులు, శిరస్సులు, కన్నులు వేయిగా విస్తరించేటట్లుగా ఆనందించాడు కనుక, భగవానుడు సంతోషిస్తాడు- అనడంలో సందేహం లేదు. కనుక, భగవానునకు చెందినది అయిన ఆత్మను తనది అనుకొని ఇవ్వడం అనే తగని కార్యాన్ని చేసి అయినా, అతని దరికి చేరవద్దా! అని తాత్పర్యం.

(యాతానుమ్ తేఱుమా శెయ్యా అశురర్కళై నేమియాల్ పాఱు పాఱాక్కినాన్పాల్) దాసులయొక్క విరోధులను నశింపజేయడానికే శ్రీహస్తంలో సుదర్శనాన్ని ధరించాడు తప్ప, తనకు విరోధి అని ఒకనిని తలచి, అతనిని నశింపజేయడానికై చేతిలో సుదర్శనాన్ని ధరించాడా!

(యాతానుమ్ తేఱుమా శెయ్యా అశురర్కళై) - అసురుల సమూహంలో ప్రహ్లాదునివంటి ఎవరో ఒకరు అనుకూలుడైనా, అతనికి చెందిన అసురులను అందరిని రక్షిస్తాడు. అన్ని విధాలుగాను ఇతనికి నమ్మిక కలుగని కార్యాలను చేసిన అసురులనే శ్రీసుదర్శనంతో వధిస్తాడు- అని భావం. **"పాఱు పాఱాక్కినాన్పాల్ యాతానుమ్ ఒన్ఱఱియిల్"** అని పూర్వార్ధంతో అన్వయించి అర్థాన్ని చెప్పాలి. అసురులను శ్రీసుదర్శనంతో ఖండించి వధించినట్లే, తన విరోధులను పోగొట్టి నశింపజేసినవాని విషయంలో దేనినైనా ఒక ద్రవ్యాన్ని సమర్పించి అయినా దరికి చేరవద్దా ! అని సారార్థం. శక్తి లేనివాడు అన్ని శక్తులను కలవానినే ఆశ్రయించాలి కనుక, సంసారిజీవుడు భగవానునే ఆశ్రయించాలి- అనేది ఈ పాశురంలోని ముఖ్యతాత్పర్యం.

పెరియ : అవ : ముప్పత్తు మూవ్వామ్బట్టిల్. (యాతానుమ్) అటివుడైత్తాకిల్ అవనై ప్పర్ఱవేణ్డావో? ఎన్గిఱతు.

వ్యాఖ్యానమ్ :- (యాతాను మొన్ఱఱియిల్) ఏతేను మొరు పదార్థత్తై అఱియిల్, **"ఒణ్డామరైయాళ్ కేళ్వనొరువనైయే నోక్కు ముణర్వు"** ఎన్నుమ్బడియే ఏతేను మొన్ఱినుడైయ జ్ఞానత్తుక్కు మవనై మున్నిట్టు అఱియవేణ్డుకైయాలే అవనై అఱిన్దతాయ్ విడుమ్. **(తన్నుకక్కిల్)** ఒన్ఱై అఱియావిట్టాలుమ్ తన్నై ఉకక్కవేణుమే. తన్నై ఉకక్కైయావతు- అవనై ఉకన్దతాయ్ విడుమ్; అవనుకప్పాళ్ళియ త్తనక్కొరు నన్మై

ఇల్లామైయాలే. (ఎన్గొలో ఇత్యాది) అవనతై అవనుక్కు క్కొడుత్తేయాలుమ్ అవనై క్కిట్టవేణ్డావో? "నేర్న్దు" ఎన్బానెన్? ఎన్నిల్,భ్రాన్తిదశైయిలే కణ్డతెల్లామ్- "ఎనక్కు" ఎన్నుమత్తనై. స్వతన్త్రనాకవుమిజే నినైత్తిరుప్పతుమ్, ఇత్తై యెల్లా మఱ్ఱిక్కిఱానాకైయాలే "నేర్న్దు" ఎన్నలామిజే. "తోళ్కళైయార' ఎన్ఱు తొడఙ్గి" "కణ్గళాయిరత్తాయ్" ఎన్ఱు ఉపకారస్మృతియాలే ఇవర్ అవనుడైమైయై "తమ్మతు" ఎన్ఱు కొడుక్క, అవనుమ్ తమ్మతల్లాతతు పెఱ్ఱాఱ్పోలే విస్మితనానానిజే. ఆకైయాల్ అత్తలైక్కు అవద్యత్తై విళైత్తేయాకిలుమ్ కిట్టవేణ్డావో? (యాతాను మిత్యాది) తవ్విరోధియై త్తాన్ పోక్కిక్కొళ్ళ త్తానుమ్ కైయిలే తిరువాళియై ప్పిడిత్తానో? (యాతాను మిత్యాది) అసురవర్గత్తిలే ఒరుత్తన్ అనుకూలిక్కు మాకిలుమ్ అవ్వర్గమాక నోక్కుమ్. ఇవనుక్కు ఒరుపడియుమ్ విశ్వసిక్కప్పోకాతపడి శెయ్త అసురర్కళై త్తిరువాళియాలే తుణిత్తాఱ్పోలే తన్ విరోధియై ప్పోక్కినవన్ పక్కలిల్ ఎల్లామ్ నేర్న్దాకిలుమ్ కిట్టవేణ్డావో? అశక్తనుక్కు సర్వశక్తియై ప్పఱ్ఱవేణుమ్. ఆకైయాల్ అవనైయే పఱ్ఱవేణుమ్.

అరు : ముప్పత్తు మూన్ఱామ్బాట్టు. (యాతాను మొట్టతియిల్) "ఇదమ్" ఎన్ఱు పురోనిష్ఠ పదార్థఙ్గళిలే ఒన్ఱై అటియుమ్బొతుమ్ సర్వశబ్దవాచ్యన్ అవనాకైయాలే ఇత్తై అటికిఱ జ్ఞాన మవ్వళవుమ్ పోమెన్ఱపడి. ఇవఱ్ఱిఱ్ అటికిఱ జ్ఞానమ్ అవళవుమ్ పోకిఱపడి ఎప్పడి? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (ఒణ్డామరైయాళ్) ఇత్యాది. తన్నై ఉకన్దాల్ అవనై ఉకన్దాతామ్బడి ఎప్పడి? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (అవనుకప్పాళియ) ఇత్యాది. నేర్కై - కొడుక్కై.. అవనతై అవనుక్కాక్కినాల్ నేర్న్దెన్ఱు కనక్క చ్చొల్లువానెన్? ఎన్ఱు శఙ్కాభిప్రాయమ్. అవనతై తన్నతాక్కి క్కొడుత్త విడ ముణ్డో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (తోళ్కళై)ఇత్యాది. (అవద్యమ్) అవన్తన్ ఆత్మావై త్తన్నతాక్కి క్కొడుక్కై భ్రాన్తిడశైయిలే అవద్యత్తై విళైత్తుక్కొడుక్క వేణు మెన్ఱపడి. (ఒన్ఱై యటియవే తన్నై యటియప్పడుమవనాయ్ ఒన్ఱై యుకక్కవే తన్నై యుకక్కప్పడుమవనాయ్. విరోధినిరసనత్తై ప్పణ్ణువానుమా యిరుక్కిఱ వన్బక్కలిలే యాతానుమ్ నేర్న్దణుకా వాఱు ఎన్గొలో) ఎన్ఱు అన్వయమ్.

34. పాలాళి నీ కిడక్కుమ్ పణ్బై, యామ్ కేట్టేయుమ్
కాలాఱుమ్ నెఞ్ఞళియుమ్ కణ్ శుళలుమ్,- నీలాళి
చ్చోతియాయ్! ఆతియాయ్! తొల్వినై యెమ్బొఱ్కుడియుమ్,
నీతియాయ్ నిఱ్చార్న్దు నిన్ఱ

నీల్ ఆళి = నల్లని సముద్రంవంటి, శోదియాయ్ = వర్ణాన్ని కలవాడా!, ఆతియాయ్ = జగత్కారణభూతుడా!, ఎమ్ పాల్ = మాపట్ల ఉండే, తొల్ వినై

కడియుమ్ = అనాది అయిన పాపాన్ని పోగొట్టడమే, నీతియాయ్ = స్వభావంగా కలవాడా!, నిన్ శార్న్దు నిన్ఱ = నిన్ను ఆశ్రయించి నిలచి ఉండి, నీ పాల్ ఆళి కిడక్కుమ్ పణ్బై = నీవు క్షీరాబ్ధిలో శయనించి ఉండే అందాన్ని, యామ్ కేట్టేయుమ్= మేము విన్నపుడే, కాల్ ఆఱుమ్ = నా కాళ్ళు తడబడి పోతాయి, నెఞ్ఞ అళియుమ్= మనస్సు గతి తప్పుతుంది, కణ్ శుళలుమ్ = కళ్ళు గిరగిరా తిరుగుతాయి.

భావదీపిక :- అవ : దేనిని అయినా సమర్పించి అయినా అతనిని ఆశ్ర యించాలి- అని అన్నారు గడచిన పాశురంలో. అతనిని సమీపించాలని దరి చేరితే తమ అవయవాలు ఆర్తిని పొందినందువల్ల అతని దరి చేరడం సాధ్యం కాలేదు - అని అంటున్నారు ఈ పాశురంలో. ఆళ్వార్లు భక్తిపరవశులు అనే విషయాన్ని ఈ పాశురం చూపుతున్నది.

వ్యాఖ్యానం : (నీలాళి చ్చోదియాయ్ పాలాళి నీ కిడక్కుమ్) ఒక తెల్లని సముద్రంలో (క్షీరాబ్ధిలో) ఒక నల్లని సముద్రం శయనించినట్లుగా ఉన్నది- నల్లని సముద్రంవంటి వర్ణాన్ని కల భగవానుడు పాలకడలిలో శయనించి ఉండే సన్నివేశం.

(నీ కిడక్కుమ్) "కిడన్ద తోర్ కిడక్కై" (తిరుమాలై-23) (శయనించినది అద్వితీయ సన్నివేశం) అనే రీతిలో నిలుచున్న అందంకంటే, కూర్చుని ఉండే అందం కంటే, శయనసౌందర్యం చాలా గొప్పది కదా!

(పణ్బై యామ్ కేట్టేయుమ్) - పాలసముద్రంలో నీవు శయనించి ఉండే ఈ అందాన్నిగూర్చి విన్నంతమాత్రంలోనే- అని అర్థం. విన్నంతమాత్రంలోనే ఇంతటి పాట్లు పడే ఆళ్వార్లు సాక్షాత్తుగా దర్శిస్తే ఇక ఎటువంటి పాట్లను పడతారో కదా ! విన్నంత మాత్రంలోనే తాము పడేపాట్లను వివరిస్తున్నారు.

(కాలాఱుమ్ నెఞ్ఞళియుమ్ కణ్ శుళలుమ్) - నా కాళ్ళు తడబడి కూలుతాయి. మనస్సు గతి చెడి కలత చెందుతుంది. కన్నులు భ్రమిస్తాయి. **"కాల్"** అనే పదం కర్మేంద్రియాలు. అన్నిటికీ, **"కణ్"** అనే పదం జ్ఞానేంద్రియాలు అన్నిటికీ ఉపలక్షణం. **"కాలు మెఱ్ఱా కణ్ణనీరుమ్ నిల్లా ఉడల్ శోర్న్దు నడుఙ్గి కురల్ మేలు మెఱ్ఱా మయిర్క్కూచ్చు మఱా ఎన్ తోళ్కళుమ్ వీళ్ వాళియా మాలుకళా నిఱ్కుమ్ ఎన్ మననే"** (పెరియా తిరు 5-3-5) (నా కాళ్ళు అడుగు పడడం లేదు; కంటినీరు ఎడ తెగకుండా కారుతున్నది; శరీరం వశం తప్పి తడబడుతున్నది. గొంతు పెగలడం లేదు. పులకలు తగ్గడం లేదు. నా బాహువులు వేలాడిపోతున్నాయి. నా మనస్సు పిచ్చెక్కుతున్నది) అని అన్నారు కదా పెరియాళ్వార్లు. **"అరవణై త్తుయిలుమా కణ్ణు**

ఉడలెనక్కురుకు మాలో" (తిరుమాలై-19)- "కణ్ణనై క్కణ్ణ కణ్గళ్ పనియరుమ్బుదిరు మాలో" (శేషశయనాన్ని దర్శించి నా శరీరం ద్రవిస్తున్నది) (తిరుమాలై-18) (శ్రీ కృష్ణుని చూచిన కన్నులో అశ్రువులు చిందుతున్నాయి) అని తొండరడిప్పొడి యాళ్వార్లు అనుగ్రహించారు కదా! ఈవిధంగా కేవలం అందాన్ని మాత్రమే కల్గినదై ఏ సంబంధాన్ని లేనిదై ఉన్నదా! అని అంటే,

(ఆదియాయ) - నన్ను సృష్టించినవాడవై, నాకు తగిన స్వామివై ఉండేవాడా!

(తొల్ వినై ఎమ్ పాల్ కడియుమ్ నీతియాయ్) - నా దగ్గర ఉండే అనాది అయిన పాపాలను పోగొట్టడాన్నే స్వభావంగా కలవాడా! అందాన్ని కలవాడై, మా స్వామివై ఉండడమే కాకుండా, నా విరోధులను పోగొట్టి, ఉపకారం చేసేవాడుగా ఉండేవాడు- అని భావం.

(నిఱ్చార్న్దు నిన్ఱు) నిన్ను ఆశ్రయించి నిలచి అని భావం. **"పాలాళి నీ కిడక్కుమ్ పణ్బై యామ్ కేట్టేయుమ్ కాలాళుమ్ నెఞ్ఞళియుమ్ కణ్ శుళలుమ్"** అని అన్వయించి అర్థాన్ని చెప్పాలి.

పెరియ : అవ : ముప్పత్తు నాలామ్బాట్టిల్. **(పాలాళి)** ఏతేనుమ్ నేర్న్దాకిలు మవనై ప్పణివేణు మెన్దార్. ఆకిల్, అవనై క్కిట్టవొణ్ణాతు ఎన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- **(నీలాళి చ్చేతియాయ్ పాలాళి నీ కిడక్కుమ్)** ఒరు వెళ్ళై క్కడలిలే ఒరు కరుఙ్గడల్ శాయ్న్దాట్పోలే ఇరుక్కిఱపడి. **(నీ కిడక్కుమ్)** "కిడన్దతోర్ కిడక్కై." ఎన్నుమ్బడియే. **(పణ్బై యామ్ కేట్టేయుమ్)** అళవై క్కేట్టుమ్. శ్రవణమాత్రత్తిలే ఇప్పడి అళికిఱవర్ సాక్షాత్కరిత్తాల్ ఎన్బడుకిఱారో? **(కాలాళు మిత్యాది)** వడివళకేయాయ్ ప్రాప్తియిన్ఱిక్కే ఇరుక్కిఱతో? ఇతుక్కు క్కారణమానవనే! **(తొల్వినై యిత్యాది)** ఉపకారకనుమానవనే! ఎన్నుడైయ విరోధియై ఎన్ పక్కలిల్ నిన్ఱుమ్ పోక్కుకైయే స్వభావమాక ఉడైయవనే! **(నిఱ్చార్న్దు నిన్ఱు)** ఉన్నై ప్పణిన్ది నిన్ఱు **పాలాళి నీ కిడక్కుమ్ పణ్బై యామ్ కేట్టేయుమ్ కాలాళుమ్ నెఞ్ఞళియుమ్ కణ్ శుళలుమ్.**

అరు : ముప్పత్తు నాలామ్బాట్టు. (అకిల్) కిట్టవేణు మాకిల్. మూలత్తిలే అర్థమాక్కి, అరుళిచ్చెయ్కిఱార్ (వడివళకేయాయ్) ఇత్యాది. విరోధియై ప్పోక్కుకై- ఉపకారమ్.

35. నిన్ఱు మిరున్దుమ్ కిడన్దుమ్ తిరితన్దుమ్,
ఒన్ఱుమో వాణిన్ఱా నెన్నెఞ్ఞకలాన్,- అన్బజై

వన్పుడైయాల్ పొన్పెయరోన్ వాయ్ తకర్త్తు మార్ విడన్దాన్,
అన్బుడైయ నన్ఱో యవన్!

నిన్ఱుమ్ ఇరున్దుమ్ కిడన్దుమ్ తిరితన్దుమ్ - (నన్ను పొందడం కోసంగా దివ్యదేశాలలో) నిలచి, కూర్చుని, శయనించి, పరిభ్రమించి (ఈ విధంగా ఇంత చేసినా) ఒన్ఱుమ్ ఆణిన్ఱాన్ = ఏమీ చేయనివానివలె ఉన్నాడు, ఎన్ నెఞ్ఞ అకలాన్ = నా మనస్సును విడచి పోవడం లేదు, అన్ఱు = నృసింహావతారకాలంలో, అమ్ కై వన్ పుడైయాల్ = అందమైన శ్రీహస్తంలో కొట్టిన బలమైన దెబ్బతో, పొన్ పెయరోన్ వాయ్ తకర్న్ద = హిరణ్యకశిపుని నోటిని పగలగొట్టి, మార్పు ఇడన్దాన్ = వక్షస్సును చీల్చినవాడైన, అవన్ = ఆ స్వామి, అన్బుడైయనన్ఱో = (దాసులపట్ల) ప్రేమను కలవాడు కాడా ! (ఓ -ఆశ్చర్యం).

భావదీపిక :- అవ : "కేట్టేయుమ్" అని అంటూ గత పాశురంలో భగవానుని శయనసౌందర్యాన్నిగూర్చి తాము ఆలకించిన సంగతిని పలికారు. ఈ రీతిలో ఆలకించినవారి విషయంలో అతడు పడే పాట్లనుగూర్చి ఈ పాశురంలో పల్కుతున్నారు.

వ్యాఖ్యానం : (నిన్ఱుమ్ ఇరున్దుమ్ కిడన్దుమ్ తిరిన్దుమ్) నిత్యనివాసాన్ని ఏర్పరచుకొని వేంచేసి ఉండే దివ్యదేశాలలో నిల్చుని ఉండడం , కూర్చుని ఉండడం, శయనించడం, సంచరించడం- అనే కార్యాలను చేయడం అంతా నన్ను పొందడం కోసమే.

(ఒన్ఱుమో ఆణిన్ఱాన్) - ఇన్ని కార్యాలను చేసినా ఏమీ చేయనివానివలె తనను భావిస్తున్నాడు. **"ఓ"** అనే పదం ఆశ్చర్యార్థకం. లేక, పాదపూరకంగా కూడా చెప్పవచ్చు.

(ఎన్ నెఞ్ఞ అకలాన్) - నా మనస్సుకు బయట ఉన్నది. అంతా కారుచిచ్చువలె తలచేవానివలె, నా మనస్సును విడచి ఎక్కడికీ కదలనివాడై స్థిరంగా ఉన్నాడు. ఇటువంటి వాడు ఎవడు? అని అంటే,

(అన్బజై వన్ పుడైయాల్ పొన్ పెయరోన్ వాయ్ తకర్త్తు మార్పు ఇడన్దాన్ అన్బుడైయనన్ఱో అవన్) - లక్ష్మీదేవి స్పృశించేటపుడుకూడా "కందిపోతాడో ఏమో !' అనేటట్లుండే శ్రీహస్తంతో, తన భక్తుడైన ప్రహ్లాదుడు **"ఎఙ్గుమ్ ఉళన్ కణ్ణన్"** అని చేసిన ప్రతిజ్ఞను కాదని పల్కిన మొరటువాడైన హిరణ్యుని నోటిని చీల్చి, అతని గుండెను చీల్చిన ఆ స్వామి ప్రేమను కలవాడు కాడా ! కన్నతండ్రియే శత్రువైనపుడు,

అతనికంటే దగ్గర బంధువై వచ్చి, భక్తుడైన ప్రహ్లాదుని కాపాడిన అతడు భక్తులపట్ల ప్రేమను కలవాడుకాడా! అతడు సమీపించేటపుడు కూడా "అయోగ్యుణ్ణి" అని తలచి దూరంగా తొలగిపోయే మనం ప్రేమను కలవారమా!" అని హార్దభావం.

పెరియ : అవ : ముప్పత్తైన్దామ్బాట్టిల్. (నిష్టమ్) ఇవన్ శెవి తాళ్త్తాల్ అవన్ పడుమ్బడి శొల్లుకిఱతు.

వ్యాఖ్యానమ్ :- (నిష్ట మిత్యాది) ఉకన్దరుళిన దేశఙ్గళిలే నిఱ్కిఱతుమ్, ఇరుక్కిఱతుమ్, కణ్ణళర్న్దరుళుకిఱతుమ్, ఉలావుకిఱతుమ్ ఎల్లామ్ ఎన్నై ప్పెఱుకైక్కాక. (ఒన్రుమో వాన్రాన్) ఎల్లామ్ శెయ్తు మొన్రుమ్ శెయ్యాతానాయిరుక్కుమ్. "ఓ" ఎన్ర ఆశ్చర్యత్తిలే. అశైచ్చాల్లాయ్ కిడక్కవుమామ్. (ఎన్నెఞ్జకలాన్) ఎన్నెఞ్జుక్కు ప్పుఱమ్బు కాట్టుత్తియోడొక్కుమ్. (అన్నిత్యాది) పిరాట్టిపక్కల్ పరిమాఱిమ్మోతుమ్ కూశి ప్పరిమాఱివేణ్డుమ్బడియాన కైయై క్కొణ్డు మురట్టు హిరణ్యనుడైయ, పణ్ణిన ప్రతిజ్ఞైయై "ఇల్లై ఎన్ర వాయై నెరిత్తు అవన్ మార్పై క్కీణ్డవ నన్బుడైయనన్రో? పితా పకైయాక అవనిల్ అణ్ణియ ఉఱవాయ్ వన్దుతవినవన్; అవనో అన్బుడైయాన్? అయోగ్యనెన్ర అకలుకిఱ నామో అన్బుడైయోమ్?

అరు : ముప్పత్తైన్దామ్బాట్టు. *"అఞ్జై వన్ పుడైయాల్" - పుడైయెన్ర- వళ్ళియాయ్, వలియసాధనమాన అళ్గకియ కైయాలే ఎన్రపడి.*

36. అవనా మివనా మువనామ్, మున్రుమ ఉమ్బ
రవనా మవనెన్రిరాతే,- అవనామ్
అవనే యెన త్తెళిన్దు కణ్ణనుక్కే తీర్న్దాల్,
అవనే యెవనేలు మామ్

అవన్ = ఆ భగవానుడు, అవనామ్ = దుర్లభుడై ఉంటాడా !, ఇవనామ్ = సులభుడై ఉంటాడా !, ఉవనామ్ = రెండు విధాలుగా ఉంటాడా!, ఉమ్బర్ ఉవనామ్= (అన్నిటికంటే పైన ఉండే) అద్వితీయమైన దేశంలో ఉంటాడా, ఎన్ర ఇరాతే = అని సందేహపడకుండా, అవన్ అవనే ఆమ్ ఎన తెళిన్దు = అతడు ఆశ్రితపారతంత్ర్యాన్ని కలవాడు అని గ్రహించి, కణ్ణనుక్కే తీర్న్దాల్ = కృష్ణుడై అవతరించిన అతనికే దాసులం అయితే, అవనే ఎవనేలుమ్ ఆమ్ = ఆ శ్రీకృష్ణుడే అన్నివిధాలుగా రక్షకుడుగా ఉన్నాడు.

భావదీపిక :- అవ : "అతడు ఈ విధంగా మనపట్ల వాత్సల్యాన్ని కలవాడై ఉన్నపుడు, అతని విషయంలో సందేహపడి మనం వెనుకంజ వేయడం తగదు" - అని ఇందులో ఆళ్వార్లు అంటున్నారు.

వ్యాఖ్యానం : అంతర్యామియై ఉండి యోగులకు సులభుడుగాను, మిగిలినవారికి అందనివాడుగాను ఉంటాడా ? **"అవన్"** (అతడు) అనే పదం దూరంలో ఉండేవానిని నిర్దేశిస్తుంది కనుక, దరిచేరడానికి వీలుకానివాడనే అర్థాన్ని ఇస్తుంది. **"ఇవన్"** అనే పదం సమీపంలో ఉండేవానిని నిర్దేశిస్తుంది కనుక సమీపించడానికి సులభుడనే అర్థాన్ని ఇస్తుంది. **"ఉవన్"** అనే పదం మధ్యదూరంలో ఉండేవానిని నిర్దేశిస్తుంది కనుక దరిచేరడానికి దుర్లభుడుగాను, సులభుడుగాను ఉండేవాడనే అర్థాన్ని ఇస్తుంది.

(మున్రుమ ఉమ్బర్ అవనామ్) పరమపదనాథుడై ఉండి చాలా దుర్లభుడై ఉంటాడా!

(ఎన్రిరాతే) - ఈ విధంగా సంశయించి, అతనిని చేయివిడువకుండా - అని భావం. **"ఎన్ర ఇరాతే"** అని అన్నందువల్ల **"అవనామ్, ఇవనామ్, ఉవనామ్"** అని ఒక్కొక్కపదం నిశ్చయాన్ని తెలుపడం లేదు. ప్రశ్నార్థకమై, సందేహపర్యవసాయిగానే అవుతున్నది.

(అవనామ్ అవనే ఎన త్తెళిన్దు కణ్ణనుక్కే తీర్న్దాల్) - **"భరతస్య వచః కుర్వన్ యాచమానస్య రాఘవ! ఆత్మానం నాతివర్తేథాః సత్యధర్మపరాక్రమ !"** (రామా-అయో-111-7) (రాఘవా! సత్యమైన ధర్మాన్ని, పరాక్రమాన్ని కలవాడా ! యాచించే భరతుని మాటప్రకారం చేయడంద్వారా నీ సహజస్వరూపం అయిన ఆశ్రితపారతంత్ర్యాన్ని మీఱకుండా ఉండు) అనే రీతిలో దాసులకు వశుడై ఉండడమే అతనికి వదులుకోలేని స్వరూపం అనే తెలివిని పొంది, దాసులకు పరతంత్రుడైన శ్రీకృష్ణునకే శేషమైతే. **"అవన్ అవనే ఆమ్ ఎన త్తెళిన్దు"**- అని అన్వయించి అర్థాన్ని చెప్పాలి. **"అవనే"** అనే పదం ఎప్పటికీ వదలిపోనట్టి స్వభావం అయిన "ఆశ్రితపారతంత్ర్యాన్ని కలవాడు" అనే అర్థాన్ని ఇస్తుంది. పాశురంలో **"కణ్ణనుక్కే తీర్న్దాల్"** అని ఉన్నందువల్ల ఈ విధంగా అర్థాన్ని గ్రహించాలి.

(కణ్ణనుక్కే తీర్న్దాల్) - ఒక గోపికకు (యశోదకు) కట్టడానికి, కొట్టడానికి సులభుడైన శ్రీకృష్ణునకే శేషభూతుడైతే,

(అవనే ఎవనేలుమ్ ఆమ్) - **"యస్య మంత్రీ చ గోప్తా చ సుహృచ్చైవ జనార్దనః, హరి స్త్రైలోక్యనాథ స్య కిన్ను తస్య న నిర్జితమ్"** (భావ.వన- 49-20) (ముల్లోకాలకు నాథుడైన, జనార్దనుడని, హరి అని చెప్పబడేవాడైన ఆ భగవానుడు ఏ ధర్మపుత్రునకు మంత్రిగాను, రక్షకుడుగాను, స్నేహితుడుగాను ఉన్నాడో, ఆ ధర్మపుత్రునిచే జయింప బడనిది ఏది ?) అనే రీతిలో అతడే సకలవిధబంధువై, తన దాసుని అన్ని రీతులలో రక్షిస్తాడు.

పెరియ : అవ : ముప్పత్తాఱామ్బాట్టిల్. (అవనామ్) అవనిప్పడి ఇరుక్క అవన్బక్కలిలే సంశయత్తై ప్రవేశిప్పిత్తు క్రైవాఙ్గుకై కార్య మన్ను ఎన్గిఱతు.

వ్యాఖ్యానమ్ :- (అవనిత్యాది) దుర్లభనాయిరుక్కుమ్, సులభనాయిరుక్కుమ్; అప్పడియే ఇరుక్కుమ్, ఇప్పడియే ఇరుక్కుమ్; (ఉప్పడియే యిరుక్కుమ్), అతుక్కు మేలా ఇరుక్కుమ్- ఎన్ను సంశయిత్తు క్రైవిడప్పారాతే (అవనిత్యాది) "ఆత్మానం నాతివర్తేథాः" ఎన్నుమ్బడియే పారతన్త్ర్యమే అవనుక్కు స్వరూప మెన్ను తెళిన్దు సులభనాన కృష్ణనుక్కే **యన్*నీర్***ాల్. (అవనే యెవనేలుమామ్) "యస్య మన్త్రీ చ గోప్తా చ సుహృచ్చైవ జనార్దనః" ఎన్నుమ్బడియే ఇవనుక్కు ఎల్లాప్పడియుమ్ రక్షకనామ్.

*అరు : ముప్పత్తాఱామ్బాట్టు. (దుర్లభన్) - తిరుప్పాఱ్కడల్ నాథన్. (సులభన్) అర్చావతారమ్. ఇవ**న్*నీర్*** *వివరిక్కిఱార్. (అప్పడియే యిరుక్కుమ్) ఇత్యాది. ఉమ్బర్-మేలాయ్, పరమపదనాథన్, "అవనా మవనే"- అవనే అవనా మెన్ఱాయ్, అవనుక్కు ఆశ్రితపారతన్త్ర్యమే వడివు ఎన్ఱపడి.*

37. అమా ఱటివుడైయా రావతరిత్తే!,
నామే యతు వుడైయోమ్ ననై్నఞ్జే!,- పూమేయ్
మతుకరమే తణ్డు*ళా*య్ మాలారై, వా*ళ్*త్తా
మతు కరమే యన్బాలమై

నల్ నెఞ్జే = అనుకూలమైన మనసా!, ఆఱు ఆమ్ అటివు = సన్మార్గంలో ప్రవర్తించే భక్తిని, ఉడైయార్ ఆవతు అరితు అన్ఱే = కల్గినవారు కావడం అరుదుకదా!, నామే అతు ఉడైయోమ్ = మనం ఇద్దరం ఆ అరుదైన జ్ఞానాన్ని కలవారమై ఉన్నాము, పూ మేయ్ మతుకరమ్ మే = పూవులోవాలిన తుమ్మెదలు పొందికగా ఉండే, తణ్ తు*ళా*య్ మాలార్ = చల్లని తులసీమాలను కల సర్వాధికుని, అన్బాల్ = ప్రీతితో, వా*ళ్*త్తు ఆమ్ అతు = మంగళాశాసనం చేయడమనే దానిలో, కరమే అమై = దృఢంగా అమరియుండు.

భావదీపిక :- అవ :- "ఈ విధంగా భగవానునకే శేషభూతుడై ఉండడం మిగిలిన ఎవ్వరికైనా అరుదు; అది మనకు సిద్ధించింది-'' అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (ఆమాఱు అటివుడైయార్ ఆవతు అరితన్ఱే)- "ఆఱు ఆమ్ అటివుడైయార్" అని అన్వయించి అర్థాన్ని చెప్పాలి. సన్మార్గంలో ప్రవర్తించే జ్ఞానాన్ని కలవారై ఉండడం అరుదుకదా! - అని భావం. లోకంలో అటువంటి జ్ఞానాన్ని కలవారిని చూడడం వీలుకాదని తాత్పర్యం.

(నామే అతు ఉడైయోమ్) - మనమే అటువంటి, పొందడానికి అరుదైన మంచి జ్ఞానాన్ని పొందాము.

(నల్ నెఞ్జే!) - ఈ గొప్పతనం అంతటికీ ఏకకంఠంగాకదా (ఏకాభిప్రాయాన్ని కల్గినదానివిగాకదా) మనస్సు అయిన నీవు అమరి ఉన్నావు. (కారణమై ఉన్నావు) **"మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోः, బంధాయ విషయాసంగి ముక్త్యై నిర్విషయం మనః"** (మానవులకు సంసారానికి, మోక్షానికి కారణం మనస్సే. శబ్దాది లౌకిక విషయాలలో అభినివిష్టం అయిన మనస్సు సంసారహేతువు అవుతున్నది. విషయాలతో సంబంధం లేని మనస్సు ముక్తికి కారణం అవుతున్నది) అనే రీతిలో సంసారంలో ఆసక్తిని కల్గి ఉండడానికి, దానినుండి ముక్తిని పొందడానికి కారణం మనస్సేకదా!

(పూమేయ మతుకరమేతణ్ తు*ళా*య్ మాలారై అన్బాల్ వా*ళ్*త్తు ఆమ్ అతుకరమే అమై) - తామరపూవులలో పొందికగా ఉండే తుమ్మెదలతో కూడిన తులసీమాలను కల సర్వేశ్వరునకు భక్తితో మంగళాశాసనం చేయడంలో స్థిరంగా నిలచి ఉండాలి. **"కరమ్"** అనే పదం **"ఖర"** మనే సంస్కృత పదవికృతి. కనుక స్థైర్యమనే అర్థాన్ని ఇస్తుంది.

పెరియ : అవ : ముప్పత్తే*ళా*మ్బాట్టిల్. (అమాఱు) ఇప్పడి ఇరుక్కై పుఱ ముళ్ళార్క్కరితు; తమక్కుణ్డాయి**న్*నిఱు***- ఎన్గిఱార్.

వ్యాఖ్యానం :- (ఆమాఱిత్యాది) వ*ళ్*ియాన అటివుడైయారావతు అరితన్ఱే? యుక్తమాన అటివుడైయారాకై కిడైయాతు. (నామే యతు వుడైయోమ్) నామ్ నల్ల అటివుడైయోమ్. (ననై్నఞ్జే) ఎల్లాత్తుక్కుమ్ ఒరుమిడఱాకైవిటే ఇతు సిద్ధిత్తతు. "మన ఏవ" ఇత్యాదియాలే బన్ధమోక్షఙ్గళిరణ్డుక్కు మడి యితిటే. (పూమే యిత్యాది) పూవిలే పొరున్దుమ్ వణ్డు మేవిన తిరుత్తు*ళా*య్‌మాలైయై యుడైయ సర్వేశ్వరనై అన్బాలే వా*ళ్*త్తాకిఱ అత్తై దృఢమాక అమై.

*అరు : ముప్పత్తే*ళా*మ్బాట్టు. "ఆమాఱు" - ఆఱు-వ*ళ్*ియాయ్ (వ*ళ్*ియాన అటివు). (ఒరు మిడఱు)- చాటు. మే-మేవి. వా*ళ్*త్తామతు, కరమ్-ఖరమాయ్, (దృఢమాక) అమై-శమైవాయ్, పొరున్దు ఎన్ఱపడి.*

38. అమైక్కుమ్ పొ*ళా*తుణ్డే యారాయిల్ నెఞ్జే!,
ఇమైక్కుమ్ పొ*ళా*తు మిడైచ్చి- కుమైత్తిఱఙ్గళ్,
ఏశియే యాయిను మీన్తు*ళా*య్ మాయనైయే,
పేశియే పోక్కాయ్ పి*ళ్*ై.

నెఞ్జే = ఓ మనసా!, ఆరాయిల్ = విచారించినట్లయితే, ఇమైక్కుమ్ పొళుతుమ్= కన్నులు రెప్పపాటు వేసే కాలం అయినా, అమైక్కుమ్ పొళుతు ఉణ్డే = సహించి ఉండడానికి సమయం ఉన్నదా!, ఇడైచ్చి = గోపిక అయిన యశోదను, కుమైతిఱఞ్గళ్= కృష్ణుని దండించిన రీతులనుగూర్చి (పల్కి),. ఏశియే ఆయినుమ్ = నిందించి అయినా, ఈన్ తుళాయ్ మాయనైయే = తీయని తులసీ మాలను కల ఆశ్చర్యభూతుని, పేశియే పోక్కాయ్ = అనుసంధించి పొద్దుపుచ్చుతున్నావు కావు, పిళై = (నీవు చేసేది) తప్పు.

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో భగవానుని మంగళాశాసనం చేయమని చెప్పగానే మనస్సు తన నైచ్యాన్ని తలచి వెనుకంజ వేయగా, "నీవు చేస్తున్నది తప్పు; అతని గూర్చి పల్కుతూ కాలక్షేపం చేయి' అని మనస్సుతో అంటున్నారు.

వ్యాఖ్యానం : (ఇమైక్కుమ్ పొళుతు అమైక్కుమ్ పొళుతు ఉణ్డే ఆరాయిల్ నెఞ్జే !) - పైపైన చూడకుండా, లోపల నిశితంగా ప్రవేశించి పరీక్షించి చూస్తే, భగవానుని చూడకుండా నిలచి ఉండే సమయం ఒక్కక్షణం అయినా ఉన్నదా ? "పరమపదంలోకి చేరితే అక్కడ ఆ స్వామిని అనుభవించడానికి సాధ్యం'' అని మనస్సు అనగా ఇక ఆళ్వార్లు బదులిస్తున్నారు.

(ఇడైచ్చి కుమైత్తిఱఞ్గళ్ ఏశియేయాయినుమ్ ఈన్ తుళాయ్ మాయనైయే పేశియే పోక్కాయ్) - పరమపదానికి పోవలసిన పని లేదు. తనను మానవులలో ఒకనిగా చేసికొని, శ్రీకృష్ణుడై అవతరించినపుడు, **"తన్ మకన్"** (తన కుమారుడు) అనే సంబంధంతో యశోద అనే తల్లి శ్రీకృష్ణుని రోటికి కట్టి కొట్టి, దండించిన రీతులను గూర్చిపల్కి నిందిస్తూ అయినా భోగ్యమైన తులసీమాలను కల ఆశ్చర్యభూతుడైన సర్వేశ్వరునిగూర్చి పల్కుతూ పొద్దు పుచ్చవచ్చునే! ఆవిధంగాకూడా చేయకుండా ఉన్నావే!

(పిళై) - ఇది తప్పు- అని భావం. లేక, **"ఈన్ తుళాయ్ మాయనైయే పేశి పిళైయై పోక్కువాయ్"** (భోగ్యమైన తులసీమాలను కల ఆశ్చర్యభూతుని గూర్చి పల్కుతూ నీ పాపాలను పోగొట్టుకుంటావుగాక!) అనే అర్థాన్నికూడా గ్రహించవచ్చు.

(ఏశియే ఆయినుమ్ పేశియే పోక్కాయ్ పిళై) - నిందగా అయినా అతనిని గూర్చియే పల్కి పొద్దుపుచ్చకుండా ఉండడం తప్పు.

పెరియ : అవ : ముప్పత్తెట్టామ్బాట్టిల్. (అమైక్కుమ్) తామ్ వాళ్త్త చ్చొల్ల, నెఞ్జు ఇళాయ్క్క అత్తై "తప్ప చ్చెయ్తోమ్" ఎన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- (అమైక్కు మిత్యాది) ఒరు క్షణమాత్రముమ్ ఆఱియిరుక్క ప్పోదుణ్డో? నెఞ్జే! ఒరు అపాతప్రతీతియన్టిక్కే ఉళ్ళే ఆరాయప్పుక్కాల్. (ఇమైక్కుమ్ పొళుతుమ్). ఒరుక్షణమాత్రము మాఱియిరుక్కప్పోతుణ్డో? (ఇడైచ్చి యిత్యాది) పరమపదత్తిలే శెన్ఱు సాక్షాత్కరిత్తార్క్కన్ఱో? విచ్చేదమిన్ఱిక్కే అనుభవిక్కలావతు ఎన్నిల్, అతు వేణ్డా; తన్నై ఇతరసజాతీయనాక్కి సులభనాక్క, 'ఎన్మకన్" ఎన్ఱు ఎడుత్తతే కుడియాక, త్తాయార్ కుమైక్కుమ్ తిఱఞ్గళై ఏశియే యాయినుమ్, పేశి ప్పోక్కుకిఱిలై. పిళై-తప్పు, (ఈన్తుళాయ్ మాయనైయే పేశి ప్పిళైయై ప్పోక్కాయ్) ఎన్నవుమామ్. స్నేహిత్తు చ్చెయ్తవర్గళై స్నేహ మిల్లాత నామ్ పేశినాల్, అవనుక్కు ఏచ్చాకాతో ? ఎన్నిల్, ఏచ్చాకిలుమ్, అవనై ప్పేశాతే ఇరుక్కిఱవిడమ్ తప్పు.

అరు : ముప్పత్తెట్టామ్బాట్టు. (నెఞ్జే ఆరాయిల్ ఇమైక్కుమ్ పొళుతుమ్ అమైక్కుమ్ పొళుతుణ్డే) ఏఱుకై- స్నేహ మిన్మిక్కే శొల్లుకై.

39. పిళైక్క ముయన్ఱోమో నెఞ్జమే! పేశాయ్,
తళైక్కుమ్ తుళాయ్మార్వన్దన్నై, - అళైత్తొరుకాల్
పోయుపకారమ్ పొలియ క్కొళ్ళాతు, అవన్ పుకళే
వాయుపకారమ్ కొణ్డ వాయ్ప్పు

నెఞ్జమే = ఓ మనసా!, తళైక్కుమ్ = రేకులు విరిసే, తుళాయ్ = తులసిని, మార్వన్ తన్నై = వక్షఃస్థలంలో కలవాడైన భగవానుని, అళైత్తు = పిలిచి, ఒరు కాల్ = ఒక సమయంలో, పోయ్ = పరమపదానికి పోయి, పొలియ ఉపకారమ్ కొళ్ళాతు = చాలా గొప్ప ఉపకారాన్ని గ్రహించకుండా, అవన్ పుకళే = అతని గుణాలనే, వాయ్ ఉపకారమ్ కొణ్డ వాయ్ప్పు= జిహ్వాకు ప్రయోజనంగా అంగీకరించిన ఈ కార్యాన్ని చేయడం, పిళైక్క ముయన్ఱోమో = తప్పు అవుతుందా!, పేశాయ్ = చెప్పు.

భావదీపిక :- అవ : ఆళ్వార్లు నియమించిన రీతిలోనే మనస్సు భగవానునిగూర్చి పల్కడం ప్రారంభించింది. అది మనస్సుకు మధురంగాకూడా తోచింది. "నేను పల్కినది తప్పు కాదు; చూచావా ఓ మనసా!'' అని ఈ పాశురంలో అంటున్నారు.

వ్యాఖ్యానం : (తళైక్కుమ్ తుళాయ్ మార్వన్ తన్నై) - అంతకు ముందు వాడిపోయిన మాల అయినా భగవానుని తిరుమేనిని సోకగానే రేకులు విరిసే తులసీ మాలను అలంకరించుకొన్న వక్షఃస్థలాన్ని కలవానిని.

(అళ్వత్తు ఒరు కాల్ పోయ్ ఉపకారమ్ పొలియ క్కొళ్ళాతు) - "ఆ భగవానుని పిలచి, అతడు రాగానే అతని కృపతో పరమపదానికి చేరి, అంతు లేని మహానందాన్ని మనసు అనే నిన్ను అనుభవించేటట్లు చేస్తాను" అని అనకుండా,

(అవన్ పుకళ్ వాయ్ ఉపకారమ్ కొణ్ణ వాయ్పు పిళైక్క మాయన్మోమో) - అతని గుణాలనే, జిహ్వ ఉన్నందులకు ప్రయోజనంగా, మంగళాశాసనం చేయడం అనే ఈ కార్యం తప్పు చేసినట్లవుతుందా?

(నెఞ్జమే! పేశాయ్) - ఓ మనసా! నీవే చెప్పు- అని అంటున్నారు. భగవానుని మాత్రమే విషయంగా కల సన్మార్గంలో పయనించే జ్ఞానాన్ని కల్గిన పిమ్మట, "ఈ శరీరం పతనం చెందిన తర్వాత పరమపదానికి పోయి కైంకర్యాన్ని చేయవచ్చు" అని సమాశ్వాసాన్ని పొంది ఉండడం ఆ భగవానుని విషయంలో అభినివేశం లేకుండా ఉండేవారికికదా తగి ఉన్నది - అని భావం.

పెరియ : అవ : ముప్పత్తొన్బతామ్బాట్టిల్. **(పిళైక్క)** పేశ ఎన్ను పుక్కవాఱే. భోగ్యముమాయ్ నెఞ్జుక్కు ప్పారుండినవాఱే, **"నామ్ పార్త్త విడమ్, తప్పచ్చెయ్తోమో? నెఞ్జే !"** ఎన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- **(తళైక్కు మిత్యాది)** ఒరు వాడల్ మాలైయై ఇట్టాలుమ్ **తళైక్కుమ్ తుళాయ్** మార్వై యుడైయవనై **అళైత్తు**. అవన్ కిట్టక్కొణ్డు **"పరమపదత్తిలే వన్దు అసఙ్కుచితమాన భోగ్యత్తై భుజిప్పిక్కిఱేన్"** ఎన్నాతే వాయ్క్కుపకారమాక క్కొణ్ణ ఇన్ద వాయ్పు తప్ప ముయన్ఱోమో? శొల్లాయ్ - ఎన్గిఱార్. జ్ఞాన ముణ్డాయిరుక్క శరీరసమనన్త రత్తిలేయిఱే కైఙ్కర్యమ్ పణ్ణుకైయావతు- భగవద్విషయత్తిల్ రుచి యిల్లామైయిఱే.

అరు : ముప్పత్తొన్బతామ్బాట్టు. (తప్ప చ్చెయ్తోమో) తప్పచ్చెయ్యవిలైయే; నన్నాక చ్చెయ్తోమ్ నెఞ్జే - ఎన్గిఱార్ (వన్దు) పరమపదత్తిలే పోయెన్ఱపడి. నెఞ్జే! ఉన్నై భుజిక్కిఱే నెన్నాతే పరమపదత్తు క్కైఙ్కర్య మిఙ్గే కూడుమో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (జ్ఞాన ముణ్డాయిరుక్క) ఇత్యాది.

40. **వాయ్ప్పో వితు వొప్ప మన్ఱిలై వా నెఞ్జే!,**
పోయ్ప్పో ఓయ్ వెన్నరకిల్ పూవియేల్,- తీప్పాల
పేయ్త్తా యుయిర్కలాయ్ ప్పాలుణ్డు, అవళుయిరై
మాయ్తాన్నై వాళ్త్తే వలి.

వా నెఞ్జే = రా ఓ మనసా!, ఇతు ఒప్ప = దీనికి సమానం అయిన, వాయ్ప్పు= సమయం, మన్ఱు ఇలై = ఇంకొకటి లేదు, పోయ్ పోయ్ = చాలా దూరంగా పోయి, వెమ్ నరకిల్ = (విశ్లేషం అనే) క్రూరనరకంలో, పూవియేల్ = నన్ను పడనివ్వకుండా ఉండు, తీప్పాల్ = క్రూరస్వభావాన్ని కల్గినదై, పేయ్ తాయ్ = తల్లిరూపాన్ని ధరించిన పూతనయొక్క, ఉయిర్ = ప్రాణాలను, పాల్ కలాయ్ ఉణ్డు = ఆమె పాలతో కలిపి ఆరగించి, అవళ్ ఉయిరై మాయ్త్తాన్నై = ఆమె ఉసురును నశింపజేసినవానిని, వాళ్త్తే = మంగళాశాసనం చేయడమే, వలి =(మనకు) బలం.

భావదీపిక :- అవ : మనస్సు మళ్ళీ తన అయోగ్యతను తలచి తొలగి పోకుండా ఉండడంకోసం, "ఈవిధంగా అతనినిగూర్చి పల్కి కాలక్షేపం చేసే మంచి సమయం లభించినపుడు నీవు మళ్ళీ అతనిని విశ్లేషించడానికి ప్రయత్నించకు" అని అంటూ మనస్సును ఆళ్వార్లు ఆజ్ఞాపిస్తున్నారు.

వ్యాఖ్యానం : (వాయ్ ప్పో ఇతు ఒప్ప మన్ఱిలై వా నెఞ్జే !) - ఓ మనసా! రా, భగవానునిగూర్చి పల్కి పొద్దు పుచ్చే ఇటువంటి మంచి సమయం ఇంకొకటి లేదు.

(పోయ్ ప్పోఓయ్ వెన్నరకిల్ పూవియేల్) - నీ స్వభావానుసారం మళ్ళీ మళ్ళీ నీ అయోగ్యతను తలచి విశ్లేషించి దూరంగా పోవడమనే క్రూరనరకంలో నన్ను ప్రవేశించనీయకుండా ఉండు. **"య స్త్వయా సహ స స్వర్గో నిరయో య స్త్వయా వినా, ఇతి జానన్ పరాం ప్రీతిం గచ్ఛ రామ! మయా సహ"** (రామా. అయో- 30-18) (శ్రీరామా! నీతో ఉండడమే నాకు స్వర్గం. నిన్ను విశ్లేషించి ఉండడమే నాకు నరకం. నా గొప్ప ప్రేమను ఇటువంటిదిగా తెలిసి, నాతో కలసి అరణ్యానికి పో) అని భగవానుని విడచి ఉండడమే నరకం అని సీతాదేవి పల్కిందికదా !

(తీప్పాల్ పేయ్ త్తాయ్ ఉయిర్కలాయ్ ప్పాలుణ్డు అవళ్ ఉయిరై మాయత్తాన్నై వాళ్త్తే వలి) కన్నతల్లి రూపాన్ని ధరించి వచ్చిన క్రూరరక్కసి అయిన పూతన ప్రాణాలను ఆమె స్తన్యంతో పాటు కలిపి ఆమె ప్రాణాలను తీసినవానిని మంగళా శాసనం చేయడమే మనకు బలం.

(వాళ్త్తే వలి) - మంగళాశాసనం చేయడంలో నిశ్చయాన్ని పొందు- అనే అర్థాన్ని గ్రహించవచ్చు.

పెరియ : వ్యాఖ్యానమ్ : నాఞ్ఞాతామ్బాట్టిల్. **(వాయ్ప్పిత్యాది)** ఇత్తోడొక్కుమ్ నేర్పాడు **మన్ఱిలై నెఞ్జే! (పోయిత్యాది)** అయోగ్యనెన్ఱ అకలుకైయాకిఱ కొడియ

నరకత్తిల్ పుకువియాతేకొళ్. "నిరయో య స్వయా వినా". (పేయ్త్తాయిత్యాది) పెనీర్ర తాయ్‌వేషత్తై క్కొణ్డు వన్ద పేయినుడైయ ఉయిరై ప్పాలోడే కలశి ఉణ్డు అవళుయిరై ముడిత్తవనై వాళ్త్తుకై నమక్కు మిడుక్కు. వాళ్త్తుకైయిలే తుణి యెన్ఱ మామ్.

అరు : నాఱ్ఱతామ్బాట్టు. అకలుకై నరకమో? ఎన్ఱ అరుళిచ్చెయ్‌కిఱార్ (నిరయో యస్వయా వినా)ఎన్ఱు. "తీప్పాల పేయ్త్తాయ్"- పొల్లాత స్వభావత్తై యుడైయ పేయ్చ్చి. "ఉయిర్‌కలాయ్"- కలశి.

41. వలియ మెన నినైన్ద వన్దెతిర్న్ద మల్లర్,
వలియ ముడి యిడియ వాఙ్గి, - వలియ నిన్
పొన్నాళ్ఙిక్కైయాల్ పుడైత్తిడుతి కీళాతే,
పన్నాళుమ్ నిఱ్ఱు మిప్పాల్.

వలియమ్ ఎన నినైన్ద = మనమే బలం కల్గినవారమని తలచి, వన్ద = పోరాడాలని వచ్చి, ఎదిర్న్ద = ఎదిరించిన, మల్లర్ =(చాణూరముష్టికులనే) మల్లయుద్ధవీరుల, వలియ ముడి = బలమైన శిరస్సులను, ఇడియ = పగిలి పడేటట్లుగా, వాఙ్గి = గ్రహించి, (రాలగొట్టి) పొన్ ఆళి = అందమైన చక్రాయుధాన్ని కల్గిన, ఉన్ = నీ, వలియ కైయాల్ = బలం మిక్కుటంగా ఉండే శ్రీహస్తంతో, కీళాతే = తెగగొట్టి పడవేయకుండా, పుడై త్తిడుతి = (నీ చేయి నొప్పి పుట్టేట్లుగా) ప్రహరించావు, (అందువల్లనే) ఇప్పార్ పల్ నాళుమ్ నిఱ్ఱుమ్ = ఈ భూమి కలకాలం నిలచి ఉన్నది.

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో పూతనను వధించడాన్నిగూర్చిన ప్రసంగం రాగానే, ఆ అవతారంలోనే మల్లులను వధించడాన్నిగూర్చి ఇందులో పల్కుతున్నారు.

వ్యాఖ్యానం : (వలియమ్ ఎన నినైన్ద వన్ద ఎదిర్న్ద మల్లర్ వలియ ముడి ఇడియ వాఙ్గి వలియ నిన్ పొన్ ఆళిక్కైయాల్ పుడైత్తిడుతి కీళాతే)- "మనం శ్రీకృష్ణుని జయించడానికి తగిన బలాన్ని కల్గినవారం" అని తలచి, అతనితో పోరాడడానికి వచ్చి, ఎదిర్చిన చాణూరముష్టికులనే మల్లుల బలిష్ఠమైన శిరస్సులను ఖండించి కింద పడేటట్లుగా రాలగొట్టే బలాన్ని కల్గిన, చక్రాయుధాన్ని ధరించిన నీ చేతితో కేశి అనే అసురునివలె నోటిని చీల్చి వేయకుండా, మల్లయుద్ధానికి తగినట్లుగా యుద్ధాన్ని చేశావు.

(పల్ నాళుమ్ నిఱ్ఱుమ్ ఇప్పార్) -మొఱటు మల్లయుద్ధవీరులను ఒంటరిగా నిలచి పోరాడి గెల్చిన ఈ విజయానికి సాక్షిగా నిలుస్తుంది ఈ భూమి- అని భావం.

"నిఱ్ఱుమ్" అంటే సాక్షిగా నిలుస్తుంది- అని భావం. భూవాచకమైన **"పార్"** అనే పదం భూమిలోని మానవులను లక్షిస్తుంది. లేక, "ఆ మల్లులను జయించిన విజయంవల్లకదా భూమి ఈనాటికీ నిలచి ఉన్నది. లేకపోతే నశించిపోయిఉండేది కదా ఈ భూమి" అనే అర్థాన్ని చెప్పవచ్చు. లేక, **"కీళాతే పల్ నాళుమ్ నిఱ్ఱుమ్ ఇప్పార్"** అని అన్వయించి "ఎంతో మృదుత్వాన్ని కల శ్రీహస్తాలతో మొఱటు మల్లయుద్ధవీరులతో మల్లయుద్ధాన్ని చేసినదానిని గమనిస్తే ఈ భూమిలో ఉండేవారు ప్రాణాలు విడిచి ఉండవద్దా ! దానిని చూచినా ధరించి ఉన్న వీరికి ఆయుస్సు దీర్ఘంగా ఉన్నదే !" అనే అర్థాన్ని కూడా గ్రహించవచ్చు. **"భూమౌ స్థితస్య రామస్య రథస్థస్య చ రక్షసః, న సమం యుద్ధ మిత్యాహుః దేవగంధర్వదానవాః"** (రామా. యుద్ధ- 103-5) (భూమిపై నిలచి ఉండే శ్రీరామునకు, రథంలో ఉండే రాక్షసునకు మధ్య యుద్ధం సమానం కాదు- అని దేవతలు, గంధర్వులు, దానవులు అన్నారు) అనే రీతిలో మొఱటువారైన మల్లులతో చిన్నవాడైన శ్రీకృష్ణుడు యుద్ధాన్ని చేయడాన్ని చూచి భయపడని వీరికి ఏనాటికీ నాశం లేదు- అని భావం. ఇక్కడకూడా **"పార్"** అనే పదం భూమిలోని జనులను లక్షిస్తుంది. **"కీళాతే నిఱ్ఱుమ్"** అనేదానికి నశించకుండా ఉంటుందిలే - అని భావం. (ఈ భావం వ్యతిరేకార్థకమైన కాకువుద్వారా స్ఫురిస్తుంది)

పెరియ : అవ : నాఱ్ఱతోరామ్బాట్టిల్. **(వలియమెన ఇత్యాది*)** పూతనా ప్రసఙ్గత్తాలే మల్లరై నిరసిత్తపడి శొల్లుకిఱతు.

వ్యాఖ్యానమ్ :- (వలియ మిత్యాది) "వెల్వోమ్" ఎన్ఱు నినైత్తు వన్దెతిర్న్ద మల్లరుడైయ తిణ్ణియతాన ముడియై వాఙ్గి. మిడుక్కై యుడైత్తాన తిరువాళ్ఙియై ప్పిడిత్త కైయాలే కేశియైప్పోలే వాయై క్కిళ్ఙియాతే మల్లుక్కిడాక ప్పుడైత్తిడుతి. **(పల్ నాళుమ్ నిఱ్ఱు మిప్పార్)** తనియే మురట్టు మల్లరై వెన్ఱ వెనీర్ర్‌క్కు ఎన్ఱుమ్ సాక్షిభూమియిదే. అమ్మల్లరై జయిత్త జయత్తాలేయిదే భూమి నిలైనిన్ఱతు ఎన్ఱుమామ్. **(కీళాతే పల్ నాళుమ్ నిఱ్ఱు మిప్పార్)** సుకుమారమాన తిరువడికళై క్కొణ్డు మురట్టు మల్లరోడే పొరుకిఱపడి కణ్డాల్ ఇబ్భూమియిల్ చేతనర్ ముడియవేణ్డావో ? అతు కణ్డు సహిత్తిరున్న ఇవర్‌కళుక్కు నూఱే పిరాయమ్. "న సమం యుద్ధ మిత్యాహుః" ఎన్ఱ మాత్రముమ్ శొల్లాత ఇవర్‌కళుక్కు ఒరునాళు మళ్ఙివిలై ఎన్ఱుమామ్.

అరు : నాఱ్ఱుత్తోరామ్బాట్టు. "ముడి యిడియ"- ముడి యిడియుమ్బడి "పుడైత్తిడుతి". "ఇప్పార్"- "పారిలుళ్ళార్". "నిఱ్ఱుమ్" - సాక్షి నిఱ్ఱు మెన్ఱుతల్, సత్తై నిఱ్ఱు మెన్ఱుతల్; ఈడుపట్టళ్ఙియాతే నిఱ్ఱు మెన్ఱుతల్.

* "ఇత్యాది" అనే పదం కొన్ని ప్రతులలో లేదు.

42. పారుణ్డాన్ పారుమిళ్న్దాన్ పారిడన్దాన్ పారళన్దాన్,
పారిడమున్ పడైత్తానెన్బరాల్,- పారిడ
మావానుమ్ తానానాలారిడమే, మన్ఱిరువర్క్కు
ఆవాన్ పుకావాలవై.

పార్ ఉణ్డాన్ = (భగవానుడు) భూమిని భుజించాడు, పార్ ఉమిళ్న్దాన్= లోకాన్ని వెలువరించాడు, పార్ ఇడన్దాన్ = భూమిని దంతంతో గుచ్చి ఎత్తాడు, పార్ ఆళన్దాన్ = భూమిని అంతటినీ శ్రీచరణాలతో కొలిచాడు, పార్ ఇడమ్ మున్ పడైత్తాన్= పూర్వం మహాప్రళయకాలంలో ఈ లోకాన్ని అంతటినీ సృష్టించాడు, ఎన్బర్ = అని జ్ఞానులు అంటారు, (ఈ కారణాలవల్లనే) పార్ ఇడమ్ ఆవానుమ్ తాన్ = వైశాల్యాన్ని కల ఈ భూమి అంతా అయినవాడుకూడా తానే, ఆనాల్ = ఆ విధంగా అయితే, ఆర్ ఇడమే = ఈ భూమి అంతా ఎవరికి చెందిన చోటు?, అవై = ఆ లోకాలు, మన్ఱు ఒరువర్క్కు ఆవాన్ పుకా = ఇంకొకరికి శేషంగా కాబోదు.

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో భగవానునివల్ల భూమి స్థిరంగా నిలచి ఉన్నదని అన్నారు. "ఇది ఒక్కటేనా ! అతడు భూమిని రక్షించిన ప్రకారాలు అనేకం ఉన్నాయి కదా! అటువంటి అతడు తప్ప వేఱెవరు ఈ భూమికి రక్షకులు కాగలరు?" అని అంటున్నారు ఈ పాశురంలో.

వ్యాఖ్యానం : (పార్ ఉణ్డాన్) - ప్రళయకాలంలో ప్రళయజలంలో చిక్కుకొని బాధపడకుండా ఉండేటట్లుగా తన కడుపులో పెట్టుకొని రక్షించాడు.

(పార్ ఉమిళ్న్దాన్) - మిగిలిన లోకాలను అన్నిటినీ వ్యక్తం అయేటట్లుగా ఉమిసి (వెలువరించి) రక్షించాడు.

(పార్ ఇడన్దాన్) - హిరణ్యాక్షుడు భూమిని సముద్రంలో మఱుగుపరచినపుడు, అండభిత్తినుండి భూమిని వరాహరూపాన్ని ధరించి విడదీసి రక్షించాడు.

(పార్ అళన్దాన్) - మహాబలిలోకాలను ఇంద్రునివద్దనుండి అపహరించినపుడు త్రివిక్రముడై, లోకాలను అన్నిటినీ కొలిచి, వాటిని తిరిగి ఇంద్రునకు అనుగ్రహించి రక్షించాడు.

(పార్ ఇడమ్ మున్ పడైత్తాన్) - శరీరేంద్రియాలు లేకుండా ఈ లౌకిక భోగానుభవానికి కాని, మోక్షప్రాప్తికి కాని యోగ్యత లేకుండా పడి ఉండే జీవులను, వాటికి ఆయోగ్యత కలిగేటట్లుగా సృష్టికాలంలో సృష్టి చేసి, రక్షించాడు.

(ఎన్బరాల్) - ఈ విధంగా పరమపురుషుడు తప్ప, వేఱెవ్వరు చేయలేని గొప్ప కార్యాలను చేసినవాడితడే- అని దోషరహితం అయిన వేదం, దానిని అంగీకరించిన ఋషులు పల్కుతున్నారు.

(పార్ ఇడమ్ ఆవానుమ్ తాన్) - ఈ విధంగా అన్ని రీతులలోను రక్షించడం వల్ల, లోకాన్ని అంతటినీ శరీరంగా గ్రహించి, దానికి అంతరాత్మగా ఉండడంవల్ల లోకమై ఉన్నవాడుకూడా అతడే. **"పారిడమావానుమ్ తాన్"** అని అంటే లోకానికి, అతనికి స్వరూపంలో ఐక్యం తోస్తున్నదా? అని అంటే, దోషభూయిష్ఠం అయిన లోకానికి, అతనికి స్వరూపంలో ఐక్యం కుదరదు కనుక, **"పారుణ్డాన్"** అని ప్రారంభించి అతడు రక్షకుడుగా, కారణంగా, వ్యాపకునిగా, ఈలోకం అతనిచే రక్షింపబడేదిగా, అతనికి కార్యంగా, అతనిచే వ్యాపింపబడేదిగా పల్కి, రక్ష్యరక్షక భావం, కార్యకారణభావం, శరీరశరీరి భావం- అనే సంబంధాలే లోకాన్ని అతనితో ఒకటిగా చెప్పబడడానికి కారణం- అని చూపడంవల్ల స్వరూపంలో ఐక్యం చెప్పడం తగదు. **"సర్వం ఖల్విదం బ్రహ్మ, తజ్జలానీతి శాంత ఉపాసీత"** (ఛాందో. 3-14-1) (బ్రహ్మ నుండి ఉద్భవించినది కావడంవల్ల - ఇవి అన్నీ బ్రహ్మమే అని భావిస్తూ శాంతుడై ఉపాసించతగినవాడు) అని వేదవాక్యంకూడా లోకం అంతా పరబ్రహ్మమే అని పల్కి, దానికి కారణం కార్యకారణభావం, శరీరశరీరి భావం- అని పలికింది కదా!

(ఆనాల్ ఆరిడమే) - ఈ విధంగా లోకానికి ఇతడు అన్నీ అయితే, ఈ లోకానికి రక్షకంగా ఉండేవారు మఱి ఎవరు?

(మన్ఱిరువర్క్కు ఆవాన్ పుకా అవై) - ఈలోకంలో ఉండే చేతనులు వేఱొకరి సొత్తు కాదు. **"అవై"** అనే పదం **"పార్"** అని చెప్పబడ్డ లోకంలో ఉండే చేతనులను లక్షిస్తున్నది. లేక, **"ఉణ్డాన్ ఉమిళ్న్దాన్"** మొదలైన పదాలతో చెప్పబడ్డ కార్యాలు వేఱెవ్వరికీ వీలుకావు- అని అంటున్నారనికూడా చెప్పవచ్చు. **"ఆల్"** అనేది అర్థశూన్యమైన పాదపూరక పదం.

పెరియ : అవ : నాఱ్పత్తిరణ్డామ్బాట్టిల్. (పారుణ్డాన్) సర్వేశ్వరనే ఆశ్రయమాక వేణ్డావో? ఎన్గిఱతు.

వ్యాఖ్యానమ్ :- (పారుణ్డా నిత్యాది) ప్రళయమ్ వరుకిఱతెన్ఱు తన్ వయిన్ఱిలే వైత్తు రక్షిత్తుమ్, వెళినాడు కాణ ఉమిళ్న్దుమ్, అణ్డభిత్తియిల్ నిన్ఱుమ్ భూమియై వరాహరూపియాయ్ ఒట్టువిడువిత్తుమ్, మహాబలి అపహరిక్క ఎల్లై నడన్దుమ్, కరణ

కళేబరవిధురమాయ్ భోగమోక్షశూన్యమాన ఇవ*న్నీర్*ై సృష్టిత్తుమ్, ఇప్పడి ఆనైత్తొల్లైల్ కళ్ శెయ్యానెన్ఱు నిర్దోషప్రమాణముమ్, ప్రమాణత్తై అఙ్గీకరిత్త ఋషికళుమ్ శొల్లుకైయాలే జగత్తుకిఱాన్ ఈశ్వరన్. రక్ష్యరక్షకభావాది సమ్బన్ధఙ్గళాలే ఐక్యమ్; స్వరూపతః అన్ఱు. "సర్వం ఖల్విదం బ్రహ్మ" ఎన్ఱు ప్రపఞ్చత్తుక్కుమ్ బ్రహ్మత్తుక్కు మైక్యత్తై చ్చొల్లి, "తజ్జలానీతి" ఎన్ఱు హేతు శొన్నాఱ్పోలే. (ఆనాలారిడమే) ఇప్పడియానాల్ ఇజ్జగత్తుక్కు ఆశ్రయమావారార్! (మ*న్నీర్*ారువర్క్కావాన్ పుకావాలవై) జగత్తిల్ ఇచ్చేతనర్ వేఱొరువనుక్కు శేషమావాన్ పుకా. ఉణ్డుమిఴ్*న్దె*న్గిఱ తొ*ళ్*ల్లైక్ళ్ వేఱొరు వ్యక్తిక్కు ఆకా ఎన్ఱుమామ్.

*అరు : నాఱ్పత్తిరణ్డామ్బాట్టు. "పారిడమావాన్' ఎన్ఱు స్వరూపైక్యమ్ శొల్లుకిఱతో? ఎన్ఱ అరుళిచ్చెయ్కిఱార్ (రక్ష్యరక్షకభావ) ఇత్యాది. "అవై" - చేతనరాతల్, కీ*ళ్* చ్చొన్న వ్యాపారమాతల్. (అవాన్ పుకా) ఆల్-ఆశై.*

43. అవయ మెన నినైన్దు వన్ద శురర్ పాలే,
నవైయై నళిర్విప్పాన్తన్నై,- కవైయిల్
మనత్తుయర వైత్తిరున్దు వా*ళ్*త్తాతార్క్కుణ్డో?,
మనత్తుయరై మాయ్క్కుమ్ వకై.

అవయమ్ ఎన నినైన్దు = నీవే మాకు శరణం అని తలచి, వన్ద శురర్ పాలే = వచ్చిన దేవతల దగ్గర ఉండే, నవైయై = దుఃఖాన్ని, నళిర్విప్పాన్ తన్నై = భయపడి పోయేటట్లుగా చేసిన సర్వేశ్వరుని, కవై ఇల్ మనత్తు = సంశయం లేని మనస్సులో, ఉయర వైత్తు = ఉన్నతంగా నిలిపి, ఇరున్దు = స్థిరంగా ఉండి, వా*ళ్*త్తాతార్క్కు = మంగళాశాసనం చేయనివారికి, మనమ్ తుయరై మాయ్క్కుమ్ వకై ఉణ్డో = మనస్సులో ఉండే దుఃఖాన్ని తీర్చేదారి ఉన్నదా!

భావదీపిక :- అవ : చేతనులకు కలిగే గొప్ప ఆటంకాలను పోయేటట్లుగా చేసే భగవానుని ఆశ్రయించనివారికి ఈ లోకంలో తమకు వచ్చే మనోదుఃఖాలను పోగొట్టుకోవడం వారికి వీలుకాదు- అని అంటున్నారు.

వ్యాఖ్యానమ్ : (అవయమ్ ఎవ నినైన్దు వన్ద శురర్ పాలే నవైయై నళిర్ప్పాన్ తన్నై)- "యథావత్ కథితో దేవైః బ్రహ్మా ప్రాహ తతః సురాన్, వరావరేశం శరణం వ్రజధ్వ మసురా హరిమ్" (వి.పు., 1-9-35) (దేవతలచేత తమ దుఃఖాలు అన్నిటిని గూర్చి తెలుపబడ్డ బ్రహ్మ, "ఓ దేవతలారా! ఎక్కువవారు, తక్కువవారు అనే తేడా లేకుండా అందఱికీ ప్రభువై ఉన్నవాడు, అసురశత్రువు అయిన భగవానుని శరణు పొందండి'' అని దేవతలతో అన్నాడు) అనే రీతిలో ఇతరులు "అభయమ్" తలుస్తున్న దేవతలను వారికి కలిగే దుఃఖాలను, అవి భయపడిపోయేటట్లుగా చేసేవాడు- అని భావం. "నవై" అనే పదం దుఃఖాలను తెలుపుతుంది. లేక, దుఃఖహేతువులైన పాపాలను తెలుపు తున్నదని కూడా చెప్పవచ్చు.

(శువైయిల్ మనత్తు ఉయర వైత్తిరున్దు వా*ళ్*త్తాతార్క్కు ఉణ్డో మనత్తుయరై మాయ్క్కుమ్ వకై) - సంశయరహితమైన మనస్సులో ఆ భగవానుని చాలా ఉన్నతమైన స్థానంలో నిలిపి స్థిరంగా ఉండి, మంగళాశాసనం చేయనివారికి మనోవ్యాథులు పోయే దారి ఉన్నదా?- అని భావం. "కవై" అనే పదం శబ్దాది విషయాలను ఆశ్రయిస్తామా? లేక, భగవానుని ఆశ్రయిస్తామా? అనే సందేహాన్ని, మనకు యోగ్యత లేదు అని తొలగిపోదామా!, లేక, తొలగిపోకుండా ఉందామా? - అనే సంశయాన్ని సూచిస్తుంది. మనస్సులోని గొప్ప స్థానంలో నిలుపడం అంటే అతడే ప్రాప్యం, ప్రాపకం, ధారకం, పోషకం, భోగ్యం- మొదలైనవి అన్నీ భావించడం.

పెరియ : అవ : నాఱ్పత్తు మూన్ఱామ్బాట్టిల్. (అవయమ్) ప్రబలప్రతిబన్ధకఙ్గళై ప్పోక్కుమవనై ప్ప*న్నీర*ార్క్కు వరుమ్ మనోదుఃఖఙ్గళై ప్పోక్కవొణ్ణాతు.

వ్యాఖ్యానమ్ :- (అవయవ మిత్యాది) "పరావరేశం శరణమ్" ఎన్నుమ్బుడి "అభయమ్" ఎన్ఱ నినైత్తు వన్ద దేవతైకళై అన్ద దుఃఖత్తై నడుఙ్గప్పణ్ణి ప్పోక్కుమవన్ఱన్నై. నవై ఎన్ఱ- దుఃఖహేతువాన కు*న్నీర* మాకవుమామ్. (కవై యిత్యాది) ఇవ్విషయఙ్గళై ప్ప*న్నీర*ువోమో? ఈశ్వరనై ప్ప*న్నీర*ువోమో? అయోగ్యరెన్ఱు అకలువోమో? అకలాతొ*ళ్*ివోమో? ఎన్ఱ ఇరణ్డు మిన్ఱిక్కే ఇరుక్కిఱ మనస్సిలే ఇవనై ఉయరవైత్తు మఙ్గళాశాసనమ్ పణ్ణాతార్క్కు ముణ్డో మనత్తుయరై మాయ్క్కుమ్ ప్రకారమ్?

అరు : నాఱ్పత్తు మూన్ఱామ్బాట్టు- "నవై"- దుఃఖమాతల్, పాపమాతల్.

44. వకై శేర్న్ద నన్నెఞ్చుమ్ నావుడైయ వాయుమ్,
మిక వాయ్న్దు వీ*ళ్*ా వెనిలుమ్, - మిక వాయ్న్దు
మాలైత్తామ్ వా*ళ్*త్తతిరుప్పరితు వన్ఱే!
మేలై త్తామ్ శెయ్యుమ్ వినై.

వకై శేర్న్ద = (జ్ఞానం వ్యక్తం అయే) దారిగా చేరి ఉండే, నల్ నెఞ్చుమ్ = గొప్ప మనస్సు, నావు ఉడైయ = జిహ్వాను కల్గిన, వాయుమ్ = నోరు, మిక వాయ్న్దు =

చాలా అభినివేశాన్ని పొంది, మాలై =సర్వేశ్వరుని, తామ్ వాழ్త్తాతు ఇరుప్పర్ = సంసారులు మంగళాశాసనం చేయకుండా ఉండేవారు, మేలై = అనాదికాలంగా, తామ్ శెయ్యుమ్ వినై = తాము చేసే పాపంయొక్క ఫలం, ఇతు అన్ఱే = ఇదికదా !

భావదీపిక :- అవ : భగవానునకు పల్లాండు పాడకుండా, దుఃఖాలలో చిక్కుకొని బాధపడే సంసారులనుగూర్చిన ప్రసక్తి గడచిన పాశురంలో రాగానే, "అది వారి పాపఫలమే" అని ఈ పాశురంలో అంటున్నారు.

వ్యాఖ్యానం : ఈ పాశురానికి భట్టర్ ఒక విధంగాను, పిళ్ళై తిరునఱైయూర్ అరైయర్ ఇంకొక విధంగాను అర్థాన్ని చెప్పారు. వాటిలో ముందుగా భట్టర్ నిర్వాహం వివరింపబడుతున్నది.

(వకై శేర్ న్ద నల్ నెఞ్జుమ్) - శరీరంతో కూడిన చేతనునకు జ్ఞానం వ్యక్తం అయ్యే మార్గంగా ఉండే గొప్ప మనస్సు,

(నావుడైయ వాయుమ్) - సర్వేశ్వరుని స్తుతించడంకోసమే జిహ్వాతో సృష్టింపబడ్డ నోరు,

(మిక వాయ్న్ద వీழా ఎనిలుమ్) - సత్త్వ-రజ-స్తమస్సులనే త్రిగుణాలకు వీరు వశులైనవారు కనుక, రజోగుణం, తమోగుణం అధికంగా ఉంటుంది కాబట్టి భగవానుని విషయంలో చాలా పొందికగా ఉండి అభినివేశాన్ని పొందకపోయినా-అని భావం.

(మిక వాయ్న్ద మాలై త్తామ్ వాழ్త్తాతా యిరుప్పర్) - **'సత్త్వాత్ సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ, ప్రమాదలోభౌ తమసో భవతోஉ జ్ఞాన మేవ చ"** (భ.గీ. 14-17) (సత్త్వగుణంవల్ల జ్ఞానం కల్గుతుంది. రజోగుణంవల్ల స్వర్గాది ఫలాలలో ఆశ కల్గుతుంది. తమోగుణంవల్ల గమనింపు లేకపోవడమనే స్వభావం, సత్కర్మ ప్రవృత్తి, విపరీతజ్ఞానం, అజ్ఞానం కల్గుతుంది) అనే రీతిలో సాత్త్వికం అయిన ఆకారం, సాత్త్వికులతో సహవాసం మొదలైనవానివల్ల సత్త్వగుణాన్ని పెంపొందించుకొని, దానివల్ల కలిగే జ్ఞానంతో రజస్తమోగుణాలను దూరం చేసికొని, జ్ఞానాన్ని కల చేతనులు సర్వేశ్వరునకు మంగళాశాసనాన్ని చేయాలి. అయితే, ప్రాయికంగా చేతనులు ఈ విధంగా ఉజ్జీవించడంలేదు)

(ఇతువన్ఱో మేలా త్తామ్ శెయ్యుమ్ వినై) - ఇదేకదా వీరు రాబోయే కాలంలోనైతం సంసారులుగానే ఉండేటట్లుగా వీరు చేసే పాపకార్యాలు. **"మేలే"** - అంటే రాబోయే కాలంకోసం- అని అర్థం. ఇంతవరకు భట్టర్ నిర్వాహం తెలుపబడింది.

ఇక, పిళ్ళై తిరునఱైయూర్ అరైయర్ చేసిన అర్థనిర్వాహం వివరింపబడుతున్నది.

(వకై శేర్ న్ద నల్ నెఞ్జుమ్ నావుడైయ వాయుమ్) - భగవానుని ఒక గుణంలోనే అభినివేశాన్ని పొందే మంచి మనస్సు, దానినే స్తుతించే జిహ్వాను కల నోరు.

(మిక వాయ్న్ద వీழా వెనిలుమ్) -భగవానుని మిగిలిన గుణాన్నిటిలోను ఈ మనస్సు, జిహ్వ అభినివేశాన్ని పొందకపోయినా,

(మిక వాయ్న్ద మాలైత్తామ్ వాழ్త్తాతు ఇరుప్పర్) - భగవానుని అన్ని గుణాలలోను లోపల ప్రవేశించి, విచారించి, జ్ఞాని అయిన చేతనుడు సర్వేశ్వరుని స్తుతించాలి. అయితే, పెక్కుమందికి ఈ విధంగా స్తుతించడం వీలు కాలేదు.

(ఇతు వన్ఱో మేలై త్తామ్ శెయ్యుమ్ వినై) - ఈ విధంగా భగవానుని అన్ని గుణాలలోను మనస్సు, జిహ్వా అభినివేశాన్ని పొందకుండా ఉండడం గతజన్మలో మనం చేసిన దుష్కర్మల ఫలమే. **"వినై"** అనే పదం భట్టర్ నిర్వాహంలో ఉజ్జీవించకుండా ఉండడం అనే పాపకార్యాన్ని లక్షిస్తుంది. తిరునఱైయూర్ అరైయర్ నిర్వాహంలో పూర్వం చేసిన పాపఫలాన్ని లక్షిస్తుంది.

పెరియ : అవ : నాల్పత్తు నాలామ్బాట్టిల్. (వకై) ఇతుక్కు భట్టరొరు పడియుమ్, పిళ్ళైతిరునఱైయూర్ అరైయర్ ఒరుపడియు మరుళిచ్చెయ్వర్.

వ్యాఖ్యానమ్ :- (వకై శేర్ న్ద నన్నెఞ్జుమ్) శరీరపరిగ్రహమ్ పణ్ణిన ఆత్మావుక్కు జ్ఞానప్రసరత్తుక్కాక చ్చేర్ న్ద నెఞ్జుమ్. (నావుడైయ వాయుమ్) సర్వేశ్వరనై స్తుతిక్కక్కణ్ణ వాయుమ్. (మిక వాయ్న్ద వీழా వెనిలుమ్) గుణత్రయవశ్యరాకైయాలే రజస్తమస్సుక్కళ్ వర్తిత్తపోతు ఇవన్బక్కల్ వన్దనవిలైయాకిలుమ్. (మిక విత్యాది) "సత్వాత్సఞ్జాయతే జ్ఞానమ్" ఎన్ఱ సత్త్వకార్యమాన జ్ఞానత్తాలే రజస్తమస్సుక్కళై త్తళ్ళి సర్వేశ్వరనై వాழ్త్తాతే ఇరుప్పర్కళ్. (ఇతు విత్యాది) ఇతువన్ఱో సంసారమ్ నిత్యమాక ఇవర్ పణ్ణిన పావమ్.

ఈశ్వరనుడైయ గుణఙ్గళిలే శేర్ న్ద నెఞ్జుమ్, గుణ మొన్ఱైయుమే ఏత్తుమ్ వాయుమ్, అల్లాత గుణఙ్గళిలు ముళ్పుక్కతిలైయాకిలుమ్ ఎల్లా గుణఙ్గళిలు ముళ్ పుకుమ్బడి ఆరాయ్న్ద సర్వేశ్వరనై ఏత్తాతిరుప్పర్కళ్. ఇతువన్ఱో పణ్ణిన పాపత్తినుడైయ ఫలమ్ - ఎన్ఱు పిళ్ళైతిరునఱైయూరరైయర్ నిర్వాహమ్.

అరు : నాల్పత్తు నాలామ్బాట్టు. "మేలై"- మేలైక్కు (సంసారమ్ నిత్యమాక), అరైయర్ నిర్వాహమ్- (ఈశ్వరునుడైయ) ఇత్యాది. "మేలే"-పణ్ణు, "వినై"- పాపమాతల్; పాపఫలమాతల్.

45. వినైయార్ తరముయలుమ్ వెమ్మైయై (యే) యఞ్జి,
తినైయామ్ శితితళవుమ్ శెల్ల - నినైయాతు,
వాశకత్తాలేత్తినేన్ వానోర్ తొళుతిఱైఞ్జుమ్,
నాయకత్తాన్ పొన్నడిక్కళ్ నాన్

వినైయార్ = (భగవానునివద్దనుండి) విశ్లేషించడం అనేది, తర ముయలుమ్= ఇవ్వడానికి ప్రయత్నించే, వెమ్మైయై అఞ్జి = దుఃఖాన్నిగూర్చి భావించి భయపడి, తినైయామ్ శితితు అళవుమ్ = చాలా చిన్న పొద్దు అయినా, శెల్ల నినైయాతు = అతనిని వీడి కాలం గడపాలని అనుకోకుండా, నాన్ = నేను, వానోర్ = నిత్యసూరులు, తొళుతు ఇఱైఞ్జుమ్ = మనోవాక్కులతో కొలిచే, నాయకత్తాన్ = స్వామియొక్క, పొన్ అడికళ్ = అందమైన శ్రీచరణాలను, వాశకత్తాల్ ఏత్తినేన్ = నోటితో (వాక్కుతో) స్తుతించాను.

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో సంసారులు పూర్వజన్మపాపంవల్ల భగవద్విషయంలో అభినివేశాన్ని పొందకుండా ఉన్నారని అన్నారు. "మీరు ఏమి చేశారు మటి?" అనే ప్రశ్నరాగా, "భగవానుని విశ్లేషిస్తే కలిగే దుఃఖాన్ని తలచి, ఆ స్వామి శ్రీచరణాలను స్తుతించాను" అని ఇందులో అంటున్నారు.

వ్యాఖ్యానం : (వినైయార్ తర ముయలుమ్ వెమ్మైయై అఞ్జి తినైయామ్ శితితళవుమ్ శెల్ల నినైయాతు వాశకత్తాల్ ఏత్తినేన్) -పాపంయొక్క ఫలం అయిన విశ్లేషంవల్ల కలిగే దుఃఖాన్ని చూచి భయపడి, చాలా అల్పసమయం అయినా అతనిని విశ్లేషించి పొద్దుపుచ్చాలని అనుకోకుండా నా వాక్కు అనే ఇంద్రియంతో అతనిని స్తుతించాను. **"ఇఱైగళై"** అనే (30వ) పాశురంలో పాపాలకు తన మనస్సులో చోటు లేదని అన్నారు. కనుక, ఇకపై **"వానో మటికడలో"** అనే (54వ) పాశురంలో పాపాలు తమను విడిచి పారిపోయాయి అని అన్నందువల్ల, ఇక్కడ **"వినైయార్"** అనే పదం పాపాలను సూచించదు. పూర్వపాపఫలంగా కల్గిన (భగవానునివద్దనుండి) విశ్లేషించడమనే అర్థాన్ని లక్షిస్తుంది. **"శెల్ల నినైయాతు"** అనే పదం భగవానుని విడిచి పొద్దుపుచ్చాలని అనుకోకుండా- అనే అర్థాన్ని ఇస్తుంది. **"వాశకమ్"** అనే వాక్కు అనే ఇంద్రియాన్ని లక్షిస్తుంది. స్తుతించడం దేనిని ? అనే ప్రశ్నకు ఇక బదులిస్తున్నారు.

(వానోర్ తొళుతు ఇఱైఞ్జుమ్ నాయకత్తాన్ పొన్ అడిక్కళ్ నాన్) - నిత్యసూరులు మనోవాక్కాయాలు అనే త్రికరణాలద్వారా దాస్యాన్ని చేసే సర్వేశ్వరుని గొప్ప శ్రీచరణాలను పొంది, వాటిని క్షణకాలం అయినా విడువకూడదు- అనే భావనతో

స్తుతించాను. **"తొళుతు"** అనే పదం మనస్సుతో, వాక్కుతో, కాయంతో కొలువడాన్ని, **"ఇఱైఞ్జుమ్"** అనే పదం వాక్కుతో స్తుతించడాన్ని తెలుపుతుంది. **'పొన్ అడికళ్"** అనే పదం బంగారంవలె ప్రాప్యంగాను, ప్రాపకంగాను ఉన్న శ్రీచరణాలు అనే అర్థాన్ని ఇస్తుంది.

పెరియ : అవ : నాఱ్పత్తైన్దామ్బాట్టిల్. **(వినైయార్) నీరితిల్ శెయ్తతెన్? ఎన్నిల్, "పిరిన్దాల్ వరు మనర్థత్తై నినైత్తు అవన్ తిరువడికళై ఏత్తినేన్"** ఎన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- (వినైయారిత్యాది) పిరివాలే పిఱక్కుమ్ వెమ్మైయై అఞ్జి క్షణమాత్రము మవనై యుళ్ళియ క్కాలమ్ శెల్లప్పారాతే వాగిన్ధియత్తై క్కొణ్డు ఏత్తినేన్. (వానోరిత్యాది) నిత్యసూరికళ్ మనోవాక్కాయఙ్గళాలే అడిమై శెయ్యుమ్ సర్వేశ్వరనుడైయ విలక్షణమాన తిరువడికళై పెఱ్ఱు అత్తై ఇழక్కవొణ్ణా తెన్ను ఏత్తినేన్.

అరు : నాఱ్పత్తైన్దామ్బాట్టు. "వినైయార్ తర"- వినై యెన్దు- పాపకార్యమాన విశ్లేషమ్. "తర ముయలుమ్" - కొడుక్క. ఉద్యోగిక్కిఱ. ఇత్తాల్ (పిరివాలే పిఱక్కుమ్) ఎన్దపడి.

46. నాన్ కూఱుమ్ కూఱ్ఱావతిత్తనైయే, నాణాళుమ్
తేఱ్ఱోత నీరురువన్ శెఙ్కణ్మాల్, -నీఙ్గాత
మాకతియామ్ వెన్నరకిల్ శేరామల్ కాప్పతఱ్కు,
నీ కతియామ్ నెఞ్జే ! నినై

తేఱ్ఱుమ్ ఓదమ్ నీర్ ఉరువన్ = నిండుగా ఉండే సముద్రంలోని నీటియొక్క వర్ణంవంటి వర్ణాన్ని కలవాడై, శెమ్ కణ్ మాల్ = ఎఱ్ఱగా ఉండే కన్నులను కలవాడైన సర్వేశ్వరుడు, నీఙ్గాద మా కతియామ్ = పునరావృత్తి లేని ప్రాప్యం కాగలడు, వెమ్ నరకిల్ =క్రూరసంసారంలో, శేరామల్ = మనం పడకుండా, కాప్పదఱ్కు = రక్షించడానికి, కతియామ్ = ఉపాయంకూడా కాగలడు, నెఞ్జే = ఓ మనసా !, నీ = నీవు, నినై = (దీనిని) భావించు, నాన్ = దీనిని తెలిసిన నేను, నాళ్ నాళుమ్ = ప్రతిదినం, కూఱుమ్ కూఱ్ఱావతు = చెప్పే మాట, ఇత్తనైయే = ఇంతమాత్రమే.

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో "భగవానుని స్తుతించడమే కాలక్షేపంగా చేసికొన్నాను" అని అన్నారు. ఈ పాశురంలో "అతనినే ప్రాప్యంగాను, ప్రాపకంగాను తలచి ఉండు" అని తమ మనస్సుతో అంటున్నారు.

వ్యాఖ్యానం : (నాన్ కూఱుమ్ కూఱ్ఱావతు ఇత్తనైయే) - నేను చెప్పే మాట ఏతావన్మాత్రమే. "ఏదో ఒకనాడు ఒక క్షణం చెప్పే మాటనా ఇది ?" అని అంటే,

(నాణాళుమ్) - ప్రతిదినం. ప్రతిక్షణం నేను చెప్పే మాట ఇదే. అది ఏది అంటే, ఇక తెలుపుతున్నారు.

(తేఙ్గు ఓదమ్ నీర్ ఉరువన్ శెఙ్గణ్‌మాల్ నీఙ్కాద మా కతియామ్) - నిండిన సముద్రంవలె ఉండే తిరుమేనిని, "ఇతడే సర్వేశ్వరుడు" అనే విషయాన్ని సూచిస్తున్న ఎట్టని తిరునేత్రాలను కల సర్వేశ్వరుడే పునరావృత్తి లేని ప్రాప్యం కాగలడు. **"నీఙ్గాద"** అనే పదం ఈ లోకంలోని ఫలాలవలె పునరావృత్తి లేకపోవడాన్ని తెలుపుతుంది.

(వెన్నరకిల్ శేరామల్ కాప్పదఱ్కు మాకతియామ్) - సంసారం అనే క్రూరనరకంలో పడకుండా రక్షించడానికి ఉపాయంగా ఉన్నాడు.

(నెఞ్శే ! నీ నినై) - ఓ మనసా ! దీనిని నీవు భావించు. **"నీఙ్గాత మాకతియామ్, వెన్నరకిల్ శేరామల్ కాప్పదఱ్కు కతియా నీ నినై"** అని గ్రహించి, "పునరావృత్తి లేని ప్రాప్యంగాను, సంసారం అనే క్రూరనరకాన్ని చేరకుండా రక్షించడానికి ఉపాయంగాను ఓ మనసా! నీవు భావించు" అనే అర్థాన్ని గ్రహించవచ్చు. ఈ రెండు విధాలైన అన్వయాలలోను ప్రాప్యం, ప్రాపకం- రెండూ భగవానుడే అనే అర్థం స్ఫురిస్తున్నది.

(నినై) - భగవానుని ఆశ్రయించే జీవునకు అతడే ప్రాప్యప్రాపకాలు అని తలవడమే కర్తవ్యం. **"సకృదేవ ప్రపన్నాయ"** (ఒక పర్యాయం శరణు పొందినవానికోసం) అనే చరమశ్లోకానుసారం ఒకసారి భావించడానికి మించి రెండవ పర్యాయం వేఱేమీ చేయవలసినది లేదని భావం.

పెరియ : అవ : **నాఱ్పత్తాఱామ్బాట్టిల్. (నాన్ కూఱుమ్) కీழ్ దేహయాత్రై శెల్లుమ్బడి శొల్లి*నీర్*ఱు; ఇతిల్ "ప్రాప్యప్రాపకఙ్గళ్ అవనే ఎన్ను నినైత్తిరు" ఎన్గిఱీర్.**

వ్యాఖ్యానమ్ :- **(నాన్ కూఱుమ్ కూ*నీర్*ఱావతిత్తనైయే) ఒరు నాళేయో ఇప్పడి శొల్లువతు? ఎన్నిల్, (నాణాళుమ్) ఎన్ను మిత్తనైయే. (తేఙ్గోత మిత్యాది) తేఙ్గిన కడల్‌పోలే ఇరున్ద తిరుమేనియైయుమ్ ఐశ్వర్యసూచకమాన కణ్గళైయుముడైయ సర్వేశ్వరనై, మీట్చి యిల్లాత ప్రాప్యమాకవుమామ్, సంసారత్తిలే శేరాతపడి క్కీడాన ప్రాపకమాకవుమామ్, నెఞ్శే! నీ నినై. ఇత్తాల్, ప్రాప్యప్రాపకఙ్గళు మవనే ఎన్ను మిడముమ్, ప్రాప్తివుక్కు ప్రతిపత్తిమాత్రమే ఎన్ను మిడముమ్, ప్రపన్ననుక్కు ఇరుకాల్ మట్టొన్ఱుమ్ శొల్లవేణ్డువతిలై ఎన్నుమిడముమ్ శొల్లుకిఱతు.**

*అరు : నాఱ్పత్తాఱామ్బాట్టు. "నినై" ఎన్నైయాలే ప్రతిపత్తియుమ్, అతుతాన్ ఒరుకాల్ ఎన్ను మిడముమ్ తో*నీర్*ఱుకిఱతు.*

47. నినైత్తిఱైఞ్జి మానిడవర్ ఒన్ఱిరప్పరెన్ఱే,
నినైత్తిడవుమ్ వేణ్డా నీ నేరే,- నినైత్తిఱైఞ్జి
ఎవ్వళవర్ ఎవ్విడత్తోర్ మాలే!, అతు తానుమ్
ఎవ్వళవు ముణ్ణో వెమక్కు?

మాలే = (ఇదమిత్థంగా పరిచ్ఛేదించి పలుకడానికి సాధ్యం కానివాడవైన) సర్వేశ్వరా!, మానిడవర్ = మానవులు, నినైత్తు = భావించి, ఇఱైఞ్జి = నమస్కరించి, ఒన్ఱు ఇరప్పర్ = ఒక అల్పఫలాన్ని యాచిస్తారు, ఎన్ఱు =అని, నీ =నీవు, నినైత్తిడవుమ్ వేణ్డా = భావించవద్దు, నేరే నినైన్ద = (నిన్ను) యథాతథంగా తెలిసికొని, ఇఱైఞ్జి = నమస్కరించడానికి, ఎవ్వళవర్ = (సంసారులు) ఏమాత్రం జ్ఞానం కలవారు? ఎవ్విడత్తార్= ఏ దేశంలో ఉన్నవారు? అతు తానుమ్ = (అన్యఫలాలను యాచించడం అనే) అది అయితే, ఎవ్వళవుమ్ = కొంచెంకూడా, ఎమక్కు ఉణ్ణో = నీ కటాక్షాన్ని పొందిన మాకు ఉన్నదా ?

భావదీపిక :- అవ : "మీరు నన్ను ప్రాప్యంగాను, ప్రాపకంగాను స్తుతించడమే కాలక్షేపంగా కల్గి ఉన్నారు. సంసారమండలవలో ఉండే అన్యులు దీనికి విరుద్ధంగా ఉన్నారే" అని భగవానుని అభిప్రాయంగా తలచి, "నీ కటాక్షం లేనివారు ఈ విధంగా ఉండడాన్ని గూర్చి నీవు వారిని చూచి గర్హించవద్దు సుమా!" అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (నినైత్తిఱైఞ్జి మానిడవర్ ఒన్ఱిరప్పర్ ఎన్ఱే నీ నినైత్తిడవుమ్ వేణ్డా)- "మీవలె మిగిలిన మానవులు నన్ను భావించి, నా పాదాలపై పడి, నన్నే ప్రాప్యంగా ఆశ్రయించకుండా, చాలా తక్కువ అయిన ఫలాలను యాచిస్తున్నారే" అని నీవు అనుకోవద్దు.

(నేరే నినైత్తిఱైఞ్జిఎవ్వళవర్ ఎవ్విడత్తోర్) - "నీవే సహజం అయిన ప్రాప్యం, ప్రాపకం" అని యథాతథంగా భావించి నిన్ను స్తుతించడానికి ఎక్కడ ఉన్నవారికి సాధ్యం? ఎంత జ్ఞానం ఉన్నవారికి సాధ్యం? పరమపదంలో ఉండే, అన్నీ తెలిసిన నిత్యసూరులకుకదా సాధ్యం! అని భావం.

(మాలే !) - గొప్పవాడా ! చాలా గొప్పవాడవైన నిన్ను చాలా చిన్నవారైన ఇక్కడ ఉన్నవారిచే పరిచ్ఛేదించి తెలియడానికి వీలున్నదా ?

(అతు తానుమ్ ఎవ్వళవుమ్ ఉణ్ణో ఎమక్కు) - ఈ సంసారులవలె మిగిలిన ప్రయోజనాలను గ్రహించే నైచ్యం నాకు కొంచెం అయినా ఉన్నదా ? నీ కటాక్షాన్ని

పొందిన నావంటివారికి మిగిలిన ఫలాలతో కొంచెంకూడా సంబంధం లేదు. నీ కటాక్షం లేని సంసారులు ప్రయోజనాంతరాలను పొంది తిరిగి వెళ్ళిపోతున్నారు అనే దానిలో ఆశ్చర్యం లేదుకదా! అందుకోసం వారిని నీవు గర్హించాలా ?- అని భావం.

పెరియ : అవ : **నాఞ్చత్తేళ్ళామ్బాట్టిల్. (నినైత్తు) "నీర్ నమ్మై ప్రాప్యప్రాపక మాకవుమ్, నమ్మై ఏత్తుకైయే దేహయాత్రైయాకవుమాక ఇరానిన్దీర్. ఇతుక్కు విపరీతమాయిరుప్పానెన్ సంసారమ్?"** ఎన్న, **"ఉన్ కటాక్ష మిల్లాతిప్పడియిరుక్కై కున్రమో?"** ఎన్గిఱార్

(నినైత్తిత్యాది) నమ్మై నినైత్తు నమ్ కాలిలే విళున్దు ఉమ్మైప్పోలే నమ్మైయే ప్రయోజనమాక ప్పన్రితే ప్రయోజనాన్తరత్తుక్కు మడి యొప్పరెన్ను నినైక్కవేణ్డా. (నేరే యిత్యాది) నీయే ప్రాప్యముమ్ ప్రాపకము మెన్ను నినైత్తిరైఞ్ఞ ఎఙ్గళ్ళార్క్కు ప్పోమ్? ఎవ్వళవిలుళ్ళార్క్కు ప్పోమ్? (మాలే) ఉన్నై చ్చిలవరాతే పరిచ్చేదిక్కప్పోమో? (అతుతాను మెవ్వళవు ముణ్డో వెమక్కు) ఉన్ కటాక్షమ్ పెఱ్ఱవర్కళుక్కు ప్రయోజనాన్త రత్తిలే ముతలడి ఇడ వేణ్డా. ఉన్ కటాక్ష మిల్లాతార్ ఇప్పడి శెయ్తారెన్ను ఉనక్కు వెఱుక్క వొణ్ణుమో?

అరు : నాఞ్చత్తేళ్ళామ్బాట్టు. "ఎవ్వళవర్"- ఎవ్వళవిలుళ్ళార్- ఎప్పడిప్పట్ట జ్ఞానత్తై యుడైయార్? "అతు తానుమ్"- అన్న ప్రయోజనత్తై క్కొళ్ళుగై.

48. ఎమక్కియామ్ విణ్ణట్టు క్కుచ్చమతామ్ వీట్టై,
అమైత్తిరున్దో మంతట్టే యామాఱు?, - అమై ప్పాలిన్ద
మెన్తోళి కారణమా వెమ్కోట్టేళేళుడనే,
కొన్రాయే మనత్తు క్కొణ్డు.

అమై పాలిన్ద = వెదుళ్ళవలె ప్రకాశించే, మెన్ తోళి కారణమా = సుకుమారం అయిన భుజాలను కల నప్పిన్నై ప్పిరాట్టికోసం, వెమ్ కోడు = కఠినమైన కొమ్ములను కల, ఏళు ఏఱు=ఏడు ఎద్దులను, ఉడనే = ఒకే సమయంలో, కొన్రాయే = వధించిన శ్రీకృష్ణునే, మనత్తు క్కొణ్డు = మనస్సులో పెట్టుకొని, నామ్ = మనం, విణ్ణాట్టుక్కు ఉచ్చమతామ్ వీట్టై = స్వర్గం మొదలైన వానికి పైన ఉండే పరమపదాన్ని, ఎమక్కు అమైత్తిరున్దోమ్ = మాకోసం ఆశపడ్డాము, అతన్తే ఆమ్ ఆఱు = అదేకదా తగిన దారి,

భావదీపిక :- అవ : మనకు ఎదురవుతున్న బలమైన ఆటంకాలను పోగొట్టే భగవానుని ఉపాయంగా మనస్సులో నిశ్చయించుకొని, అతనివల్ల మనం పొందేది పరమపదమని నిశ్చయించుకొన్నాము. ఇదే కదా పోవలసిన దారి- అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (ఎమక్కు యామ్ విణ్ణాట్టుక్కు ఉచ్చమతామ్ వీట్టై అమైత్తిరున్దోమ్) మనకు మనం బ్రహ్మరుద్ర ఇంద్రాదుల లోకాలకుపైన ఉండే పరమపదాన్ని ఆశపడ్డాము.

(అతన్తో ఆమాఱు) - ఇదే కదా మనం ఉండవలసిన దారి. "మీరు దానిని పొందడానికి ఆటంకాలు చాలా ఉన్నాయే ! వాటిని ఏవిధంగా పోగట్టగలరు ?" అనే ప్రశ్న రాగా, "నప్పిన్నై ప్పిరాట్టిని పొందడానికి అడ్డుగా ఉన్నవానిని పోగొట్టినవాడే వాటిని తీరుస్తాడు" అని ఇకపై అంటున్నారు.

(అమై ప్పాలిన్ద మెన్ తోళి కారణమా వెఱ్ఱోట్టు ఏఴేళుడనే కొన్రాయే మనత్తుక్కొణ్డు) - వెదుళ్ళవలె ప్రకాశించే మృదువైన బాహువులను కల నప్పిన్నై ప్పిరాట్టి కోసం దృఢమైన కొమ్ములను కల ఏడు ఎద్దులను ఒకే సమయంలో వధించిన శ్రీకృష్ణునే మనం మనస్సులో గ్రహించడంవల్ల మా ఆటంకాలు ఆ ఎద్దులు పడిన పాట్లను పడతాయి- అని అంటున్నారు. ఇక్కడ ఈ అర్థంలో **"అమైవు"** అనే పదం **"శమైవు"** అనే అర్థాన్ని ఇస్తుంది. కనుక, **"అమైత్తిరున్దోమ్"** అనేదానికి "వద్దని ఉన్నాము"అనే అర్థాన్ని చెప్పవచ్చు. బ్రహ్మాదుల లోకాలకంటే పైన ఉన్నదై, పరమపదానికి వెలుపల ఉన్నది అయిన కైవల్యమోక్షం అక్కఱ లేదు అని ఉన్నాము- అనే అర్థాన్ని ఇస్తుంది. నప్పిన్నైకు నాథుడైనవానిని మనస్సులో పెట్టుకొన్న మనకు భగవదనుభవం లేని నిస్సారమైన కైవల్యమోక్షం అక్కఱలేదు- అని తాత్పర్యం. ఈ విధంగా కాకుండా **"విణ్ణాట్టుక్కు ఉచ్చమతామ్ వీడు"** అని పరమపదాన్నే చెబుతున్నదని గ్రహించి, శ్రీరాముని కల్యాణ గుణాలలో అభినివేశాన్ని పొంది, అతని తిరుమేనిచేత ఆలింగనం చేసికోబడ్డదైన ఈ వానరరూపాన్ని తప్ప, అప్రాకృతరూపంతో పరమపదాన్ని చేరి అనుభవించనక్కరలేదు" - అనే హనుమానునివలె "నప్పిన్నైకు నాథుడైన శ్రీకృష్ణునే మనస్సులో భావించే మనకు పరమపదానుభవం అక్కరలేదు" అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు. **"ఇచ్చువై తవిర యాన్ పోయ్ ఇన్దిరలోక మాళుమ్ అచ్చువై పెఱినుమ్ వేణ్డేన్ అరఙ్గమానకరుళానే!"** (తిరుమాలై-2) (ఓ శ్రీరంగనాథా! ఈ రసానుభవం తప్ప నేను పోయి ఇంద్రలోకాన్ని పాలించే ఆ రసానుభవం నాకు దొరికినా వద్దు) అని అన్నారుకదా తొణ్డరడిప్పొడి ఆళ్వార్లుకూడా.

పెరియ : అవ : **నాఞ్చత్తెట్టామ్బాట్టిల్. (ఎమక్కు) ప్రబలప్రతిబన్దకమ్ పోక్కుమవనై ఉపాయమాక నెఞ్జిలే కొణ్డు అవనాల్ పెఱువతుమ్ పరమపద మెన్ను నినైత్తిరున్దోమ్, ఇతన్తో ఇరుక్కుమ్బుడి- ఎన్గిఱార్.**

వ్యాఖ్యానమ్ :- నమక్కు నామ్ బ్రహ్మాదికళుడైయ లోకత్తుక్కు మేలాన పరమపదత్తై ప్పారిత్తిరున్దోమ్. ఇతువన్దే శెయ్యుమ్ వழி. బ్రహ్మాదికళుడైయ లోకత్తుక్కు మేలాయ్ పరమపదత్తుక్కు ప్పుఅమ్బా ఇరుక్కుమ్ కైవల్యమోక్షత్తై. (అమైత్తిరున్దోమ్) వేణ్డా ఎన్టిరున్దో మెన్టుమామ్. పెరుమాళ్గుణఙ్గళిలే పழుకిన ఉడమ్బుపழియ పరమపదమ్ వేణ్డావెన్టిరున్దాల్పోలే, అసాధారణైయాయ్ వేయ్ పోలే విళఙ్గి మృదువాన తోళైయుడైయ నప్పిన్నై ప్పిరాట్టిక్కాక వెప్పియ కోట్టైయుడైయ ఎరుతుకళ్ పழైయుమ్ ఉడనే శెన్ఱవనైయే నెళ్శిలే కొణ్డు, ఇవ్వనుభవత్తిల్కాట్టిల్ పరమపదమ్ వేణ్డా మెన్టిరున్దో మెన్టుమామ్.

అరు : నాల్పత్తెట్టామ్బాట్టు. "ఉచ్చమతామ్" - మేలాన వీట్టై "అమైత్తిరున్దోమ్" అమైవు - శమైవాయ్, పారిత్తిరున్దో మెన్నుతల్; "అమైవు" - అమైయు మెన్టాయ్, వేణ్డా ఎన్నుతల్, పరమపదన్దన్నైయుమ్వేణ్డా ఎన్నుతల్. ఇన్ద అర్థత్తై త్తిరువడియై దృష్టాన్తమాక్కి అరుళిచ్చెయ్కిఱార్ (పెరుమాళ్) ఇత్యాది. "కోడు"- కొమ్బు.

49. కొణ్డల్తాన్ మాల్వరైతాన్ మాకడల్ తాన్ కూరిరుళ్తాన్,
వణ్డుఆ ప్పూవైతాన్ మన్ఱిలుత్తాన్, - కణ్డనాళ్
కారురువమ్ కాణ్డోఱు నెళ్శ్జోడుమ్, కణ్ణనార్
పేరురువెన్టైమ్మై ప్పిరిన్దు

కొణ్డల్తాన్ = మేఘాలను, మాల్ వరైతాన్ = గొప్ప పర్వతాలను, మా కడల్ తాన్ = విస్తరించిన సముద్రాన్ని, కూర్ ఇరుళ్ తాన్ = దట్టమైన చీకటిని, వణ్డు అఆ పూవైతాన్ = తుమ్మెదలు విడిచిపోని అగిసె చెట్లను, మన్ఱిలుమ్ కార్ ఉరువమ్ తాన్ = ఇంకా ఉండే నల్లని వర్ణాన్ని కల వస్తువులను, కణ్డ నాళ్ = దర్శించిన కాలంలో, కాణ్ తోఱుమ్ = దర్శించే సమయంలో అంతా, ఎన్ నెళ్శ = నా మనస్సు, కణ్ణనార్ పేర్ ఉరు ఎన్ట = ఇది శ్రీకృష్ణుని, అందంలో గొప్ప రూపాన్ని తలచి, ఎమ్మై = మమ్ములను, పిరిన్దు ఓడుమ్ = విడిచిపెట్టిపోతున్నది.

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో "భగవానుడే ఆటంకాలను తీర్చి పరమపదాన్ని పొందించే ఉపాయం" అని నిర్ణయించారు. ఈ విధమైన నిశ్చయంతో ఉన్నవారికి ఈ శరీరం పతనం చెందేవరకు కాలక్షేపం చేయవలసిన రీతిని ఈ పాశురంలో తెలుపుతున్నారు.

వ్యాఖ్యానం : (కొణ్డల్తాన్ మాల్వరైతాన్ మాకడల్తాన్ కూరిరుళ్తాన్ వణ్డుఆ ప్పూవైతాన్ కాణ్ తోఱుమ్) ఉపమానాలు అయిన మేఘాలను, నల్లని పర్వతాలను, నీలసముద్రాన్ని, దట్టమైన చీకటిని, తుమ్మెదలు విడిచిపోని పూవులను కల అగిసె చెట్లను దర్శించేటపుడు అంతా,

(మన్ఱిలుం కారురువమ్ తాన్ కణ్డ నాళ్) - పూర్వం నిర్దేశించని నల్లని కలువపూలు, నల్లని పూలు, అతసీపుష్పాలు మొదలైనవానిని చూచే సమయంలో,

(కాణ్ తోఱుమ్) - దర్శించే ప్రతిక్షణంలోను- అని కూడా అర్థం చెప్పవచ్చు.

(కాణ్తోఱుమ్ నెళ్శోడుమ్) - ఈ విధంగా నల్లని వర్ణాన్ని కల్గిన ఏ రూపాన్ని చూచినా "ఇది భగవానుడుకాడు సుమా" అని ఇతరులు చెప్పగా విని తెలిసికొన్నా, తిరిగి నల్లని రూపాన్ని చూచినపుడంతా నా మనస్సు పరుగులు తీస్తున్నది.

(కణ్ణనార్ పేరురువు ఎన్ట) - ఇవి అన్నీ అతనికి సాటి రాని చిన్న రూపాలు అనే విషయాన్ని, అతనిది గొప్పరూపం అనే విషయాన్ని తెలియకుండా పరుగులు తీస్తున్నది.

(ఎమ్మై ప్పిరిన్దు నెళ్శ ఓడుమ్) - నన్ను విడచి పెట్టి, నా మనస్సు శ్రీకృష్ణుని రూపంగానే భావించి వాటివైపు పరుగులు తీస్తున్నది.

పెరియ : అవ : నాల్పత్తొన్బతామ్బాట్టిల్. (కొణ్డల్) "అవనే ప్రాపకన్" ఎన్టఱుతి యిట్టార్క్కు శరీరావసానత్తళవు మిరుక్కుమ్బడి శొల్లుకిఱతు.

వ్యాఖ్యానమ్ :- (కొణ్డల్ తానిత్యాది) ఉపమానఙ్గళై క్కుణ్డార్ ఉపమేయ మెన్టు నమ్మై విట్టు నెళ్శ ఓడానిన్టతు. మేఘుత్తై కఱుత్త మలైయై, కడలై, కూరియ ఇరుళై, వణ్డు మాఆత పూవై ఎన్గిఱ వృక్షత్తై క్కుణ్డపోతు. (కారురువమ్ కాణ్డోఱుమ్) అనుక్తమాన కఱుత్త పూఙ్గువళై, నీలమ్, కాయా విత్యాది. కాణున్దోఱుమ్ ఎన్టుమామ్. వడివెన్టు కణ్డాల్ ఇతుక్కు"అవనన్టు కాణ్" ఎన్టు కేట్టఱిన్దాలుమ్ పిన్నైయుమ్ కణ్డపోతెల్లామ్, **(కణ్ణనార్ పేరురువెన్టు)** ఇతిన్ నెడువాశి అటిక్కిఱతిలై; పేరురువెన్దు ఓడానిన్టతు.

అరు : నాల్పత్తొన్బతామ్బాట్టు. "మన్ఱిలుం క్కారురువమ్" ఎన్టు కూట్టి అరుళిచ్చెయ్కిఱార్ (అనుక్తమాన) ఇత్యాది. (ఎన్టుమామ్) ఎన్టతు- అర్థాన్తరమన్టు. ఉణ్డానాలుమ్ ప్రతికోటి కణ్డుకొళ్వతు. వర్తమానత్తై ప్పన్ఱిల అరుళిచ్చెయ్కిఱార్ (వడివెన్టు) ఇత్యాది. (నెళ్శానతు ఎమ్మై ప్పిరిన్దు పేరురు వెన్టే ఓడానిన్టతు) ఎన్టపడి.

50. పిరిన్దొన్టు నోక్కాతు తమ్ముడైయ పిన్నే,
తిరిన్దుழలుమ్ శిన్దనైయార్తమ్మై, - ప్పురిన్దారుకాల్

ఆవా వెన విరజ్గారన్దో! వలితే కొల్!,
మావాయ్ పిళన్దార్ మనమ్.

పిరిన్దు = మనలను విడచి, ఒన్ఱు నోక్కాతు = వేఱు దేనినీ భావించకుండా, తమ్ముడైయ పిన్నే = తమ వెనుకనే, తిరిన్దు ఉழలుమ్ = పరిభ్రమించి తడబడే, శిన్దనైయార్ తమ్మై = నా మనస్సును, ఒరు కాల్ = ఒకసారి అయినా, పురిన్దు = ప్రేమను కల్గి ఉండి, ఆ ఆ ఎన = అయ్యో!, అయ్యో! అని, ఇరజ్గార్ = కరుణను చూపరు, అన్దో = అయ్యో!, మా వాయ్ పిళన్దార్ మనమ్ = అశ్వరూపి అయిన కేశియొక్క నోటిని చీల్చిన భగవానుని మనస్సు, వలితే కొల్ = ఎంత కఠినమైనదోకదా!

భావదీపిక :- అవ : "ఉపమానాలు అయిన మేఘం మొదలైనవానిని చూచి ఉపమేయం అయిన భగవానుడే అని తలచే మనకు ఆ భగవానుడు కరుణ చూపకుండా ఉన్నాడే" అని అంటూ ఈ పాశురంలో గర్హిస్తున్నారు ఆழ్వార్లు. **'ఎదిర్ శూழల్ పుక్కు ఎనక్కోర్ పిఱప్పుమ్"** (తిరువాయ్-2-7-6) (ఎదురు పన్నాగం పన్ని నాకు ఒక అద్వితీయ జన్మను) అనే రీతిలో వీరు ఎత్తిన జన్మలు అన్నీ అతడు ఎదురు పన్నాగం పన్ని వీరిని పొందడం కోసం చేసిన ప్రయత్నాలను లెక్కిస్తున్నవారు కారు. అతడనుగ్రహించిన శరీరాలతో ఆ ప్రయత్నాలవల్ల రుచి కల్గిన తర్వాత, భగవానుడు కొంచెం ఆలస్యం చేస్తే చాలు అది అపరాధంగా వీరికి తోస్తున్నది. తాను ఎత్తిన ప్రతి జన్మలోను "వీరు నా విషయంలో అభినివేశాన్ని పొందుతారా ?" అని ఆశపడి, వెంటపడి, ఆ ఆశ నెఱవేరకుండా భగవానుడు తిరగడం వీరికి తోచడం లేదు. చేతనునకు భగవానుని విషయంలో అభినివేశం కల్గితే "భగవానుడు వచ్చి అనుగ్రహింపకపోవడం సరి కాదు" అని భావించడమే తగినది అనే శాస్త్రార్థం ఇక్కడ వ్యక్తం చేయబడుతున్నది. బిడ్డ ఎంత తప్పుచేసినా, దానికి ఆకలి అయినపుడు అన్నాన్ని పెట్టకపోతే తల్లిది దోషంగా తోస్తుంది కదా!

వ్యాఖ్యానం : (పిరిన్దు ఒన్ఱు నోక్కాతు తమ్ముడైయ పిన్నే తిరిన్దు ఉழలుమ్) వేఱు దేనినీ భావించకుండా, తమనుగూర్చి పరిభ్రమిస్తున్న,

(శిన్దనైయార్ తమ్మై ప్పిరిన్దు ఒరుకాల్ ఆవా ఎన ఇరజ్గార్) ఈ మనస్సుకు మనం తప్ప వేఱొకరు లేరు" అని ప్రేమతో కటాక్షించి, ఒక్కసారి అయినా "అయ్యో" అని కరుణను చూపించడం లేదు.

(అన్దో! వలితే కొల్ మావాయ్ పిళన్దార్ మనమ్) - దాసుల (భక్తుల)కోసం కేశి అనే అసురుని వధించి, వారి దుఃఖాన్ని తీర్చిన భగవానుని మనస్సు ఇపుడు రాయివలె

కఠినమైపోయిందే!" అపుడు భక్తులకోసం కేశినోటిని చీల్చిన వాని మనస్సు ఇపుడు రాతిమనస్సు అయిపోయిందే ! అయ్యో !

పెరియ : అవ : ఐమ్బతామ్బాట్టిల్. (పిరిన్దు) "ఉపమానజ్గళై క్కణ్డు ఉపమేయ మెన్ఱిరుక్కుమ్బడియాన ఎమ్మై ఇవర్ నోక్కాతొழివతే !" ఎన్ఱు వెఱుక్కిఱార్. "ఎతిర్ శూழల్ పుక్కైనైత్తోర్ పిఱప్పుమ్" ఎన్నుమ్బడియై ఎణ్ణుకిఱిలర్. అవన్ కొడుత్త శరీరజ్గొణ్డు రుచి పిఱన్దు పిన్ఱు ఇవనై త్తాழ్త్తుమ్ కు*న్ఱ*మాయ్ త్తొ*న్ఱి*నాన్నిఱతు. తాన్ పరిగ్రహిత్త శరీరన్దోఱుమ్. అవసరప్రతీక్షనాయ్ త్తమ్ పక్కల్ ముఖమ్ పెఱాతే తిరిన్దతు తొ*న్ఱి*నకిఱతిలై. ఇత్తలైయిల్ అపేక్షై పిఱన్దాల్ అవనుక్కు వారాతే ఇరుక్కై ముఱై యన్ఱుపోలే కాణుమ్. ప్రజై ఎల్లా త్తిమ్ఱుమ్ శెయ్తారేయాకిలుమ్ పశిత్తపోతు శోఱిట్టాళాకిల్ తాయ్క్కు క్కు*న్ఱ*మాకక్కడ వతిలే.

వ్యాఖ్యానమ్ :- (పిరిన్దిత్యాది) వేఱొన్ఱై అనుసన్ధియాతే తమ్మైయే ప*న్ఱి*ఱ్ఱి త్తిరికిఱ. (శిన్దనైయార్తమ్మై) "తమ్మై యొழియ వేఱొరుత్త రిలై" ఎన్ఱు పురిన్దు పార్త్తు "ఐయో!" ఎన్ఱిరజ్గుకిఱలర్. (మావాయ్ పిళన్దారిత్యాది) ఆశ్రితర్క్కాక విరోధినిరసనమ్ పణ్ణిప్పోన్ద వరుడైయ మనస్సు ఇప్పోతు తిణ్ణితాన పడి ఎన్ ! మావాయ్ పిళన్దారుడైయ మనమ్ అన్దో ! వలితేకొల్.

*అరు : ఐన్బతామ్బాట్టు. (ఎమ్మై) -ఎజ్గళై. తమ్మై ప్పెఱుకైక్కు యత్నమ్ పణ్ణినవనై వెఱుప్పా నెన్? ఎన్ఱ అరుళిచ్చెయ్కిఱార్ (ఎతిర్ శూழల్) ఇత్యాది. తమ్ముడైయ కు*న్ఱ*మ్ కిడక్క అవన్ అల్లమ్ తాழ్త్తుతై క్కు*న్ఱ*మాక క్కొళ్ళలామో ? ఎన్ఱ అరుళిచ్చెయ్కిఱార్ (ప్రజై ఎల్లా) ఇత్యాది.*

51. **మనమాళు మోరైవర్ వన్కుఱుమ్బర్తమ్మై,**
చ్చినమాళ్వித్తోరిడత్తే శేర్త్తు, - ప్పున మేయ,
తణ్డుழాయా నడియే తాజాణుమ.ఁతన్నే,
వణ్తుழామ్ శీరార్క్కు మాణ్బు.

మనమ్ ఆళుమ్ = మనస్సును తన వశంచేసికొనే, వన్ కుఱుమ్బర్ = బలిమిని కలవారై, తుంటరి పనులను చేసేవారై, ఓర్ ఐవర్తమ్మై = సాటి లేని పంచేంద్రియాలను, శినమ్ ఆళ్ విత్తు = (వాటిలోని) కోపాన్ని పోగొట్టి, ఓర్ ఇడత్తే శేర్త్తు = సాటి లేని భగవద్విషయంలో అభినివేశాన్ని పొందించి, పునమ్ మేయ తణ్ తుழాయాన్ = స్వస్థలంలో చేరి ఉన్నట్లుగా వికసించి వెలుగుతున్న చల్లని తులసిని కలవానియొక్క,

అడియేతామ్ కాణుమ్ = శ్రీచరణాలనే సేవించడం అనే, అ.ఁతు అన్ఱో = అదేకదా!, వణ్ తుళాయ్ శీరార్క్కు = ఉదారులై, విస్తరించిన గుణాలను కలవారైన శ్రీవైష్ణవులకు, మాణ్బు = అందం.

భావదీపిక :- అవ : భగవానుడు కరుణించకపోవడాన్ని చూచి ఆళ్వార్లు గత పాశురంలో గర్హించారు. "సొత్తు అయినవాడు సొత్తుదారుడు చేసినదానిని ఒప్పుకొని సహించి ఉండాలే తప్ప, గర్హిస్తూ పల్కడం తప్పు" అని ఈ పాశురంలో అంటున్నారు.

వ్యాఖ్యానం : (మనమ్ ఆళుమ్) దుర్మార్గాలను చేసే నీచకులంవారు కలహించే టట్లే అయినది. భగవానునకు ఆత్మ వశమైనదై, ఆత్మకు మనస్సు వశమైనదై ఉండాలి. మనస్సు చెప్పిన దారిలోనే ప్రవర్తించవలసి ఉన్న ఇంద్రియాలు, ఈ క్రమాన్ని తప్పి, మనస్సును ఇంద్రియాలు ఏలే రీతిలోని స్థితి కల్గుతున్నది.

(వన్ కుఱుమ్బర్) - బలిమిని మిక్కుటంగా కలవారై, దుర్మార్గాన్ని చేసేవారు- అని అంటూ అయిదు జ్ఞానేంద్రియాలను నిర్దేశిస్తున్నారు. మనస్సును తాము వెళ్ళిన దారిలో ఈడ్చుకొని పోవడంలో సమర్థులు అయినందువల్ల జ్ఞానేంద్రియాలను "బలాన్ని ఎక్కువగా కలవారు" అని అంటున్నారు.

(వన్ కుఱుమ్బర్ తమ్మై) - రాజ్యపాలనాధికారాలకు లంచాన్ని ఇచ్చి, వెలకట్టి కొని, తమకు వశం చేసికొనిన దుష్టులవంటివారు- ఈ బలిమిని కల పంచేంద్రియాలు.

(ఓరైవర్ వన్ కుఱుమ్బర్ తమ్మై చ్చిన మాళ్విత్తు) - అయిదు జ్ఞానేంద్రియాలనే దుష్టులపట్ల ప్రాక్తన కర్మఫలంగా కలిగే కోపాన్ని పోగొట్టి **"ధ్యాయతో విషయాన్ పుంసః సంగ స్తేషూపజాయతే, సంగాత్ సంజాయతే కామః కామాత్ క్రోధోఽ భిజాయతే"** (భ.గీ. 2-62) (విషయాలను నిరంతరం ధ్యానించే మానవునకు వాటిలో అధికం అయిన సంగం కల్గుతుంది. ఆ సంగంవల్ల కామం కల్గుతుంది. కామంవల్ల కోపం కల్గుతుంది) అని "ప్రాకృతవిషయాలలోని ఆసక్తివల్ల ఇతడు చేసే పుణ్యపాప రూపకర్మలవల్ల కోపం కల్గుతుంది" అని చెప్పబడిందికదా! భగవద్విషయం తప్ప అన్యవిషయాలను ఎంతగా అనుభవించినా ఇంద్రియాలకు దానివల్ల తృప్తి కలుగదు. కనుక, అవి కామక్రోధాదులను కల్గిస్తాయి. అన్ని ఇంద్రియాలు అనుభవించాలని చూచినా అనుభవించవలసిన అంశం చాలా అధికంగా ఉన్నందువల్ల భగవద్విషయాను భవంచేత కోపం కలుగదు. భగవద్విషయాల అనుభవంచేత అన్యవిషయాల అనుభవం కొఱత పడుతుంది కనుక, తత్ఫలంగా కోపం తగ్గుతుంది. **"ఇన్నమ్ కెడుప్పాయో!"**

(తిరువాయ్- 6-9-9) అని, **"శిన్దిప్పన్"** (తిరువాయ్-6-9-9) అని అంటూ నమ్మాళ్వార్లు ఇతరవిషయాలు అల్పానందాన్ని కల్గిస్తాయి అనే విషయాన్ని, ఇంకా ఇంకా కామక్రోధాలను వృద్ధి చేసి, ఆత్మనాశాన్ని కల్గించేవి అని పలికారు కదా! ఈ విధంగా ఎంత అనుభవించినా ఇంద్రియాలకు తృప్తిని కల్గించని అన్యవిషయాల వంటివికాకుండా, అన్ని ఇంద్రియాలు అనుభవించినా భగవద్విషయం మాధుర్యంలో అంతు లేనిదిగా ఉంటుంది- అని అంటున్నారు.

(పుణ మేయ తణ్తుళాయాన్ అడియే) - "స్వస్థానంలో ఉన్నందువల్ల వికసించి, చల్లనిదై ప్రకాశించే తులసిని అలంకరించుకొన్నవానియొక్క శ్రీచరణాలనే"- అని భావం.

(వణ్ తుళాయ్ శీరార్క్కు మాణ్బు మనమ్ ఆళుమ్ వన్ కురమ్బర్ తమ్మై చ్చినమ్ ఆళ్విత్తు ఓర్ ఇడత్తే శేర్త్తు పుణమేయ తణ్తుళాయాన్ అడియే తాన్ కాణుమ్ అవనే) -గొప్పతనాన్ని మెండుగా కల్గి, విస్తృతమైన కల్యాణగుణాలను కల శ్రీవైష్ణవులకు అందం అంటే- మనస్సును ఆకర్షించే ఇంద్రియాలనే దుష్టులను జయించి, అవి అన్యవిషయాలలో ఆసక్తమైతే కలిగే కోపాన్ని పోగొట్టి, ఆ ఇంద్రియాలన బడే అన్నిటినీ భగవానునిలో చేర్చి, అపుడే వికసించిన తులసీ మాలను అలంకరించు కొన్న భగవానుని శ్రీచరణాలను దర్శించడమే కదా. ఇదే సరి అయిన తీరు. **"అన్దో! వలితే కొల్"** అని అంటూ గడచిన పాశురంలో వలె గర్హించడం సరికాదు- అని తాత్పర్యం.

పెరియ : అవ : ఐమ్బుత్తోరామ్బాట్టిల్. (మనమాళుమ్) శేషభూతన్ శేషి శెయ్త పడి కణ్డిరుక్కుమత్తనై యల్లతు వెఱుత్తు త్తప్పచ్చెయ్తోమ్- ఎన్గిఱార్.

**వ్యాఖ్యానమ్ :- (మనమాళు మిత్యాది) పళ్ళికళ్ కలహమ్బోలే. ఈశ్వరనుక్కాత్మా శేషమాయ్, ఆత్మావుక్కు మనస్సు శేషమాయ్, మనస్సు పోన వళియే పోకక్కడవనవాన ఇన్ద్రియఙ్గళిరుక్కుమ్ ముఱైయన్ఱిక్కే మనశ్సై ఇన్ద్రియఙ్గళ్ అళుమ్బడియిరుక్కై. (వన్ కుఱుమ్బర్) మనశ్సై త్తాఙ్గళ్ పోన వళియే కొడుపోక వల్లరాయిరుక్కై. "ఇన్నతనై ద్రవ్యత్తుక్కు అరశు శెయ్యారై క్కిడైక్కుమ్" ఎన్నుమ్ వన్నియరైప్పోలే. (ఓరైవర్వర్ కుఱుమ్బర్తమ్మై చ్చినమాళ్విత్తు) కర్మఫలమాన క్రోధత్తై ముడిత్తు. "కామాత్క్రోధోఽ భిజాయతే" భగవద్వ్యతిరిక్త విషయఙ్గళెల్లామ్ ఇన్ద్రియఙ్గళుక్కు ఇరైపోరాతిదే. ఎల్లా ఇన్ద్రియఙ్గళుమ్ అనుభవిక్కప్పుక్కాల్ అనుభావ్యాంశమ్ పెరుత్తిరుప్పతు భగవద్విషయ మిదే. "ఇన్నుమ్ కెడుప్పాయో" ఎన్ఱుమ్, "పావియేనై ప్పల నీ కాట్టి ప్పడుప్పాయో"

ఎన్టుమ్ "శిన్*నిన్*నబమ్" ఎన్టుమిటే ఇతరవిషయజ్ఞళ్. ఎల్లా ఇన్ద్రియజ్ఞళుమ్ భుజిత్తాలుమ్ భోగ్యతై యళవిఱున్దిరుక్కుమ్ మెన్నుమిడత్తై చ్చొల్లుకిఱతు. (పునమేయ తణ్డు*ళా*యానడి) ఎన్టు. (వణ్*తు*ళామ్ శీరార్క్కు మాణ్బు మన మాళు మోరైవర్ వన్*కు*ఱుమ్బర్ తమ్మై చ్చినమాళ్విత్తోరిడత్తే శేర్*త్తు* ప్పున మేయ తణ్డు*ళా*యానడియే తామ్ కాణుమ.్.తన్టే) ఆత్మగుణోపేతర్క్కు వణ్మై *తు*ళావిన శీరై యుడైయవర్*కళు*క్కు అ*ళా*కావతు- ఇన్ద్రియజ్ఞళై జయిత్తు అవ్విన్ద్రియజ్ఞళెల్లావ*న్*నైయుమ్ భగవద్విషయత్తిలే శేర్*త్తు*, శెవ్విత్తిరుత్తు*ళా*య్మాలైయై యుడైయనాయిరున్దుళ్ళ సర్వేశ్వరన్ తిరువడికళై క్కాణ్బైయన్టో ముత్తై. "అన్దో వలితే కొల్" ఎన్టు వెఱుక్కుక్కుడవతో?

*అరు : ఐమ్బత్తోరామ్బాట్టు. "వణ్డు*ళా*మ్ శీరార్క్కు' ఎన్బైయాలే, శేషి శెయ్*తపడి కణ్డిరుక్కై యెు*ళి*య వెఱుక్కుక్కూడాతెన్గిఱతు. "తమ్మై" ఎన్టత్తై అరుళిచ్చెయ్*కిఱార్ (ఇన్నతనై ద్రవ్య) ఇత్యాది. (అరతు శెయ్యాల్) కైక్కాయిరత్తుక్కు చ్చేవిప్పార్. "శినమాళ్విత్తు' శివత్తై ముడిత్తు. అత్తాల్ వన్ద క్రోధత్తై పోక్కి-ఎన్టపడి. ఇతరవిషయజ్ఞళ్ అనర్థకముమాయ్ అల్పము మాయిరుక్కుమో? ఎన్న అరుళిచ్చెయ్*కిఱార్ (ఇన్నుమ్ కెడుప్పాయో) ఇత్యాది. "మాణ్బు"- అ*ళా*కు, ముత్తై ఎన్టాయ్, ప్రాప్త మెన్టపడి.*

52 మాణ్ పావిత్తు అన్నాట్ట మణ్డిరన్దాన్, మాయవళ్ నఞ్జు
ఊణ్ పావిత్తుణ్డానతోరురువమ్, - కాణ్బాన్ నమ్
కణ్ణవా మ*న్*నిన్*నొట్ట కాణుఱా, శీర్ పరవా
తుణ్ణవాయ్ తానుఱుమో వొట్ట?

అన్నాట్ట = అపుడు ఒకానొక సమయలో, మాణ్ పావిత్తు = బ్రహ్మచారి వేషాన్ని (చక్కగా) ధరించి, మణ్ ఇరన్దాన్= మూడడుగుల నేలను యాచించినవాడై, మాయవళ్ నఞ్జు= వంచకి అయిన పూతనయొక్క (స్తన్యంలో ఉండే) విషాన్ని, ఊణ్ పావిత్తు = (ఆనందించి) ఆహారంగా అనుభవించినట్లుగా భావించి, ఉణ్డానతు = (విషాన్ని, ఆమె ప్రాణాలను) ఆరగించిన భగవానుని, ఓర్ ఉరువమ్ = సాటి లేని తిరుమేనిని, కాణ్బాన్ = సేవించడమే, నమ్ కణ్ అవా = మన కన్నుల ఆశ, మ*న్*నిన్*ను ఒట్ట = వేఱొకటి దేనినీ, కాణ్ ఉఱా = (అది) చూడాలని ఆశపడదు, వాయ్ తాన్ = జిహ్వ అయితే, శీర్ పరవాతు = (అతని) కల్యాణగుణాలను కీర్తించకుండా, ఒట్ట ఉణ్ణ ఉఱుమో = ఇంకొక విషయాన్ని భుజించాలని ఆశపడుతుందా!

భావదీపిక :- అవ : "గడచిన పాశురంలో శ్రీవైష్ణవులకు అందఱికీ ఉండవలసినదిగా సామాన్యంగా పల్కిన స్వభావం నాకు కల్గింది" అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (మాణ్ పావిత్తు) - బ్రహ్మచారి వేషాన్ని చక్కగా ధరించి- అని అర్థం. అంటే- తనవద్ద కాలితో మూడడుగుల నేలను వామనుడు కోరగానే ఇచ్చేవాణ్ణి నేను అయినపుడు ఈ రీతిలో తక్కువగానా యాచించడం? ఇంకా ఎక్కువగా అడుగు, ఇస్తాను - అని మహాబలి అనగా, "నాకు కావలసినది ఇదే. దీనికి మించి అక్కరలేదు" అని పలికేటట్లుగా బ్రహ్మచారి వేషాన్ని చక్కగా ధరించిన విషయాన్ని తెలుపుతున్నది. **"పావిత్తు"** అనేదానికి "అసత్యంగా వేషాన్ని ధరించి" అనే అర్థం ఉన్నా, ఇక్కడ అది అర్థంకాదు. బ్రహ్మచారివేషాన్ని నిజంగానే ధరించాడు- అనికదా ఇక్కడ అర్థం వస్తుంది.

(మాయవళ్ నఞ్జు ఊణ్ పావిత్తు ఉణ్డాన్) - తల్లి వేషాన్ని ఆరోపించుకొని "ఇతనికి స్తన్యాన్ని ఇవ్వకపోతే ప్రాణాలను నిలుపుకోలేను" అనే వంచనను కల పూతన స్తన్యాన్ని ఇచ్చినట్లే, ఇతడుకూడా (శ్రీకృష్ణుడు కూడా) "ఈమె దగ్గర పాలు తాగకపోతే ప్రాణాలను నిలుపుకోలేను"అని తలచేవానివలె ఆమె స్తన్యక్షీరాన్నే ధారకంగా తలచి భుజించాడు. **"పేయ్ ములై నఞ్జు ఊణాక ఉణ్డాన్"** (ముదల్ తిరు-11) అని అనుగ్రహించిన అర్థాన్నే వీరు (నమ్మాళ్వార్లు) **"ఊణ్ పావిత్తు ఉణ్డాన్"** అని అనుగ్రహించారు.

(ఉణ్డానతు ఓర్ ఉరువమ్ కాణ్బాన్ నమ్ కణ్ణవా) - మన నేత్రాలకు ఉండే ఆశ - పిశాచి స్తన్యక్షీరాన్ని ధారకంగా భుజించినవాని సాటి లేని తిరుమేనిని దర్శించడమే.

(మ*న్*నిన్*ను కాణుఱా) - ఆ విధంగా అతని తిరుమేనిని దర్శించేటపుడు, "ఆ తిరుమేనిని ఒక్కటినే దర్శించాలి తప్ప వేఱు దేనిని చూడకూడదు" అనే నిశ్చయంతో దర్శిస్తుంది. ఆవిధంగా వేఱొక విషయాన్ని చూడడం ఆరంభిస్తే దానివల్ల లజ్జను పొంది, వేఱు దేనిని చూడలేనట్లుగా నశించిపోతుంది. ఈ స్వభావం ఉండడం, కన్ను అనే ఇంద్రియానికి మాత్రమేకాదు; వాక్కు అనే ఇంద్రియానికికూడా ఇది పొందికగా ఉన్నదని ఇకపై అంటున్నారు- ఇకపై.

(శీర్ పరవాతు ఉణ్ణవాయ్*తాన్ ఉఱుమో ఒట్ట) - జిహ్వ అతని కల్యాణ గుణాలనుగూర్చి పలుకకుండా, ఇంకొక దానిని అనుభవించాలని ముందుకు వస్తుందా? ముందుకు రాదు. ఆ విధంగా అనుభవించడం ఆరంభిస్తే అది నశించిపోతుంది- అని భావం.

వ్యా : అవ : ఐమ్బత్తిరణ్డామ్బాట్టిల్. (మాణ్ పావిత్తు) పొతువిలే శొన్నేన్; అతుతాన్? ఎనక్కుణ్డాయి*న్*నిన్ను ఎన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- (మాణిత్యాది) మాణ్ పావిక్కైయావతు- మహాబలి “నాన్ తరువేనానాల్ ఇన్ను మకల ఇరక్కమాట్టాయో?” ఎన్న, “ఇరన్దతుక్కు మేలే వేణ్డా” ఎన్దిరుక్కిఱ బాల్యమ్ భావిత్తు, అత్తై ప్పాయ్యెన్గిఱతన్దు; అత్తైయుమ్ మెయ్యాక్కుకై. (మాయవళిత్యాది) తాయ్ వేషత్తై క్కొణ్డు ‘ఇవనుక్కు ముయై కొడావిడిల్ తరియేన్” ఎన్దు అవళ్ ముయై కొడుత్తాట్పోలే ఇవనుమ్ “ఉణ్డావిడిల్ ధరియేన్” ఎన్దు ధారకమాక ఉణ్డాన్; “పేయ్ముయై నళ్ళాణాక ఉణ్డాన్” ఎన్నుమ్బడియే. (కాణ్బాన్ నమ్ కణ్ణవా) కణ్ణుక్కు అవా ఊణ్ పావిత్తుణ్డాన తోరురువమ్ కాణ్బాన్. (మ॒న్ని॒ర్దొన్ఱు కాణుఱా) “అతొన్ఱుమ్ కాణ్గై శెయ్” ఎన్దు కాణ్గై. నాణి వేఱొన్ఱు కాణాయైయే ముడియుమ్. నయనేర్పైయత్తుక్కేయన్దు, ఇన్ద అర్థమ్ వాగిర్పైయత్తుక్కు మొక్కుమ్. (శీర్ పరవాతున్ణవాయ్ తానుఱుమో ఒన్ఱు) అవనుడైయ కల్యాణగుణఙ్గళై చ్చొల్లాతే వాక్కు వేఱొన్ఱై ఉణ్ణ ఉఱాతు.

అరు : ఐమ్బత్తిరణ్డామ్బాట్టు. (అతొన్ఱుమ్) ఎన్ఱ వాక్యమ్ పిళ్ళై.

53. ఒన్ఱుణ్డు శెఙ్గణ్మాల్! యానురైప్పతు, ఉన్నడియార్
క్కెన్ శెయ్వనెన్ఱే యిరుత్తి నీ, - నిన్ పుకళ్మిల్
వైకుమ్ తమ్ శిన్నైయిలుమ్ మ॒న్ని॒నితో?, నీ యువర్క్కు
వైకున్ద మెన్ఱరుళుమ్ వాన్.

శెమ్ కణ్ మాల్ = ఎఱ్ఱని తిరునేత్రాలను కల ఓ ఆశ్రితపక్షపాతీ!, యాన్ ఉరైప్పతు = నేను మీకు చెప్ప గోరినది, ఒన్ఱు ఉణ్డు = ఒక మాట ఉన్నది, నీ= నీవు, ఉన్ అడియార్క్కు = నీపట్ల ప్రేమను కలవారికి, ఎన్ శెయ్వన్ ఎన్ఱే ఇరుత్తి =ఏమి ఉపకారం చేయగలను? అని ఆలోచిస్తూనే ఉంటావు, మ॒న్ని॒ఱు అవర్క్కు = ఇంకా వారికి అయితే, నిన్ పుకళ్మిల్ వైకుమ్ = నీ కల్యాణగుణాలలో అభినివేశాన్ని పొందే, తమ్ శిన్నైయిలుమ్ = తమ మనస్సు కంటే, వైకున్దమ్ ఎన్ఱు నీ అరుళుమ్ వాన్ = వైకుంఠం అని చాలా గొప్పగా చెప్పి నీవు ఇచ్చే పరమపదం, ఇనితో = మధురమైనదా?

భావదీపిక :- అవ : ఆళ్వార్లు గడచిన పాశురంలో “నా అన్ని ఇంద్రియాలు నిన్ను అనుభవించేటట్లుగా సిద్ధించింది” అని అన్నారు. తరువాత భగవానుడు “ఇంత పరిమితిలో మీకు ఈ విషయంలో అభినివేశాన్ని కల్గించడం మాత్రమే కాకుండా, వైకుంఠానికి తీసికొనిపోయి మహానందాన్ని అనుభవింపజేయాలనికూడా అనుకున్నాను” అని అనగా, “ఇక్కడ నిన్ను భావించే ఆనందంకంటే అది గొప్పది కాదు. అందువల్ల ఈ లోకంలోనే నాకు అంతా అనుగ్రహించావు” అని ఇందులో అంటున్నారు.

వ్యాఖ్యానం : (ఒన్ఱుణ్డు శెఙ్గణ్మాల్! యానురైప్పతు) - భక్తులకు ఏమి చేసినా తృప్తిని పొందని ఆశ్రిత పక్షపాతంతో ఎఱ్ఱని తిరునేత్రాలను కలవాడా ! నీకు నేను చెప్పవలసిన విషయం ఒకటి ఉన్నది. “అన్నిటిని తెలిసిన నాకు మీరు చెప్పాలా” అని అంటే, “నీవు ఆశ్రితపక్షపాతంతో కలత చెందినందువల్ల దీనిని నీవు తెలియలేవు. దీనిని నేను చెప్పితీరాలి, నీవు తెలిసికోవాలి” అని అంటున్నారు. అది ఏమి? అనే విషయాన్ని పాశురంలోని మిగిలిన భాగంలో వివరిస్తున్నారు.

(శెఙ్గణ్మాల్ ! ఉన్నడియార్క్కు ఎన్ శెయ్వన్ ఎన్ఱే ఇరుత్తి నీ) - దాసులపట్ల ఉండే వాత్సల్యంతో కలగి, ఎఱ్ఱగా ఉండే నేత్రాలను కలవాడా! నీనుండి దేనినీ కోరనివారికి, కలతవల్ల (వ్యామోహంవల్ల) నీవు ఎల్లప్పుడు “వీరికి ఏమి చేయగలను? ఏమి చేయగలను? అని తలుస్తూ ఉంటావు. **‘గోవిందేతి యదాక్రందత్ కృష్ణ మాం దూరవాసినమ్, ఋణం ప్రవృద్ధ మివ మే హృదయాన్నాపసర్పతి”** (భార-ఉద్యో-47-22) (ద్రౌపది చాలా దూరంలో ఉన్న నన్ను ఉద్దేశించి **“గోవిందా!”** అని ఎలుగెత్తి పిలవడం వడ్డీతో పెరిగిన అప్పువలె నా హృదయంనుండి ఏనాటికీ తొలగిపోవడం లేదు) అనే రీతిలో పాండవులకు రాజ్యపాలన లభించిన తరువాతకూడా, ద్రౌపది కురులను ముడిచిన తరువాతకూడా, తన భర్తల సమక్షంలోనే వారిని తన భర్తలుగా భావించకుండా తన గోవిందనామాన్ని ఉచ్చరించిన ఆమెకు మనస్సులో చాలా ఋణపడి ఉన్నానని అన్నాడు కదా భగవానుడు. నీ విషయంలో అటువంటి అభినివేశం కల్గినవారికి “వీరికి ఇంకా ఇంకా ఏమి చేయాలి? ఇంకా ఏమి చేయాలి?” అనే తలుస్తూ ఉంటావు అని భావం. ఇది భగవానుని భక్తవాత్సల్యంవల్ల కల్గిన కలతవల్లనే ఏర్పడుతున్నది అనే విషయాన్ని ఇకపై నిరూపిస్తున్నారు.

(నిన్ పుకళ్మిల్ వైకుమ్ తమ్ శిన్నైయిలుమ్ మ॒న్ని॒నిదో నీ యువర్క్కు వైకున్దమ్ ఎన్ఱరుళుమ్ వాన్) నీ కల్యాణ గుణాలలో అభినివేశాన్ని పొందే తమ మనస్సుకంటే తీయనిదా - నీవు చాలా గొప్పగా పల్కిన పరమపదం? చేతికి లభించిన ఈ అనుభవానికి సమానమా, ఇక లభించబోయే ఆ అనుభవం? అని భావం. **“ఇతుక్కతు ఉక్తిసారమే కారణమ్”** అనే పెరియవాచ్చాన్ పిళ్ళై వ్యాఖ్యాన సూక్తికి అర్థం స్ఫుటంగా తెలియలేదు - అని శ్రీమాన్ కృష్ణస్వామి అయ్యంగార్ స్వామి అభిప్రాయం. శాస్త్రవచనాలను పురస్కరించుకొని తరువాతి కాలంలో లభించబోతున్నది- అని నిశ్చయించు కొనవలసిన పరమపదానుభవంకంటే ఇపుడు చేతికి దొరికిన ఈ అనుభవమే చాల గొప్పది- అని పాశురభావం.

పెరియ : అవ : ఐమ్బత్తు మూన్తామ్బాట్టిల్. (ఒన్టణ్డు) "ఎన్నుడైయ ఇన్ఱియఱ్ఱుమ్ ఉన్నై అనుభవిక్కుమ్బడియాయి**న్ఱ**ు" ఎన్న, "అవ్వళవేయో? ఇన్నుమ్ శిల ఉణ్డు కాణు ముమక్కు చ్చెయ్యక్కడవతు" ఎన్న, "ఎనక్కు చ్చెయ్యాతతుణ్డో?" ఎన్గిఱార్.

(ఒట్టియ్యాది) ఆరేనుమాక త్తెళిన్దార్ కలఙ్గినార్క్కు చ్చొల్లక్కడవతిఱే. (ఉన్నడియార్క్కియ్యాది) నిరపేక్షర్క్కు "ఎన్ శెయ్వన్?" ఎన్ఱిరుక్కిఱ ధర్మన్దాన్ ఎప్పోతు మొరుపడిప్పట్టిరుక్కుమ్. "ఋణం ప్రవృద్ధ మివ మే" పాణ్డవర్కళ్ ముడి శూడినవప్టుమ్, ద్రౌపదికు**ழ**ల్ ముడిత్తపిన్బుమ్, భర్తాక్కళ్ సన్నిహితరాయిరుక్క అవర్కళ్ రక్షకరెన్ఱు నినైయాతే నమ్ పేర్ శొన్నవళుక్కు త్తిరువుళ్ళత్తిలే తనిశు పట్టిరుక్కుమాపోలే, అన్ద అనుకూల్య ముడైయార్క్కు ఎన్నుమ్ "ఎన్ శెయ్యున్" ఎన్ఱిరుత్తి. (నిన్ పుక**ழ**ియ్యాది) ఉన్ పుక**ழ**ిలే తఙ్గుకిఱ చినైయిఱ్కాట్టిల్ ఇనితో నీ పోరప్పాలియ చ్చొల్లిక్కొడుక్కిఱ పరమపదమ్? సిద్ధత్తుక్కు ఎదై నిఱుక్కుమో సాధ్యమ్? ఇతుక్కతు ఉక్తిసారమే కారణమ్.

అరు : ఐమ్బత్తు మూన్తామ్బాట్టు. శేషియై క్కుఱిత్తు "శొల్లుకిఱేన్" ఎన్నలామో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (ఆరేనుమాక) ఇత్యాది. (తనిశు)- ఋణమ్. పరమపదమ్ శ్లాఘ్యమన్ఱో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (ఇరుక్కతు ఉక్తిసారమ్) ఇత్యాది.

54. వానో? మటికడలో? మారుతమో? తీయకమో?,
కానో? వొరుజ్గి*న్ఱ*ుమ్ కణ్డిలమాల్, - అనీన్ద,
కన్టుయర త్తామెటిన్ది కాయుతిర్త్తార్తాళ్ పణిన్దోమ్,
వన్తుయరై యావా! మరుఙ్గు.

ఆన్ ఈన్ఱ కన్టు = గోవు అపుడే ఈనిన లేగదూడ రూపాన్ని ధరించి వచ్చిన వత్సాసురుని, తామ్ ఉయర ఎటిన్ది = తానొక్కడే ఎత్తుగా ఎత్తి విసరి, కాయ్ ఉదిర్త్తార్ = వెలగచెట్టు కాయలో ఆవేశించిన కపిత్థాసురుడు రాలి కింద పడేటట్లుగా చేసినవానియొక్క, తాళ్ పణిన్దోమ్ = శ్రీచరణాలను నమస్కరించాము, వన్ తుయరై = బలాన్ని నిండుగా కల్గిన పాపాలను, మరుఙ్గు కణ్డిలమ్ = మన సమీపంలో చూడలేము, ఆల్ = ఏం ఆశ్చర్యం!, వాన్ ఒరుజ్గి*న్ఱ*ో = ఆకాశంలో దాగిందా? మటి కడల్ ఒరుజ్గి*న్ఱ*ో = అలలు ఎగసి పడే సముద్రంలో కరగిపోయిందా?, మారుతమ్ ఒరుజ్గి*న్ఱ*ో= గాలిలో కలసిపోయిందా ?, తీయకమ్ ఒరుజ్గి*న్ఱ*ో =నిప్పులోకి చేరిందా ? కాన్ ఒరుజ్గి*న్ఱ*ో = అరణ్యంలో దాగికొన్నదా!, ఆ ఆ = హా ! హా ! ఆశ్చర్యం!,

భావదీపిక :- అవ : "ఈ అనుభవమే గొప్పది అని అంటున్నారే! దానికి ఆటంకాలైన పాపాలు మొదలైనవి మటి ఏమయ్యాయి?'' అని భగవానుని

అభిప్రాయంగా తలచి "అవి ఎక్కడికి పోయాయో నాకు తెలియదు?'' అని ఇందులో అంటున్నారు.

వ్యాఖ్యానం : (వానో మటికడలో మారుతమో తీయకమోకానో ఒరుజ్గి*న్ఱ*ు)- నా పాపాలు ఆకాశంలోకి పోయి కలసిపోయాయా? సముద్రంలోకి చేరి కఱిగిపోయాయా? గాలిలో కలసిపోయాయా? నిప్పులో పడి దగ్ధమయ్యాయా? మహాప్రస్థానాన్ని చేశాయా? ఈ చోట్లలో ఎక్కడికి పోయాయి?

(వన్ తుయరై మరుఙ్గుమ్ కణ్డిలమ్ ఆల్) - మన సమీపంలో ఆ పాపాలు కనబడకపోవడంవల్ల ఈ రీతిలోనే భావించవలసి వచ్చింది. **"ఒరుజ్గి*న్ఱ*ుమ్ కణ్డిలమాల్"** అనేచోట ఉండే చకారాన్ని (**"ఉమ్"** అనే పదాన్ని) **"మరుఙ్గు"** అనే పదంలో చేర్చి అర్థాన్ని చెప్పాలి. లేకపోతే **"మరుఙ్గు"** అనే పదం నిరర్థకం అవుతుంది. ఈ విధంగా పాపం పరుగెత్తి పోవడానికి గల కారణాన్ని వివరిస్తున్నారు ఇకపై.

(ఆన్ ఈన్ఱ కన్టు ఉయర త్తామ్ ఎటిన్దు కాయుతిర్త్తార్తాళ్ పణిన్దోమ్) - బలాన్ని మిక్కిలిగా కల ఆటంకాలను తీర్చేవాడు అనే విషయాన్ని తెలియజేస్తూ, అపుడే జన్మించిన లేగదూడవలె వచ్చిన వత్సారుని, తానొక్కడే చాలా ఉన్నతంగా తిప్పి విసరి, వెలగ కాయలో ఉండే కపిత్థాసురుని కిందపడేటట్లు చేసి, ఆ ఇద్దరినీ ఒకేసారి వధించిన భగవానుని శ్రీచరణాలకు నమస్కరిస్తున్నాము. దీని ఫలమే పాపాలు కన్పించకుండా పోవడం- అని భావం.

(వన్ తుయరై మరుఙ్గుమ్ కణ్డిమ్ ఆల) - బలమైన పాపాలు అనే పెద్దమనిషి సమీపంలో ఎక్కడ కన్పించలేదే! ఈయన ఎక్కడకు పోయి దాగి కొన్నారు. అయ్యో! అయ్యో!'' అని అంటున్నారు. దుఃఖానికి కారణం అయిన బలమైన పాపాలను **"తుయర్"** అని అంటున్నారు. (కార్యే కారణోపచార ప్రయోగం ఇది)

పెరియ : అవ : ఐమ్బత్తునాలామ్బాట్టిల్. "ఉమ్ముడైయ ప్రతిబన్ధకమ్ శెయ్తతెన్ ?" ఎన్న, **"నాను మటికిటిలే"** నెన్గిఱార్.

వ్యాఖ్యానం :- (వానిత్యాది) ఆకాశగమనమ్ పణ్ణి*న్ఱ*ో? కడలిలే పుక్కు ముడిన్దతో? కా*న్ఱ*ోడే కలన్దు పోయి*న్ఱ*ో? అగ్నిప్రవేశమ్ పణ్ణి*న్ఱ*ో? మహాప్రస్థానమ్ పణ్ణి*న్ఱ*ో? (ఒరుజ్గి*న్ఱ*ు) ఇవ*న్ఱ*ిలెజ్గే శేర్న్దతు? (మరుఙ్గు కణ్డిలమాల్) సమీపత్తిలే కాణాతొழ**ికైయాల్. "ఒరుజ్గి*న్ఱ*ు కణ్డిలమాల్" ఎన్నతిలే మరుజ్గెన్నతు పొరుళిన్టిక్కే నిఱుక్కుమ్. (ఆనిత్యాది) ప్రబలప్రతిబన్ధకఙ్గళై ప్పోక్కుమవర్ తిరువడికళిలే పణిన్దిరున్దోమ్,

నమ్మోడే నెడునాళ్ పళ్ళకి ప్పోన్న వలియ తుయరై అరుకుమ్ కణ్డిలోమ్, ఇవరెజ్గే పుక్కు ముడిన్దార్? ఐయో! ఐయో! ఎన్గిఱార్.

అరు : ఐమ్బత్తు నాలామ్బాట్టు - (మహాప్రస్థానమ్) మహావిన్యమ్. కణ్డిల మెన్న వమైయాతో? 'మరుఙ్గు" ఎన్ఱు విశేషిప్పానెన్ ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (ఒరుఙ్గిర్రు) ఇత్యాది. ఎన్నరుకిల్ కాణో మెన్ఱపడి.

55. మరుఙ్గోత మోతుమ్ మణినాకణ్ణైయార్,
మరుఙ్గే వర వరియరేలుమ్, - ఒరుఙ్గే
ఎమక్కవరై క్కాణలా మెప్పొళుతు ముళ్ళాల్,
మనక్కవలై తీర్ప్పార్ వరవు.

వరవు = తమ రాకతో, మనమ్ కవలై తీర్ప్పార్ = మనస్సులోని దుఃఖాన్ని తీర్చేవారై, మరుఙ్గు = సమీపంలో, ఓతమ్ మోతుమ్ = సముద్రం తాకేటట్లుగా, మణి నాకణ్ణైయార్ = మణులను కల ఆదిశేషుని పర్యంకంగా కల్గి, శయనించిన భగవానుడు, మరుఙ్గే వర అరియరేలుమ్ =తాము అతని సమీపంలోకి వెళ్ళలేనివారైనా, ఎమక్కు= మనకు, ఉళ్ళాల్ = మనస్సుతో, ఎప్పొళుతుమ్ = ఏకాలంలో అయినా, ఒరుఙ్గే = ఒకేవిధంగా, అవరై కాణలామ్ = అతనిని సాక్షాత్కరించవచ్చు.

భావదీపిక :- అవ : "పాపాలు తొలగిపోవడంవల్ల నేను ఎల్లప్పుడు భగవానుని సాక్షాత్కరించుకోగల్గుతున్నాను" అని ఇందులో అంటున్నారు.

వ్యాఖ్యానం : **(వరవు మనక్కవలై తీర్ప్పార్)** తమ రాకతో నా మనస్సులో ఉండే దుఃఖాన్ని తీర్చేవారు- అని భావం. దీనివల్ల భగవానుడు తానే స్వయంగా కోరి వచ్చి వీరిని తన దాసునిగా చేసికోవడం స్ఫురిస్తున్నది. వీరిని పొందడానికి అతడు సాధనానుష్ఠానం చేసిన సందర్భం ఇకపై తెలుపబడుతున్నది.

(మరుఙ్గు ఓదమ్ మోదుమ్ మణినాకణ్ణైయార్) సమీపంలో సముద్రంయొక్క అలల తుంపరులు శ్రీచరణాలను స్పృశించేటట్లుగా, రత్నాలను కల ఆదిశేషుని పడుకగా కల్గిన క్షీరాబ్ధినాథుడు ఆళ్వార్లను పొందడంకోసం యోగనిద్రను చేస్తున్నాడు- అనిభావం.

(మరుఙ్గే వర అరియరేలుమ్) - వారికి సమీపంలోకి మనం వెళ్ళడం వీలు కాకపోయినా.

(నమక్కు ఒరుఙ్గే ఉళ్ళార్ అవరై ఎప్పొళుతుమ్ కాణలామ్) - ఆ భగవానుడు మన మనస్సులో విడువకుండా స్థిరనివాసం ఉన్నందువల్ల మనకు మనస్సుతో ఏ కాలంలో అయినా ఒకే రీతిలో ఆ స్వామిని సాక్షాత్కరించుకోవచ్చును. **"ప్రజాపతి స్త్వాం వేద ప్రజాపతిం త్వో వేద యం ప్రజాపతి ర్వేద స పుణ్యో భవతి"** (యజు- కాండ- 6ప్ర) (పరమపురుషుడు ఎవరో ఒకరిని వరిస్తున్నాడు. పరమపురుషుని ఎవరో ఒకరు వరిస్తున్నారు. ఎవరిని పరమపురుషుడు వరిస్తున్నాడో అతడే నిస్సందేహంగా పరమపురుషుని పొందుతున్నాడు) అని వేదవాక్యంలో చెప్పబడ్డ పరమపురుషునిచేత వరింపబడ్డ తగిన గొప్పతనాన్ని కలవారు ఆళ్వార్లు - అని దీనివల్ల తెలుస్తున్నది.

పెరియ : వ్యాఖ్యానమ్ : ఐమ్బత్తైన్దామ్బాట్టిల్. **(మరుఙ్గిత్యాది)** వరవార్ ఎన్ మనక్కవలై తీర్ప్పార్ - అరుకే కడలిల్ తిరై త్తివలై తొడై కుత్త త్తిరువనన్దాళ్వాన్మేలే కణ్ణళర్న్దరుళు కిఱవర్ అరుకే శెల్ల అరియరేలుమ్, నమక్కొరుపడిప్పడ హృదయత్తిలే ఎప్పోతు ముళర్.

అరు : ఐమ్బత్తైన్దామ్బాట్టు. (నరవు మనక్కవలై తీర్ప్పార్- మరుఙ్గోత మోతుమ్ మణినాకైయార్ మరుఙ్గే వర వరియురేలుమ్ - నమక్కు ఒరుఙ్గే ఉళ్ళాల్ ఎప్పొళుతుమ్ కాణలామ్) మనస్సిలే ఒరు పడిప్పడ ఎప్పోతుమ్ కాణలా మెన్ఱపడి.

56. వరవాఱొన్ఱిల్లైయాల్ వాళ్వినితాల్, ఎల్లే!
ఒరువాఱొరువన్ పుకావాఱు, - ఉరుమాఱు
మాయవర్తామ్ శేయవర్తామ్ అన్ఱులకమ్ తాయవర్తామ్,
మాయవర్తామ్ కాట్టుమ్ వళి.

ఒరు ఆఱు = ఏ ఉపాయంలోను, ఒరువన్ = ఏ జీవుడు, పుకా ఆఱు = ప్రవేశించకుండా ఉండేటట్టు, ఒరు మాఱుమ్ = తన స్వరూపగుణాలను పాడుచేసికొని అయినా, ఆయవర్ తామ్ = గొల్లకులంలో పుట్టిన శ్రీకృష్ణుడై, శేయవర్ తామ్ = (దుర్యోధనాదులకు) చాలాదూరంలో ఉన్నవాడై, అన్ఱు = ఒకానొక కాలంలో, ఉలకమ్ తాయవర్తామ్ = లోకాన్ని అంతటినీ స్పృశించి కొలిచినవాడై, మాయవర్తామ్ = ఆశ్చర్యభూతుడైన భగవానుడు, కాట్టుమ్ వళి = చూపిన ఉపాయం, వర ఆఱు = వచ్చిన రీతి, ఒన్ఱు ఇల్లై ఆల్ = ఒకటికూడా స్ఫురించడం లేదు, వాళ్వు ఇనితు ఆల్= (మన) ఉజ్జీవనం అయితే చాలా భోగ్యంగా ఉన్నది, ఎల్లే = ఇదేమి ఆశ్చర్యం !

భావదీపిక :- అవ : "అందఱికీ దరిచేరడానికి దుర్లభుడైనవాడు మీకు సులభుడు కావడం ఏ విధంగా?" అనే ప్రశ్న రాగా, "ఆ విషయం ఏమో నాకు తెలియదు" అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (వరవాఱొన్ఱిల్లైయాల్) - భగవానుడు తానే స్వయంగా వచ్చి నా మనస్సులో నివాసం ఏర్పరచుకోవడానికి ఉపాయంగా నా దగ్గర ఏమీ లేదు. "ఉపాయానుష్ఠానం లేకపోయినా ఫలం కొంచెంగా ఉంటుందా ?" అని అంటే బదులు పల్కుతున్నారు.

(వాழ்వు ఇనితాల్) - ఫలం చాలా అధికంగా ఉన్నది.

(ఎల్లే) -ఇదేమి ఆశ్చర్యం !

(ఒరు ఆఱు ఒరువన్ పుకా వాఱు ఉరు మాఱుమ్) - "మనకు ఫలసాధనం అయిన ఉపాయం లేదు" అని ఎవరూ విచారించవలసిన అవసం లేని రీతిలో, ఇక ఏ ఉపాయంలోను ఏ జీవుడు ప్రవర్తించవలసిన అవసరం లేని రీతిలో తన స్వరూపాన్ని, గుణాలను గ్రహించి భగవానుడు అవతరిస్తాడు- అని భావం. చరమశ్లోకంలో "అన్ని ఉపాయాలను వీడి నన్నే ఆశ్రయించు" అని ఇతడు అన్నాడు కదా ! ఫలాన్ని అనుభవించేవారు భక్తులైన పాండవులై ఉండగా, వారికోసం దూత్యం చేయడం, రథాన్ని నడపడం, వక్షస్సులో బాణఘాతాలను సహించడం- మొదలైన ఉపాయానుష్ఠానాలను చేశాడుకదా - అని భావం.

(ఆయవర్తామ్ శేయవర్తామ్) - "అన్ని ఉపాయాలను విడచి నన్నే ఆశ్రయించు" అని పల్కి అర్జునునకు రథసారథిగా అయిన శ్రీకృష్ణుడు దుర్యోధనుడు మొదలైనవారిని ఆ అర్జునుని బాణాలను లక్ష్యంచేసి, వారికి చాలా దూరంలో ఉన్నాడు అని భావం.

(అన్ఱు ఉలకమ్ తాయవర్తామ్) - ఈ విధంగా భక్తి లేనివారికి చాలా దూరంలో ఉండేవాడైనా, తాను తలచినపుడు లోకాన్ని అంతటిని కొలిచి, అందఱికి దగ్గరలో ఉండగలిగేవాడుకదా!

(మాయవర్తామ్ కాట్టుమ్ వழி) - ఈ విధంగా ఆశ్చర్యకరమైన స్వరూప రూపగుణ చేష్టితాలను కల భగవానుడు చూపే ఉపాయం. **"వరవాఱు ఒన్ఱిల్లైయాల్ వాழ்వు ఇనితాల్"** అనేదానిలో కలిపి అర్థాన్ని చెప్పాలి.

పెరియ : అవ : ఐయ్ఞ్ఞత్తాఱ్ఱాఱ్ఱట్టిల్. (వరవాఱు) "ఎల్లార్క్కు మరుకుమ్ శెల్ల అరియవనుమక్కు ఎళియనాన పడి ఎన్ ?" ఎన్న, "నాను మఱియేన్" ఎన్గిఱార్

వ్యాఖ్యానమ్ :- (వరవాఱొన్ఱిల్లైయాల్) అడి యిల్లై యాకిల్ ఫలమ్ శురుఙ్గి ఇరుక్కుమో? **ఎన్నిల్, (వాழ்వినితాల్)** ఫల మధికమా యిరుక్కుమ్. **(ఎల్లే** ఒరువాఱొరువన్ **పుకా వాఱు మాఱుమ్) "నమక్కడి యిల్లై"** ఎన్ఱు ఆరాయవేణ్డాతపడి ఒరువழியిల్ ఒరువన్ పుకాతపడి తన్నుడైయ స్వరూపస్వభావఙ్గళై యழியుమాఱుమ్. **"ఎల్లా** ఉపాయఙ్గళైయుమ్ విట్టు **ఎన్నైయే పற்றుమ్"** ఎన్ఱె. ఫలభోక్తానునుడైయ ఉపాయానుష్ఠానఙ్గళై అవర్క్కాక త్తాన్ అనుష్ఠిక్కుమెన్ఱు కరుత్తు. **"ఎల్లామ్** విట్టు **ఎన్నై ప్పற்றుమ్"** ఎన్నుమివర్. **(శేయవర్తామ్)** అర్జుననుక్కు క్రైయాళాయిరుక్కచ్చెయ్తే దుర్యోధనాదికళైయుమ్ అమ్బుక్కిరైయాక్కి అవర్కళుక్కు దూరియాయిరుక్కుమవర్. **(అన్ఱులకమ్** తాయవర్తామ్) నినైత్తపోతు తామే వన్దు కిట్టుమవర్. **(మాయవర్తామ్** కాట్టుమ్ **వழி)** ఇప్పడి ఆశ్చర్యభూతరానవర్ కాట్టు ముపాయమ్, పరవాఱొన్ఱిల్లైయాల్ **వాழ்వినితాల్.**

అరు : ఐయ్ఞ్ఞత్తాఱ్ఱాఱ్ఱట్టిల్. "ఒరువన్ ఒరు ఆఱు పుకా వాఱు"- ఉపాయాన్తరఙ్గళిలే పుకాత ప్రకారమ్. "ఉరు మాఱుమ్" - తామే యుపాయ మెన్ఱు కాట్టుకైక్కు త్తమ్మై అழியమాటి అవతరిక్కుమవర్తామ్ (అనుష్ఠిక్కై) - ఇవర్కళుక్కాక అవతరిత్తు త్తన్నైయే ఉపాయమాక క్కాట్టుకై. "వాழ்వినితాల్ ఎల్లే!" - ఇతెన్న ఆశ్చర్యమ్!

57. వழிత్తఙ్గ వల్వినైయై మాற்றానో? నెఞ్జే!,
తழీ ఇక్కొణ్డు పోరవుణన్తన్నై, - చ్చుழிత్తెఱ్ఱుమ్
తాழ్ విడఙ్గళ్ పற்றి ప్పులాల్ వెళ్ళమ్ తానుకళ,
వాழ్వడఙ్గ మార్విడన్ద మాల్

నెఞ్జే = ఓ మనసా!, పోర్ = యుద్ధంలో, అవుణన్తన్నై = అసురుడైన హిరణ్యుని, తழీ ఇ కొణ్డు = కౌగలించుకొని, తాழ్వు ఇడఙ్గళ్ ఎఱ్ఱుమ్ పற்றి = పల్లంగా ఉండే ప్రదేశాలు అన్నీ వ్యాపించి, పులాల్ వెళ్ళమ్ తాన్ = రక్తప్రవాహం, శుழிత్తు ఉకళ = సుడులు తిరుగుతూ పొర్లేటట్లు, వాழ்వు అడఙ్గ = అతని ఐశ్వర్యగర్వం అణగిపోయేటట్లుగాను, మార్వు ఇడన్ద = వక్షఃస్థలాన్ని చీల్చిన, మాల్ = సర్వేశ్వరుడు, వழி తఱ్ఱు= వేఱు దారులలో ఉండేటట్లు చేసేదై, వల్ వినైయై = బలాన్ని కల్గినదైన అజ్ఞానం మొదలైన దానిని, మాற்றానో = పోగొట్టడా?

భావదీపిక :- అవ : అనాదికాలంగా మనతో పెనవేసికొని ఉండే అజ్ఞానం మొదలైనవానిని, మిగిలిన విషయాలలో రుచిని ఏవిధంగా పోగొట్టుకోవడం? అనే

ప్రశ్నను మనస్సు అడిగినపుడు ఆళ్వార్లు "హిరణ్యకశిపుని నశింపజేసినవాడే వాటిని కూడా పోగొడతాడులే" అని ఇందులో అంటున్నారు.

వ్యాఖ్యానం :- (వళ్ళిత్తిఱు వల్వినైయై మాత్తిరానో నెఞ్జే!) ఓ మనసా!, అనాది కాలంగా ఉన్నవి అయినా, అనాది పుణ్యపాపాల కారణంగా ఏర్పడినవి కనుక మన వద్దకు వచ్చి స్థిరనివాసం ఏర్పరచుకొన్న అజ్ఞానం, వాసన మొదలైనవానిని, అన్యవిషయాలలో రుచిని, భగవానుడు లేకుండా చేయడా! తప్పకుండా పోగొడతాడు- అని భావం. హిరణ్యుని వధించినవానికి వీటిని తీర్చడం ఒక విషయమా! అని అంటున్నారు ఇకపై.

(తళ్ళీ ఇ క్కొణ్డు పోరవుణన్ తన్నై కళ్ళిత్తెఱ్ఱుమ్ తాళ్విడఱ్ఱ్ పత్తిరి పులాల్ వెళ్ళమ్ తానుకళ వాళ్వడఱ్ఱ మార్విడన్ద మాల్) - యుద్ధం చేయడమే స్వభావంగా కల్గిన, మొరటువాడైన హిరణ్యకశిపుని బిగువుగా పట్టుకొని, పల్లంగా ఉండే స్థలాలలో అతని రక్తప్రవాహం అంతటా వ్యాపించి సుడులు తిరుగుతూ ప్రవహించేటట్లు అతని జీవనం, సంపద నశించేటట్లు అతని వక్షస్సును చీల్చిన సర్వేశ్వరుడు మన మిక్కిలి బలాన్ని కల, అజ్ఞానం మొదలైనవానిని పోగొట్టడా ?

(శుళ్ళిత్తెఱ్ఱుమ్ తాళ్విడఱ్ఱ్ పత్తిరి పులాల్ వెళ్ళమ్ తానుకళ) - **"వళైయుకిరాళి మెయ్మ్బిన్ మఱవోన తాకమ్ మతియాతు శెన్ఱొరుకిరాల్ పిళవెళ్ళవిట్ట కుట్టమదు వైయ మూడు పెరునీరిన్ ముమ్మై పెరితే"** (పెరియ.తిరు. 11-4-4) అని తిరుమఙ్గై ఆళ్వార్లుకూడా ఈ అర్థాన్ని అనుసంధించారు కదా!

పెరియ : వ్యాఖ్యానమ్ :- ఐమ్బత్తేళ్ళామ్బాట్టిల్. **(వళ్ళిత్తఱ్ఱు ఇత్యాది)** వన్దేఱికాన అవిద్యాదికళైయుమ్ ప్రాప్యాభాసఙ్గళైయుమ్ పోక్కానో? హిరణ్యనై ప్పోక్కినవనుక్కు ఇతొరు పొరుళో? **(నెఞ్జే! తళ్ళీ ఇ ఇత్యాది)** మురట్టు హిరణ్యనై స్పర్శిత్తు ప్పళ్ళ మెల్లామ్ రుధిరవెళ్ళమ్ శుళ్ళిక్కుమ్బడి "పెరు నీరిల్ ముమ్మైపెరిత్తు" ఎన్నుమ్బడి రుధిరమ్ వెళ్ళ మిడ అవనైశ్వర్య మొడుఙ్గ మార్విడన్ద సర్వేశ్వరన్ వళ్ళి త్తఱ్ఱు వల్వినైయై మాత్తిరానో? నెఞ్జే!

అరు : ఐమ్బత్తేళ్ళామ్బాట్టు. "పోరవుణన్"- యుద్ధోన్ముఖన్. "తాళ్విడమ్"- తాళ్వున్న విడమాయ్. పళ్ళ మెట్టపడి. "పులాల్ వెళ్ళమ్"- రక్తవెళ్ళమ్.

58. మాలే! పడిచ్చోతి మాత్తిరిల్, ఇని యునతు
పాలే పోల్ శిరిల్ పళ్ళుత్తొళిన్దేన్, - మేలాల్

పిఱప్పిన్మై పెత్తిరడిక్కీళ్ క్కుత్తిరేవలన్ట,
మఱప్పిన్మైయాన్ వేణ్డుమ్ మాడు

మాలే = ఓ సర్వాధికా, పడి శోది = దివ్యమంగళ విగ్రహతేజస్సును కలవాడా !, ఉనతు =నీయొక్క, పాల్ పోల్ శీరిల్ = పాలవంటి అత్యంతమధురమైన కల్యాణగుణాలలో, పళుత్తు ఒళిన్దేన్ = పరిణతిని చెందాను, ఇని మాత్తిరేల్ = ఇకపై ఆ గుణానుభవాన్ని కాదనకుండా ఉండు, మేలాల్ = ఇకపై రాబోయేకాలంలో, యాన్ వేణ్డుమ్ మాడు = నేను కోరే ఐశ్వర్యం, పిఱప్పు ఇన్మై పెత్తిరు = జన్మరాహిత్యాన్ని పొంది, ఉన్ అడి కీళ్ కుత్తిరేవల్ అన్ట = నీ శ్రీచరణాల క్రింద కైంకర్యం చేయడం కాదు, మఱప్పు ఇన్మై = నీ శ్రీచరణాలను మఱచిపోకుండా ఉండడమే నేను ఆశపడే సంపద.

భావదీపిక :- అవ : "పరమపదప్రాప్తికూడా నాకు అక్కఱలేదు. నీ గుణానుభవం నిరంతరంగా కల్గడమే నాకు కావలసినది" అని భగవానునివద్ద ఆళ్వార్లు విన్నపిస్తున్నారు.

వ్యాఖ్యానం : (మాలే! పడిచ్చోది!) - సర్వేశ్వరా! అప్రాకృతమైన దివ్యమంగళ విగ్రహాన్ని కలవాడా! **"పడిచ్చోది"** అనే పదానికి జ్యోతిని కల అని, **"పడి"**- అంటే తిరుమేనిని కలవాడని భావం. ఇక్కడ **"మాల్"** అనే పదానికి "పెద్దవాడు" అని అర్థం. లేక, **"మాలే"** అనే పదం కొంచెం ప్రేమ కల భక్తులపట్ల వ్యామోహాన్ని కలవాడా !- అని కూడా చెప్పవచ్చు. **"పడిచ్చోది"** అనే పదానికి దివ్యమంగళ విగ్రహంలో కాంతిని కలవాడా! అని కూడా అర్థాన్ని చెప్పవచ్చు. లేక, **"మాలే"** అనే పదం సర్వేశ్వరుడు కనుక సౌలభ్యానికి అనురూపాలైన గుణాలను తెలిపి, తద్ద్వారా ఆత్మగుణాలు కలవాడని తెలుపుతున్నదని కూడా చెప్పవచ్చు.

(మాత్తిరేల్ ఇని) - (వరి లేని) క్షేత్రంవలె నీవు నిర్హేతుకంగా నాకు అనుగ్రహించిన అనుభవాన్ని మార్చకు. ఆ అనుభవం ఏది? అని అంటే ఇకపై వివరిస్తున్నారు.

(ఉనతు పాలేపోల్ శీరిల్ పళుత్తొళిన్దేన్) - నీ పాలవంటి చాలా భోగ్యం అయిన కల్యాణగుణాలలో ఊనికను కల్గి ఉండి, ఆ అనుభవంలో బాగా పరిణతిని పొందాను. నిర్హేతుకంగా నీవు అనుగ్రహించిన ఈ అనుభవాన్ని మార్చివేయకు- అని భావం. ఇంకా మీరు కావాలని కోరేది ఏదైనా ఉన్నదా ? - అని భగవానుని అభిప్రాయంగా భావించి ఆళ్వార్లు బదులిస్తున్నారు.

(మేలాల్ పిఱప్పిన్మై పెఱ్ఱు అడిక్కీழ్ కుఱ్ఱేవల్ అన్ఱు) - ఇకపై ఉండే కాలంలో ఈ సంసారమండలంలో పుట్టి అలమటించడం మాని పరమపదానికి వెళ్ళి నీ శ్రీచరణాలలో కైంకర్యం చేయడమే నేను అభిలషించే సంపద.

(మఱప్పిన్మై యాన్ వేణ్డుమ్ మాడు) - పరమపదంలో నీవు ఉండే సన్నివేశాన్ని ఇకపై గల కాలం అంతా నేను మఱచిపోకుండా ఉండడమే నీకు కోరుకొనే సంపద. స్వతంత్రుడైన భగవానునివద్ద పరమపదాన్ని కోరితే దానిని అతడిచ్చేది నిశ్చయం- అని చెప్పడానికి వీలు లేదు కనుక, సావిత్రి యమునివద్ద సంతానాన్ని వరంగా ప్రార్థించి తాను కోరిన సౌమంగల్యాన్ని పొందినట్లే, వీరు కూడా మఱువు లేకుండా భగవానుని కల్యాణగుణాల అనుభవాన్ని ప్రార్థించి పరమపదప్రాప్తిని స్థిరపఱుచుకొంటున్నారు. పరమపదానికి చేరితే తప్ప ఇకపై ఉండేకాలం అంతా మఱచిపోకుండా ఉండడం సాధ్యం కాదుకదా!

ఇతిహాసపురాణాలలో ఉండే సావిత్రీ సత్యవంతులకథ ఈక్రింది విధంగా చెప్పబడింది- సావిత్రి భర్త అయిన సత్యవంతుని ఆయుష్కాలం ముగిసినందువల్ల, అతనిని యముడు అతని ప్రాణాలను తీసికొని పోవడానికి సమకట్టాడు. పరమపతివ్రత అయిన సావిత్రి తన పాతివ్రత్యమహిమతో యముని వెంబడించి వెళ్ళి "నా భర్త ప్రాణాలను తిరిగి ఇవ్వాలి" అని అతనిని ప్రార్థించింది. "మానవుని ఆయుష్కాలం పూర్తికాగానే అతని ప్రాణాలను తీసికొనిపోవడం కాలాధిపతిని అయిన నా కర్తవ్యం. దీనిని తప్ప, దేనినైనా ఇంకొక వరాన్ని వేడు; ఇస్తాను" అని యముడు అన్నాడు. వెంటనే సావిత్రి తనభర్త వల్ల తనకు సంతానప్రాప్తి కలగాలని, ఆ వరాన్ని అనుగ్రహించమని ప్రార్థించి, యమునివల్ల ఆ వరాన్ని పొంది, తత్ఫలంగా భర్త ప్రాణాలను తిరిగి దక్కించుకొని తిరిగి వెళ్ళింది. ఆ రీతిలో ఆழ్వార్లు ఇక్కడ విస్మరణ రాహిత్యాన్ని ప్రార్థించి పరమ పదాన్ని స్థిరపఱుచుకొంటున్నారు.

"ఉణ్ణుమ్ శోఱుమ్ పరుకుమ్ నీర్ తిణ్ణుమ్ వెఱ్ఱిలైయుమ్ ఎల్లామ్ కణ్ణన్" (తిరువాయ్ 6-7-1) (తినే అన్నం, తాగే నీరు, భుజించే తాంబూలం అంతా శ్రీకృష్ణుడు) అనే రీతిలో తమకు అన్నీ శ్రీకృష్ణుడే అయిన వీరికి మఱపు అనేది ఉంటుందా! అని అంటే, దేహసంబంధం కల మిగిలినవారికి కలిగే విస్మరణ తమకు కూడా వస్తుందో! ఏమో! అని భయపడి ఈ విధమైన వరాన్ని వేడారు. ఊరికి అంతటికి నిప్పు అంటుకున్నపుడు "మన ఇల్లు మాత్రం కాలి పోదులే" అని ఎవరూ నిర్భయంగా ఉండలేరు కదా!

పెరియ : అవ : ఐమ్బత్తెట్టామ్బాట్టిల్. **(మాలే)** "ఇని ఉన్నుడైయ అనుభవత్తుక్కు అవిచ్చేదమే వేణ్డువతు" ఎన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- **(మాలే! పడిచ్చోది!)** సర్వేశ్వరత్వత్తైయుమ్, స్వాభావికమాన విగ్రహత్తైయుమ్ శొల్లుకిఱతు. ఆశాలేశముడైయార్ పక్కల్ వ్యామోహత్తైయుమ్, ద్వేషమ్ పణ్ణినాలుమ్ విడప్పోకాతపడియైయుమ్ శొల్లుకిఱతెన్ఱుమామ్. ఆత్మగుణజ్ఞళైయుమ్, దేహగుణజ్ఞళైయుమ్ శొల్లుకిఱతెన్ఱుమామ్. **(మాఱ్ఱిలిని)** వైత్త ఇడైయిలియై మాఱ్ఱినాతేకొళ్. ఇడైయిలి ఏతు? ఎన్నిల్, **(ఉనతు పాలేపోల్ శీరిల్ పழుత్తొழిన్దేన్)** ఇవ్విడైయిలియై మాఱ్ఱినాతేకొళ్. **(మేలాలిత్యాది)** సంసారనివృత్తిపూర్వమాక పరమ పదత్తిలే ఉన్ తిరువడికళిలే అడిమై శెయ్‌కై యన్ఱు ఎనక్కు ధనమ్; పరమపదత్తిల్ నీ ఇరుక్కు మిరుప్పై మఱవామై. పరమపదత్తిలే పోనాలల్లతు మఱవామై. ఇల్లామైయాలే పరమపదముమ్ వేణ్డినారాయ్ ఫలిత్తతు. సావిత్రియినుడైయ భర్తావై మృత్యు కొడుపోక, **"ఎన్ భర్తావై త్తరవేణుమ్"** ఎన్ఱ అవళపేక్షిక్క, **"ఇతొన్ఱు మొழియ వేణ్డే శిల వేణ్డిక్కొళ్"** ఎన్న, **"ఇవన్ వయిఱ్ఱిలే ఎనక్కొరు ప్రజై ఉణ్డాకవేణుమ్"**. ఎన్ఱు వేణ్డిక్కొణ్డాట్పోలే. **"ఇవర్క్కు మఱప్పుత్తా నుణ్డో?"** ఎన్నిల్, **"ప్రకృతిసమ్బన్ధముడైయార్క్కు వరుమతు నమక్కుమ్ వారాతో"** ఎన్ఱు భయప్పడుకిఱార్. ఊరడైయ వెన్దుకొడు వారానిన్ఱాల్ నమ్మక మొన్ఱుమ్ పిழైక్కు మెన్ఱు భయమ్ కెట్టిరుప్పారుణ్డో?

అరు : ఐమ్బత్తెట్టామ్బాట్టు. "పడిచ్చోది"- స్వాభావికమాన విగ్రహ మెన్నుతల్, విగ్రహత్తినుడైయ కాన్తి ఎన్నుతల్. వివరణమ్ - (ఆత్మగుణజ్ఞళైయుమ్) ఇత్యాది. మఱవామై అమైయుమో? పరమపదమ్ వేణ్డావో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (పరమపదత్తిలే పోనాల్) ఇత్యాది. ఇత్తై అపేక్షిక్కవే అతు ఫలిత్తతు ఎప్పడి? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (సావిత్రి) ఇత్యాది.

59. మాడే వరప్పెఱువరా మెన్ఱే, వల్వినైయార్
కాడాను మాతానుమ్ కైక్కొళ్వార్, - ఊడే పోయ్
ప్పేరోతమ్ శిన్ను తిరైక్కుణ్వళరుమ్, పేరాళన్
పేరోత చ్చిన్దిక్క ప్పేర్న్దు

పేర్ ఓదమ్ = గొప్ప సముద్రంలోని, తిరై = (చెదఱిన) అలలు, ఊడే పోయ్ శిన్ను = సమీపంలోకి వచ్చిచిందేటట్లుగా, కణ్ వళరుమ్ = యోగనిద్రను పొందుతున్న, పేరాళన్ = గొప్ప మహిమను కలవాని, పేర్ ఓద = తిరునామాలను అనుసంధించడానికి,

శిన్దిక్క = చింతించగానే, వల్ వినైయార్ = బలాన్ని కల పాపాలనే పెద్దమనిషి, పేర్న్దు= మనలను విడిచిపెట్టి, కాడానుమ్ = అరణ్యాన్ని కాని, ఆఱానుమ్ = వేఱు దారి దేనిని కాని, కైక్కొళ్ళార్ = ఆశ్రయించడం లేదు, మాడే = (పూర్వంవలె) మన దగ్గరకు, వర పెఱువరామ్ ఎన్ఱే = రావచ్చు అనే ఆశతోనా! ఏమి!

భావదీపిక :- అవ : భగవానునివద్ద పరమపదప్రాప్తిని స్థిరం చేసికొన్న గొప్ప అతిశయంతో "పాపం ఇక నా దగ్గరకు రాగలదా?" అని ఆళ్వార్లు అంటున్నారు.

(ఊడే పోయ్ పేరోతమ్ శిన్ద తిరైక్కణ్ వళరుమ్ పేరాళన్ పేరోతమ్ చ్చిన్దిక్క పేర్న్దు వల్వినైయార్ కాడానుమ్ ఆతానుమ్ కైక్కొళ్ళార్, మాడే వరపెఱువరా మెన్ఱే)- "గొప్ప పాలసముద్రంలో చెదఱే అలలు భగవానుని సమీపంలోకి వచ్చి తాకడంవల్ల, ఆ అలలు అనే చేతులతో సముద్రం సంవాహనం చేసేటట్లుగా శయనించి ఉన్నవాడై, దాసుల విషయంలో అంతు లేని పక్షపాతాన్ని కలవాడైన భగవానుని తిరునామాన్ని అనుసంధించుకోవాలని మనం భావించిన తరువాత మన పాపాలు అనే పెద్దమనిషి మన దగ్గరనుండి బయలుదేరి తనకు నివాసంగా అరణ్యాన్ని కాని, పర్వతాన్ని కాని సముద్రాన్ని కాని చేరి ఉండవద్దా! ఆ విధంగా బయలుదేరకుండా ఆలస్యం చేయడం తిరిగి నా దగ్గరకు రావచ్చునేమో! అనే ఆశతోనా! అని అంటున్నారు.

పెరియ : వ్యాఖ్యానమ్ : ఐమ్బత్తొన్బతామ్బాట్టిల్. **(మాడే) (ఊడే పోయ్ పేరోతమ్ శిన్ద తిరై క్కణ్ణళరుమ్ పిరాళన్ పేరోత చ్చిన్దిక్క పేర్న్దు వల్వినైయార్ కాడాను మాతానుమ్ కైక్కొళ్ళార్ మాడే వర పెరువరామెన్ఱే)** కడలిల్ తిరైకళ్ ముఱిన్దు వన్దు శిఱు తివలైయాయ్ త్తుడై క్కుత్త క్కణ్ వళరానిన్ఱ ఆశ్రితవిషయత్తి లోరత్తుక్కెట్టై యిన్ఱిక్కే ఇరుక్కిఱవరుడైయ తిరునామమ్శొల్ల నినైత్తతఱిన్దాల్, వల్వినైయారిఱ్ఱు నిన్ఱుమ్ పోన్దు తమక్కు ప్పుకలాక మలైయాకిలుమ్ కడలాకిలుమ్ ఏతేను మొన్ఱు కైక్కొళ్ళుకిఱిలర్; కైక్కొళ్ళాతొళికిఱతు ఎన్నరుకే వరలా మెన్ఱే?

అరు : ఐమ్బత్తొన్బతామ్బాట్టు. 'ఊడే పోయ్' - ఉళ్ళేపోయ్; తిరుమేని యణ్ణైయాలే పోయ్ ఎన్ఱపడి.

60. పేర్న్దొన్ఱు నోక్కాతు పిన్నిఱ్ఱాయ్ నిల్లాప్పాయ్,
ఈన్ తుఱ్ఱాయ్ మాయనైయే యెన్నెఞ్జే!, - పేర్న్దెఱ్ఱుమ్

తొల్లైమా వెన్నరకిల్ శేరామల్ కాప్పతఱ్కు,
ఇల్లై కాణ్ మన్ఱోరిత్తై.

ఎన్ నెఞ్జే = ఓ మనసా!, తొల్లై =ప్రాచీనమై, మా = గొప్పదైన, వెమ్ = కఠినమైన, నరకిల్ = సంసారమనే నరకంలో, శేరామల్ = పడకుండా ఉండేటట్లు, కాప్పదఱ్కు= రక్షించడానికి, ఎఱ్ఱుమ్ పేర్న్దు = ఎక్కడ ప్రవేశించినా, మన్ఱు ఓర్ ఇల్లై ఇల్లై కాణ్ = వేఱొక రక్షకుడు లేడు సుమా! (అందువల్ల), పేర్న్దు = ఇతనిని విడచి, ఒన్ఱుమ్ నోక్కాతు = వేఱు దేనినీ లెక్కించకుండా, ఈన్ తుఱ్ఱాయ్ మాయనైయే = భోగ్యమైన తులసీమాలను అలంకరించుకొన్న ఆశ్చర్యభూతునే, పిన్ నిఱ్ఱాయ్ = వెంబడించినా వెంబడించు, నిల్లాప్పాయ్ = అతనిని వెంబడించకుండా నశించి పోవాలని అనుకుంటే నశించి పో.

భావదీపిక :- అవ : "పూర్వ వాసనలవల్ల మనస్సు భగవద్విషయంలో అభినివేశం లేకుండా పోతుందో ఏమో?" అని ఆళ్వార్లు భయపడి దానికి హితబోధను చేస్తున్నారు.

వ్యాఖ్యానం : (పేర్న్దు ఒన్ఱు నోక్కాతు ఈన్ తుఱ్ఱాయ్ మాయనైయే పిన్నిఱ్ఱాయ్ నిల్లాప్పాయ్) - భోగ్యమైన తులసీమాలను అలంకరించుకొన్న భగవానుని విడచి ఇక వేఱు దేనినీ ఆశించకుండా అతనినే వెంబడిస్తే వెంబడించు. ఆ విధంగా కాకుండా పూర్వంవలె నీ స్వాతంత్ర్యంలో ఇహలోక విషయాలనే పాడుకూపంలో పడి అనర్థాన్ని పొందితే పొందు. "నీవు ఈ రెండు దారులలో దేనినైనా ఒక దానిని వివేకించి గ్రహించడానికి ముందు నేను చెప్పే ఈ విషయాన్ని జాగ్రత్తగా విను" అని అంటున్నారు ఇకపై.

(ఎన్ నెఞ్జే ! తొల్లైమా వెన్నరకిల్ శేరామల్ కాప్పదఱ్కు ఎఱ్ఱుమ్ పేర్న్దు మన్ఱోర్ ఇల్లై యిల్లై కాణ్!) - ఓ మనసా! అనాదికాలంగా వెంబడిస్తూ వచ్చే చాలా బలమైన సంసారమనే క్రూరనరకంలో పడకుండా కాపాడడానికి నీవు ఎక్కడకు పోయినా ఆ తులసీమాలను కల్గిన ఆశ్చర్యభూతుడే తప్ప, ఇంకొకరు శరణంగా లేరు. దీనిని తెలిసికొని, అతనిని అనుసరించినా అనుసరించు; లేక, నీ ఇష్టానుసారంగా లౌకిక విషయాలలో మునిగి నశించిపోయినా నశించి పో.

పెరియ : వ్యాఖ్యానమ్ :- అఱుపదామ్బాట్టిల్. **(పేర్న్దొన్ఱు)** వేఱొరు పదార్థత్తై నోక్కాతే అవనై అనువర్తిక్కిలుమ్ అనువర్తి; ఉనక్కురియైయాయ్ అనర్థప్పడిలుమ్ పడు. **(ఈన్ తుఱ్ఱాయిత్యాది)** సంసారసమ్బన్ద మఱుకైక్కు ఎఱ్ఱు ప్పుక్కాలుమ్ అవనై ఒళ్ళియ ఆశ్రయణీయతత్త్వ మిల్లై. అవనై అనువర్తిక్కిలు మనువర్తి; స్వతన్త్రమాయ్ క్కెడిలుమ్ కెడు.

అరు : అఱుపదామ్బాట్టు. *("ఎన్ నెఞ్ఞే తొళైమా వెన్నరకిల్ శేరామల్ కాప్పతఱ్కు ఎఱుమ్ పేర్న్దు మఱ్ఱోరిఱై యిలై కాణ్- ఆన పిన్బు- పేర్న్దొన్ఱు నోక్కాతు- ఈన్ తుళాయ్ మాయనైయే- పిన్నిఱ్పాయ్ నిల్లప్పాయ్)* ఎన్ఱు అన్వయమ్.

61. ఇఱై ముఱైయాన్ శేవడిమేల్ మణ్ణళన్ద వన్నాళ్,
మఱైముఱైయాల్ వానాడర్ కూడి, - ముఱైముఱైయిన్
తాతిలకు పూత్తెళిత్తాలొవ్వాతే, తాళ్ విశుమ్బిన్
మీతిలకిత్తాన్ కిడక్కుమ్ మీన్.

ఇఱై ముఱైయాన్ = ఈశ్వరుడు అనే సంబంధాన్ని కలవాడు, మణ్ అళన్ద = (తన సొత్తు అయిన) ఈ లోకాన్ని కొలిచిన, అన్నాళ్ = ఆ సమయంలో, తాళ్ విశుమ్బిన్ మీతు = విస్తృతమైన ఆకాశంపై, ఇలకి కిడక్కుమ్ మీన్ తాన్ = వెలుగు విరజిమ్ముతూ విస్తరించి ఉండే నక్షత్రాలు, వానాడర్ = దేవతలు, కూడి = ఒకటిగా చేరి, ముఱై ముఱైయిన్ = వరుసలు వరుసలుగా, మఱై ముఱైయాల్ = వేదంలో చెప్పబడ్డ క్రమంలో, శే అడి మేల్ = ఆ శ్రీచరణాలపైన, తాదు ఇలకు పూ తెళిత్తాల్ ఒవ్వాతే = కేసరాలతో ప్రకాశించే పూలను వెదజల్లినట్లుగా ఉన్నది.

భావదీపిక : అవ : తాము కోరిన దానిని పొందినందువల్ల కాలక్షేపం చేయడం కోసం భగవానుని చాలా విస్తృతమైన విభూతి అయిన ఆకాశాన్ని ఆళ్వార్లు చూచారు. అక్కడ లెక్కలేనన్ని నక్షత్రాలు వారికి కనిపించాయి. భగవానుడు తన చరణాలతో లోకాలను కొలిచినపుడు దేవతలు ఆశ్రీచరణాలలోసమర్పించిన పూవులా ఇవి? అని భావిస్తూ ఆనందిస్తున్నారు. "లోకరీతిని చూచినపుడు ఆళ్వార్లకు అది భగవానునితో సంబంధాన్ని కల్గినదిగానే దర్శన మిస్తుంది" అనే విషయం ఈ పాశురంద్వారా వ్యక్తం అవుతున్నది. శిఱియాచ్చాన్ అనే మహానుభావులు "మనవంటి సంసారులకు భగవద్విషయాన్ని అనుభవించాలని ప్రయత్నించినా శబ్దాదివిషయాల సంబంధంనుండి నివర్తించడం సాధ్యం కాకుండా ఉండేటట్లే, ఆళ్వార్లు లోకమర్యాదను దర్శించాలని చూచినా, అందులో సైతం భగవద్విషయానుభవం అనువర్తించడంవల్ల దానినుండి నివర్తించలేరు" అని నమ్బిళ్ళైకు అనుగ్రహించారని పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానించారు. ఈ పాశురంలో బ్రహ్మ మొదలైన దేవతలు పరమపదానికి పోయి అనుభవించడం వీలు కాదు కనుక అతడు (బ్రహ్మ) అభిమానించిన అవతారాలలో ఒకటి అయిన త్రివిక్రమావతారాన్ని అనుభవించడాన్నిగూర్చి పల్కుతున్నారు.

వ్యాఖ్యానం : (ఇఱై ముఱైయాన్ మణ్ణళన్ద శేవడిమేల్) - "సమస్త జగత్తును సొత్తుగా కలవాడు" అనే సంబంధాన్ని (స్వ-స్వామి భావరూపసంబంధాన్ని) కల భగవానుడు ఆ సంబంధాన్ని స్థిరీకరించడంకోసం లోకాలను అన్నిటినీ కొలిచినప్పటి ఆ శ్రీచరణాలను గూర్చి, ఆ శ్రీచరణాలకు నిత్యసూరులు చేసిన కైంకర్యంగూర్చి తెలుపబడుతున్నది ఇకపై.

(అన్నాళ్ వానాడర్ కూడి ముఱై ముఱైయిన్ మఱైముఱైయాల్ తాతిలకు పూత్తెళిత్తాల్ ఒవ్వాతే తాళ్విశుమ్బిన్ మీతు ఇలకి క్కిడక్కుమ్ మీన్ తాన్) - పై లోకాలంలో ఉండే దేవతలు అందఱు ఒకటిగా కలిసి, బ్రహ్మ, రుద్రుడు, ఇంద్రుడు అనే వరుస క్రమంలో ఉండి, వేదంలో విధింపబడ్డ క్రమంతో ఆ లోకాలను కొలిచిన శ్రీచరణాలలో కేసరాలతో వెలిగే పూవులను వెదజల్లినట్లుగాకదా విష్ణుపదం అని పేరు పొందిన ఆకారంలో ప్రకాశిస్తూ విస్తరించి ఉండే నక్షత్రాలున్నాయి.

పెరియ : అవ : అఱుపత్తోరామ్బాట్టిల్. (ఇఱై) లోకయాత్రైయై అనుసన్ధిక్కప్పు క్కాలుమ్ అవనై మున్నాకవల్లతు కాణమాట్టామై శొల్లుకిఱతు. శిఱియాచ్చాన్, "శబ్దాది విషయఙ్గళిల్ నిన్ఱుమ్ నామ్ మీళమాట్టాతాప్పోలే ఆళ్వార్కళ్ భగవద్విషయత్తిల్ నిన్ఱుమ్ మీళమాట్టార్కళ్" ఎన్ఱు పిళ్ళైక్కు ప్పణిత్తాన్. బ్రహ్మాదికళుక్కు ప్పరమపదత్తి లిరుక్కు మిరుప్పు అనుభవిక్క నిల మన్ఱు. ఉకన్దరుళిన ఇడఙ్గళిలే అనుభవిక్కుమత్తనై.

వ్యాఖ్యానమ్ :- (ఇఱైయిత్యాది) ఈశ్వరనాన ముఱైయాలే తిరువులకు అళన్దరుళినవనుడైయ తిరువడికళిలే. **(వానాడరిత్యాది)** దేవర్కళ్ వేదమ్ శొన్న ముఱైయాలే తిరువులకళన్దరుళిన తిరువడికళిలే ఉజ్జ్వలమాన పుష్పఙ్గళ్ తెళిత్తాప్పోలేయన్ఱో ఒత్త విశుమ్బిన్మేల్ కిడక్కిఱ నక్షత్రఙ్గళిరుక్కిఱతు!

అరు : అఱుపత్తోరామ్బాట్టు. *(లోకయాత్రై)*- ఆకాశత్తై ప్పార్క్కై. పుఱమ్బే కణ్ణైక్కుమ్బోతుమ్ అవనైయుళ్ళియ క్కణ్ణైయార్కళ్ ఎన్నుమతుక్కు సంవాదమాక అరుళిచ్చెయ్‌కిఱార్ *(శిఱియాచ్చాన్)* ఇత్యాది. *"ముఱై ముఱైయిన్"- ముఱై ముఱైయాక, వరిశైయడైవే. (ఇఱై ముఱైయాన్ మణ్ణళన్ద శేవడిమేల్ అన్నాళ్ వానాడర్ కూడి, ముఱై ముఱైయిన్- ముఱై ముఱైయాక, తాతిలకి తొడఙ్గి కిడక్కుమ్ మీన్)* ఎన్ఱు అన్వయమ్.,

62. మీనెన్నుమ్ కమ్బిల్ వెఱి యెన్నుమ్ వెళ్ళివేయ్,
వానెన్నుమ్ కేడిలావాన్ కుడైక్కు, - త్తానోర్

మణిక్కామ్బుపోల్ నిమిర్న్దు మణ్ణళన్దాన్, నఙ్గళ్
పిణిక్కామ్ పెరుమరున్దు పిన్

మీన్ ఎన్నుమ్ కమ్బిల్ = నక్షత్రాలు అనే కమ్ములలో, వెఱి వెళ్ళి ఎన్నుమ్ వేయ్ = నక్షత్రాలకు ప్రభువైన చంద్రుడు, శుక్రుడు అనే రెండిటిని గుండ్రని వెదురుబొంగులుగా కల్గినదై, వాన్ ఎన్నుమ్ = ఆకాశమనే పేరును కల, కేడు ఇల్ వాన్ కుడైక్కు = నాశం లేని గొప్ప గొడుగుకు, తాన్ = త్రివిక్రముడనే తాను, ఓర్ మణి కామ్బు పోల్ నిమిర్న్దు = సాటి లేని నీలమణి దండంవలె వర్ధిల్లి, మణ్ అళన్దాన్ = లోకం అంతా కొలిచినవాడై, పిన్ = దానికి మించి, నఙ్గళ్ పిణిక్కు = సంసారం అనే మనోవ్యాధికి, పెరు మరున్దు ఆమ్ = గొప్ప మందు కాగలడు.

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో త్రివిక్రమావతారప్రస్తావం వచ్చినందువల్ల, ఆళ్వార్లు దానినే అనుభవిస్తున్నారు ఈ పాశురంలో కూడా.

వ్యాఖ్యానమ్ : (మీన్ ఎన్నుమ్ కమ్బిల్) ఒక గొడుగు అంటే- దాని పై కప్పులో కొన్ని కమ్ములుంటాయి. పట్టుకోవడానికి కామ (దండం) అనబడే కర్ర ఉంటుంది. ఆ దండాన్ని, కమ్ములను కలిపి కట్టడంకోసం కొన్ని గుండ్రని దారాలు ఉండాయి. ఇక్కడ ఆకాశాన్ని ఒక గొడుగుగా ఆళ్వార్లు రూపిస్తున్నారు. నక్షత్రసమూహాలు ఆ గొడుగుకు కమ్ములవలె అమరి ఉన్నాయి అని అంటున్నారు.

(వెఱి వెళ్ళి ఎన్నుమ్ వేయ్) "వెఱి" అని అంటూ నక్షత్రాలకు ప్రభువైన చంద్రుడు నిర్దేశింపబడుతున్నాడు. చంద్రుడు **"ఉడుపతి"** అని, **"తారాపతి"** అని నిర్దేశింప బడుతున్నాడు కదా! **"వెళ్ళి"** అనే పదం చాలా కాంతిని కల గ్రహం శుక్రుని నిర్దేశిస్తున్నది. ఈ ఇద్దరు ఆకాశమనే గొడుగుకు రెండు గుండ్రని వెదురు దండాలుగా అమరి ఉన్నారు. **"వేయ్"** - వెదురు దండం.

(వాన్ ఎన్నుమ్ కేడిలా వాన్ కుడైక్కు) - ప్రళయకాలంవరకు నాశం లేని ఆకాశం అనే పెద్ద గొడుగును.

(తాన్ ఓర్ మణిక్కామ్బుపోల్ నిమిర్న్దు మణ్ణళన్దాన్) - ఈ ఆకాశం అనే గొడుగుకు నీలమణితో చేసిన గొడుగు కామ (దండం) వలె పెరిగి భూమిని కొలిచాడు.

(పిన్ నఙ్గళ్ పిణిక్కు పెరు మరున్దు ఆమ్) - ఆ కాలంలో లోకాలను కొలిచి దేవతల బాధలను పోగొట్టినట్లే, తర్వాత కాలంలో కూడా మన సంసారం అనే వ్యాధికి గొప్ప ఔషధం కాగలడు.

పెరియ : వాఖ్యానమ్ : అఱుపత్తిరణ్డామ్బాట్టిల్. (మీనిత్యాది) నక్షత్రఙ్గళాకిఱ కమ్బుకళైయుమ్; "ఉడుపతి" ఎన్నుమాపోలే నక్షత్రఙ్గళుక్కు, రాజావాన చన్ద్రశుక్రర్కళై క్కుళ్ళలాక ఉడైత్తాన, నిత్యమాయ్ పెరుత్త ఆకాశమాకిఱ కుడైక్కు నీలమణియాలే శమైన్దతొరు కామ్బుపోలే వళర్న్దు భూమియై అళన్దాన్. (నఙ్గళిత్యాది) తిరువులకళన్దు దేవర్కళుడైయ దుఃఖత్తై ప్పోక్కినాఱ్పోలే, నమ్ముడైయ సంసారదురితత్తుక్కు పరమాన ఔషధమ్.

అరు : అఱుపత్తిరణ్డామ్బాట్టు. మణ్ణళన్ద అపదానత్తై క్కుడైయుమ్ కామ్బు మాక్కి నిరూపిక్కిఱార్. "వెఱి"- చన్ద్రన్. తారాపతి. "వెళ్ళి"- శుక్రన్, ఇవర్కళ్. "వేయ్" ఎన్ఱు కుడైయడియిలే యిరుక్కిఱ మూఙ్గిల్ కుళల్.

63. పిన్తురక్కుమ్ కాఱ్ఱిళన్ద శూల్కొణ్డల్ పేర్న్దుమ్ పోయ్,
వన్తిరైక్కణ్ వన్దణైన్ద వాయ్మైత్తే, - అన్ఱు
తిరుచ్చెయ్య నేమియాన్ తీయరక్కి మూక్కుమ్,
పరుచ్చెవియు మీర్న్ద పరన్.

అన్ఱు = అపుడు శ్రీరామావతారకాలంలో, తిరు శెయ్య నేమియాన్ = వీరలక్ష్మిని కల ఎట్టని శ్రీసుదర్శనాన్ని కల్గిన సర్వేశ్వరుడు, తీ అరక్కి మూక్కుమ్ = క్రూరరాక్షసి అయిన శూర్పణఖ ముక్కును, పెరి శెవియుమ్ = విస్తరించిన కర్ణాలను, ఈర్న్ద పరన్ = నటికిన గొప్పతనాన్ని కలవాడై, పేర్న్దుమ్ పోయ్ = ఈ లోకంనుండి పోయి, వన్ తిరై కణ్ వన్ద అణైన్ద (పడి) = బలమైన అలలను కల పాలసముద్రంలోకి వచ్చి చేరిన స్థితిని, పిన్ తురక్కుమ్ = వెనుకనే ఉండి గెంటివేసే, కాఱ్ఱు ఇళన్ద = వాయువును విడిచిపెట్టినదై, శూల్ = నీటిని గర్భంలో కల్గినదైన, కొణ్డల్ = మేఘం, పేర్న్దుమ్ పోయ్ =తిరిగి వెళ్ళి, వన్ తిరై కణ్ = బలమైన అలలను కల్గిన సముద్రంపైకి, వన్ద అణైన్ద వాయ్మైత్తు = వచ్చి పొందికగా ఉన్న రీతిలో ఉన్నది.

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో మహాబలిని అణచిన త్రివిక్రమునిగూర్చి పలికారు. ఇక్కడ రాక్షసులను అణచిన శ్రీరామావతారాన్నిగూర్చి పల్కుతున్నారు.

వ్యాఖ్యానం : ఈ పాశురానికి పూర్వాచార్యులు రెండు విధాలైన వివరణలను తెలిపారు. ఆ రెండు వివరణలలోను అర్థంలో ఒక లోటు ఉన్నందువల్ల, ఆ కొఱత తీరేటట్లుగా నమ్బిళ్ళై మూడవ రీతిలో అన్వయించి అర్థాన్ని చెప్పారు. ఆ రీతులు మూడు క్రమంగా వివరింపబడుతున్నాయి.

(పిన్ తురక్కుమ్ కా॒ర్నిఱ్ఱన్ద శూల్ కొణ్డల్ పేర్న్దుమ్ పోయ్ వన్ తిరైక్కణ్ వన్దణైన్ద వాయ్మైత్తే.... పరన్) - పాశురంలోని పూర్వపాదాలను ఉపమానవాక్యంగాను, ఉత్తరపాదాలు ఉపమేయవాక్యంగాను ప్రకృతంలో గ్రహించాలి. శ్రీరామావతారకాలంలో వీరలక్ష్మిని, ఎట్టని సుదర్శనాన్ని కల సర్వేశ్వరుడు క్రూరరాక్షసి అయిన శూర్పణఖ యొక్క ముక్కును, పెద్దగా విస్తరించిన చెవులను ఖండించిన గొప్పతనాన్ని కలవాడు- అని ఉత్తరపాదాలలోని అర్థం. వెనుకనే ఉండి గెంటుతున్న గాలిని విడిచి వెళ్ళినది, నీటిని లోపల కల్గినది అయిన మేఘం తిరిగి వెళ్ళి, బలమైన అలలను కల సముద్రంపైకి వచ్చి పొందికగా ఉన్నట్లున్నది- అని పూర్వపాదాలలోని అర్థం. **'పరన్'** అని మహద్వాచకంగా పల్కినందువల్ల **"వాయ్మైత్తు"** అనే ప్రయోగాన్ని **"వాయ్మైయన్"** అని గ్రహించి, "రాక్షసులను సంహరించి తిరిగి పాలసముద్రాన్ని చేరిన శ్రీరామ చంద్రుడు, వెనుక గెంటే వాయువును విడిచినందువల్ల తిరిగి పాలసముద్రంలోకి వచ్చిన నీలమేఘాన్ని ఉపమానంగా కలవాడు'' అనే అర్థాన్ని గ్రహించడం ఒక తీరు. **"పరన్"** అనే పదంతో ముగిసే ఉత్తరార్ధంలో **"పడి"** అనే పదాన్ని అధ్యాహారం చేసికొని, ప్రతిపదార్థంలో చూపిన రీతిలో శ్రీరామచంద్రుని స్వభావం మేఘం స్వభావంతో పోలి ఉన్నది- అనే అర్థాన్ని చెప్పడం రెండవ తీరు. మొదటి అర్థంలో **"వాయ్మైత్తు"** అనే పదాన్ని**"వాయ్మైయన్"** అని మహద్వాచకంగా మార్చుకోవలసిన కొఱత ఉన్నది. రెండవ అర్థంలో **"పడి"** అనే పదాన్ని అధ్యాహరించుకోవలసిన అవశ్యకత ఉన్నది.

ఈ రెండు అర్థాలను నంజీయర్ తమ శిష్యులైన నమ్బిళ్ళైకు చెప్పగా, నమ్బిళ్ళై ఈ రెండు లోపాలు లేని రీతిలో వేఱొక విధంగా అన్వయించి మూడవ అర్థాన్ని నంజీయర్‌కు విన్నపించారు. అది ఏమంటే- **"పిన్ తురక్కుమ్ కా॒ర్నిఱ్ఱన్ద శూల్ కొణ్డల్"** అనే ప్రయోగం మూడవ అర్థంలో ఉపమేయంగా గ్రహింపబడింది. అంతేకాదు, వాక్యంలో కర్తృపదంగాకూడా అవుతున్నది. ఉత్తర పాదాలలో చెప్పబడే శ్రీరాముని స్వభావం ఆ మేఘంయొక్క స్వభావానికి ఉపమానం అవుతున్నది. ఇపుడు పాశురం యొక్క అర్థాన్ని ఈ విధంగా చెప్పవచ్చు- "వెనుక వెంబడిస్తూ ప్రేరేపించే గాలిని విడచి సముద్రాన్ని తిరిగి చేరిన కాలమేఘం ఏ విధంగా ఉన్నది? అని అంటే, అందమైన, ఎట్టని చక్రాన్ని కలవాడు, క్రూరరాక్షసి అయిన శూర్పణఖ ముక్కును విస్తరించిన చెవులను ఆనాడు ఖండించినవాడైన శ్రీరాముని (అవతారకార్యం ముగిసిన తర్వాత) తిరిగివచ్చి, పాలసముద్రాన్ని చేరిన రీతిని పోలి ఉన్నది- అని భావం. 61 వ పాశురంలో ఆకాశంలోని నక్షత్రాలు చెదటి ఉండడాన్ని చూచి, దానికి భగవానుని త్రివిక్రమావ తారంతో సంబంధాన్ని అన్వయింపజేసి పల్కినట్లే, తిరిగి గాలిని విడిచిన తర్వాత

సముద్రంలోకి చేరడాన్ని చూడగానే, దానికి శ్రీరామావతారంతో సంబంధాన్ని కల్పించి ఆళ్వార్లు పల్కుతున్నారు.**"వన్ తిరైక్కణ్ వన్దణైన్ద"** అనే ప్రయోగంతో చెప్పబడే సముద్రంలోకి చేరే మేఘం, శ్రీరామావతారం అనే రెండిటిలో అన్వయించుకోవాలి. వెనుకకు గెంటే గాలి మేఘాన్ని ఆకాశంలో సంచరించేటట్లు చేస్తున్నది. అదే రీతిలో దేవతల ప్రార్థన శ్రీరాముని అంగీకరించేటట్లు చేస్తున్నది. వారు ప్రార్థించిన కార్యం ముగియగానే అతడుకూడా, గాలిని విడిచిన మేఘంవలె పాలసముద్రానికి వచ్చి చేరాడు. మేఘం **"శూల్ కొణ్డల్"**, అంటే- నీటిని లోపల కల్గినదై ఉన్నట్లే, శ్రీరాముడు కూడా కరుణాజలాన్ని లోపల కలవాడై ఉన్నాడు. ఈ విధంగా ఉపమాన- ఉపమేయాలమధ్య అన్ని రీతులలోను సామ్యాన్ని గ్రహించాలి. ఇక్కడ శూర్పణఖకు అంగభంగాన్ని చేసినట్లు చెప్పడం రావణవధపర్యంతం గల రాక్షసవధ అంతటికి ఉపలక్షణం.

పెరియ : వ్యాఖ్యానమ్ : అఱుపత్తు మూన్ఱామ్బాట్టిల్. (పిన్ తురక్కు మిత్యాది) పిన్నే తురక్కిఱ కా॒ర్నిఱ్ఱు యిழన్ద శూల్ కొణ్డల్, తిరియట్టుమ్ కడలిలే పుక్కు క్కిడన్ద వాయ్మైయన్- మెయ్యాన వొప్పై యుడైయన్ ఎన్ఱు- వాయ్మైత్తు ఎన్ఱత్తై వాయ్మై యనెన్ఱు వచనత్తై మాఱాడిక్కొళ్ళువుమామ్. "పరుచ్చెవియు మీర్న్ద పరన్ పడి" ఎన్ఱు అధ్యాహరిత్తుక్కొళ్ళువుమామ్. "ఒన్ఱుక్కు వచనవ్యత్యయమ్ పణ్ణవేణుమ్; ఒన్ఱుక్కు పడి ఎన్ఱు అధ్యాహరిక్కవేణుమ్. ఇరణ్డు మిఱుక్కు మొழியు ఉపమానోపమేయఙ్గళై మాఱాడాతే నేరే యొజిక్కప్పోమ్" ఎన్ఱు జీయరుక్కు విణ్ణప్పమ్ శెయ్తపడి. పిన్ తురక్కుమ్ కా॒ర్నిఱ్ఱన్ద శూల్ కొణ్డల్- అన్ఱు తిరుచ్చెయ్య నేమియాన్ తీయరక్కి మూక్కుమ్ పరుచ్చెవియు మీర్న్ద పరన్ పేర్న్దుమ్ పోయ్, వన్తిరై క్కణ్ వన్దణైన్ద వాయ్మైత్తు) పిన్ తురక్కుమ్ కా॒ర్నిఱ్ఱన్ద శూల్ కొణ్డల్, పెరుమాళ్ రావణవిజయమ్ పణ్ణి, తిరియట్టుమ్ తిరుప్పాఱ్కడలిలేపోయ్ క్కణ్ వళర్న్దాఱ్పోలే ఇరున్దతు.

అరు : అఱుపత్తు మూన్ఱామ్బాట్టు. (వచనత్తై మాఱాడుమ్) - "వాయ్మైత్తు" ఎన్ఱ నపుంసకత్తై వాయ్మైయన్ ఎన్ఱు పుల్లిఙ్గమాక్కుగై. "పడి' ఎన్ఱు స్వభావమాయ్, అధ్యాహారపక్షత్తిల్ లిఙ్గవ్యత్యయమ్ వేణ్డా. నమ్బిళ్ళైక్కు - మేఘత్తిన్ స్వభావమ్బోలే ఇరుక్కిఱతు పెరుమాళ్ పడి ఎన్ఱాల్ మిఱుక్కుణ్డు; పెరుమాళుడైయ స్వభావమ్బోలే ఇరుక్కిఱతు మేఘత్తిన్ పడి ఎన్ఱాల్ మిఱుక్కిఱై - యెన్ఱు కరుత్తు. మేఘమావతు రావణవధమ్ పణ్ణి త్తిరుప్పాఱ్కడలిలే అణైన్ద-వాయ్మైత్తు- స్వభావత్తై యుడైత్తు, ఎన్ఱు ఫలితమ్.

64. పరనా మవనాతల్ పావిప్పరాకిల్,
ఉరనా లొరు మూన్ఱు పోతుమ్, - మరమేழ్

ట్టెయ్‌తానై ప్పుళ్ళిన్ వాయ్ కీణ్డానైయే, అమరర్
కైత్తాన్ తొళావే కలన్దు.

అన్టు = పూర్వం ఒకానొక సమయంలో, ఏళ్ మరమ్ ఎయ్‌తానై = ఏడు సాలవృక్షాలపై బాణాలను ప్రయోగించినవాడైన, అవన్ = ఆ స్వామి, పరన్ ఆతల్ = పరమపురుషుడై ఉన్నదాన్ని, అమరర్ =దేవతలు, ఒరు మూన్టు పోతుమ్ = మూడు కాలాలలోను, ఉరనాల్ పావిప్పరాకిల్ = మనస్సుతో తలచేవారైతే, కైతాన్ = (వారి) చేతులు, కలన్దు తొళావే = చేరి (కలసి) అతనిని నమస్కరించవద్దా !

భావదీపిక :- అవ : "గడచిన పాశురంలో అవతారప్రస్తావం వచ్చినందువల్ల ఈ పాశురంలో శ్రీరాముడుగా, శ్రీకృష్ణుడుగా అవతరించి, భగవానుడు పరత్వాన్ని చూపిన రీతిని అనుసంధిస్తే, ఇంద్రుడు మొదలైన దేవతలు పరమపదానికి వెళ్ళలేని కొఱత తీరేటట్లుగా ఆ యా అవతారాలలోనే అతనికి దాసులు కావద్దా !"- అని అంటున్నారు.

వ్యాఖ్యానమ్ : (ఒరు మూన్టు పోతుమ్ ఉరనాల్ అవన్ పరనాతల్ పావిప్పరాకిల్ మరమ్ ఏళుమ్ అట్టెయ్‌తానై ప్పుళ్ళిన్ వాయ్ కొణ్డానైయే అమరర్ కైతాన్ కలన్దు తొళావే)- అని అన్వయం. పూర్వ ఒకానొక సమయంలో తమకోసం శ్రీరాముడుగా అవతరించి, ఏడు సాలవృక్షాలపైన బాణాలను ప్రయోగించడం మొదలైన అరుదైన కార్యాలను చేసినవాడై, శ్రీకృష్ణుడై అవతరించి, బకరూపంలో వచ్చిన బకాసురుని నోటిని చీల్చడం- మొదలైన పలు అరుదైన లీలలను చేసినవాడైన ఆ స్వామియే పరతత్వంగా ఉన్నాడని బ్రహ్మరుద్రేంద్రాది దేవతలు మూడు కాలాలలోను తమ మనస్సులతో తలచేవారైతే వారి హస్తాలు తమంత తామే ఒకటిగా చేరి అతనిని నమస్కరించవద్దా! తమ అభిమానంతో తమలో ఒకడు అని భావించి, ఆ విధంగా నమస్కరించకుండా అనర్థాన్ని పొందుతున్నారే !" అని బాధ పడుతున్నారు- ఆళ్వార్లు.

పెరియ : అవ : అఱుపత్తు నాలామ్బాట్టిల్. (పరనామ్) "మనుష్యత్వే పరత్వత్తై అనుసన్ధిత్తారాకిల్ పరమపద మెన్టు వేఱే ఆశ్రయణీయస్థలమ్ వేణుమో ? ఎన్గిఱతు.

వ్యాఖ్యానమ్ :- (పరనిత్యాది) మనస్సాలే మూన్టుపోతు "అవన్ పరన్" ఎన్ట అనుసన్ధిప్పరాకిల్, ఆశ్రితవిరోధినిరసనమ్ పణ్ణినవనైయే, అభిమానికళాన దేవర్‌కళుడైయ కైయుమ్ కలన్దు తొళుమిఱే; అభిమానత్తాలే తఙ్గళోడు సజాతీయనాక బుద్ధిపణ్ణి అనర్థప్పడుకిఱార్ కళిఱే.

అరు : అఱుపత్తు నాలామ్బాట్టు. ఇఙ్గే పరత్వ మనుసన్ధిత్తాల్ పరత్వమ్ తేడి పరమపదత్తుక్కు పోకవేణ్డా ఎన్టపడి. "ఉరన్" ఎన్ట- ఉరస్సాయ్, అత్తాలే నైఞ్జై చ్చొల్లుకిఱతు. "పావిప్పరాకిల్" ఎన్ఱెయాలే, అనుసన్ధిత్తాల్ తొళువర్‌కళ్; అనుసన్ధియామైయాలే తొళార్‌కళ్ ఎన్టపడి.

65. కలన్దు నలియుమ్ కడుమ్ తుయరై నెఞ్జే!,
మలఙ్గ వడిత్తు మడిప్పాన్,- విలఙ్గల్‌పోల్
తొన్మైలై క్కేశవనై నారణనై మాతవనై,
చ్చొన్మైలై యెప్పొళుతుమ్ శూట్టు

నెఞ్జే = ఓ మనసా!, కలన్దు నలియుమ్ = తాము అన్నీ కలిసి బాధిస్తున్న, కడుమ్ తుయరై = క్రూరపాపాలను, మలఙ్గ అడిత్తు = భయపడి వణకేటట్లు చేసి, మడిప్పాన్ = వెనుకకు తటిమి వేయడంకోసం, విలఙ్గల్ తొల్ మాలై =పర్వతంవలె భేదించడానికి వీలుకానివాడై, ప్రాచీనుడైన సర్వాధికుడై, కేశవనై = అందమైన కేశపాశాన్ని కలవాడై, మాతవనై = లక్ష్మీనాథుడై ఉండే, నారణనై = శ్రీమన్నారాయణునకు, ఎప్పొళుతుమ్ = అన్ని కాలాలలోను, శొల్ మాలై = వాక్కులనే మాలికలను, శూట్టు= అలంకరించు.

భావదీపిక :- అవ : "దేవతలు భగవానుని విషయంలో కైంకర్యం చేయకపోతే పోనీ; నీవు విడువకుండా అతనికి కైంకర్యం చేయి" అని మనస్సును చూచి ఆళ్వార్లు ఇందులో అంటున్నారు.

వ్యాఖ్యానం : (నెఞ్జే ! కలన్దు నలియుమ్ కడుమ్ తుయరై మలఙ్గ అడిత్తు మడిప్పాన్) -"మనసా! మన వెంటనే ఉండి, బాధిస్తున్న క్రూరపాపాలను మనం వాటిని అనుభవించనక్కరలేనట్లుగా అవి జంకి వణకేటట్లు, వెనుతిరిగి పారిపోయేటట్లు చేయడానికి నీవు చేయవలసినది ఇదే" అని అంటున్నారు. అది ఏది? అంటే,

(విలఙ్గల్‌పోల్ తొన్మైలై క్కేశవనై నారణనై మాతవనై చ్చొన్‌మాలై ఎప్పొళుదుమ్ శూట్టు) - పర్వతంవలె ఎవరిచేత భేదించడానికి అరుదైనవాడై, చాలా ప్రాచీనుడై, గొప్పవాడైనందువల్ల పరిచ్ఛేదించి పలుకడానికి వీలుకానివాడై, అందమైన కేశాలను కలవాడై, ఆశ్రితవాత్సల్యం అనే దొడ్డ గుణాన్ని కలవాడై, శ్రీమన్నారాయణుడై, లక్ష్మీనాథుడై ఉండే ఆ భగవానునకు ఏనాడూ వాడనిది, సువాసన మాఱనిది అయిన సూక్తులనే మాలికలను ఎల్లప్పుడు సమర్పించు. ఇంతగొప్పవాడైన అతనిని సమీపించి,

చాలా తక్కువవాళ్ళం అయిన మనం అతనికి మాలికలను అలంకరించేటట్లు అతడు తనను సులభునిగా చేసికొంటాడు. నరసమూహాన్ని నివాసస్థానంగా కలవాడు కనుక "నారాయణుడు వాత్సల్యగుణాన్ని కలవాడు" అని ఇక్కడ స్ఫురిస్తున్నది.

పెరియవ్యాఖ్యానమ్ :- అఱుపత్తైన్దామ్బాట్టిల్. **(కలన్దిత్యాది)** ఉడనే వన్దు కలన్దు నలియానిన్ట, అనుభవవినాశ్యమాన పాపత్తై మలఙ్గపడిత్తు త్తిరియ విడుకైక్కాక అభేద్యనాయ్, అపరిచ్ఛిన్ననాయ్, ప్రశస్తకేశనాయ్, ఆశ్రితవత్సలనాయిరున్న శ్రియఃపతియై, ప్పరిమళమ్ మాఱాత మాలైయై ఎప్పోతుమ్ శూట్టువఱ్ఱిడి తన్నై త్తాళ్త్తిత్తు త్తరుమ్.

అరు : అఱుపత్తైన్దామ్బాట్టు. శ్రీసూక్తియాకైయాలే వణ్ణ్ర మాలైయై వ్యావర్తిత్తిత్తు. (పరిమళమ్ మాఱాత) ఎన్గిఱతు.

66. శూట్టాయ నేమియాన్ తొల్లరక్కనిన్నుయిరై,
మాట్టే తుయరిళైత్త మాయవనై,- ఈట్ట
వెటికొణ్ డ తణ్డుళాయ్ వేతియనై, నెఞ్జే!
అటికణ్డాయ్ శొన్నేనతు.

నెఞ్జే = ఓ మనసా!, శూడు ఆయ నేమియాన్ = అలంకరించుకోదగిన ఆభరణంగా ఉండే శ్రీసుదర్శనాన్ని కలవాడై, తొల్ అరక్కన్ = ప్రాచీనుడైన రావణుని, ఇన్ ఉయిరై = తీయని ప్రాణాన్ని, మాట్టే = (అతని) దగ్గరకు వెళ్ళి, తుయర్ ఇళైత్త = బాధించిన, మాయవనై = అద్భుతశక్తియుక్తుడై, ఈట్ట = ముద్దగా చేసిన, వెటి కొణ్డ= సువాసనను మెండుగా కల, తణ్ తుళాయ్ = చల్లని తులసీమాలను కలవాడై, వేదియనై= వేదంచేత ప్రతిపాదింపబడేవాడైన భగవానుని, అటి కణ్డాయ్ = తెలిసి కొంటావు గాక !, అతు శొన్నేన్ = ఈ అరుదైన అర్థాన్ని నీకు ఉపదేశించాను.

భావదీపిక :- అవ : ఆళ్వార్లు గడచిన పాశురంలో భగవానునకు కైంకర్యం చేయమని మనస్సుకు ఉపదేశించారు. "ఈవిధంగా మనం కైంకర్యాన్ని చేసేటట్లుగా విరోధినిరసనాన్ని చేసేవాడై, భోగ్యుడై, ప్రాప్తశేషియై ఉండేవాడు అతడే" అని మనస్సుకు ఈ పాశురంలో ఉపదేశిస్తున్నారు.

వ్యాఖ్యానం : **(శూట్టాయ నేమియాన్)** - విరోధులను నశింపజేయడానికి మాత్రమేకాకుండా, అలంకరించుకోదగిన ఆభరణంగాకూడా ఉండే చక్రాయుధాన్ని కలవాడు.

(తొల్లరక్కన్ ఇన్నుయిరై మాట్టే తుయరిళైత్త మాయవనై) - చాలా ప్రాచీనుడైన రావణుడు చాలా ఆదరించి, రక్షించుకొంటూ వచ్చిన అతని ప్రాణాలను అతడు మఱచిపోలేని రీతిలో అతనికి సమీపంలోనే నిలచి బాధించి, నశింపజేసిన అద్భుతశక్తిని కలవానిని- అని భావం. **"బ్రహ్మదండప్రకాశానాం విద్యుత్సదృశవర్చసామ్, స్మరన్ రాఘవ బాణానాం విన్యధే రాక్షసేశ్వరః"** (రామా-యుద్ధ-60-3) ((బ్రహ్మదండంతో సమానం అయిన కాంతిని కల్గినవి, విద్యుత్తు (మెఱుపు) వంటి తేజస్సును కల్గినవి అయిన శ్రీరాముని బాణాలను తలచి రాక్షస ప్రభువు అయిన రావణుడు చాలా వ్యథ చెందాడు) అనే రీతిలో శ్రీరాముని నామాలు పొదగబడి ఉండే, గొప్ప బలిమిని కల బాణాలను తలచి తలచి మనస్సు, శరీరం తల్లడిల్లి కుంగిపోయి, తాను చేపట్టిన అస్త్రశస్త్రాలు అన్నీ తనను కిందకు అదిమే పెనుభారం అయే రీతిలో బాధపడ్డాడుకదా రావణుడు.

(ఈట్ట వెటికొణ్ డ తణ్డుళాయ్ వేదియనై) - 'సువాసనన అంతా ముద్దగా ఒక చోట చేరిందా?" అనే రీతిలో చాలా గొప్ప పరిమళాన్ని కల తులసీమాలను కలవాడై, వేదాలలో చెప్పబడేవాడైన వేదప్రతిపాద్యుడైన భగవానుని.

(నెఞ్జే! అటికణ్డాయ్ శొన్నేన్ అతు) - ఓ మనసా! నీకు దానినిగూర్చి చెప్పాను. నీవు తెలిసికో. రావణుని నశింపజేసినవాడు కనుక, విరోధులను నిరసించే స్వభావాన్ని కలవాడై, తులసీ మాలను ధరించినవాడు కనుక మాధుర్యాన్ని (భోగ్యతను) కలవాడై), వేదంలో ప్రతిపాదింబడినవాడు కనుక ప్రాప్తశేషి అయిన అతనినే సేవించదగినవాడని తెలిసికో- అని అన్నాను. ఈ అర్థం సులభంగా కొందఱికి లభించేదికాదు. దీనిని తెలిసికో- అని మనస్సుతో అంటున్నారు.

పెరియ : వ్యాఖ్యానమ్ :- అఱుపత్తాఱామ్బాట్టిల్. **(శూట్టాయ నేమియాన్)** విరోధినిరసనమ్ పణ్ణుకైయన్టిక్కే అళకుక్కుమాన తిరువాళియై యుడైయవన్. **(తొల్లరక్కనిత్యాది)** రావణన్ పేణిప్పోన్ద ఉయిరై అరుకే స్మృతివిషయమాయ్ నిన్ట ముడిత్త ఆశ్చర్యభూతనై. 'స్మరన్ రాఘవబాణానాం విన్యధే రాక్షసేశ్వరః" ఆణ్ట పడై ఎల్లామ్ పెరుమాళిన్ట ఎళుత్తు వెట్టిన తిరుచ్చరఙ్గళై నినైత్తు క్కిడన్ద కులైక్కుమ్మోతు, అముక్కెక్కు ఉడలానత్తనై. **(ఈట్ట విత్యాది)** పరిమళమ్ తిరణ్ డ తిరుత్తుళాయై యుడైయవనుమాయ్, వేదఙ్గళాలే ప్రతిపాద్యనుమానవనై, నెఞ్జే! అటికణ్డాయ్ శొన్నే మనుక్కు అత్తై విరోధినిరసనమ్ పణ్ణువానుమాయ్, భోగ్యనుమాయ్ వకుత్తవనుమానవనై అటి ఎన్ట శొన్నేన్; ఇతు శిలర్క్కు శొల్లుమతన్ట; ఇత్తై బుద్ధిపణ్ణు.

అరు : అఱుపత్తాఱామ్బాటు. అప్పడి స్మృతివిషయమాయ్ దుఃఖప్పట్టానో ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (స్మరన్) ఇత్యాది. (వేదవేద్యన్) ఎన్నైయాలే వకుత్తవన్ ఎన్గిఱతు.

67. అతువో నన్నెన్ఱు అఙ్గమరులకో వేణ్డిల్,
అతువో పొరుళిల్లై యన్ఱే,- అతువొళిన్ద
మణ్ణినాళ్ వేనెనిలుమ్ కూడు మడ నెఞ్జే!,
కణ్ణన్తాళ్ వాళ్త్తువతే కల్.

అఙ్గ అదు నన్ఱు ఎన్ఱు = భగవానుని పరమపదంలో సేవించి, అనుభవించి, మంచిది అని తెలిసికొని, అమర్ ఉలకు వేణ్డిల్ = నిత్యసూరుల దేశం అయిన శ్రీవైకుంఠాన్ని కోరితే, అతు = ఆ పరమపదం, పొరుళ్ ఇల్లై అన్ఱో = (అతడు ఇవ్వలేని) వస్తువు కాదుకదా!, అతు ఒళిన్ద = ఆ పరమపదాన్ని అభిలషించడాన్ని విడచి, మణ్ నిన్ఱు ఆళ్వేన్ ఎనిలుమ్ = ఈ లోకంలో ఉండి భోగాలను అనుభవిస్తాను- అని అన్నా, కూడుమ్ = (అదికూడా మనకు) ఘటిస్తుంది, మడ నెఞ్జే = నాకు భవ్యం అయిన ఓ మనసా!, కణ్ణన్ తాళ్ = (వాటిని విడచి పెట్టి) శ్రీకృష్ణుని శ్రీచరణాలను, వాళ్త్తువతే = మంగళాశాసనం చేయడాన్నే, కల్ = అభ్యసించు.

భావదీపిక :- అవ : ఈవిధంగా అతడు భోగ్యుడై, ప్రాప్తశేషిగా స్వామిగా ఉన్నపుడు నా మనస్సు అయిన నీవు అతనివద్దనుండి పరమపదాన్ని కాని, ఇంకా అన్య ఫలాలను కాని వేనిని కోరకుండా అతని శ్రీచరణాలకు మంగళాశాసనం చేయి- అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (అతువో నన్ఱు ఎన్ఱు అఙ్గ అమరులకో వేణ్డిల్ అతువో పొరుళిల్లై యన్ఱే) - "భగవానుని పరమపదంలో అనుభవించడం మంచిది" అని తెలిసికొని నిత్యసూరుల దేశం అయిన శ్రీవైకుంఠాన్ని కోరితే, ఆ పరమపదం అతడు మనకు ఇవ్వలేని విషయం కాదు. **"అమరర్ ఉలకు"** అనే పదం **"అమర్ ఉలకు'** అనే వికృతిని పొందింది. **"వానవర్ నాడు"** (తిరువాయ్-3-9-9) (నిత్యసూరుల దేశం) అనే రీతిలో భగవానుడు శ్రీవైకుంఠాన్ని నిత్యసూరుల సొత్తుగా చేసివేశాడు కనుక **"అమర్ ఉలకు"** అని అంటున్నారు.

(వేణ్డిల్) - ప్రత్యక్షంగా అతనిని ఈ లోకంలోనే అనుభవించేటట్లుగా ఉన్నపుడు **"నిన్ పుకళ్ందిల్ వైకుమ్ తమ్ శినైయిలుమ్ మన్ఱినినితో నీ యవర్క్కు వైకున్దమ్ ఎన్ఱరుళుమ్ వాన్?"** (53వ పాశురం) అనే రీతిలో దీనిని విడచి పరమపదాన్ని చేరాలి-

అనే అభిలాష కల్గడం చాలా అరుదు. "ఈలోకంలోని అనుభవం అనిత్యం కాబట్టి అది హేయమైనది, నీచమైనది. అందువల్ల పరమపదం కావాలి' అని తలచినా- అని భావం.

(అతువో పొరుళిల్లై) - ఆ పరమపదం అతడు మనకు ఇవ్వలేని వస్తువు కాదు. **"నిన్నడియార్క్కు ఎన్ శెయ్వన్ ఎన్నే ఇరుత్తి నీ"** (53) అనేటట్లు అతడు భక్తులకు అనుగ్రహించడంకోసం అభిమానించిన స్థలం కనుక, దానిని ఇవ్వడం అతనికి దుష్కరం కానే కాదు.

(అన్ఱే అతు ఒళిన్ద మణ్ నిన్ఱు ఆళ్వేన్ ఎనిలుమ్ కూడుమ్) - ఆ విధంగా కాకుండా ఆ పరమపదాన్ని విడచి ఈ లోకాన్ని పాలిస్తాము- అని ఈ ఇహలోకభోగాలను అనుభవించాలని తలచినా, దానినికూడా మనకు అతడు ఇచ్చేవాడు కనుక, అది సిద్ధిస్తుంది.

(మడ నెఞ్జే!) - భోగమోక్షాలను ఇవ్వడంలో అతనికి ఏ అడ్డు లేదు. మనకు దానిలో అభినివేశం కల్గడమే అరుదు. నీవు భవ్యమైన మనస్సువు కాబట్టి అతనిపట్ల నీకు అభినివేశం ఉన్నది. "అయితే నేను చేయవలసినది ఏమి?" అని మనస్సు ప్రశ్నించగా ఆళ్వార్లు ఇకపై బదులిస్తున్నారు.

(కణ్ణన్ తాళ్ వాళ్త్తువతే కల్) - భక్తసులభుడైన శ్రీకృష్ణుని శ్రీచరణాలను ప్రయత్నించి తెలిసికొని అయినా నీవు దానికి మంగళాశాసనం చేస్తావుగాక! అని అంటున్నారు. అతడు ఉభయవిభూతులను ఇచ్చినా, నీవు దానిని విడచి అతనికి పల్లాండు పాడడాన్నే అభ్యసిస్తావు గాక- అని భావం.

పెరియ : వ్యాఖ్యానమ్ : అఱుపత్తేళామ్బాట్టిల్. (అతువిత్యాది) కణ్ కణ్డతొళియప్పోకై అరితు, ఇతు పొల్లాతెన్ఱు పరమపదమ్ వేణు మెన్ఱిరుక్కిల్, అవనుకప్పతాకైయాలే అతు తరుకైయిల్ అవనుక్కు ప్పారుళిల్లై యన్ఱే. (అన్ఱే యిత్యాది) అతు వొళియ, భూమియై యాళ్వో మెన్ఱు నినైక్కిల్ అతువుమ్ తరుమ్. (మడ నెఞ్జే యిత్యాది) భవ్యమాన నెఞ్జే ! అవనుక్కో అతు తరుకైయిఱ్ఱుతై యిల్లై. నమ్ముడైయ ఆభిముఖ్య మరితు. (కణ్ణన్) - సులభనానవనుడైయ తిరువడికళైక్కణ్ణాకిలుమ్ వాళ్త్తప్పార్.

అరు : అఱుపత్తేళామ్బాట్టు. (అరితు) ఆశైప్పట్టుమ్పోకై యరితు. కాణాతత్తై ఆశైప్పట్టాలుమ్ తరు మెన్ఱపడి. "అతు" ఎన్నైయాలే అతుక్కు ప్రతికోటియాక "ఇతు" ఎన్ఱు సంసారమ్. (పొల్లాతెన్ఱు పరమపదమ్ వేణు మెన్ఱిరుక్కిల్) ఎన్గిఱతు- అవన్ ఉభయ విభూతియుమ్ తన్దాలుమ్ నీ అత్తై విట్టు అవనై వాళ్త్తు కైయిలే కల్లెన్ఱపడి.

68. కల్లుమ్ కనైకడలుమ్ వైకున్ద వానాడుమ్,
పుల్లెన్నొళిన్దనకొల్ ఏ పావమ్, - వెల్ల
నెడియాన్ నిఱమ్ కరియానుళ్ పుకున్దు నీఙ్గాన్,
అడియేనతుళ్ళ త్తకమ్.

వెల్ల నెడియాన్ = చాలా గొప్పవాడు, నిఱమ్ కరియాన్ = వర్ణంలో నల్లని వాడైన భగవానుడు, ఉళ్ పుకున్దు = నాలోపల ప్రవేశించి, అడియేనతు ఉళ్ళత్తు అకమ్ =నా హృదయంలోనుండి, నీఙ్గాన్ = విడిచిపోవడం లేదు, (అందువల్ల), కల్లుమ్= శ్రీవేంకటాచలం, కనై కడలుమ్ = శబ్దించే పాలకడలి, వైకున్దమ్ వాన్ నాడుమ్ = వైకుంఠమనబడే పరమపదం, పుల్ ఎన్ను ఒళిన్దన కొల్ = గడ్డిమొలిచి పోయాయా! ఏ పావమ్ =ఏమి పాపం !

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో ఆళ్వార్లు "అతని శ్రీపాదాలకు మంగళాశాసనం చేయడం తప్ప భోగమోక్షాలు రెండూ వద్దు" అని అన్నారు. ఇందులో ఇటువంటి ఆళ్వార్లు తప్ప, తనకు పర-వ్యూహ-విభవ- అర్చాదులైన స్థలాలు సైతం నాకు అక్కరలేదని భగవానుడు వీరితో ఒకటిగా కలసిన రీతినిగూర్చి పల్కుతున్నారు ఆళ్వార్లు.

వ్యాఖ్యానమ్ : (కల్లుమ్) -"కల్" అనే పదంతో తిరుమలను తెలుపుతున్నారు. తిరుమలను **"కల్"**-శిల అని అనవచ్చునా ? అని అంటే, తిరుమలను **"కల్"** అని, ఆదిశేషులను **"తమ్ పామ్బు"** (నాచ్చి. తిరు-10-3) ఇత్యాది సందర్భాలలో **"పామ్బు"** అని, **"మాణియాయ్ మణ్ణళన్దాయ్"** ఇత్యాది సందర్భాలలోను అతడు బ్రహ్మచారి అని చెప్పే రీతిలోకదా అతనితో సన్నిహిత సంబంధం వీరికి ఉన్నది.

(కల్లుమ్ కనై కడలుమ్ వైకున్ద వాన్ నాడుమ్ పుల్ ఎన్ను ఒళిన్దన కొల్) - తిరుమల మొదలైన అర్చాస్థలాలు, పాలకడలి మొదలైన వ్యూహస్థలాలు, పరమపదం మొదలైన దివ్యదేశాలు కొన్ని ఉన్నాయి అని కాని, వాటిలో తనకు అభినివేశం ఉన్నది అని కాని తోచే రీతిలో అతడు లేడు.

(పుల్లెన్ను ఒళిన్దన కొల్) - నా మనసులో అతడు పొందిన అభినివేశాన్ని చూస్తే అవి గడ్డిమొలిచి పాడు పడినవా? అని తోస్తున్నది. లేక, అసారాలు, అల్పాలు అయినవా? అనే అర్థాన్ని గ్రహించవచ్చు. "ఆళ్వార్ల ఈ మనస్తత్వం సౌభరిని వివాహమాడిన రాచకన్యల మనస్తత్వంవలె ఉన్నది" అని పెరియవాచ్చాన్ పిళ్ళైవ్యాఖ్యాన

శ్రీసూక్తి. సౌభరి అనే మహర్షి తన యోగశక్తిద్వారా యాభై శరీరాలను ధరించి యాభైమంది రాచకన్యలను వివాహమాడి, ఒక్కొక్క కన్యను ఒక్కొక్క రాజభవనంలో నివసింపజేసి ఆనందింపజేశాడు. రాజకుమారికల తండ్రి అయిన ప్రభువు ఒక్కొక్క కుమార్తెవద్దకు పోయి "నీకు ఏ కొఱత లేదు కదా" అని విచారించినపుడు ఒక్కొక్కకుమార్తె తండ్రితో 'నాతోనే ఉంటూ, ఇక ఎవరి దగ్గరకు వెళ్ళకుండా నాభర్త ఎల్లప్పుడు నన్ను ఆనందింపజేస్తున్నాడు. మిగిలిన నా తోబుట్టువులను గమనించడం లేదు' -అన్నదే కొఱత" అని అన్నది. అదే రీతిలో ఇక్కడ నమ్మాళ్వార్లు కూడా. "తమ అన్ని నివాసస్థలాలను మఱచిపోయి స్వామి నన్ను తప్ప ఇంకొకటిని తెలియనివాడయ్యాడు" అని అంటున్నారు.

(ఏ పావమ్) - ఈ విధంగా కావడం మహాపాపఫలంగా కదా తోస్తున్నది- అని భావం. నిజానికి ఇక్కడ ఏ పాపమూ లేనందువల్ల ఆశ్చర్యాన్ని తెలిపే పదంగా **"పావమ్"** అనే పదాన్ని గ్రహించవచ్చు.

(వెల్ల నెడియాన్) - ఆధిక్యం అనే గొప్పతనంలో ఇతరులచే జయింపబడడానికి సాధ్యం కానివాడు.- అని భావం. (ఇక్కడ **'వెల్ల'** అంటే జయించడానికి అని అర్థం) లేక, **"వెల్ల"** అనే పదానికి "మిక్కిలిగా" అనే అర్థాన్ని గ్రహించి, "ఇక ఇతని కంటే అధికుడు వేఱొకడు లేడు" అనే రీతిలో **"నెడియాన్"**(సర్వాధికుడు) అనే అర్థాన్ని చెప్పవచ్చు. ఇక్కడ **"నెడుమై"** (ఆధిక్యం) ఏమంటే - గుణాధిక్యం, గుణాతిశయం.

(నిఱమ్ కరియాన్) - గుణాలు ఏమీ లేకపోయినా విడువలేని రూపసౌందర్యాన్ని కలవాడు.

(ఉళ్ పుకున్దు నీఙ్గాన్ అడియేనతు ఉళ్ళత్తకమ్) -నా మనస్సులో ప్రవేశించి, దానిని విడిచి తొలగిపోనివాడై ఉన్నాడు. "విడిచిపోతే ఇతడు ప్రాణాలు ధరించలేడు" అని తోచే రీతిలో ఉన్నాడు- అని భావం.

పెరియ : అవ : అఱుపత్తెట్టామ్బాట్టిల్. (కల్లుమ్) కీళ్ అవనుడైయ తిరువడికళై వాళ్త్తుకై ఒళ్ళియ భోగమోక్షఙ్గళై వేణ్డా ఎన్నుమ్బడి తమ్ముడైయ ఐక్యమ్ శొల్లుకిఱతు.

వ్యాఖ్యానమ్ :- (కల్లుమిత్యాది) తిరుమలైయై "కల్" ఎన్నుమ్, తిరువనన్దాళ్వానై "పామ్బు" ఎన్నుమ్, తన్నై "మాణిమాయ్ మణ్ణళన్దాయ్" ఎన్నుమ్ శొల్లలామ్బడి ఉఱవుడైమై ఇరుక్కిఱపడి. తిరుమలైయుమ్ తిరుప్పాఱ్కడలుమ్ పరమపదము మెన్గిఱ దేశఙ్గళ్ శిల ఉళవాకవుమామ్; అవ నీర్ నిలే తనక్కు రుచియుణ్డాకవుమామ్ తోన్ఱుమ్బడి

ఇరుక్కిఱిలన్, ఎన్నోడు కలన్ద పిన్బు. సాభరి ఐమ్బుతు పెణ్గళోడే కలన్దు పోరుకిఱ విడత్తిల్ తన్మక్కళై త్తనిత్తనియే పితా, "ఉనక్కు క్కుత్తై యిల్లైయే?" ఎన్ఱ కేట్క, "ఎన్నుడన్ పిఱన్దారై ఒరుత్తరైయు మఱియాతే ఎప్పోతు మెన్నోడే యిరుక్కు మితువే వెఱుప్పు; వేఱొరు కుత్తై యిల్లై" ఎన్ఱ శొన్నాఱ్పోలే, ఇవరుమ్ తమ్ముడైయ 'ఏల్లా స్థానఙ్గళైయుమ్ మఱున్దు ఎన్నైయల్లతు అఱికిఱిలర్" ఎన్గిఱార్. (ఏ పావమ్) పాపత్తినుడైయ ప్రాచుర్యత్తై చ్చొల్లుకిఱతు; వివక్షితార్థమాక ఒరు శబ్దత్తై ప్రయోగియామై యాలే. (వెల్ల నెడియాన్) కడక్క నెడియాన్; ఇని నెడియా నిల్లై ఎన్నుమ్బడి నెడియవన్. (నిఱమ్ కరియాన్) గుణఙ్గళిల్లై ఎన్నిలుమ్ విడవొణ్ణాత వడివ*ళ*గై యుడైయవన్. (ఉళ్ పుకున్దిత్యాది) అడియేనుడైయ హృదయత్తినుళ్ నీఙ్గువానాయిరుక్కిఱిలన్. "పుఱప్పడిల్ ఇవనై క్కిడైయాతు" ఎన్నుమ్బడి ఇరానిన్దాన్.

అరు : అఱుపత్తెట్టామ్బాట్టు. (ఐక్యమ్) అవన్ తమ్ముడత్తిలే వన్దిరుక్కైయాలే అవనుక్కుమ్ తమక్కు ముణ్డాన ఐక్యమ్ ఇప్పాట్టిలే శొల్లుకిఱతు ఎన్ఱపడి. తిరుమలైయై క్కిల్లైన్నలామో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (తిరుమలై) ఇత్యాది. (అళవాకపుమ్) విశాల మాకపుమ్. "పుల్లైన్ఱు" -పుల్లియతాక- కుత్తైయాక నినైత్తు. ఆనాల్ అన్ద స్థలఙ్గళిల్లైయో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (సాభరి) ఇత్యాది. ఎల్లా స్థలఙ్గళైయుమ్ విట్టువిట్టానో! ఎన్గిఱ వెఱుప్పాలే (పావత్తినుడైయ ప్రాచుర్యమ్) ఎన్గిఱతు. వివక్షితార్థవాక్యమ్ తెరియాతు. "వెల్ల"- జయిక్క, ఎన్నుతల్, మికవు మెన్నుతల్.

69. అకమ్ శివన్ద కణ్ణినరాయ్ వల్వినైయరావార్,
ముకమ్ శినైవరామన్నే ముక్కి, - మికుమ్ తిరుమాల్
శీర్క్కడలై యుళ్ళ పొతిన్ద శిన్దనైయేన్తన్నై,
ఆర్క్కు అడలామ్ శెవ్వే యుడర్త్తు?

వల్ వినైయార్ ఆవార్ = క్రూరపాపాలు అనే పెద్దమనిషి, అకమ్ శివన్ద కణ్ణిన రాయ్= లోపల ఎఱ్ఱని కన్నులను కలవారై, ముక్కి = బాధపడి, ముకమ్ శినైవరామ్ అన్నే = ముఖం వాడిపోయినవారయ్యారు, అయ్యో!, మికుమ్ తిరుమాల్ = చాలా గొప్పవాడైన లక్ష్మీనాథుని యొక్క, శీర్ కడలై = కల్యాణ గుణసముద్రాన్ని, ఉళ్ పొదిన్ద= లోపల కల్గిన, శిన్దనైయేన్ తన్నై = మనస్సును కల నన్ను, శెవ్వే అడర్న్దు = బాగా పీడించి, ఆర్క్కు అడలామ్ = ఎవరు బాధించగలరు?

భావదీపిక :- అవ : "భగవానునిపట్ల పొందిన అభినివేశంవల్ల నాకు ఇంకొక శరీరం ధరించడానికి కారణం అయిన పాపాలు తొలగి పోయాయి" అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (వల్ వినైయార్ అకమ్ శివన్దు కణ్ణినరాయ్ ముక్కి ముకమ్ శినైవరామన్నే**) -** మన వద్ద అధికారాన్ని చెలాయిస్తూ వచ్చిన పాపాలు అనే పెద్దమనిషికి ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపోవలసి వచ్చినందువల్ల, కోపంతో ఎఱ్ఱని కన్నులను కల్గినవాడై "అధికారాన్ని చెలాయిస్తూ వచ్చిన నేను ఈ విధంగా బయటకు పోవలసివచ్చిందే" అని బాధపడి తల వంచుకొని, చాలా దుఃఖంతో ఎఱ్ఱబడిన ముఖాన్ని కల్గినవాడై తిరుగుతున్నాడు. అయ్యో!

(మికుమ్ తిరుమాల్ శీర్క్కడలై ఉళ్ పొదిన్ద శిన్దనైయేన్ తన్నై ఆర్క్కడలామ్ శెవ్వే అడర్న్దు**) - "ధాతూనా మివ శైలేంద్రో గుణానా మాకరో మహాన్"** (రామాకిష్కిం-15-21) (ఒక ఎఱ్ఱని పర్వతం గైరిక ధాతువులకు అన్నిటికి ఆకరం అయినట్లే, శ్రీరామచంద్రుడుకూడా కల్యాణగుణాలకు అన్నిటికి గొప్ప ఆకరం) అనే రీతిలో అందరికంటే గొప్పవాడైన భగవానుని కల్యాణగుణసముద్రాన్ని లోపల గ్రసించిన నన్ను బాగా పీడించి ఎవరు బాధించగలరు?

(శీర్ కడలై ఉళ్ పొదిన్ద**)** - పరిచ్ఛేదించి ఇదమిత్థంగా చెప్పడానికి సాధ్యం కాని స్వామి కల్యాణగుణాబ్ధిని నా మనస్సులోపల ఇముడ్చుకొన్నాను- అని అంటున్నారు.

(శిన్దనైయేన్ తన్నై ఆర్క్కు అడలామ్ శెవ్వే అడర్త్తు**)** అంతు లేని దానినిలోపల ఇముడ్చుకొన్న నన్ను ఇక అల్పపరిమాణాన్ని కలవారిచేత లోపలకు ప్రవేశించి బాధించడానికి వీలున్నదా! **"ముక్కి"** అనే పదం నోరు తెరచి ఏమాట పలుక లేకుండా, ఊరికే ఉండలేకుండా బాధపడి మూల్గి అనే అర్థాన్ని ఇస్తుంది. పాపాన్ని **"వల్వినైయార్"** అని అంటూ చేతనవాచకంగా పల్కడం, దానికి కళ్ళు, ముఖం ఉన్నట్లు పల్కడం ఆళ్వార్లు పాపాలను జయించిన ఆనందాతిరేకంచేత చేసిన కల్పనలు అని గ్రహించాలి.

పెరియ : అవ : అఱుపత్తొన్బతామ్బాట్టిల్. **(**అకమ్ శివన్ద*) ఇవన్ పణ్ణిన ఐకాన్స్యత్తాలే "శరీరారమ్భత్తుక్కు అడియాన పాపముమ్ పోయి*న్*ఱు" - ఎన్గిఱార్.**

వ్యాఖ్యానమ్ :- (అకమిత్యాది**)** ముతలియారాయ్ వర్త్తిత్త నమ్ పాపత్తినార్ కోపత్తినాలే శివన్ద కణ్ణి యుడైయరాయ్, **"**శెరుక్కరాయ్ త్తిరిన్ద నా మిప్పడి పడువతే!**"** ఎన్ఱ ముక్కి ముకమ్ కీ*ళ్*ప్పట్టు ఇ*ళ*ప్పుణ్డు శినైన్ద ముకముమాయ్ త్తిరియు మత్తనైయితే. **(**మికు మిత్యాది**) "**గుణానా మాకరో మహాన్" ఎన్ఱ అపరిచ్ఛిన్నవిషయత్తై

---

* కొన్ని ప్రతులలో "శివన్ద" అనే పదం లేదు.

పరిచ్ఛిన్న మాక్కినేన్. (శిన్దనై యిత్యాది) ఇని ఎన్నై పరిచ్ఛిన్నర్‌క్కు ప్పుకున్దు నేరే నలియప్పోమో?

అరు : అణువత్తొన్బతామ్బాట్టు. "ఉళ్ పొతిన్ద" ఎన్నైయాలే (పరిచ్ఛిన్న మాక్కినేన్)ఎన్గిఱతు. "శెవ్వే యడర్త్తు ఆర్‌క్కడలామ్"- ఎన్నై ఒరుత్తర్‌క్కు మడర్‌క్కప్పోకాతు ఎన్ఱపడి.

70. అడర్‌పొన్ ముడియానై యాయిరమ్‌పేరానై,
చ్చుడర్‌కొళ్ శుడరాళ్‌యానై,- ఇడర్ కడియుమ్
మాతాపితువాక వైత్తే నెనతుళ్ళే,
యాతాకిల్ యాతే యిని?

అడర్ పొన్ ముడియానై = (శత్రువులను చూచినంతమాత్రంలోనే) నశింప జేసేది, అందమైనది అయిన కిరీటాన్ని కలవాడై, ఆయిరమ్ పేరానై = వేయి తిరునామాలను కలవాడై, శుడర్ కొళ్ శుడర్ ఆళ్‌యానై = తేజఃపదార్థాలను అన్నిటినీ తనలో కల్గి ఉన్నట్లుండే తేజస్సును కల శ్రీసుదర్శనాన్ని కలవాడైన సర్వేశ్వరుని, ఇడర్ కడియుమ్= నా దుఃఖాలను పోగొట్టే, మాతా పితు ఆక = తల్లిదండ్రులుగా, ఎనతు ఉళ్ళే వైత్తేన్ = నా మనస్సులో ఉంచాను- ఇని =ఇకపై, యాతు ఆకిల్ యాతు = ఏమి అయితే ఏమి?

భావదీపిక : అవ : తాము పాపాలను జయించడాన్నిగూర్చి ఆళ్వార్లు గడచిన పాశురంలో పలికారు. ఈ పాశురంలో "భగవానుని తల్లిగా, తండ్రిగా భావించిన తరువాత పాపాలను అనుభవించినా దానివల్ల ఏమి వస్తుంది?" అని అంటున్నారు.

వ్యాఖ్యానం : (అడర్‌పొన్ ముడియానై) - శత్రువులను దర్శనమాత్రంలో నశింపజేసేది, అందమైనది, ఈ కారణాలవల్ల ఇతడే సర్వేశ్వరుడు, సర్వలోకచక్రవర్తి అనే విషయాన్ని సూచించేది అయిన కిరీటాన్ని కలవానిని.

(ఆయిరమ్ పేరానై) - ఈ అందం, పరత్వం మొదలైనవానినిగూర్చి పలికే పలు తిరునామాలను కలవానిని.

(శుడర్ కొళ్ శుడరాళ్‌యానై) - ప్రకాశాన్ని కల జ్యోతిఃపదార్థాలు అన్నీ తనలో కల్గి ఉన్న గొప్ప తేజస్సును కల చక్రాయుధాన్ని దాల్చిన సర్వేశ్వరుని - అని భావం. **"శుడర్ కొళ్ శుడర్ ఆళ్"** అనే ప్రయోగానికి మిగిలిన జ్యోతిఃపదార్థాలను అన్నిటినీ

జయించే **"శుడర్ ఆళ్"** అనే అర్థాన్నికూడా గ్రహించవచ్చు. ఈ విశేషణంద్వారా శ్రీసుదర్శనుడు శత్రువులను సంహరించడం కోసం మాత్రమేకాకుండా, అందంకోసం ధరించిన ఆభరణంగాకూడా ఉన్నాడనే అర్థం తెలుపబడుతున్నది.

(ఇడర్ కడియుమ్ మాతాపితు వాక వైత్తేన్ ఎనదుళ్ళే) - నా దుఃఖాన్ని పోగొట్టే తల్లి, తండ్రిగా నా మనస్సులో నిలిపాను. లోకంలోని తల్లిదండ్రులు ఇతనికి జన్మను ఇవ్వడంకోసం నోములు నోచి, శరీరాన్ని పెంచి, కాపాడి ఇతనికి దుఃఖాలను వృద్ధి చేస్తారు, భగవానుడు ఆ దుఃఖాలను తీరుస్తాడు- అనే విషయం స్ఫురించేటట్లుగా **"ఇడర్ కడియుమ్"** అనే విశేషణాన్ని ప్రయోగించారు.

(యాతాకిల్ యాతే ఇని) - ఇక పాపాన్ని నేను అనుభవిస్తే ఏమి? అనుభవించక పోతే ఏమి? హిరణ్యకశిపుడు పలు దుఃఖాలను అనుభవించేటట్లుగా చేసినా, ప్రహ్లాదుడు వాటిని లెక్కించకుండా ఉన్నట్లే, పాపానుభవం ఏర్పడినా నేను వాటిని ఎంతమాత్రం లెక్కించను- అని భావం.

పెరియ : వ్యాఖ్యానమ్ :- ఎళుపతామ్బాట్టిల్. (అడర్ పొన్ ముడియానై) దర్శనీయమాయ్ ఆధిరాజ్యసూచకమాన తిరువభిషేకత్తై యుడైవనై. **ఇవ్వళుకుక్కు** వాచకమాన అనేకమ్ తిరునామఙ్గళై యుడైయవనై. **(శుడర్‌కొళ్ శుడరాళ్‌యానై)** విరోధినిరసనత్తుక్కన్ఱిక్కే **అళుకుక్కుమాన** తిరువాళియై యుడైయవనై. **(ఇడరిత్యాది)** శరీరత్తై ప్పూణ్ కట్టి ఇడరై విళైక్కుమ్ మాతాపితాక్కళిటే అల్లాతార్. ఇవన్ శరీరపరిగ్రహమ్ పణ్ణుకైక్కు నోన్బు నోఱ్ఱుమవర్‌కళిటే అవర్‌కళ్. **(యాతాకిల్ యాతే యిని)** ఇని పాపన్దన్నై అనుభవిక్కిల్ ఎనక్కు వన్దతు ఎన్?

అరు : ఎళుపతామ్బాట్టు. (అడర్ పొన్ముడి) అడర్-ఎల్లారైయు మడర్‌క్కిఱ ముడి ఎన్ఱపడి. పూణ్ కట్టుకైక్కు జ్ఞాపక మేతు? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇవన్ శరీర) ఇత్యాది. "యాతాకిల్ యాతే" పాపత్తై అనుభవిక్కిలెన్? అనుభవియాతొళియిలెన్? పాపనిమిత్తమాక భయ మిల్లై ఎన్ఱపడి.

71. ఇని నిన్ను నిన్ పెరుమై యానురైప్పతెన్నే?,
తనినిన్ఱ శీర్‌విలా మూర్త్తి!, - పనినీర్
అకత్తులవు శెఞ్జైయా నాకత్తాన్, నాన్గు
ముకత్తాన్ నిన్నున్ది ముతల్.

తని నిన్న = (మహాప్రళయకాలంలో) సాటి లేని కారణభూతుడవై ఉన్నవాడవు, శార్పు ఇలా = నీకు అని ఏ ఆశ్రయాన్ని లేనివాడవైన, మూర్త్తి = ఓ స్వామీ !, పని నీర్ అకత్తు ఉలకు = చల్లని గంగ లోపల సంచరించేటట్లున్న, శెమ్ శడైయాన్ = ఎఱ్ఱని జటలను కల శివుడు, ఆకత్తాన్ = నీ శరీరంలో ఏదో ఒక మూల నివసిస్తున్నాడు, నాన్గు ముకత్తాన్ = చతుర్ముఖ బ్రహ్మ, నిన్ ఉన్ది ముదల్ = నీ తిరునాభిని జన్మ కారణంగా కలవాడు, ఇని = ఈవిధంగా ఉన్నపుడు, యాన్ నిన్ను = నేను నిలచి, నిన్ పెరుమై = నీ గొప్పతనాన్ని, ఉరైప్పతు ఎన్నే = ఏవిధంగా చెప్పడం?

భావదీపిక :- అవ : తమచే తల్లిదండ్రులుగా భావింపబడ్డవాడు బ్రహ్మ, రుద్రాది లోకం అంతటికి కారణభూతుడై ఉండేవాడు- అని అంటూ ఈ పాశురంలో భగవానుని పరత్వాన్ని గూర్చి ఆళ్వార్లు పల్కుతున్నారు. బ్రహ్మరుద్రాదులకుకూడ తన తిరుమేనిలో చోటును ఇచ్చినవాడనే సౌలభ్యాన్ని తెలుపుతున్నారనికూడా చెప్పవచ్చు.

వ్యాఖ్యానం : (ఇని నిన్ను నిన్ పెరుమై యాన్ ఉరైప్పతు ఎన్నే) - "నీ మహిమను గూర్చి నేను పల్కడం అనేది ఉన్నదా ?" అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు. 'నీ సౌలభ్యాన్ని గూర్చి నేను చెప్పవలసిన అక్కఱ ఉన్నదా !" అనే అర్థాన్ని సైతం చెప్పవచ్చు.

(తని నిన్న శార్విలా మూర్త్తి) - మహాప్రళయకాలంలో కార్యవస్తువులన్నీ లయం పొంది, కారణదశలో ఉన్నవై నామరూపవిభాగానర్హాలై, తాను అనే పదంలోనే అణగి ఉన్నందువల్ల, ఒంటరిగా ఉన్నవాడవై, నీకు ఇక వేఱొక ఏ ఆధారాన్ని లేనివాడవైన ఓ స్వామీ! **"శార్పు"** అనే పదం తాను చేరి ఉండే చోటును నిర్దేశిస్తుంది. కనుక తనకు ఆధారంగా ఉన్నదానిని సూచిస్తుంది. **"పతిం విశ్వస్యాత్మేశ్వరం శాశ్వతం శివ మచ్యుతమ్"** (తైత్తి-నారా -11) (లోకానికి పతియై, తనకు తానే ఈశ్వరుడై, నిత్యుడై, మంగళకరుడై, దాసులకు చ్యుతి కలుగకుండా కాపాడేవాడు నారాయణుడే) అనే వేదవాక్యం కూడా "ఇతడు అందఱికి పతి" అని "ఇతనికి ఈశ్వరుడు ఇంకొకడు లేడు" అని ఘోషించింది కదా ! లేక, **"శార్పు"** అనే పదానికి **"ఒప్పు"** అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు. అపుడు**"శార్విలా మూర్త్తి"** అంటే "తనతో సాటిలేని వాడు" అని భావం **"రుద్రం సమాశ్రితా దేవా రుద్రో బ్రహ్మాణ మాశ్రితః, బ్రహ్మా మా మాశ్రితో రాజన్! నాహం కంచిదుపాశ్రితః"** (భార- ఆశ్వ-118-37) (దేవతలు రుద్రుని ఆశ్రయించారు. రుద్రుడు తనకు తండ్రి అయిన బ్రహ్మను ఆశ్రయించాడు. ఇక బ్రహ్మ అయితే, అతనిని జన్మింపజేసిన నన్ను ఆశ్రయించాడు. ఓ రాజా! నేను

ఎవ్వరినీ ఆశ్రయించలేదు) అనే రీతిలోఅందఱికీ నాయకుడై ఉన్నందువల్ల ఇతనికి సాటిగా చెప్పదగినవారెవ్వరూ లేరుకదా. ఇతనితో సాటివచ్చేవారు అని అంటూ కొందఱిచేత భావింపబడే మిగిలిన మూర్తులు ఇద్దఱు ఇతనిలో అణగి ఉండేవారే- అని అంటున్నారు ఇకపై.

(పని నీర్ అకత్తులవు శెఞ్జడైయాన్) - చల్లని గంగను లోపల కల్గి ఉండే, ఎఱ్ఱని జటలను ధరించే రుద్రుడుకూడా **"వలత్తనన్ తిరిపురమ్ ఎరిత్తవన్"** (తిరువాయ్-1-3-9) (కుడివైపున ఉన్నవాడు త్రిపురాలను దహించినవాడు) అనే రీతిలో నీ తిరుమేని లోని ఒక మూలలో ఒదిగి ఉన్నాడు.

(నాన్గు ముకత్తాన్ నిన్ ఉన్ది ముతల్) - నాల్గు ముఖాలను కల్గిన బ్రహ్మ నీ తిరునాభిని జన్మకారణంగా (స్థానంగా) కలవాడు. ఈవిధమైన నీ పరత్వాన్నిగూర్చి తప్ప, నీ సౌలభ్యాన్నిగూర్చి నేను ఏవిధంగా చెప్పడం సాధ్యం?- అని ఉత్తరభాగంతో కలిపి అర్థం చెప్పవచ్చు. **"ఉన్ది ముతల్"** అనే పదం బహువ్రీహిసమాసమై **"ఉన్ది"** (నాభి)ని **"ముతల్"** (కారణం) గా కలవాడనే అర్థాన్ని ఇస్తుంది.

పెరియ : అవ : ఎళుపత్తోరామ్బాట్టిల్. **(ఇని నిన్ను)** "బ్రహ్మరుద్రాదికళుక్కు అకప్పడ ఉడమ్బు కొడుత్తాన్" ఎన్గిఱ నీర్మైయై చ్చొల్లి*నిన్ను*కవుమామ్; "అవర్కళుక్కు సత్తా హేతువానాన్" ఎన్గిఱ ఐశ్వర్యత్తై చ్చొల్లుకిఱతెన్నుమామ్.

వ్యాఖ్యానమ్ :- **(ఇని యిత్యాది)** ఉన్ ఐశ్వర్యత్తై నాన్తానే శొల్లువతుణ్డో? ఎన్నవుమామ్; ఉన్నుడైయ నీర్మైయై నాన్ శొల్లువతుణ్డో? ఎన్నవు మామ్. **(తని యిత్యాది)** కార్యజాత మెల్లా మళిన్దు కారణావస్థమాయ్, నామరూపవిభాగానర్హమాయ్, "తాన్" ఎన్గిఱ శొల్లిలే అడఙ్గి త్తనక్కు వేఱొరు ఆపాశ్రయమిన్మిక్కే నిన్నవనే! "పతిం విశ్వస్య" ఎన్నా, "ఆత్మేశ్వరమ్" ఎన్నుమాపోలే. "రుద్రం సమాశ్రితా దేవా రుద్రో బ్రహ్మాణ మాశ్రితః" ఎన్నిత్యాదిప్పడియే, తనక్కు చ్చేర్త్తు చ్చొల్లలా మొప్పై యుడైయనల్లన్ ఎన్నుమామ్. **(పని నీరిత్యాది)** గఙ్గైయై జటైయిలే ధరిత్తానాయిరుక్కిఱ రుద్రన్ "వలత్తనన్" ఎన్నుమా పోలే ఉన్నుడైయ తిరుమేనియిల్ ఏకదేశత్తిలాన్. **(నాన్గిత్యాది)** చతుర్ముఖన్ ఉన్నుడైయ తిరునాభియై క్కారణమాక ఉడైయవన్. ఇని*నిన్ను నిన్ పెరుమై యానురైప్పతు ఎన్నే!

అరు : ఎళుపత్తోరామ్బాట్టు. "శార్పు" - ఆశ్రయమాతల్, ఒప్పాతల్.

---

* కొన్ని ప్రతులలో "నిన్ను" అనే పదం లేదు.

72. ముతలామ్ తిరువురువమ్ మూన్రెన్బర్, ఒన్రే
ముతలాకుమ్ మూన్రుక్కు మెన్బర్, - ముతల్వా!
నికరిలకు కారురువా! నిన్నకత్తన్రే!,
పుకరిలకు తామరైయిన్ పూ.

తిరు ఉరువమ్ మూన్ఱు = అందమైన రూపాలను కల (బ్రహ్మ, విష్ణురుద్రులు అనే) ముగ్గురు, ముతలామ్ ఎన్బర్ = జగత్కారణభూతులు అని (కొందఱు) అంటారు, మూన్ఱుక్కుమ్ = ఈ ముగ్గురికి, ఒన్రే ముతలాకుమ్ ఎన్బర్ = మించిన ఒక వస్తువే కారణం అని (ఇంకా కొందఱు) అంటారు, ముదల్వా = ఓ జగత్కారణమా !, కార్ నికర్ ఇలకు ఉరువా = మేఘంతో సమానంగా వెలిగే రూపాన్ని కలవాడా!, పుకర్ ఇలకు = (జగత్కారణమై ఉన్నందువల్ల కల్గిన) కాంతితో ప్రకాశిస్తున్న, తామరైయిన్ పూ = తామరపూవు, నిన్ అకత్తు అన్రే = నీ తిరుమేనిలో ఉన్నది కదా !

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో భగవానుడొక్కడే బ్రహ్మ, రుద్రుడు మొదలైన అందఱిచేత ఆశ్రయించదగినవాడు- అని అన్నారు. "బ్రహ్మ, రుద్రుడు ఆశ్రయించదగినవారనిగా కొందఱు అంటూ ఉండగా, భగవానుడొక్కడే ఆశ్రయించ దగిన పరతత్వం" అని మీరు అనడం ఏవిధంగా అర్థవంతం? అనే ప్రశ్న లేవగా, భగవానుని పరత్వానికి విరుద్ధంగా పలికే త్రిమూర్తిసామ్యవాదులు, ఉత్తీర్ణవాదులు మొదలైనవారి మతాలను ప్రతిపాదిస్తూ, అవి తగవు -అని చూపించి, "భగవానుడొక్కడే పరతత్వం" అనే తమ నిర్ణయాన్ని ఇందులో ప్రకటిస్తున్నారు.

వ్యాఖ్యానం : **(ముదలామ్ తిరువురుమ్ మూన్ఱు ఎన్బర్)** ఈ లోకానికి కారణభూతులై ఉండేవారు బ్రహ్మ, విష్ణు, రుద్రులు- అనే ముగ్గురే అని కొందఱు అంటారు. ముగ్గురు మూర్తులు సమమైన కారణం- అని చెప్పే వీరు త్రిమూర్తి సామ్యవాదులు అనబడతారు.

(ఒన్రే ముతలాకుమ్ మూన్ఱుక్కుమ్ ఎన్బర్) - ఈ త్రిమూర్తులకు కారణమై ఉండే పరతత్వం ఈ ముగ్గురి కంటే విలక్షణుడు, గొప్పవాడు- అని కొందఱు అంటారు. ఈవిధంగా ముగ్గురికి మించినది నాల్గవది అయిన తత్వమే పరతత్వం అని వాదించేవారు "త్రిమూర్త్యుత్తీర్ణవాదులు" అనబడతారు. **"ఎన్బర్"** అని అంటూ రెండు చోట్ల పల్కినందువల్ల ఈ రెండు వాదాలు తమ సిద్ధాంతానికి విరుద్ధాలు అని ఆళ్వార్లు సూచించారు. ఈ రెండు వాదాలను ఇక్కడ ప్రస్తావించడం "త్రిమూర్తులు ఒకరే" అని పలికే త్రిమూర్త్యైక్యవాదానికి ఉపలక్షణం. ఈ వాదాలు పొసగవు - అని ఇకపై నిరూపిస్తున్నారు.

(ముదల్వా !) - బ్రహ్మరుద్రాది జగత్తు అంతటికీ కారణమైనవాడా!

(నికరిలకు కారురువా!) - "కార్ నికర్ ఇలకు ఉరువా!" అని అన్వయించి అర్థాన్ని చెప్పాలి. మేఘంతో సాటిగా వెలిగే తిరుమేనిని కలవాడా!- అని అర్థం. దర్శించే వారి శ్రమను తీర్చే నీలవర్ణాన్ని కల్గిన, ప్రత్యుపకారాన్ని ఆశించకుండా వర్షాన్ని కురిసే మేఘంవలె నీలవర్ణాన్ని కల్గినవాడై, దాసులకు నిర్హేతుకంగా కరుణించేవాడు కావడంవల్ల ఇతడే పరతత్వమై ఉండాలి అని తెలుపుతున్నారు. **'ఓరురువమ్ పొన్నురువమ్, ఒన్ఱు శెన్రీ, ఒన్ఱు మాకడలురువమ్ ఒత్తు నిన్ఱ మూవురువుమ్ కణ్డపోతు ఒన్ఱు ఆమ్ శోది ముకిలురువమ్ ఎమ్మడికళ్ ఉరువమ్తానే"** (తిరునెడు-2) (ఒకరి రూపం బంగారు రూపం, ఇంకొరిది మండే అగ్నివంటి రూపం. మఱి ఒకరిది గొప్ప సముద్రంవంటి రూపం. వీటితో సాటివచ్చే ముమ్మూర్తుల రూపాలు చూచినపుడు పరంజ్యోతి అని కీర్తింపబడే మేఘ సమానరూపం మా స్వామి రూపం కదా) అని తిరుమఙ్గై ఆళ్వార్లు కూడా తిరునెడున్దాణ్డక ప్రబంధంలో పరతత్వనిర్ణయాన్ని చేశారుకదా! ఇక, మిగిలిన ఇద్దఱు మూర్తులకు ఇతడే కారణభూతుడు- అని స్పష్టంగా తెలిపే చిహ్నాన్ని ఇక పల్కుతున్నారు.

(నిన్నకత్తన్రే నికరిలకు తామరైయిన్ పూ) - బ్రహ్మకు సైతం ఉత్పత్తిస్థానం అనే గొప్పతనాన్ని కల్గిన తామరపూవు నీ తిరునాభిలోకదా ఉన్నది. ఇందువల్ల ఇతడు తిరునాభీకమలంలో భగవానునిచే సృష్టింపబడ్డ బ్రహ్మ, ఆ బ్రహ్మచే సృష్టింపబడ్డ రుద్రుడు ఇతనికి సమానులు కారు - అనే విషయం, ఈ విధంగా ముమ్మూర్తులలోను ముఖ్యుడైన భగవానుడే లోకానికి కారణం అనే విషయం, ముగ్గురికంటే వేఱయినది ఏదీ తామరపూవులో బ్రహ్మను సృష్టించినట్లుగా ఏ ప్రమాణం లేనందుల్ల ఈ ముగ్గురి కంటే గొప్పది ఒకటి ఉన్నదనికాని, అది లోకానికి కారణం అని కాని చెప్పలేదు- అనే విషయం నిర్ణయింపబడుతున్నది. తిరునాభీకమలంలో సృష్టింపబడ్డ బ్రహ్మ,అతనిచే సృష్టింపబడ్డ రుద్రుడు, తిరునాభీకమలంలో బ్రహ్మను సృష్టించిన శ్రియఃపతి ఒకరై ఉండే అవకాశం లేనందువల్ల, త్రిమూర్త్యైక్యవాదం పొసగదని తెలుపబడింది. **"సృష్టిస్థిత్యంతకరణీం బ్రహ్మవిష్ణుశివాత్మికామ్, స సంజ్ఞాం యాతి భగవానేక ఏవ జనార్దనః"** (వి.పు. 1-2-66) (సృష్టించడం, రక్షించడం, లయం చేయడం- అనే మూడు కార్యాలను చేసే బ్రహ్మ, విష్ణు, శివులనే పేర్లను జనార్దనుడనబడే ఆ భగవానుడే పొందుతున్నాడు) అని శ్రీవిష్ణుపురాణంలోకూడా జనార్దనుడే మిగిలిన రెండు

మూర్తులలోను అంతర్యామిగా ఉండి సృష్టిసంహారకార్యాలను చేస్తున్నాడు అని చూపబడిందికదా! "**బ్రహ్మవిష్ణురుద్రేంద్రా స్సర్వే సంప్రసూయంతే**" (అధర్వశిఖ-1-2-15) (బ్రహ్మ విష్ణు, రుద్రుడు, ఇంద్రుడు అనే వీరంతాకూడా జన్మిస్తున్నారు) అనే అధర్వశిఖావాక్యం ఈ ముగ్గురు మూర్తులకు జన్మ ఉన్నదని చెప్పిందికదా! అని అంటే, ఇది మిగిలిన వేదవాక్యాలలో ప్రసిద్ధంగా జన్మను అనువాదం చేసే వేదవాక్యం కనుక, మిగిలిన వేదవాక్యాలను గమనించినపుడు విష్ణువుకు అవతారరూపమైన జన్మ, మిగిలిన ఇద్దటికి కర్మహేతువుగా కలిగే జన్మయే దీనివల్ల స్ఫురిస్తున్నది. "**మధ్యే విరించిగిరిశం ప్రథమావతారः తత్సామ్యతः స్థగయితుం తవ చేత్ స్వరూపమ్, కింతే పరత్వపిశునై రిహ రంగధామన్! సత్త్వప్రవర్తనకృపాపరిపాలనాద్యైः**" (శ్రీరంగస్తవ-2-51) (శ్రీరంగనాథా! బ్రహ్మ, రుద్రుల నడుమ నీకు కల్గిన మొదటి అవతారంకూడా ఆ ఇద్దటితో ఒకటిగా ఉండడాన్ని తెలుపుతూ, నీ స్వరూపాన్ని మఱుగుపరచడంకోసం అయితే, సత్త్వగుణాన్ని నిర్వహించడం, కరుణతో బ్రహ్మరుద్రాదులను రక్షించడం మొదలైన పరత్వాన్ని చూపే కార్యాలతో నీకు ఏం ప్రయోజనం!) అని అంటూ శ్రీరంగరాజస్తవంలో భట్టర్‌కూడా ఈ విషయాన్నిగూర్చి పలికారు. ఈ పాశురాన్ని "**త్రయో దేవా స్తుల్యాः త్రితయ మిద మద్ధ్రైత మధికం త్రికా దస్మాత్తత్త్వం పర మితి వితర్కాన్ విఘటయన్, విభో ర్నాభీపద్మో విధిశివనిదానం భగవతः తదన్యత్భ్రూభంగీ పరవదితి సిద్ధాంతయతి నः**" (శ్రీరంగ-స్తవ-పూ-116) (త్రిమూర్తులు సమానులే, ముమ్మూర్తులు ఒక్కరే, ముగ్గురు మూర్తులకంటే మించిన వేఱొకటే పరతత్త్వం -అనే వాదాలను తోసిపుచ్చుతూ, బ్రహ్మకు, రుద్రునకు మూలకందంగా ఉండే పరమాత్మయొక్క తిరునాభీకమలం- లోకాలకు అన్నిటికీ అతని కనుబొమల కదలికలకు వశమై ఉన్నది- అనే సిద్ధాంతాన్ని మనకు ప్రకటిస్తున్నది) అని భట్టర్ వివరించడం ఇక్కడ అనుసంధేయం.

పెరియ : అవ : **ఎళుపత్తిరణ్డామ్బాట్టిల్. (ముతలామ్) కీళ్ఆట్టిలే ఎల్లార్‌క్కు మాశ్రయణీయ నెన్ను శొల్లినిన్ఱు. ఇతిలే వేఱు సమాశ్రయణీయరా యిరుప్పారుమ్ ఆశ్రయిప్పార్ శిలరు ముణ్డాయిరుక్క, "ఇవనే యాశ్రయణీయన్" ఎన్ను శొల్లుమ్బడి ఎజ్గనే? ఎన్న, అల్లాతారుడైయ మతజ్గళై ఉపస్థాపిత్తు దూషిత్తు స్వసిద్ధాన్తత్తై అరుళిచ్చెయ్‌కిఱార్.**

(ముతలిత్యాది) జగత్తుక్కు క్కారణభూతర్ మూవర్ ఎన్బర్‌కళ్. (ఒన్ఱిత్యాది) మూవర్‌క్కుమ్ కారణభూతన్ వేఱే ఒరువన్ ఎన్బర్‌కళ్. 'ఎన్బర్" ఎన్గిఱ ఇత్తాల్- స్వసిద్ధాన్త

మన్ను ఎన్గిఱతు. (ముతల్వా) ఇతుక్కెల్లామ్ కారణభూతనే! (నికరిలకు కారురువా) మేఘ మెన్ను శొల్లలామ్బడి వడివై యుడైయవనే! (నిన్నకత్త విత్యాది) బ్రహ్మావుక్కు ఉత్పత్తి స్థానమాన తామరైప్పూ ఉన్ తిరునాభియతన్ఱే. ఇత్తాల్ - బ్రహ్మరుద్రాదికళ్ ఇవనుక్కు సమరల్ల రెన్ను మిడముమ్, అవర్‌కళిలే ఒరువన్ జగత్తుక్కు క్కారణ మన్ను ఎన్ను మిడముమ్, మూవరైయు మొళ్ళియ వేఱొన్ను జగత్తుక్కు క్కారణ మన్ను ఎన్ను మిడ ముమ్ శొల్లుకిఱతు. "సృష్టిస్థిత్యన్తకరణీమ్" ఇత్యాది ఎన్నుమ్బడియే. "బ్రహ్మవిష్ణురుద్రేన్ద్రా స్తే సర్వే సంప్రసూయన్తే" ఎన్గిఱ ఇతు అవతారవిషయమ్; "మధ్యే విరిఞ్చిగిరిశం ప్రథమావతారः" ఎన్నుమ్బడియే.

అరు : ఎళుపత్తిరణ్డామ్బాట్టిల్. (మూవరైయు మొళ్ళియ) మూవరిలుమ్ ప్రధానరాయిరుక్కిఱ విష్ణువైయు మొళ్ళియ. మూవరిలు మవనే కారణ మెన్ను మతుక్కు ప్రమాణ మరుళిచ్చెయ్‌కిఱార్ (సృష్టిస్థిత్యన్తకరణీమ్) ఇత్యాది. విష్ణువుక్కుమ్ పిఱప్పుణ్డాక చ్చొల్లానిఱ్ఱ అవన్ కారణమాన పడియెన్? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (బ్రహ్మావిష్ణు) ఇత్యాది. అవతరిత్తా నెన్ఱ విడముణ్డో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (మధ్యే విరిఞ్చిగిరిశమ్) ఇత్యాది.

73. పూవైయుమ్ కాయావుమ్ నీలముమ్ పూక్కిన్ఱ,
కావి మలరెన్ఱుమ్ కాణ్డోఱుమ్, - పావియేన్
మెల్లావి మెయ్ మికవే పూరిక్కుమ్, అవ్వావై
యెల్లామ్ పిరానురువే యెన్ఱు

పూవైయుమ్ = పూవై పూవును, కాయావుమ్ = అగిసె పూవును, నీలముమ్ = నల్లకలువ పూవును, పూక్కిన్ఱ = అపుడే వికసించే, కావి మలర్ = ఎఱ్ఱ కలువపూవును, ఎన్ఱు = ఎల్లప్పుడు, కాణ్ తోఱుమ్ = చూచినపుడంతా, అవ్వావై ఎల్లామ్ = ఆ యా పుష్పాలు అన్నీ, పిరాన్ ఉరువే ఎన్ఱు = భగవానుని తిరుమేనియే అని తలచి, పావియేన్= (అతనిని నేరుగా అనుభవించలేని) పాపాన్ని కల నాయొక్క, మెల్ ఆవి = మృదువైన మనస్సు, మెయ్ = శరీరం, మికవే పూరిక్కుమ్ = చాలా ఎక్కువగా ఆనందిస్తున్నవి.

భావదీపిక :- అవ : "ఇతడే ఆశ్రయించదగినవాడు" అని ఆళ్వార్లు గడచిన పాశురంలో నిశ్చయించారు. ఈవిధంగా నిశ్చయించిన తరువాత ప్రాప్తశేషి అయిన అతనిని అనుభవిస్తున్నారు- ఈ పాశురంలో.

వ్యాఖ్యానం : (పూవైయుమ్ కాయావుమ్ నీలముమ్ పూక్కిన్ఱ కావి మలరెన్నుమ్ కాణ్‌తోఱుమ్) - 'పూవై" అనబడే పూలు అగిసెపూలు, నీలోత్పలాలు, అపుడే వికసించిన రక్తోత్పలాలు అనే నల్లని వర్ణాన్ని కల పూలను ఎపుడు చూస్తానో అపుడంతా.

(పావియేన్ మెల్లావి మెయ్ మికవే పూరిక్కుమ్ ఆవ్వావై ఎల్లామ్ పిరాన్ ఉరువే ఎన్ను) - దాసుడనైన నా అత్యంతం మృదువైన మనస్సు, శరీరం ఆ పూలు అన్నీ భగవానుని తిరుమేనియే అని తలచి చాలా ఆనందిస్తున్నవి. **"పావియేన్"** అనే పదం విపరీతలక్షణా ప్రక్రియలో "భాగ్యశాలి అయిన నాయొక్క" అనే అర్థాన్ని గ్రహించవచ్చు, "సదృశవస్తుదర్శనమాత్రంచేతనే మనస్సు, శరీరం ఆనందించే భాగ్యాన్ని కల నాకు" అని భావం. **"ఆవి"** అనే పదం మనస్సును నిర్దేశిస్తున్నది. **"ఎన్నుమ్ కాణ్‌తోఱుమ్ మెల్లావి పూరిక్కుమ్"** అని అన్నందున ఎన్నిమార్లు ఈ విధంగా భ్రాంతిని పొంది, తిరిగి తెలివిని పొందినా, మళ్ళీ మళ్ళీ ఈ మైకాన్ని పొందే సౌకుమార్యాన్ని కల్గిన మనస్సు- అని చూపబడుతున్నది. జ్ఞానం వ్యక్తం అయే స్థానం అయిన మనస్సు ఆనందించడంతోపాటు, అజ్ఞానహీనం అయిన శరీరంకూడా ఆనందిస్తున్నదే! అని ఆశ్చర్యపడుతున్నారు.

పెరియ : అవ :- ఎழుపత్తుమూన్తామ్బాట్టిల్. (పూవై) ఇవనే ఆశ్రయణీయ నెన్ను అఱుతియిట్టాల్ పిన్నై అనుభవమిఱే ఉళ్ళతు.

వ్యాఖ్యానమ్ :- (పూవై యిత్యాది) పూవై, కాయా, నీలమ్, పూవా నిన్న కావిమలర్- ఇవై కణ్ణపోతెల్లామ్ పిరానురువే ఎన్ను అఱివుడైయ నెఞ్ఞ పూరిక్కైయన్టిక్కే ఉడమ్బు మకప్పడ ప్పుారియానిన్నతు.

అరు : ఎழుపత్తుమూన్తామ్బాట్టు. "కావి"- శెఙ్కழునీర్, "ఆవి"- నెఞ్ఞు, "మెయ్"- ఉడమ్బు.

74. ఎన్ను మొరునాళొழియామై యానిరన్దాల్,
ఒన్ను మిరఙ్గా రురుక్కాట్టార్, - కున్ను
కుడైయాక వాకాత్త కోవలనార్, నెఞ్ఞే !
పుడైతాన్ పెరితే పువి

ఒరు నాళ్ ఒழియామై = ఏనాడూ తప్పకుండా, ఎన్నుమ్ = ఏకాలంలో అయినా, యాన్ ఇరన్దాల్ = నేను యాచించినా, కున్ను కుడైయాక = గోవర్ధనగిరిని గొడుగుగా ఎత్తి, ఆకాత్త = పశువులను రక్షించిన, కోవలనార్ = గోపాలుడు, ఒన్నుమ్ ఇరఙ్గార్ = కొంచెం కూడా కరుణను చూపించడం లేదు, నెఞ్ఞే = ఓ మనసా !, పువితాన్ = ఈలోకం అంతా, పుడై పెరితే = అతని కరుణ ప్రవహించలేని రీతిలో చాలా మిట్టగా ఉన్నది.

అవ : **"దీర్ఘచింతయంతీ"** అనబడే ఈ ఆళ్వార్లకు భగవానునిగూర్చిన మానసానుభవంతో ఆనందం, బాహ్యసంశ్లేషం కల్గినందువల్ల దుఃఖం మాటి మాటి కల్గుతుంది, కనుక, గడచిన పాశురంలో ఆనందానుభవం కల్గిన వీరికి ఈ పాశురంలో భగవానుడు తన రూపాన్ని దర్శింపజేయకపోవడాన్ని చూచి మళ్ళీ దుఃఖాన్ని పొందుతున్నారు. ఈ జన్మలో శరీరాన్ని పొంది, రుచి కల్గిన తరువాతే అతనిని దర్శించాలని ఆశపడినా, కాలం అంతా అతనిని దర్శించాలని ఆశపడినట్లుగా వీరికి తోస్తున్నది.

వ్యాఖ్యానం : (ఎన్నుమ్ ఒరు నాళ్ ఒழియామై యాన్ ఇరన్దాల్ ఒన్నుమ్ ఇరఙ్గార్ ఉరు క్కాట్టార్) - నేను కాలం అంతా వీరిని చూడాలని ఆశపడి యాచిస్తున్నాను. వీరిని చూస్తే తాము ఉన్న చోటనే ఉండి అయినా "ఇతడు మనలను యాచిస్తున్నాడే అయ్యో!" అని కరుణను చూపించడం లేదు. తమ తిరుమేనిని కూడా దర్శింపజేయడం లేదు.

(కున్ను కుడైయాక ఆకాత్త కోవలనార్) - గోవర్ధనపర్వతాన్ని గొడుగుగా ఎత్తి పశువులను కాచిన గోపాలుడుకదా ఇతడు! ఇతడు ఎవరికీ తనను దర్శింపజేయనివాడై ఉంటే, మనకు కూడా తన దర్శనాన్ని ప్రసాదించలేదు- అని అనుకోవచ్చు; ఊరటను పొందవచ్చు. చేసిన ఉపకారాన్ని తెలిసే యోగ్యత లేని పశువులకుకూడా తన దర్శనాన్ని ప్రసాదించి, ఉపకరించినవాడుకదా మనకు తనను దర్శింపజేసి, సహాయపడడంలేదు.

(నెఞ్ఞే ! పుడైతాన్ పెరితే పువి) - ఓ మనసా!, ఈ విధంగా గోవులను కాచిన గోపాలుడు కనుక అతనికి సౌలభ్యం లేదు - అని చెప్పడానికి వీలు లేదు. వారి సౌలభ్యం ఎక్కి ప్రవహించని చోటును వెదకి మనం అక్కడ ఉన్నాము- అని తోస్తున్నది. **"పువి"** అనే పదంతో తామున్న చోటు అని, **"పుడై పెరితే"** అని అంటూ అది చాలా మిట్ట అయిన చోటు అని తెలుపుతున్నారు.

పెరియ - అవ :- ఎழుపత్తు నాలామ్బాట్టిల్. (ఎన్నుమ్) శరీరపరిగ్రహమ్ పణ్ణి రుచి పిఱన్ద పిన్బు అపేక్షిత్తతు కాల మెల్లా మిరన్దారాయ్ త్తోన్ఱుకిఱతు.

వ్యాఖ్యానమ్ :- (ఎన్ను మిత్యాది) కాల మెల్లామ్ నానిరన్దు పోర, "ఇరున్ద విడత్తిలే ఇరున్దాలుమ్ "మివన్ నమ్మై ఇరవానిన్తాన్" ఎన్ను ఇరఙ్గువతుమ్ శెయ్‌కిఱిలర్. తమ్ వడివై క్కాట్టుకిఱతుమ్ శెయ్‌కిఱిలర్. (కున్తిత్యాది) ఇరఙ్గి ఉరుక్కాట్టాతవర్ కాట్టిన్ఱిలరాకిల్ ధరిక్కలామిఱే; ఉపకార మఱియాత పశుక్కళుక్కు ముతపుమవర్ కిడీర్ నమక్కు ఉతవాతాళ్‌కిఱార్. (నెఞ్ఞే పుడైతాన్ పెరితే పువి) అవర్‌క్కు నీర్మై ఇల్లై యెన్న ప్పోకాతిఱే; అవర్ నీర్మై ఏఱిప్పాయాతు ఓరిడమ్ తేడి ఎఙ్గే కిడన్దోమ్!

*అరు : ఎళుపత్తు నాలామ్బాట్టు. "పువి పుడైతాన్ పెరితు". *పుడై యెన్ఱు గుహైయాయ్. అవన్ కటాక్షగుహైయిలే కిడన్దో మెట్టపడి.*

75. పువియు మిరు విశుమ్బుమ్ నిన్నకత్త, నీ యెన్
శెవియిన్ వళి పుకునైన్ఱుళ్ళాయ్, - అవివిట్టి
యాన్ పెరియన్ నీ పెరియై యెన్బతనై యారఱివార్?,
ఊన్ పరుకు నేమియాయ్! ఉళ్ళు.

ఊన్ పెరుకు నేమియాయ్ = శత్రువుల రక్తాన్ని పానం చేసే చక్రాయుధాన్ని కలవాడా!, పువియుమ్ = ప్రాకృతం అయిన ఈ భూమి, ఇరు విశుమ్బుమ్ =చాలా విస్తరించి ఉండే ఆ అప్రాకృతదేశం, నిన్ అకత్త = నీ సంకల్పంతో సిద్ధిస్తున్నాయి, నీ= ఇటువంటి నీవు, ఎన్‌శెవియిన్ వళి పుకున్ద = నా చెవిదారి ద్వారా ప్రవేశించి, అవి విట్టి = ఆటంకం లేకుండా, ఎన్ ఉళ్ళాయ్ = నామనస్సులో ఉండి సత్తను పొందుతున్నావు, నాన్ పెరియన్ = మన ఇద్దరిలో నేను పెద్దవాడనా !, నీ పెరియై = నీవు పెద్దవాడవా? ఎన్బతనై = అనే విషయాన్ని, యార్ అఱివార్ = ఎవరు తెలియగలరు? ఉళ్ళు = (నీవే) మనస్సులో భావించి చూడు.

భావదీపిక :- అవ : "ఆ భగవానుడు కరుణించలేదు; తన రూపాన్ని చూచించ లేదు"అని గడచిన పాశురంలో ఆళ్వార్లు బాధపడ్డారు. దానిని విన్న భగవానుడు "మీరు ఈ విధంగా బాధపడవచ్చునా? "నీవు దర్శనాన్ని అనుగ్రహించలేదు" అని అంటూ బాధపడే అద్వితీయమైన ఆర్తిని మీకు కల్గించానుకదా!" అని భావించగా దానిని గ్రహించిన ఆళ్వార్లు "నాతో సమానులు ఎవరూ లేరు" అని గొప్ప అభిమానాన్ని (సాత్వికాహంకారాన్ని) పొందుతున్నారు- ఈ పాశురంలో.

వ్యాఖ్యానం : (పువియుమ్ ఇరు విశుమ్బుమ్ నిన్ అకత్త) లీలావిభూతి, నిత్యవిభూతి కూడా నీ సంకల్పంతో సత్తను పొందుతున్నాయి., **"పువి"** అని అంటూ ఆ లీలావిభూతిని అంతటిని, **"ఇరు విశుమ్బు"** అని అంటూ పరమాకాశమనబడే పరమపదాన్ని నిర్దేశించారు.

(నీ ఎన్ శెవియిన్ వళి పుకున్ద ఆవి విట్టి ఎన్ ఉళ్ళాయ్) - ఉభయ విభూతులలో కూడినవాడవైన నీవు నా చెవి అనే మార్గంద్వారా నా లోపలకు ప్రవేశం, ఏ ఆటంకం లేకుండా నిరంతరంగా నా మనస్సులో ఉండి సత్తను పొందుతున్నావు.

* ఈ వివరణం వ్యాఖ్యానానికి అనుకూలంగా తోచదు.

(యాన్ పెరియన్ నీ పెరియై ఎన్బదనై యార్ అఱివార్) - ఉభయవిభూతులను నీలో ఇముడ్చుకొన్న నీవు పెద్దవాడవా? ఆ విభూతులను లోపల అంతర్భవించుకొన్న నిన్నే నాలో ఇముడ్చుకొన్న నేను పెద్దవాడనా?- అనే విషయాన్ని ఎవరు తెలియగలరు?

(ఊన్ పరుకు నేమియాయ్! ఉళ్ళు) - శత్రువుల రక్తాన్ని తాగే చక్రాయుధాన్ని చేతిలో ధరించినవాడవు కనుక అప్రహతిహతమైన ఏ ఆటంకం లేని శక్తిని కల నీవే తెలియగల్గితే చెప్పాలి.

ఈ పాశురంలోని ఉత్తరార్ధాన్ని నిశ్చయార్థకంగా వేఱు రీతిలోకూడా అన్వయించి అర్థాన్ని రసికులు చెబుతారు. అది ఏమంటే-

(ఆవి విట్టి యాన్ పెరియన్) - ఉభయవిభూతులను నీలో ఇముడ్చుకొన్న నిన్ను నా లోపల ఇముడ్చుకొన్నందువల్ల సందేహం లేకుండా నేనే పెద్దవాడను.

(నీ పెరియన్ ఎన్బదనై యార్ అఱివార్) - ఈ విధంగా ఉన్నపుడు నీవు పెద్దవాడవు అనే విషయాన్ని తెలియడం ఎవరికి సాధ్యం- అని భావం. ఈ పాశురంలో **"యాన్ పెరియన్"** అని తమనుగూర్చి పల్కినందువల్ల ఆళ్వార్లకు **'పెరియన్'** అనే వ్యవహారం ఆళ్వార్ తిరునగరిలో ఉన్నది. 87 పాశురాలు కల్గి, పరిమితిలో చిన్నది అయినా ఈ తిరువందాది ప్రబంధానికి **'పెరియతిరువన్దాది'** అనే పేరు రావడానికి ఇదే కారణమని పెద్దలంటారు.

పెరియ : అవ : **ఎళుపత్తైన్దామ్బాట్టిల్. (పువియుమ్) "ఉమక్కు ఎన్ఱుమ్ ఉతవి నీనిలోమాక నీర్ శొల్లువానెన్ ? ఉరుక్కాట్టి నీనిలైయే- ఎన్ఱు వెఱుక్కుమ్బడి ఉమ్మై ప్పణ్ణినోమే!"** ఎన్న అత్తై అనుసన్ధిత్తు **"ఎన్నోడొప్పారుణ్డో?"** ఎన్గిఱార్.

(పువియు మిరు విశుమ్బుమ్ నిన్నకత్త) ఉభయవిభూతియుమ్ నిన్ సఙ్కల్పత్తిలే కిడక్కిఱన. **(నీ యిత్యాది)** ఉభయవిభూతియుక్తనాన నీ ఎన్నుడైయ శ్రోత్రేన్ద్రియత్తిన్ వళియే పుకున్ద విచ్చేద మిన్ఱిక్కే ఎన్ హృదయత్తిలే ఉళైయాకానిన్ఱాయ్. **(యానిత్యాది)** ఉభయవిభూతియుడైయ నీయో? విభూతిమానై యుడైయ నానో? పెరియార్ ఆర్ ఎన్ఱటివారార్ ? (ఊనిత్యాది)**అప్రతిహతశక్తియాన నీ అటివుతియాకిల్ శొల్లు.

అరు : ఎళుపత్తైన్దామ్బాట్టు. "ఊన్ పరుకు నేమి"- శత్రుశరీరఙ్గళై ప్పరుకుకిఱ తిరువాళి.

76. ఉళ్ళిలు ముళ్ళమ్ తడిక్కుమ్ వినైప్పడలమ్,
విళ్ళ విழిత్తున్నై మెయ్యుణ్రార్, - ఉళ్ళ
ఉలకళవు యానుమ్ ముళనావ నెన్గొలో!,
ఉలకళన్ద మూర్తి! యురై.

ఉలకు అళన్ద మూర్త్తి = లోకాలను అన్నిటినీ కొలిచి అనుగ్రహించిన స్వామీ!, ఉళ్ళిలుమ్ = నిన్ను మనస్సులో తలచినా, ఉళ్ళమ్ తడిక్కుమ్ = నా మనస్సు ఉబ్బుతున్నది, వినై ప్పడలమ్ = పాపపటలం (సమూహం), విళ్ళ = (నన్ను విడచి) పోయేటట్లు, విழిత్తు = (నీవు) కటాక్షించి, ఉన్నై మెయ్ ఉణ్రార్ = నిన్ను సాక్షాత్కరించుకొంటే, యానుమ్ = నేనుకూడా, ఉళ్ళ ఉలకళవుమ్ ఉళనావాన్ = అంతటా ఉండే లోకాలు అన్నిటిలోను వ్యాపించేటట్లున్నది, ఎన్ కొలో = అది ఏవిధంగా!, ఉరై = నీవే చెప్పు.

భావదీపిక :- అవ : గడచిన పాశురంలో **"ఎన్ శెవియిన్ వழి పుకున్ద"** అని జ్ఞానాన్నిగూర్చి పలికారు. **"ఉళ్ళిలుమ్"** అని మొదలవుతున్న ఈ పాశురంలో శ్రవణజ్ఞానానికి పిమ్మట కలిగే మననరూపజ్ఞానాన్నిగూర్చి పల్కుతున్నారు.

వ్యాఖ్యానం : (ఉళ్ళిలుమ్ ఉళ్ళమ్ తడిక్కుమ్) నిన్ను భావించడం ఆరంభిస్తే రూపాన్ని కల దేహంవలె రూపరహితమైన మనస్సుకూడా ఉబ్బి తబ్బిబ్బు అవుతున్నది. "ఈ విధంగా ఈ లోకంలో నిన్ను తలచినపుడే నా మనస్సు వ్యాకోచాన్ని పొందితే నా కర్మలు అన్నీ తీరి, పరమపదంలో నీ కటాక్షంతో నిన్ను దర్శించగల్గిన తరువాత నేను కూడా నీవలె అంతటా వ్యాపించగలను- అనేటట్లున్నదే"- అని అంటున్నారు ఇకపై.

(వినైప్పడలమ్ విళ్ళ విழిత్తు ఉన్నై మెయ్యుణ్రార్) - నా పాపాల సమూహం తీరేటట్లుగా నీవు కటాక్షించి నిన్ను నేను దర్శిస్తే -అని భావం. లేక, **"ఉన్నై విழిత్తు మెయ్యుణ్రార్"** అని అన్వయించి, "నిన్ను ఇక్కడ మనస్సుతోను, పరమపదంలో కన్నులతోను నేను దర్శిస్తే" అనే అర్థాన్ని గ్రహించవచ్చు.

(ఉళ్ళ ఉలకళవుమ్ యానుమ్ ఉళనావన్ ఎన్కొలో !) - నేను అంతటా లోకాలలో అన్నిటిలోను వ్యాపించగలిగేటట్లుగా ఉన్నది -అని భావం. భగవానునివలె తమకుకూడా వ్యాప్తి కల్గుతుందేమో? అని ఇక్కడ అన్నా, విభువైన భగవానునకు స్వరూపవ్యాప్తి అని, అణువైన ఆత్మార్లకు ధర్మభూతజ్ఞానమాత్రంలో వ్యాప్తి- అని తెలియదగినది.

(ఉలకు అళన్ద మూర్త్తి ఉరై) - చిన్న రూపాన్ని పరిగ్రహించి లోకాలన్నిటిలోను వ్యాపించిన నీవే నా ఈ వ్యాప్తినిగూర్చి చెప్పాలి.

పెరియ : అవ : ఎழుపత్తాఱామ్బాట్టిల్. **(ఉళ్ళిలుమ్)** శ్రవణజ్ఞానానన్తరభావియాన మననత్తై చ్చొల్లుకిఱతు.

